cursitans. చంకిజిట్ట the small White-throated Babbler, *Dumetia albigularis.* చారజిట్ట a new species called *agrobates brunnescens*, Jerdon No. 269. చిక్కజిట్ట the Tailor bird: No 114. అడవిచిక్కజిట్ట the spotted Babbler, *Pellorneum ruficeps.* చొట్టకన్నుజిట్ట (the hollow eyed bird), the Indian Wren-Warbler, *Prinia inornata.* కొండచొట్టకన్నుజిట్ట the Jungle Wren-Warbler, *Prinia Sylvatica.* బ్లిత్‌జిట్ట Blyth's Reed-Warbler, *Acrocephalus dumetorum.* దబుగుజిట్ట the grass Warbler, or meadow Wren-Warbler, a species of Prinia. No. 122. పెద్దపళ్లకంపజిట్ట the Eastern Orpheau Warbler, *Sylvia jerdoni.* పెద్దకంపజిట్ట the true Warbler, *Sylvia Montana*, No. 123. చిన్నపళ్లకంపజిట్ట the Indian Lesser White-throated Warbler, *Sylvia affinis.* చిన్నకంపజిట్ట the Village Warbler, *Sylvia Rama.* No. 124. ఎర్రకంపజిట్ట the Paddy-field Reed-Warbler, *Acrocephalus agricola.* దబుగుజిట్ట the Rufous Fantail Warbler, *Cisticola cursitans.* ఊయ్యాలజిట్ట the Wagtail, *motacilla variegata.* No. 139. The Forest Wagtail, *Limonidromus indicus.* చీకుజిట్ట the Tree Pipit, *Anthus arboreus.* No. 141. పెద్దయీలజిట్ట the great Whistler, a species of Lark. No. 189. ముసరజిట్ట the Purple Honey Sucker, No. 224, 232. కుర్రపుమాజిట్ట the common Titlark of India, *Anthus rufulus.* పదంబాల జిట్ట the common Wood Shrike, *Tephrodornis supercilliosus.* రెక్కపచ్చజిట్ట the White-winged Black Tit, *Parus nuchalis.* చిన్నజిట్ట the common Babbler, *Argya candata.* పెద్దజిట్ట. నల్లజిట్ట the Large gray Babbler, *Argya malcolmi.* పెద్దజిట్ట the Jungle Babbler, *Crateropus canorus.* చిందజిట్ట the White-headed Babbler, *Crateropus griseus.* పచ్చజిట్ట the common Iora, *Aegithina tiphia.* కుంకుమపూజిట్ట the small Minivet, *Pericrocotus peregrinus.* ముద్దిపచ్చకంజిట్ట the gray Wagtail, *Motacilla melanope.* అడవికంపజిట్ట, రేక, అడవికంప కళ్లంటి the Indian Bush-chat, *Pratincola maura.* (F. B. I.) జిట్టంగి *jittangi.* n. The wagtail (so called in the south): the northern word is కాలుకిట్ట. The female is called జాపజిట్ట.

జిట్టాడు *jitt-adu* [Tel.] v n. To play about. To trifle, sport, frolic. To be teased or anxious: to fret: to waver, to fluctuate, as the mind between shame and pleasure. డోలాయమానము. v. a. To beat.

జిట్టెడు *jitt-edu.* [Tel.] n. A short span, measured from the thumb to the tip of the forefinger. adj. A span long.

జిడిగింపు or జిడిగింపు *jidigimpu.* [Tel.] n. Dislike, disgust, annoyance. A deceitful word. వెనకముందాట. HD. ii. 620.

జిడ్డ *jidda.* [Tel.] n. Confusion. కలత.

జిడ్డి *jiddi.* [Tel.] n. A coarse cloth. నంకెకుడ్డ. మైనపుజిడ్డి wax cloth. adj. Coarse ముతకైన.

జిడ్డు *jiddu.* [Tel.] n. Grease, oil, greasiness, oiliness. ఈ పాలలో జిడ్డు నిండా ఉన్నది in this milk there is a large proportion of grease or butter. adj. Greasy, oily, buttery, unctuous. మైనపుజిడ్డుగల waxy: జిడ్డుకొను to become greasy, జిడ్డగు. జిడ్డు చెట్టు or జిడ్డుపాలచెట్టు *jiddu-chettu.* n. A sort of tree. H. IV. ix. 17. జిడ్డుకడలి or జిడ్డుకడలి the sea of milk. పాండు. iii.

జితము *jitamu.* [Skt.] adj. Conquered, mastered, overcome. జయింపబడిన. జిత క్రోధాసహ్యశూన్య (Lalito. XI. 9.) free from the passion of anger and the pressure of difficulties. Firm స్థిరము. జితపడు *jita-padu.* v. n. To become firm. స్థిరపడు. To become familiar. వాడుకపడు. ఆ సీమలు చూసికి జితపడ్డది she became accustomed to these whims. జితవారిధి *jita-varidhi.* n. The conqueror of the ocean: a title of Rama or Hanuman or Agastya. జితింపు *jitimpu.* v. n. To become familiar, (as a climate). To agree (with the constitution.) ఈ ఉన్నము జితింపదు the

food does not digest. జితేంద్రియుడు *jitendriyuḍu*. n. One who is free from lusts, one who is chaste and not a slave to any passion. జితేంద్రియుడై యున్నాడు he has great self-command.

జిత్తు *jittu*. [Tel.] n. A prank, a freak, deceit. మోసము, మాయ. నక్క-జిత్తులు fox's tricks. జిత్తులమారి a cunning rogue జిత్తులు చేయుచున్నాడు.

జిద్దు *jiddu*. [Tel.] n. Enmity. A quarrel. జగడము, కలహము.

జినుడు *jinuḍu*. [Skt.] n. A man of Jain religion. Also, the generic name of the chief saints of the Buddhist and Jaina sects. The name of the god they worship.

జిబిలిక or **జిబిలిక** *jibiliku*. [Tel.] n. A tree called బుక్కగుంద. A kind of cucumber. ఒకవిధమైన పీచు.

జిబ్బడాయి or **జిబ్బటి** *jibbaḍayi*. [Tel.] n. A small kind of hat. టోపీలాగు, చీకుడాయి.

జిమ్మ *jimma*. [Tel.] adj. Much, great. మిక్కిలి, అధికము.

జిమ్మా *jimma*. [Tel.] n. Charge, fidelity, service.

జియ్య *jiyya*. [Tel.] n. God. దేవుడు. A king రాజు.

"తేటగీ జియ్యయిక్కైచ్చరావే నన్నగింది" యా. ii.

"అభయప్పక్కిమనిండు రక్కిసుల జియ్యండాకా" రామా. v.

జియ్య or **జియ్యరు** *jiyya*. [Tel.] n. Sir. A general term of respect or affection. A lord or master. A Vaishnava palmer or mendicant. వైష్ణవసన్యాసి.

జిర or **జిర్ర** *jira*. [Tel.] n. A whirling noise తిరుగుట, త్రిప్పటలయందు కలుగున్నది. **జిర కొట్టు** *jira-kottu*. v. n. To turn suddenly round. ప్రదక్షిణించు.

జిరా or **జీరా** *jira*. [Tel.] n. Armour. కవచము. An arrow బాణము.

జిరాయితీ or **జిరాయతి** *jirayiti*. [H.] adj. Cultivated. n. Cultivation. కొన్ని జిరాయితీ భూముల lands assessable, as opposed to inam lands.

జిరకొట్టు *jira-kottu*. [Tel.] v. n. To shout, in driving cattle: to hoop or halloo. Parij. v. 20.

జిర్ర Same as జిర. **జిర్రతాడు** *jirra-tuḍu*. [Tel.] n. A twisted cord, a halter (HD. i. 1775.) పెరయెక్కించితాడు.

జిర్ర *jirra*. [Tel.] n. The noise made by the cricket. చిన్నటకూత. A loud noise. **జిర్రున** *jirru-na*. adv. Quickly; suddenly. తొలంన, క్రమ్మునా.

జిల *jila*. [Tel.] n. An itching sensation. దురద. **జిలజిలమను** *jila-jila-mu-anu*. v. n. To itch, to be prurient. To tingle or tickle.

జిలకర or **జిలకర్ర** See జీలకర్ర.

జిలమ *jilama*. [Tel.] n. A kind of rice. జిలమబియ్యము. Ros. ii. 204.

జిలి *jili*. [Tel.] adj. Sweet. జిలిపాలు sweet or fresh milk.

జిలిబి *jili-bi*. [Tel.] adj. Sweet, fine, nice, delicate, agreeable. మనోహరమైన. Trifling, petty అల్పము. జరీజిలి పట్టుబట్ట watered silk cloth చిన్నచిన్న మట్టిగింజ పట్టు చీర. జిలిబిజిబ్బి a small mark on the forehead పాపటబొట్టు.

జిలుగతిరికి *jilugu-tiriki*. [Tel.] n. A kind of fish, *Teniura metanosptios*, *Teniura Lymma*, Forskal (F. B. I.)

జిలుగు *jilugu*. [Tel.] n. Fineness. Fine cloth, muslin. సూక్ష్మవస్త్రము. Swa. v. 92. The Hill-Palm (Bombay), the Sago-Palm, *Caryota urens*, (Watts). **జిల్లుజిల్లు** adj. Fine, delicate. Weak, thin. సూక్ష్మము. సంకరము delicate work. A. v. 78. జిలుగు కత్తిపోట a delicate rebuke, gentle chiding **జిలుగు** v. n. To scribble or write a fine minute hand. సూక్ష్మముగా వ్రాయు. To make a thing intricate చిక్కుగానొనర్చు.

జిలుగు, జిలువు or **జిలుగు** *jilugu.* [Tel.] n. The gigantic Swallow wort. జిల్లేడు.

జిల్ల *jilla.* [Tel.] n. A bit of stick. కర్ర ముక్క. ఇల్లలో డాడుటకుం గొంచెము జిల్ల.

జిల్లా or **జిల్ల** *jilla.* [H.] n. A province or district.

జిల్లు *jillu.* [Tel.] n. Coldness, chill. మిక్కిలి చేది. జిల్లుమని bleak, chill

జిల్లేడు *jilledu.* [Tel.] n. The gigantic Swallow wort. *Asclepias gigantea.* Rox. ii. 30. and ii. 7. *Calotropis gigantea* (Watts.) ఆర్కచ్చుపు the red-flowered variety: నల్లజిల్లేడు the lilac-flowered variety. నల్లజిల్లేడువంటిపిల్ల a child that is as lean as a lath. తేటికి జిల్లేడెటకాకి will the bee seek the acrid asclepias? జిల్లేడు కాయలు *jilledu-kāyalu.* n. plu. The fruit of the జిల్లేడు. Also, a cake of that shape. ధిమ్మరి కేకలు.

జిల్లేదారుడు *jilledārudu.* [H.] n. A certain revenue officer.

జివు Same as జిగురు.

జివ్వి చెట్టు Same as జొన్న చెట్టు.

జివ్వున *jivvuna.* [Tel.] adv. All at once, briskly.

జివ్వురు *jivvuru.* [Tel.] n. Boiling over. చిమ్ముకొను.

జిష్ణువు *jishṇuvu.* [Skt.] n. A conqueror; an epithet of Indra and Arjuna. ఇంద్రుడు, అర్జునుడు, జిష్ణువు. adj. Victorious, triumphant.

జిహాస *jihāsa.* [Skt.] n. Desire to give up. విడువనిచ్చ. Hate. Inveteracy. Disinclination. చలము, కొండెము.

జిహీర్ష *jihīrsha.* [Skt.] n. Inclination to seize. హరింపనిచ్చ.

జిహ్మము *jihmamu.* [Skt.] adj. Crooked. ఇంకైన. జిహ్మకి squint eyed. **జిహ్మగము** *jihmagamu.* n. (Lit.) A crooked goer, i. e., a snake or serpent. A sinner, one who goes astray.

జిహ్వ *jihva* [Skt.] n. The tongue. **జిహ్వయంత్రము** *jihva-yantramu.* n. A hook for fishing. కాలము. **జిహ్వచాపల్యము** *jihva-chāpalyamu.* n. A longing to eat. జిహ్వామూలీయము a term applied to *visarga* when it comes before క.

జీ jī

జీంద్రము *jīndramu.* [Tel.] n. A miserable state, a pest, a pestilence, teasing. పీడలకు మిన్న.

జీగురు Same as చీమురు.

జీడి *jīḍi.* [Tel.] n. The sap or milk of the mango, &c. **జీడిగింజ** *jīḍi-ginja.* n. The marking nut. **జీడిచెట్టు** or **జీడిమామిడిచెట్టు** *jīḍi-chettu.* n. The cashew nut tree, *Anacardium occidentale.* (Rox. ii. 312. and Watts.)

జీడె or **జీడియ** *jīḍe.* [Tel.] n. A sweatmeat, composed of sesamum seeds and treacle.

జీతము *jītamu.* [Tel.] n. Salary, wages, pay. వేతనము, సంబళము. **జీతగాడు** *jītagāḍu.* n. A paid servant, one who serves for wages.

జీనపటము *jīna-paṭamu.* [Tel.] n. A belt. జట్టి.

జీనము *jīnamu.* [Tel.] n. A pad put under the saddle of a horse. గద్దె.

జీని *jīni.* [Tel.] adj. Fine. నాణ్యమైన. **జీనిగిరి వాడు** *jīnigiri-vāḍu.* n. An artisan; a worker in leather; an upholsterer. తుచ్చి వాడు.

జీను *jīnu.* [Tel.] n. An anchor. లంగరు. A saddle.

జీనుగోరె or **జీనుగోరి** *jīnu-gōri.* [Tel.] n. A flute used in charming snakes.

జీనువ or **జీనువాయి** *jīnuva.* [Tel.] n. The tailor bird, or The White-throated Munia, *Crotoncha malabarica.* కల్లడిసువాయి

nalla-jinuvayi. n. The Black headed Munia, *Munia maclarei.* కొకర జీనువాయి *kakara-jinuvayi.* n. The Spotted Munia, *Uroloncha punctulata.* తొర్ర జీనువాయి *torra-jinuvayi.* n. The Indian Red Munia, *Sporoginthus amandava.* వెదురు జీనువాయి లేక వెదురుపిచ్చిక *veduru-jinuvayi.* n. The common Rose Finch, *Carpodacus erythrinus.* పచ్చ జీనువాయి *patcha-jinuvayi.* n. The Red-headed Bunting, *Emberiza luteola.* (*F. B. I.*)(Jerdon, No. 114.) "చిన్న వాయిసలు జీనువాయి" Tara. ii. జీన మక్కలు *jinura-makkalu.* n. A sort of grain. H. iv.159.

జీబు *jibu.* [Tel.] n. A woman's cloth, కోక. Anuk. v. A net: lace: a net-like web which surrounds the cocoanut and other similar trees at those parts whence the branches expand. ఓచె జీబుకోసు *jibu-kosu.* v. n. To become thick. దబ్బనము.

జీమూతము *ji-mutamu.* [Skt.] n. A mountain: కొండ. A cloud మబ్బు. నీలజీమూత సంకాశము like a blue cloud.

జీర *jira.* [Tel.] n. A line or stripe, a crack, slit, or flaw (in coin or diamonds) కీడు, దోషము. A kind of fish. G. i. 111.

జీరంగి *jirangi.* [Tel.] n. A green beetle, the emerald wing cases of which are fastened on embroidery as an ornament.

జీరకము, జీరణము or జీరము *jirakamu.* [Skt.] n. Cummin seed. జీలకర్ర.

జీరా *jira.* [Tel.] n. Armour. కవచము.

జీరు *jiru.* [Tel.] v. n. To hang down, dangle, or trail on the ground. జీరాడు, జీరుకొడు or జీర్పులాడు *jirādu.* [Tel. జీర+ఆడు.] v. n. To sweep. పందికి దుప్ప వేలము జీరాడుచున్నది the sow's belly sweeps the ground. కొంగు జీరాడుచున్నది the end of the cloth is hanging down on the ground. జీరుకారు *jiru-kāru.* v. n. To spread (as a smile over the countenance) వ్యాపించు. To move, జరుగు. To avoid, go out of the way. తొలగు.

జీరుకు or జీర్కు *jiruku.* [Tel.] n. Slipperiness. జారడము. జిర్కి బండలు smooth slippery slabs of stone. (Parij. iv. 43.)

జీర్ణము *jirnamu.* [Skt.] adj. Digested. Tattered, worn, old, ruined, dead, faded, (as leaves). శిలలైన. n. Digestion. అజీర్ణము. Ruin, the act of being destroyed. నశించడము. జీర్ణకోశము the stomach. జీర్ణించు *jirnintsu.* v. n. To be digested. To grow old, to waste, to decay, wear away. చిక్కిపోవు, శుష్కించు.

జీలకర్ర or జీరకము *jila-karra* [Tel.] n. Fennel, cummin seed: *Cuminum.* Rox. ii. 93. నల్ల జీలకర్ర or జీలకఱ్ఱ the black Caraway, *Carum nigrum.* (Watts.) This word is used as a term of contempt like "fiddlesticks."

జీలు *jilu.* [Tel.] n. A sequel, a supplement, an appendix. ఈ జీలు చూడుడు hereinafter written.

జీలుగ *jiluga.* [Tel.] n. A kind of bird: the shrike, or the small owl.

జీలుగ or జీలుగు *jiluga.* [Tel.] n. A certain tree of pithy substance, like the cork tree. కీలుకర్ర. Syn. of the Indian Horse Chestnut. *Eschynomene indica.* జీలుగబండ *jiluga-banda.* n. A sort of pith, of which toys are made.

జీవము *jivamu.* [Skt. n. Life, existence. ప్రాణము. The vital spirit, the soul ఆత్మ. An animal or creature ప్రాణి. కాకిజీవము one whose life is as long as vile and as wretched as that of a crow. దుష్టజీవము a despicable being. జీవసాదృశ్యము the living image. జీవంజీవము *jiva-jivaka.* n. A fabulous bird చకోరపక్షి, కొన్నిపుస్తకాలలో, పిల్ల ప్రాణం. జీవగ్రహ *jiva-graha.* n. A prop, stay, support. సీతాజీవగ్రహము. R. vii. 143. జీవకుడు *jivakudu.* n. A living man ప్రాణి. One who lives జీవించువాడు. A servant కొలువుచేయువాడు. జీవచ్ఛవము *jivach-chhavamu.* n. A living corpse. ప్రాణముండుశవము. జీవడు *jivadu.* n.

One who gives life. జీవనమునిచ్చువాడు. A medical man. వైద్యుడు. **జీవధనము** *jīva-dhanamu*. n. Cattle. గోవులలోగూడినవి. **జీవ నౌషధము** *jīvan-aushadhamu*. n. A medicine that revives life. ప్రాణకరమైనమందు. **జీవన్ముక్తుడు** *jīvan-muktudu*. n. One who has become emancipated from all desire. A man who is in the world but not of the world. జీవించియుండినను జ్ఞానమునొంది సమస్తబంధములను నిరసించుకొని ముక్తి నొందినవాడు. **జీవన్వృత్తి** *jīva-vritti*. n. Tending cattle. గోవులు మున్నగునవి మొదలైనవానిని పెంచుకొని చేసే జీవనము. **జీవదంతము** *jīva-dantamu*. n. Solid ivory; ivory cut from a living elephant. **జీవనము** *jīvanamu*. n. Life, existence, livelihood, means of subsistence, profession. ప్రాణము, ప్రాణము పోవుట. Water ఉదకము. **జీవనముచేయు** to make a living, to earn a livelihood. **జీవనోపాధి** *jīva-nopādhi*. n. Livelihood, means of living. **జీవన్మృతుడు** *jīvan-mṛitudu*. n. One who though living is yet dead, one who is half dead. జీవించియుండి యమున చచ్చినవాడు. **జీవరత్నము** *jīva-ratnamu*. n. A gem of the first water. శ్రేష్ఠరత్నము. **జీవరేఖలు** *jīva-rekhalu*. n. The finishing lines in statuary, the last touches which give a living appearance. **జీవశిల** *jīva-śila*. n. The living rock. **జీవాంతకుడు** *jīvantakudu*. n. A bird catcher. పిట్టవేటకాడు. **జీవనవు** *jīvanavu*. n. Livelihood. ప్రాణము. A prop or support జీవగ్ర. Cooking వంటకము. **జీవాత్మ** *jīvātma*. n. An embodied spirit, the individual soul enshrined in the human body as distinguished from the Supreme Soul (పరమాత్మ). The principle of life. **జీవాళము** or **జీవ** *jīvālamu*. n. The main point, the chief object. A bit of cord or wire put loose between the cords of a guitar to regulate the sound. సితారుకింది తాడు. **జీవి** *jīvi*. n. A living creature or animal. ప్రాణి, జీవించువాడు. **క్షుల్లజీవి** a vain foolish brute. **కాకజీవి** one whose life is as long and wretched as that of a crow. **జీవింపు** *jīvintsu*. v. n. To live, exist, subsist. బ్రతుకు. **జీవిక** *jīvika*. n. Livelihood, profession or occupation. జీవనోపాయము, బ్రతుకుచెరువు. **జీవితము** *jīvitamu*. n. Living, existence. బ్రతుకడము. Life ప్రాణము. **జీవితకాలము** *jīvita-kālamu*. n. Lifetime. **జీవితేశుడు** *jīvit-ēśudu*. n. "Lord of one's life, i. e.," a husband, a name of Yama, the judge of departed souls. ప్రాణనాయకుడు, యముడు. **జీవుడు** *jīvuḍu*. n. The soul, the sentient principle: a living being. ప్రాణి.

జు ju

జుగుప్స *jugupsa*. [Skt.] n Dislike. Censure, reviling, నింద, కూడు, అపకీర్తి.

జూ ju

జూటము *jaṭamu*. [Skt.] n. Matted hair; such is worn by hermits. జడలుగా చుట్టుకొన్నజుట్టు.

జృ jri

జృంభము or **జృంభణము** *jṛimbhamu*. [Skt.] n. Gaping, yawning; opening, expansion, spreading. ఆవులింత, నోరు మిక్కిలి తెరుచుకొనుట. వికాసము. **జృంభింపు** *jṛimbhintsu*. v. n. To gape, yawn. ఆవులించుట. **జృంభితము** *jṛimbhitamu*. n. A yawn. **ఆవులించిన.** adj. Gaping, yawning; expanded, open, spread. వికసించిన.

జె je

జెండా *jenḍā*. [H.] n. A flag, banner. Same as జండా.

జెంత *jenta*. [Tel.] n. A cunning woman. మాయలుచేయుస్త్రీ.

జెట్టి *jetti*. [Tel] n. A wrestler, a prizefighter. మల్లుడు, కూడు. adj. Best శ్రేష్ఠుడు. **జెట్టి**

పట్టు *jetti-pattu.* n. A wrestling match. జెట్టిపెనకువ *jetti-penakuva.* n. A bout in wrestling. జెట్టిమిడత *jetti-midata.* n. The giant locust.

జొన *jona.* [Tel.] n. Spawn; roe. The yolk of an egg. గుడ్డులోని పచ్చసొన.

జెముడు *jemudu.* [Tel.] n. A general name applied to plants of the *cactus* family. The plant called milk-hedge. *Euphorbia Tirucalli.* Rox. ii. 470. (Ainslie) పుజ్రగుండుమ. ఆకుజెముడు oleander-leaved spurge. బొంతజెముడు or బొమ్మజెముడు the large species of cactus. నులిజెముడు and కోలజెముడు and other species occur. పీకుజెముడు, *Bryophyllum calycinum.* జెముడు కాకి *jemudu-kaki.* n. The common coucal or Crow-Pheasant, *Centropus sinensis.*

జెర్రి *jerri.* [Tel.] n. A centipede (*scolopendra.*) కాళ్లజెర్రి the same. జెర్రిపాము *jerri-pamu.* n. The whipsnake, erroneously supposed to be the male of the cobra. This name is given to various species of the Sole-fish (*Pleuronectes*) See Russell, Fishes. No. 70. *Solea Commersonii.* J. No. 71. *Solea Jerreus.* 73. *Plagusia Potoa,* No. 74. *Plagusia Bilineatus.*

జెల *jela.* [Tel.] n. A spring of water. నేల పన్ను భూమిలోపలి జలధార.

జెలగ *jelaga.* [Tel.] n. A leech. ఆముదపుజెలగ a snail. చీమిడిజెలగ (the slime snail) a slug. జెలగరోగము *jelaga-rogamu.* n. The leech evil, that kills cattle, through their paunches being filled with leeches. జెలగనాటు *jelaga-natu* n. A triangular pattern woven at the end of cloths.

జెల్ల *jella.* [Tel.] n. A fish like the dragonet: with a broad snout and three large strong prickles, supposed to be venomous, on its forehead and cheeks. చింతజెల్ల *Bagrus China* (Russell Fishes, No. 167.) దద్దజెల్ల *Bagrus bilineatus,* J. (No. 167.) నల్లజెల్ల *Pimelodus nella,* J., three species of Silurus. Also ఎఱ్ఱజెల్ల (No. 174). *Esox sphyæna yellow* and మరుజెల్ల (No. 183) A species of *Polynemus, Hemiramphus Marginatus,* Swains. Other species are నారిజెల్ల and కుదిజెల్ల. H. iv. 225.

జెల్లి or జెల్లికాయ *jelli.* [Tel.] n. The plant called *Arachis fruticosa.* Rox iii. 382.

జెష్ట *jeshta.* [Tel. from జ్యేష్ఠ an elder sister: used to mean an old crone.] n. A plague: a pest: an evil: gibberish: nonsense, rubbish. నీ జెష్టకొద్దు I am out of that plague. నాకు జెష్టపట్టింది I was bewitched. వాడికి జెష్టపట్టింది he has lost all his luck.

జే je

జే *je.* [Tel.] Interj. Victory! May the victory be yours! May you have victory or success జే నీవలను అని దీవించుట. A salutation. నమస్కారము.

జేండ్ర *jendra.* [Tel.] n. A certain tribe of weavers.

జేగ *jega.* [Tel.] n. A sort of crane or heron.

జేగంట *jeganta.* [Tel. for జయగంట.] n. A gong or bell పెలుగుపడు సమయమెరిగి వాయించే పెద్దగంట.

జేగు or జేవు *jegura.* [Tel.,] n. Redness. ఎఱుపు. adj. Red. ఎఱ్ఱని. జేగుపు జేరు a red stream. Kalahas. ii. 58. Znec. iii. 80. నిక్కము. జేగుగుండి *jegura-gundi.* n. An embrasure or loophole for muskets: being a hole coloured red. జేగుకొండ a red hill. జేగువేరు *jegura-veru.* n. The root from which a red dye is extracted. జేగుపించు *jegurinchu.* v. n. To redden, or blush with shame or anger. To grow red. ఎర్రనగు.

"నెమ్మొగం జేజెల్ల నందిపోయెన,
జేయుజొచ్చెనిటు పెంపు దీపింపన్."
Pal. 108.

జేజె or జేజే *jeje.* [Tel.] n. A god, a goddess, a deity: వేలుపు, దేవుడు. జేజమ్మ *jejamma.* n. A goddess. నీకు దొరకపు నిన్ను పుట్టించిన

జేజమ్మకు దొరకవు it will puzzle you and your grand mother too to find them. జేజేవె is a wife of a god. దేవత. **జేజే** *jēje.* interj. Hurra! huzza! జయజయము అని దీవించుట. బహుశస్త్యములు huzzas, salutations. ఋషస్త్రోత్రములు BD. v. 1035. సహస్రోత్ర్యస్తవేన నుంచమని నుంచిరము చేయుచుము. **జేజేమట్టు** the mount Mēru. **జేజేమట్టు** Heaven స్వర్గము, సురాలయము.

జేడె or **జేడియ** *jēḍe.* [Tel.] n. A marshy soil. బురదనేల.

జేత *jēta.* [Skt.] n. One who conquers. జయించువాడు.

జేన *jēna.* [Tel.] n. A span, a length of nine inches.

జేనగితాడు, జానకితాడు or **జోనకితాడు** *jēnagi-tāḍu.* [Tel.] n. A match or fuse for a gun.

జేనచెట్టు *jēna-chettu.* [Tel.] n. A certain tree the fruit of which is eaten. *Adenanthera aculeata.* Rox. ii. 371. అడవిజేన the Arum Sylvatica. Rox. iii. 511.

జేపట్టు or **జేపెట్టు** *jē-paṭṭu.* [Tel.] v. a. To bless. దీవించు.

జేబు *jēbu.* [H.] n. A pocket. కొక్కెము లోనిసంచి.

జేగుడు *jēyuḍu.* [Skt.] n. One who can be conquered. జయించదగినవాడు.

జేరుబందు *jēru-bandu.* [H.] n. A martingale, a saddle girth.

జేవురు *jēvuru.* Same as జేనుగు.

జై jai

జైత్రము *jaitramu.* [Skt.] adj. Victorious, triumphant. **జైత్రుడు** a victor or conqueror. జయించువాడు.

జైనము *jainamu.* [Skt.] n. The Jain religion. **జైనుడు** a Jain.

జైవాతృకము *jaivātṛikamu.* [Skt.] n. A drug or medicament. ప్రతికించెడొకఔషధము. adj. Long lived. **జైవాతృకుడు** *jaivātṛikuḍu.* n. One who is long lived. దీర్ఘాయుష్మంతుడు. A physician వైద్యుడు. The moon చంద్రుడు.

జో jo

జోక్యము or **జోక్యము** *jōkyamu.* [Tel.] n. Connection సంబంధము. Risk, peril, hazard.

జోటి *jōṭi.* [Skt.] n. A sheet or blanket. దుప్పటి.

జ్ఞ gnya

జ్ఞప్తి *gnyapti.* [Skt.] n. Understanding, తెలివి, తెలుపు. Recollection. జ్ఞాపకము. నాకు అప్పుడు జ్ఞప్తి తప్పి పోయినది I was at that time out of my senses. అని నాకు జ్ఞప్తి లేదు I did not recollect it.

జ్ఞా gnya

జ్ఞాతము *gnyātamu.* [Skt.] adj. That which is known. తెలియబడిన. అజ్ఞాతము unknown అజ్ఞాతవాసము living incognito.

జ్ఞాతి *gnyāti.* [Skt.] n. A fellow heir; a cousin or kinsman on the father's side. దాయాదుడు, జ్ఞాతిత్వము relationship through common male ancestors. జ్ఞాతిత్వేపి సహోదరము rivalry such as exists between heirs.

జ్ఞానము *gnyānamu.* [Skt.] n. Wisdom, knowledge. తెలివి. Higher knowledge. Theology. మాతీతమయిన బుద్ధి. Philosophy. In some compounds it may be rendered supernatural. **జ్ఞానకాండము** *gnyāna-kāṇḍamu.* n. The doctrinal portion of the Vedas which contains the esoteric teaching relating to the spiritual knowledge. The doctrine of Faith as

opposed to that of Works. జ్ఞానదృష్టి *gnyāna-dṛishṭi.* n. Spiritual vision, supernatural intelligence, the prophetic eye: second sight. Clairvoyance. జ్ఞాననిద్ర *gnyāna-nidra.* n. A deep unnatural sleep, such as occurs in Mesmerism. Ecstasy. A metaphysical delirium which suspends the senses. యోగనిద్ర. జ్ఞానమార్గము *gnyāna-mārgamu.* n. The path of wisdom; the doctrine that salvation is to be obtained by means of meditation on, and the consequent union with the Supreme Spirit. జ్ఞానశరీరము *gnyāna-sarīramu.* n. The spiritual body: as distinguished from the corporeal body. (స్థూలశరీరము, or కార్యశరీరము.) జ్ఞానస్వరూపము *gnyāna-svarūpamu.* n. The spiritual form or image, invisible to the mortal eye. జ్ఞాని *gnyāni.* n One who possesses wisdom, a philosopher, a sage, a prophet, an inspired teacher. జ్ఞానియవుతాడు. జ్ఞానేంద్రియము *gnyānendriyamu.* n. An organ of perception. A supernatural sense, such as the power of perceiving spirits. See Tantra Rajam. XVII. 4. జ్ఞానేంద్రియములు senses of perception or knowledge as opposed to కర్మేంద్రియములు senses of action. The five senses of man as స్పర్శ Touch, చక్షువు Sight, శ్రోత్రము Hearing, రసన Taste and ఘ్రాణము Smell.

జ్ఞాపకము *gnyāpakamu.* [Skt.] n. That which makes known. తెలియజేయునది. Memory. జ్ఞాపకముచేయు to remind, to recall. నన్ను జ్ఞాపకముచేసినావా did you remind him about me? ఆమె జ్ఞాపకమా do you recollect it? జ్ఞాపిక *gnyāpika.* n A reminder. A notice.

జ్ఞేయ gnye

జ్ఞేయము *gnyēyamu.* [Tel.] adj. Knowable,

జ్యా jyā

జ్యా *jyā.* [Skt.] n. A bowstring. విల్లుత్రాడు. The earth. భూమి, భూమి.

జ్యాని *jyāni.* [Skt.] n. Old age, infirmity. ముసలితనము. Decay, పాడైపోవుట.

జ్యే jye

జ్యేష్ఠ *jyēshṭha.* [Skt.] n. The month Jyeshtha, (June, July.) ఒకమాసము. adj. Elder. జ్యేష్ఠకుమారుడు the eldest born. జ్యేష్ఠ n. Misfortune personified as a goddess దరిద్ర. జ్యేష్ఠాపూర్ణ A day in the month Jyeshtha, on which ploughing time commences. జ్యేష్ఠుడు the eldest man ముసలివాడు. అన్న బాడు.

జ్యో jyo

జ్యోతి *jyōti.* [Skt.] n. Light, radiance. తేజస్సు. In a mystic sense, internal illumination. The lights that dance before the eyes when dazzled or closed. A lump of paste, used as a meat offering A star నక్షత్రము. The eye కన్ను. The sun సూర్యుడు. జ్యోతిర్లత *jyōtir-lata.* n. An *ignis fatuus.* A ray of light. జ్యోతిరింగణము *jyōti-r-inganamu.* n. A firefly or glow-worm మిణుగురుపురుగు. జ్యోతిషము *jyōtishamu.* n. Astronomy, astrology. జోస్యము. జ్యోతిష్కుడు, జ్యోతిషీకుడు or జ్యోతిషీయుడు *jyōtishkuḍu.* n. An astronomer: an astrologer, a fortune teller. జ్యోతిష్మతి *jyōtish-mati.* n. A plant, the Balloon vine, or, the Heart-pea, or, the Winter Cherry, *Cardiospermum Halicacabum,* (Watts), also called ఉత్తరేణి, కవ్వపుదీసిన or దుస్సి.

chart or diagram. సూర్యచంద్రాది నక్షత్ర గ్రహములను చూపేపటము. **జ్యోతిస్సు** *jyōtissu.* n. Radiance. **జ్యోత్స్న** *jyōtsna.* n. Moonlight. వెన్నెల. **జ్యోత్స్ని** *jyōtsni.* n. A moonlight night. వెన్నెలరాత్రి.

జ్వ jva

జ్వరము *jvaramu.* [Skt.] n. Fever. చేలి జ్వరము ague and fever. పిత్తజ్వరము bilious fever. జ్వరాంతకము a specific against fever. (Rox: i. 275 Ainsl. ii. 114.) Quinine. జ్వరపట్ట the Calisaya Bark, the yellow bark of commerce, *Cinchona Calisaya* (Watts.) **జ్వరితుడు** *jvarituḍu.* n. A fever-stricken man, one suffering from fever జ్వరముగలవాడు.

జ్వలనము *jvalanamu.* [Skt.] n. Burning, fire మంట, అగ్ని. **జ్వలించు** *jvalintsu.* v. n. To burn మండు. To shine ప్రకాశించు. **జ్వలితము** *jvalitamu.* adj. Burnt. మండిన. Shining, illuminated. ప్రకాశించిన. **జ్వాల** *jvāla.* n. A flame, a blaze. మంట.

జ dza

జ *dza.* [Tel.] n. The letter *z.*

జంకు *dzanku.* [Tel.] v. n. To fear. భయపడు. To hesitate సంకోచించు. n. Fear, hesitation, fright. నిచ్చెన జంకుచున్నది the ladder is shaking or giving way. **జంకించు** *dzankintsu.* v. a. To frighten, to intimidate. బెదిరించు. **జంకె** or **జంకెన** *dzanke.* n. Fright, alarm, a threat. బెదిరింపు. జంకన చూపులు timid glances. జంకెయిచ్చి to frighten బెదిరించు.

జంగ *dzanga.* [Tel.] n. The calf of the leg. పిక్క. A stride. అంగ. జంగలిడుడు, **జంగ**లోను, or **జంగ** పెట్టు to take a stride. దాటు. **జంగ** చేయు to stride. **జంగగడ** *dzanga-naḍa.* n. A certain pace in horses. **జంగ**నడక striding, కాళ్ళుచాచి నడచుట.

జంగము *dzangamu.* [Tel.] n. (Lit. a sojourner) A Jangam. Name of a Saivite sect, the members of which wear the lingam.

జంగాళము *dzangaḷamu.* [Tel.] n. Length. నిడుపాటు. A fictitious or artificial emerald. Charitr. v. 1878.

జంగి *dzangi.* [Tel.] n. The spreading of fire. అగ్నిప్రసారణము.

జంగిడి *dzangiḍi.* [Tel.] n. A herd of cattle. పశువుల మంద. A herd of animals జంతు సమూహము. A headman or leader. నాయకుడు. ఏనుగుల జంగిడి a herd of elephants. సింహముల జంగిడి a herd of lions. ఆ. ii.

జంగు, జంగె or **జంగీయు** *dzangu.* [Tel.] n. A silver ornament or badge, fastened on the leg of a Jangam when he is first sent to receive alms. అంద, ముష్ట, ఒకమిద్ద వెళ్ళి.

జంగుపిల్లి *dzangu-pilli.* [Tel.] n. The serval: a spotted reddish wild cat. అడవిపిల్లి.

జంజెడ *dzandzaḍa.* [Tel.] n. A nail or screw-bolt.

జంజా *dzandza.* [Tel.] n. A multitude గుంపు, సమూహము.

జంజాటము *dzan-dzaṭamu.* [Tel.] n. Connection, relationship. తగులము, చేరిక.

"కని ఓటమితో వెల్లిపోవరు,
పాటనెయిన బలులచేసి బాలుతోనే
యాటలకుపోకయొక జేం
జాటంబునలేక భక్తిసలుపుదురా భూ." భార. i.

జంజాడి, జంజుడాడి, జంజుజాడి, జంజాలి or **జంజాళి** *dzandzaḍi.* [Tel.] n. A dagger with a gauntlet handle across the blade. పాదుసైనపుజంగలకత్తి. A swivel-gun.

జంట *dzanta.* [Tel.] n. A pair or couple. **జోడు, జేరు.** adv. Behind వెనుక; near దగ్గిర. బంటుగా with, along with. మూడుతాళ్లు బంటుగా మేలిపెట్టుట to twist three cords

together. జంటముక్కాలి (జంట+ముందు+కాలు+వి.) n. That which has twice three legs, i. e., a bee తుమ్మెద, పుప్పొడము.

జంటించు *dzantintsu.* v. a. To add or connect, annex, subjoin జంటించిమాట్లాడు to add word to word, to jabber. **జంటు** *dzantu.* v. n. To be in a string: to be connected together. **జంటపడు.** **జంటిన** joined. **జంటి** or **జంటీ** *dzanti.* n. Lace పరికపట్టె. **జంటికదిన** a boddice trimmed with lace.

జంట or **జంటి** *dzanta.* [Tel.] n. A wicked woman, a hag, a jade. భూర్తురాలు.

జంతిక *dzantika.* [Tel.] n. A kind of cake. ఒకవిధమైన భక్ష్యము. Also, an instrument for making those cakes. ఆ భక్ష్యమునుచేసే ఒకవిధమైన పనిముట్టు. **జంతికపుండు** a boil with many openings in it అనేకరంధ్రములు గల పుండు.

జంతె *dzante.* [Tel.] n. A weeding machine. **జంతెపట్టు** to weed a field with the weeding machine.

జంత్రము *dzantramu.* [from Skt. యంత్రము. n. An instrument, a machine. యంత్రము. A string సూత్రము. A doll moved by a string, a puppet. **జంత్రకాడు** *dzantrakadu.* n. One who moves dolls at a show by means of strings. సూత్రధారుడు. **జంత్రవాద్యము** instrumental music. **జంత్రగాత్రసంగీతము** instrumental and vocal music. **జంత్రపుబొమ్మ** a puppet, an automaton, a doll: a splendid image or beautiful figure.

జందెము or **జందియము** *dzandemu.* [Tel.] n. The sacred thread worn by the twice born castes in India. యజ్ఞోపవీతము, జన్నిదము. **వానికి జందెముపెట్టితిని** I drew a line across him (with my sword, meaning, I cleft him through the shoulder.) **బంగరు జందెము** a gold thread worn in lieu of a cotton one on solemn occasions.

జంపఖానా *dzampa-khana.* [H.] n. A carpet.

జంపము *dzampamu.* [Tel.] n. A piece of rope or leather thong to which a stirrup is tied. అంకణమున్ని కట్టిచేసే దారము లోనుగుపది.

జంపాడు *dzampadu* [Tel. జంపు+అడు.] v. n. To swing. B. X. 281. To move. కదులు.

జంపాలు *dzampalu.* [Tel.] n. A lullaby, a cradle song. జోలపాట.

జంపు *dzampu.* [Tel.] n. Length. పాడుము. Procrastination. ఆలస్యము. Thinness సన్నదనము. A long gold jewel with pendant pearls worn on the ear. adj. Long. విడివిడ్డుల. **జంపుకురులు** long tresses. **జంపుపడపు** *dzampu-nadapu.* v. a. To procrastinate.

జంపె *dzampe.* [Tel.] n. Slow time in music. *Andante.* మధ్యమోత్తరములకాలము.

జంబి or **జమ్మి** *dzambi.* [Tel.] n. The tree called *Mimosa suma.* Rox. ii. 563.

జంబు or **జేము** *dzambu.* [Tel.] n. A bulrush: sedge. **జేమ్మగూడ** or **జంబుగూడు** a cope made of this, worn by fisherman and others against rain. **జంబేరు** *dzamb-eru.* [జంబు+ఏరు.] n. The river జంబూ. A river of gold said to flow from the Mountain Méru.

జక్కర *dzakkara.* [Tel.] n. A river. నద. **జక్కరరాజు** the ocean సముద్రము.

జక్కలించు *dzakkalintsu.* [Tel.] v. t. To ridicule. వెలివేయు. **జక్కలింపు** *dzakkalimpu.* n. Jeering, quizzing.

జక్కవ Same as చక్రవాకము. **జక్కవనోము** the moon చంద్రుడు. **జక్కవలకాడు** the sun సూర్యుడు.

జక్కి *dzakki.* [Tel.] n. A horse. గుర్రము. A grindstone. తిరుగలి.

జక్కిలించు *dzakkilintsu.* [Tel.] v. n. To be bound as regards the law or duty కట్టు బడు.

జక్కిగి *ḍzakkigi*. [Tel.] n. (A term in music) A flourish, a grace. Vish. vii. 292. An actor's garb or masque. Auties: a sort of wild dance. ఒకవిధమైన ఆట. R. ii. 133.

జక్కిని *ḍzakkini*. [Tel.] n. A woman who dies in the matron state, not as a widow. మృతిచెందువాహిని. Name of Kubera's wife కుబేరుని భార్య. **జక్కీపీడు** *ḍzakkin-eḍu*. [జక్కిని+ఈడు.] n. Kubera కుబేరుడు.

జక్కులవాండ్లు *ḍzakkula-vāṇḍlu*. [Tel.] n. plu. A certain caste of conjurors or wizards, who worship the goddess Kāmeswari or Circe. **జక్కులు** *ḍzakkulu*. n. plu. Demigods or nymphs, attendants on Cubera. యక్షులు. **జక్కులరేడు** Kubera.

జక్కువ Same as **జొక్కువ**.

జగడము *ḍzagaḍamu*. [Tel.] n. A dispute, a quarrel. కలహము. War, a battle, యుద్ధము. **జగడగొండి** or **జగడగంటి** *ḍzagaḍa-goṇḍi*. n. A scold, a termagant, a virago. కలహశీలురాలు. **జగడమాడు** *ḍzagaḍamāḍu*. v. n. To fight: to quarrel, to wrangle. కలహించు. **జగడమాము** a quarrelsome person. **జగడించు** *ḍzagaḍiṁchu*. v. n. To quarrel or fight. To fight a battle. యుద్ధముచేయు.

జగతి *ḍzagati*. [From Skt. జగత్.] n. A raised verandah. అరుగు. జగతులు places, parts, ప్రదేశములు. **జగము** *ḍzagamu*. [From Skt. జగత్.] n. The world. లోకము, జగమునకన్ను the eye of the world, i. e., the Sun సూర్యుడు, జగన్నేత్రుడు. జగమునట్టిను the relation of the world, i. e., the Sun సూర్యుడు. లోకబాంధవుడు. జగమునల్లి the mother of the world, i. e., Laksmi లక్ష్మీ లోకమాత. **జగ** *ḍzaga*. [Short for జగము.] adj. Noble, fine, matchless. జగదొంగ a great thief. జగవీరుడు a heroic trooper. **జగజంత** *ḍzaga-ḍzaṇṭa*. n. A jade, a vile woman. వేశ్యాస్త్రీ. **జగజంపు** *ḍzaga-ḍzaṁpu*. n. Greatness. Excess. Delight. A row of pearls. పెద్దకుచ్చు. **జగజెంపుజిగి** కెంపు a very brilliant ruby. అధికకాంతిగల కెంపుమణి. T. ii. 107. iv. 60. A. vi. 181. Vasu. iii. 115. **జగజెట్టి** *ḍzaga-jeṭṭi*. n. A prize-fighter: a wrestler: a hero. M. VII. iv. 179.

జగా Same as **జగ**.

జగిలె or **జగ్గిలె** *ḍzagile*. [Tel.] n. A settle or stone bench. అరుగు. Chikk. i. 62.

జగిలెడు or **జగిలెకాడు** *ḍzagileḍu*. [Tel.] n. A fellow son-in-law. తోడియల్లుడు.

జగ్గు *ḍzaggu*. [Tel.] n. Brightness. తళుకు. Grace, prettiness. అందము. T. iii 131. H. ii. 159. iv. 179. **జగ్గున** prettily. T. iv. 159. **జగ్గ జగ్గున** very prettily. **జగ్గన** పించు to perform grandly. **జగ్గుతనము** *ḍzaggu-tanamu*. n. Prettiness, grace. H. v. 101.

జజాయి *ḍzaḍzāyi*. [Tel.] n. A kind of cannon. ఒకవిధమైనఫిరంగి.

జజ్జర or **జాజర** *ḍzaḍzara*. [Tel.] n. Deception. వంచన. **జజ్జరకత్తె** or **జాజరకత్తె** a deceitful woman వంచకురాలు. **జజ్జరకాడు** a cheat, deceiver, వంచకుడు.

జజ్జు *ḍzaḍzu*. [Tel.] n. The state of being much torn. మిక్కిలిచిరిగి. A flaw in an emerald. adj. Old, worn, tattered, threadbare, trite. జట్టిజజ్జులు mere tatters.

జట్టి *ḍzaṭṭi*. [Tel.] n. Price, earnest money: పెల. A bargain, a contract, an agreement. Sale అమ్మకము. A monopoly. Forestalling. A species of loan on mortgage. **జట్టికాడు** a middleman, క్రయనిర్ణయము చేసికొన్నవాడు; a buyer కొనువాడు; one who buys in order to sell to profit కొని అమ్మువాడు. **జట్టిపెరము** a wholesale purchase. **జట్టుకోను** or **జట్టితీసుకోను** *ḍzaṭṭi-koṇu*. v. t. To buy పెలకు తీసుకొను. **జట్టియిడ్చు** *ḍzaṭṭi-yiḍchu*. v. t. To sell wholesale. అమ్ము, విక్రయించు.

జట్టింక *dzattiṅga.* [Tel.] n. A thief. దొంగ.

జట్టు *dzaṭṭu.* [Tel.] n. A crowd (of men); a party జనసమూహము.

జడ *dzaḍa.* [Tel.] n. Hair plaited or braided in chains, matted hair. The finishing twist or plait of a straw roof. The mane of a lion. **జడకట్టు** or **జడగొను** *dzaḍa-kaṭṭu.* v. n. To be plaited, to form into plaits. **జడదారి** *dzaḍa-dāri.* n. A hermit or anchorite with matted locks. జానపస్థుడు. **జడబంధనంది** ముడి. **జడబిళ్ళ** *dzaḍa-biḷḷa.* n. A head ornament worn by Hindoo women over their plaited hair. **జడముడి** *dzaḍa-muḍi.* n. The knot of hair behind the head. **జడలమృగము** the maned beast, i. e., a lion. సింహ.

జడక *dzaḍaka.* [Tel.] n. A blanket. కొంప.

జడపు *dzaḍapu.* [from Skt. జడత్వ.] n. Awkwardness, stupidity, apathy, laziness. మూర్ఖత్వము, బద్ధకము. **జడపుపడు** *dzaḍapu-paḍu.* v. n. To become dull or lazy. B. viii. 458. బలహీనుడై సొమ్మసిల్లు.

జడి *dzaḍi.* [Tel.] n. A flood, a stream, a gush, a torrent of rain, tears or words. వాగు. L. ii. 65. iv. 73. Trouble బాధ. ND. prof. 139. adj. Constant, continuous నిరంతరము, ఎడతెగని. **జడిగొను** *dzaḍi-gonu.* v. n. To stream, to pour in a sheet or torrent. నిరంతరమును. జడిగొనినది కని, జడిగొని it rained in floods. To be excessive అతిశయించు. **జడిగాడ్పు** *dzaḍi-gāḍpu.* n. A strong wind.

జడియు *dzaḍiyu.* [Tel.] v. n To fear, to be afraid. భయపడు. To move about సంచరించు. To move aside తొలగు. To sound మ్రోగు. v. a. To push త్రోయు. To parry a blow నివారించు, అడ్డగించు. To beat కొట్టు. Also, to flower. పుష్పించు. A. v. 137. **జడిపించు** *dzaḍipiṁchu.* v. n. To frighten, threaten, or alarm. **జడుపు** *dzaḍupu.* n. Fear, fright. భయము. Also, in spelling, one consonant written below another; when two come together, without the intervention of a vowel. The mark of an aspirate. **జడ్డన** suddenly తటాలున.

జడ్డి *dzaḍḍi.* [Tel.] n. A pole, on which a weight bound in the middle is borne by two men. **జడ్డిపెట్టె** a large box thus borne on a pole. **జడ్డియీటె** *dzaḍḍi-y-iṭe.* n. A spear with a handle in the middle.

జడ్డిగము or **జడ్డుగము** *dzaḍḍigamu.* [Tel.] n. The funnel on the top of a drill plough. Vij. iii. 29. Pride మదము. నీ జడ్డిగము ఊడ కొట్టుదాను I will knock your top off.

జడ్డు *dzaḍḍu.* [Tel.] n. Drowsiness, exhaustion మాంద్యము. Disease జాడ్యము. A lie, a falsehood. అబద్ధము. Connection తెగులు. **పోక జడ్డులేక** no connection తెగులు, సందు సొందు. **జడ్డుపడు** to become dull or inactive జడతిరోధము.

జత *dzaṭa.* [Tel.] n. A pair; a set, జోడు. Similarity, సాదృశ్యము. A match, an equal; a fellow. **వా జతను వచ్చినవాండ్లు** those who came with me. **అవి వాకు చూస్తిగా పోయినాటితో** జతే they are as good as lost to me. adj. Equal. **జతపడు** *dzaṭa-paḍu.* v. n. To agree, unite, suit, combine. వానిక జతపడినారు they joined him. ఆ పని జతపడలేదు the business did not succeed.

జతనము, జతవ or **జతము** *dzaṭanamu.* [from Skt. యత్నము.] n. An endeavour, attempt, effort, exertion. ప్రయత్నము. The design or plan of a picture or a carpet. ఉపాయము. **జతనపడు** or **జతపడు** *dzaṭana-paḍu.* v. n. To be ready. సిద్ధమగు. To try యత్నించు. **జతనపరుచు** to get ready సిద్ధపరుచు.

జతి *dzaṭi.* [Tel.] n. Harmony in music. గాన నాట్యయోగ్య శబ్దసంఘటన.

జతిగెలు *dzatigelu.* [Tel. జత+తీగలు.] n. The small ropes that go round bullock's necks and are tied to the yoke.

జత్తు *dzattu.* [Tel.] n. An armlet. M. iv. i. 219.

జద్దు *dzaddu.* [Tel.] n. Hard-heartedness, want of feeling. కఠినహృదయత్వము.

జనుము *dzanumu.* [Tel.] n. The jute-plant. జనుపనార or జనపనార the jute fibre.

జన్నడు *dzannadu.* [Tel.] n. The name of a certain horse. ఈ పేరుగలగుర్రము.

జన్నము *dzannamu.* [from Skt. యజ్ఞము.] n. A sacrifice, a ceremony, in which oblations are presented. యజ్ఞము, వేలిమి. జన్నపుచుక్క a star or constellation on whose appearance sacrifices (యజ్ఞములు) are to be performed. మఘానక్షత్రము. జన్నపుతిండి one who eats at a sacrifice, i. e., a god, వేలుపు. జన్నపుగోంగ *dzannapu-gonga.* n. One who steals sacrifices, i. e., Siva. క్రతుధ్వంసి. జన్నపుతూజ్జే *dzannapu-t-oddza.* (జన్నము+ఒజ్జ.) n. The priest who presides at a sacrifice. ఋత్విజుడు. జన్నావు *dzannavu.* n. A cow that is consecrated.

జన్ని *dzanni.* [Tel.] n. Delirium. A sort of fit, convulsions. సన్నిపాతము. ఆమెకు జన్ని వచ్చి పడిపోయినది she fell down in a fit.

జన్నిదము *dzannidamu.* [Tel. from Skt. యజ్ఞము.] n. The sacred thread. యజ్ఞోపవీతము.

జన్నియ or **జన్ని** *dzanniya.* [from Skt. యజ్ఞము.] n. A consecrated thing. దేవతలనుద్దేశించి దెత్తి విడువబడినవస్తువు. A cow or ox so dedicated. A vow వ్రతము. adj. Consecrated. జన్ని ఆవు a cow that is consecrated. (See under జన్నము.) జన్నిపడుచు a girl that is presented to a temple as a courtezan. జన్నిపట్టు or జన్నియవిడుచు to consecrate and release a bull calf. జన్నియాతెట్టు a date tree set aside as consecrated.

జప్తీ *dzapti.* [H.] n. Attachment of property.

జబర *dzabara.* [Tel.] n. An areca blossom. పోకపట్ట.

జబురుకోను *dzaburu-konu.* [Tel.] v. a. To devour.

జబురుజెంగ *dzaburu-dzangi* [Tel.] n. A kind of small cannon. ఒకవిధమైన చిన్న ఫిరంగి.

జబ్బ *dzabba.* [Tel.] n. The shoulder. భుజము. The hip, or outer part of the thigh. జబ్బయెముక the shoulder blade.

జబ్బు *dzabbu.* [Tel.] n. Weakness, sluggishness, inactivity మందిమ. Disease, illness, sickness రోగము. వానిన్యవహారిము కానా జబ్బుబారి వచ్చినది his business has decreased or fallen away. జబ్బుచేయు to make one sick, to cause sickness. జబ్బు adj. Weak, slow, stupid, infirm. Flat, spiritless, as bad poetry. జబ్బుకవి a poetaster. జబ్బుకావ్యము a poor poem అది జబ్బుసంవత్సరము that was but a poor year. జబ్బుగా *dzabbu-gā.* adv. Slightly weak. జబ్బుపడు *dzabbu-padu.* v. n. To fall ill, to become sick. మందిమగు.

జమ *dzama.* [H.] n. A collection of money. Total. జమాకర్చు income and expenditure. జమాబంది the yearly settlement of accounts made by a revenue officer under the ryotwari system.

జమట or **జంట** *dzamaṭa.* [Tel. locative case of జమలి.] n. Double. జమటపాత a double fold. జమటపాత a fold of cloth worn as a glove by faleoners, when they have a hawk perched on the hand. HK. ii. 84.

జమిలి or **జమలి** *dzamili.* [Tel.] n. A pair, a couple. adj. Double, paired, coupled. జమిలిమాటలు stuttering words, stammering. జమిలిమకారము double M: the letter మ్మ. జమిలింపు *dzamil-inṭsu.* v. n. To redouble or increase (as fear or shame). జమిలి పురుగు "the double three footed" insect, i. e., a bee. A carpenter bee. తుమ్మెద.

జమిలిక, జమడిక, జమళిగ or **జమురిక** *dzami-lika.* [Tel.] n. A kind of tabor, a drum. ఆనద్ధము. H. iii. 38.

జమి or **జమిను** *dzami.* [H.] n. A zemindar's landed estate. **జమిందారుడు** *dzamindarudu.* n. A zemindar or landlord. **జమిందారి** *dzamindari.* n. A zemindari estate which has to pay a permanent revenue to Government.

జమునాణము *dzamu-kāṇamu.* [Dekhani.] n. A carpet. Swa. v. 47. జంపఖానా.

జమురాయి, జమురాడి or **జమురళ్ళు** *dzamu-dāli.* [H.] n. A large musket, a wall piece or swivel. A broad sword విడుపుపరుశోలకత్తి, యమధార. R. ii. 22.

జమురుడు *dzamuḍu.* [from Skt. యముడు.] n. Yama, the regent of the world below, and the judge of departed souls. **జమురి కొలువుకూటము** Yama's court. **జమురెక్కిరంతే** A buffalo (because it is the steed of Yama. **జమురెన** the South. యమునిక్కి.

జమురాడి or **జమురళ్ళు** *dzamu-dāḍi.* Same as **జమురోలి.** (q. v.)

జమున *dzamuna.* [from Skt. యమున.] n. The river Yamuna or Jumna. **జమునయ్య** The sun, as being the father of Jumna.

జములు *dzamulu.* [Tel.] n. A couple. **జమిలి.**

జమ్మి *dzammani.* [from *Yemen* in Arabia.] n. A horse. G. iii. 134.

జమ్మి *dzammi.* [from Skt. శమీ.] n. A kind of tree. *Mimosa suma.* Rox. ii. p. 563.

జమ్ము *dzammu.* [Tel.] n. A bulrush. **జమ్ము చెట్లేరు** (జమ్ము+ఏరు.) the river Jambu.

జర *dzara.* [Tel.] n. The hasp of a knife. కత్తిపరుశో.

జరగను, జరపు See under **జరుగు.**

జరజర *dzara-dzara.* [Tel. anuk.] n. A crashing rustling sound of dragging. adv. At once, quite, entirely. Aloud.

జరఠ *dzaraṭa.* [Tel.] n. Another form of **జేలాడు.**

జరబాజీ *dzara-bāḍzu.* [H.] adj. Woven with silver lace. వెండిపరకలోనేసిన.

జరము *dzarabu.* [Tel.] n. Fried flour. పేలపిండి.

జరభి *dzarabhi.* [Tel.] adj. Wicked, guileful. మోటిదాడు. M. iv. iii. 16. HD. ii. 1102.

జరి Same as **జరీ.**

జరిచిపంది *dzarini-pandi.* [Tel.] n. The mouse deer.

జరిబిళ్ళ *dzari-billa.* [Tel.] n. A piece of wood like the sheave of a pulley, used by weavers in stretching their webs.

జరీ *dzari.* [Tel.] n. Silver or gold lace. పరి.

జరిన or **జరిలున** *dzarina.* [Tel.] adv. Quickly. శీఘ్రముగా.

జరుగు or **జరగు** *dzarugu.* [Tel.] v. n. To slip, creep, or slide. To pass or change the place. To flee. To pass, elapse, expire as time. To move on, get on. To be current or usual. To occur, happen. **జరిగినది** a real occurrence, a fact, a thing that happened. **ఇది లేక నాకు జరుగదు** I cannot get on without this. **ఆ భూమి నాకింక జరుగుతున్నది** that land is in my hands. **జరుగుతీరినా** as usual. **అతడు జరిగిపోయినాడు** he departed, i. e., died. **అక్కడ జరుగక వచ్చిని** as I could not subsist there I came away. **జరుగుచుండే** passing, elapsing. (lit: what slides). **జరుగుబాటు** or **జరుగుబడి** *dzarugu-baṭu.* n. Living, subsistence, జీవనము. **జరుగుబాటుగానుండే** substantial; well-to-do. **జరుగుదము** slipperiness **జారుడు.** **జరుపు** or **జరపు** *dzarapu.* v. a. To pass or spend as time. To put off, procrastinate. To push on, move forward. To do, perform. జరుపుడు procrastination. **జరుపుకొనుట** జరుపుట. **జరిగించు** *dzarigintsu.* v. a. To conduct, transact, carry on (business, &c.) To execute, fulfil, commit,

perpetrate, celebrate, perform. అల్లరి జరి పించు to raise a disturbance.

జర్రున *dzarru-na.* [Tel.] adv. Quickly. శీఘ్రముగా.

జలక్కి or **సెలక్కి** *dzalakki.* [Tel.] n. A sort of hawk; a goshawk. Swa. iv. 83.

జలకము *dzalakamu.* [Tel.] n. Water. ఉదకము. A bath స్నానము. **జలకమాడు** *zalakam-adu.* v. n. To bathe. స్నానము చేయు. **జలగడుగు** *dzala-gaduga.* (జలకము+కడుగు.) v. n. To wash earth for gold, diamonds, &c. **జలగరి** or **జలగడుగుల వాడు** *dzalagari.* n. One belonging to the caste of gold finders, who search for gold in drains and in the sweepings of goldsmith's shops. BD. vii. 844.

జలగ or **జలగ** *dzalaga.* [Tel.] n. A leech.

జలజల *dzalajzala.* [Tel. anuk] adv. Aloud, audibly, clanking, ringing, rippling, &c. జల జలమన్నది it throbbed fiercely.

జలతారు *dzalataru.* [Tel. జలకము+తారు.] n. Gold or silver lace. జరీ, సంగ.

జలదరము or **జలపరము** *dzala-daramu.* [Tel.] n. Trembling కంపము. **జలదరించు** or **జలపరించు** *dzalatar-intsu.* v. n. To shudder, tremble. To be in a fright. P. iii. 213. HD. i. 1185. KP. iii. 20. కంపించు, భయపడు. To be set on edge, as the teeth.

జలవారి or **జల్వారి** *dzala-vari.* [Tel. జలకము+దారి.] n. A drain: తూము.

జలపోత or **జలపోసనము** *dzala-pota.* [Tel. జలకము+పోసనము.] n. Gilding with gold leaf.

జలుగ or **జెలుగు** *dzaluga.* [Tel.] n. A species of fish akin to the Salmon, *Odoe, sciæna lineata.* A sort of tree, called *Æschynomene sesban.* Rox. iii. 333 and 337. The species మంచి జలుగ is *Æschyn. procumbens.*

జలుబు *dzalubu.* [Tel.] n. A cold or catarrh. శైత్యము. **జలుబు చేయు** *dzalubu-cheyu.* v. n. To catch cold. నాకు జలుబుచేసినది I have caught cold.

జలేరి *dzaleri.* [Tel. జలకము+ఏరి.] n. The trench part of a lingam image. పానపట్టము.

జల్ల *dzalla.* [Tel.] n. A manger. A long, narrow basket used for the body of a cart. A fish; the river mullet: ఆకుజల్ల is one kind.

జల్లసు or **జల్లమను** *dzallasu.* [Tel. జల్లు+అను.] v. n. To shudder, twitter. To thrill, to tingle or glow all over, to feel a pang, terror, &c. ఆమె హృదయము జల్లమన్నది her heart shuddered. జల్లమనుట a pit a pat, palpitation. జల్లన thrillingly, like an electric shock.

జల్లి *dzalli.* [Tel.] n. Shivers, small bits. A whisk made of the tail of the cow of Tartary: సనరము, చామరము. That animal itself. నమ్మకమైనము. A tassel. మిమ్మ. A curtain తోలు. Incoherent talk, a farrago of nonsense. అసత్యసంసనము. ముత్తెపు జల్లి powdered pearls. దొంతర జల్లి బొంత a patchwork. జల్లిగానుండే hirsute, as a branching root. adj. Separated, shivered, broken, incoherent. False అసత్యము. జల్లి కాడు a liar అసత్యమాడువాడు. జల్లితోక a bushy tail like that of a horse. జల్లినీడ a broken shade as that of leaves. జల్లుముత్తెములు seed pearls. జల్లి పెండెము a kind of jewel worn on the foot పాద భూషణవిశేషము. జల్లిమూకుడు a pan with holes చిల్లులుగలమూకుడు. జల్లివేరు a tassellated root. **జల్లిపల్లి** *dzalli-polli.* n. Babble, incoherent jabber. **జల్లించు** *dzallintsu.* v. a. To sift in a sieve జల్లించు. To flow కారు. **జల్లు** *dzallu.* n. A shower, a drizzle, a sprinkling. **జల్లుము** Same as జల్లను. **జల్లెడ** *dzallada.* n. A sieve (from జల్లు a sprinkle.) The skirt, of a dress. జల్లెడలాగ అయిపోయినది it became very thin. **జల్లెడ** *dzallede.* n. A whisk. జల్లి.

జళిపించు or **జడిపించు** *ḍzaḷipiṁtsu.* [Tel. from జడిచు.] v. t. To frighten. **జడియ జేయు.** To shake అదించు. **జళుకు** *ḍzaḷuku.* n. Tremulousness, timidity, alarm. The gleam of the eye, **జళుకుచూపులు** glancing eyes. Vasu. iv. 17. Fright బెదురు. Chaff పొట్టు.

జవ *ḍzava.* [Tel.] n. The edge of a round jewel worn on the head. **జడబిళ్లలోనగు** వానికి మట్టు వేర్పరచెడి అంచు. **జవపట్టు** *ḍzava-kaṭṭu.* v. a. To set or frame. **జవ పట్టిపీట** a reeded or inlaid stool.

జవజవ *ḍzava-ḍzava.* [Tel.] n. A quivering sound. మెఱుపటంయమునకరణము. adv. Tremulously, violently (trembling or shaking.

జవటు or **జవర** *ḍzavaṭa.* [Tel.] n. A net-like substance, which surrounds the palmyra tree. Fibres, the reticulation at those parts whence the branches expand.

జవదాటు *ḍzava-ḍāṭu.* [Tel.] v. t. To transgress, to disobey. మీరు, అతిక్రమించు. "అన్నమాట జవదాటక." రామా. i.

జవనిక *ḍzavanika.* [Tel.] n. A screen. తెర వీర.

జవర *ḍzavara.* [Tel.] n. The fibres, in a palmyra tree. See జవటు. adj. Straight. ఋజువు. Soft మృదువు. **జవరగా** *ḍzavaragā.* adv. Straightway, quickly. DRB. 428. **జవరతనము** or **జవరమ** *ḍzavara-tanamu.* n. Straightness: smoothness, ఋజుభావము, మృదుత్వము. **జవరము** thickness. తిరుగుదనము.

జవరాలు *ḍzava-r-ālu.* [Tel. **జవ్వని**+ఆలు.] n. A damsel, a young woman. పడుచుది.

జవళి or **జవిళి** *ḍzavaḷi.* [Tel.] n. A new cloth. **జవిళి అంగడి** a clothier's shop. Drapery, a draper's shop. **జవిళిదాడు** a draper.

జవాజి or **జవాది** *ḍzavāji.* [Tel.] n. Civet: See చువుడు. కర్ర జవ్వాజి stick civet that is found adhering to twigs. సుగుమదము. **జవాదిపిల్లి** *ḍzavāḍi-pilli.* n. A female civet cat.

జవుకు *ḍzavuku.* [Tel.] v. n. To waggle, to be loose, as a stake, to become soft, as a boil. To rot. **జవుకైన** loosened. Rotten.

జవ్వనము *ḍzavvanamu.* [from Skt. యౌవనము.] n. Youth, juvenility. పడుచుదనము. **జవ్వని** *ḍzavvani.* n. A damsel, a maiden.

జవ్వాజి or **జవ్వాది** *ḍzavvāji.* [Tel.] n. Civet. **జవ్వాజిపిల్లి** *ḍzavvāji-pilli.* n. A civet cat. కర్ర జవ్వాజి See under **జవాజి**. **జవ్వాజిమంకెలు** *ḍzavvāji-raṅkelu.* n. The name of a sort of grain.

జవ్వాడు *ḍzavvāḍu.* [Tel. **జవ**+ఆడు.] v. n. To shake, quiver. To struggle, toss about, writhe. Swa. iv. 7.

జవ్వి *ḍzavvi.* [Tel.] n. The hair of a horse's tail. Horsehair. గుఱ్ఱపుతోకవెండ్రుకలు.

జవ్వు *ḍzavvu.* [Tel.] n. Beauty, bloom.

జా ḍzā

జాగరము, జాగరణము or **జాగారము** *ḍzāgaramu.* [Tel.] n. A vigil or wake: sitting up all night. రాత్రి మేలుకొనియుండుట. Waking, watching, watchfulness. Kalah. ii. 134. Vasu. iv. 121. **జాగరించు** *ḍzāgariṁtsu.* v. n. To wake, watch, sit up all night.

జాగ *ḍzāga.* [Tel.] adj. Great అధిక. n. Room, space, ఎడము, స్థలము.

జాగిలము, జాగిలాయి or **జాగిలాయి** *ḍzāgilamu.* [Tel.] n. A sort of dog for hog hunting. A hound. వేటకుక్క.

జాగు *ḍzāgu.* [Tel.] n. Delay: ఆలస్యము. పడజాగులుపెట్టు to trifle, to idle. **జాగుపడు** to be idle.

జాజెము or **జాజొము** *ḍzāḍzamu.* [Tel.] n. Different kinds of corn sprouts thrown into a palanquin on marriage occasions. పాలికలందుపోసెడి నవధాన్యముల మారు.

జాజెర or **జెజ్జర** *ḍzāḍzara.* [Tel.] n. Deception మోసము. **జాజెలపల్లిక** *ḍzāḍzala-pallika.* n. A marriage palanquin.

జాజి or **జాది** *dzāji*. [Skt.] n. A nutmeg tree. The great flowering jasmine.

"తేఁ జాజియొక్క చెకాని సకలసుమ
విసరసంబదచేసొ ప్పె వసుధయెల్ల."
Sumanda Parin. iv. 22.

జాజికాయ *dzāji-kāya*. n. A nutmeg. జాజికాయపెట్టె a spice box: జాజికాయపూల or జాజిపూల the name used for dealwood. నీరుజాజి a plant called అగ్నిజ్వాల. **జాజిపత్రి** *dzāji-patri*. n. Mace. **జాజిపువ్వు**.

జాజు or **జాము** *dzāḍzu*. [Tel.] n. Redness. Red chalk, red colour made of lac. P. iii. 266. కావిరంగు, దేనురు. **జాజొ** పాయు to become red ఎర్రగాను. Swa. ii.

జాటి or **ఝాటి** *dzāṭi*. [Tel.] n. A whip, a scourge. చేటుకు, కొరడా.

జాడ *dzāḍa*. [Tel.] n. A mark, a trace, a sign. గురుతు. A track త్రోవ. Manner విధము. ఆడుగులజాడ the marks of footsteps. వీడు తండ్రిజాడగానున్నాడు he resembles his father. ఆ జాడ విడవడు he will not leave off those practices. **జాడలుకట్టు** or **జాడలు** విచారించు to trace out. **జాడగామాఁపు** to show a trace, to give a hint, to shew secretly or indirectly. **జాడగాచెప్పు** to give a hint. **జాడగాపోవు** to steal off. **జాడ కాడు** *dzāḍa-kāḍu*. n. One who can trace the way త్రోవ గుర్తుగనివాడు.

జాడ *dzāḍa*. [Tel.] adj. To the root, entire. సమూలము. **జాడచేయు** *dzāḍa-chēyu*. v. t. To exterminate, to root out. నిర్మూలముచేయు.

తిరితిపులాడు *tiri-tipu-l-adu.* [Tel.] v. n. To be fond of, to be silly, to dote upon. HD. ii. 482. To struggle పెనగులాడు.

తిరిపము or **తిరపెము** *tiripamu.* [Tel.] n. Alms, what is given in charity. భిక్ష. **తిరిపెగాడు** or **తిరపరి** *tiripe-gādu.* n. A beggar. భిక్షకుడు. **తిరిపగొట్టు** *tiripa-gottu.* n. A shameless beggar. బిక్షమునకై భిక్ష పెట్టువాడు. **తిరిగు** *tiriga.* v. n. To live by alms. భిక్ష పెత్తు, భిక్షించు. HD. ii. 1247. To beg abjectly. దీన్నాతిని చూచించు. ఆర్థాకమునం దమ దిసిసీవాండ్ల మాలుంగ తిరియ లలయుము సుమ్మా" Kuchēlo. iii. 105.

తిరివడు *tiri-vadu.* [Tel. తిరి+పడు.] v. n. To fly, to be routed, worsted, put to flight, or driven back. To be confused. కలతపడు. **తిరివెట్టు** *tiri-vettu.* v. t. To confuse. కలతపరచు.

తిరీటము *tiritamu.* [Skt.] n. A crown. కిరీటము.

తిరు *tiru.* [A Tamil word for Skt. శ్రీ] adj. Blessed or holy. (This is used in a variety of ways by Vaishṇavites.) **తిరుకాపు** *tiru-kāpu.* n. Adorning the god. దేవతనలంకరించుట. **తిరుకొలను** a sacred tank, పుష్కరిణి. **తిరుమణ్ణము** the sacred powder used to mark the forehead by the Vaishṇavites, శ్రీమణ్ణము, **తిరునామము**, వైష్ణవనామ్రం. **తిరుమణి** [మణి=మన్ను] the sacred earth, a kind of white clay used in making the sectarian mark (నామము). **తిరుమూడ** a small basket in which the తిరుమణి and other things are kept. **తిరుపతి** *tiru-pati.* n A town, Tripati తిరుపతి. **తిరుముజ్జనము** *tiru-mujjanamu.* n. The sacred bath given to an idol. దేవతాస్నానము. **తిరుమన్ను** same as తిరుమణి. **తిరుమాళిగ** *tiru-māliga.* n. A Vaishṇavite's word for a house (వైష్ణవపరిభాషయందు) గృహము.

తిరుగలి *tirugali.* [Tel.] n. See under తిరుగు.

తిరుగు *tiruga.* [Tel.] v. n To turn, rove, roam, travel. కంపరించు. To be giddy. పరిభ్రమించు. To go back. వెనుకకుమరలు. To come again. మరలవచ్చు. To cease, go off, as disease, be revoked, as an order. To fail, miss, be fruitless, to break one's faith. ఆతడు ఈ పనిలో తిరిగినాడు he was engaged in this business. వానికి ఒళ్ళు తిరికినది he felt giddy, be was sick, or vomited. మధ్యతిరుగు to intercede, act between others, be an agent. వానికి మాట బాగా తిరుగదు he does not pronounce well. ఆ మాట నా నోట్లో తిరగదు I cannot pronounce that word. కావలితిరుగు to stand sentry. తిరుగుదీయు to tamper with or corrupt a witness. తిరు మాటకు తిరుగులేదు you are supreme: your word is law. హుండి తిరిగిపోయినది the bill was dishonoured. చుక్కలు తిరికినవి the stars have turned, i. e., it is past midnight. **తిరుగాణి** (తిరుగు+ఆణి.) a screw. సందుల తిరిగి they went round by the alleys. **తిరుగు** v. a. To go round, encircle. పరివేష్టించు. **తిరుగు** or **తిరుగుడు** *tiruga.* n. A turning, a turning back, తిరుగుట, ప్రతిగమనము. A change మారుపాటు. A screw, a rivet, a carpenter's vice. మర. A bend, or turn (as in a road). The point on which an affair turns. **తిరుగుబండి** a return cart. కొక్కాలో తిరుగుడు మర్మము or తిరుగుబ్బిడియని there is a difficulty, a question, a point to be cleared. **తిరుగుడుగిల** or **తిరుగుడుమొక్క** a screw, మర. **తిరుగుడు పువ్వు** *tirugudu-puvvu.* n. The turning flower, i. e., the sun flower. A sort of gold jewel worn by women. **తిరుగుడుత్రాడు** a noose, ఉరి, ఉచ్చు. **తిరుగుడుపాటు** *tirugudu-pātu.* n. A turn. మరుగుట. వ్యాధి తిరుగుడుపాటు నా నున్నది the disease is on the turn. **తిరుగుడుపడు** to turn, to be giddy పరిభ్రమించు. **తిరుగుడుపాటు** *tirugudu-pātu.* n. Rebellion, resistance. **తిరుగుబడు** or **తిరగబడు** *tiruga-badu.* v. t. To turn against, to rebel against, to oppose, to attack angrily. **తిరగబాటు** or **తిరుగబాటు** *tiruga-bāṭu.* n. Disobedience, rebellion, turning against. **తిరగబోయు** or **తిరుగబోయు** *tiruga-bōyu.* v. a. To spice, or season (a curry). **తిరగబోత** or **తిరుగబోత** *tiruga-*

bōla, n. Seasoning, putting spice, &c., to food. **తిరగవేయు** or **తిరుగవేయు** *tiraga-vēyu*, v. a. To turn a thing over. **తిరుగ** or **తిరుగా** *tiruga*, adv. Again. **తిరుగడ** *tirugada*, (తిరుగు+అడ.) n. A pipe which is turned by a screw. మరి పట్టేందుకొట్టము. **తిరుగలి** or **తిరగలి** *tirugali*, (తిరుగు+కల్లు.) n. A hand mill. (or తిరుగు+కలి.) Turning క్రమము. **తిరుగుబోతు** *tiruga-bōtu*, n. A rambler, rover, giddy fool. **తిరుగుమెలుగు** or **తిరుగుమరుపు** *tiruga-maruga*, n. An intricacy, refinement. Ila iii. 16. **తిరుగుమొగము** *tiruga-mogamu*, n. Turning away the face. విముఖము. **తిరుగుపారు** *tiruga-pāru*, v. t. To surround. వలయించు.

తిరుగు *tirugu*, [Tel.] v. a. & n. To beg alms. యాచించు.

తిరునాళ్ళ *tiru-nāḷḷa*, [Tel.] n. A temple festival. దేవోత్సవము. "తెల్లవారుఝామున తిరునాళ్ళకు." ఆము. ii. See తిరు.

తిరునామము or **తిరుమణి** *tiru-nāma*, [Tel.] n. Sacred ashes used by the Saivites for their sectarian marks. శైవులు నొసటనుంచుకొనే నామమునుంచెడిభస్మము, విభూతి. See తిరు.

తిరుపు *tirupu*, [Tel. from తిరుగు.] n. Turning. తిరుగుట. **తిరుపులుకొట్టు** *tirupulu-kōṭṭu*, v. n. To spread. వ్యాపించు.

తిరుమల *tiru-mala*, [Tel. తిరు+మల.] n. The sacred hill of Tirupati వేంకటాచలము. Any sacred hill. **తిరుమలేశ** *tirumal-ēśa*, n. The Lord of Tirumala, a name employed in the chorus used by a poet who wrote a set of riddles: like this one; "మూడుసారెనుంటిమ్ము మిడిమొప్ప పదికొట్లు నిల్వ; తోకలెగుండు కన్నులాను చెలి కొమ్ములు వాలు చేతులు రండియా, దీనిభావమేము తిరుమలేశ." The meaning of this is: "a man ploughing with a pair of oxen." See తిరు.

తిరుమడి *tiru-maḍi*, [Tel.] n. A Vaishnavite. వైష్ణవుడు. See తిరు.

తిరువడికోల *tiru-vaḍi-kōla*, [Tel.] n. A lamp belonging to a mendicant Vaishnavite. వైష్ణవభిక్షువు దీపస్తంభము. See తిరు.

తిరువరంగములు *tiru-v-araṅgamulu*, [Tel.] n. A kind of fine rice. శాలిధాన్యవిశేషము.

తిరువారాధనము *tiru-v-arādhanamu*, Tel. తిరు+ఆరాధనము.] n. Divine worship. దేవ పూజ.

తిరువు or **తిరువ** Same as తిరుపు. (q. v.)

తిరోధానము *tirōdhānamu*, [Skt.] n. A cover or veil. Concealment, disappearance. మాయమవటాలు.

తిరోహితము *tirōhitamu*, [Skt.] adj. Covered, veiled, invisible. మాయమయిన.

తిర్యక్కు *tiryakku*, [Skt.] adj. Moving crookedly, writhing. వక్రముగా పోవుటకి. Moving, animate. **తిర్యక్షంధముగా** tortuously. Turned away, as the face. **తిర్యక్పుండ్రము** a mark drawn across the forehead. **తిర్యగ్జంతువు** or **తిర్యగ్జీవి** *tiryag-jantuvu* n. An animal, a bird, a snake, &c., as being prone or having the face downwards in distinction from man who stands erect. **తిర్యగ్యోనిజము** *tiryag-yōnijamu*, adj. Animated, born from the womb of a living being, as distinguished from plants. వృక్షాదులకన్న భిన్నమైన. V.P. iv.

తిర్రి *tirri*, [Tel. n. A wicker work snare for fish. చేపలుపట్టుబుట్ట. A fisherman చేపలుపట్టేవాడు.

తిర్రిగోట్టు Same as తిర్రి. See under తిరుగు.

తిర్లాడు *tirlāḍu*, Tel. v.n. To attend, be in waiting, to wander about. తిరుగు. వీరి వద్ద తిర్లాడేవాడు he was employed as a clerk.

తిర్లిక *tirlika*, [Tel.] n. A lamp. దీపము.

తిలకము *tilakamu*, [Skt.] n. A mark or beauty spot, made on the forehead with black, scarlet or gold paint. బొట్టు. A brooch. A masterpiece, the acme or apex;

a paragon. శ్రేష్ఠుడైనవాడు. చోరశిఖామణి or తిలకము the prince of rogues. శృంగారతిలకము the masterpiece of poetry. నదీతిలకము the prettiest of rivers. A certain tree. బొట్టుగు చెట్టు. **తిలకింపు** *tilakimpu.* [Tel.] v. n. To shine. ప్రకాశింపుట To be favoured ప్రసన్నతకొందు. v. a. To view, behold. చూచు.

తిలలు *tilalu.* [Skt.] n. Sesamum or gingilly seeds నువ్వులు. **తిలకారకుడు** or **తిలఘాతుకుడు** *tila-karakudu.* n. An oilman. తిలఘాతుకురాలు a female of that caste. వాడు మహా తిలఘాతుకుడు he is a cruel wretch. తిలతండులన్యాయము as sesamum seeds and rice are mixed up together (See the fable in Panchatantramu.) **తిలయంత్రము** *tila-yantramu.* n. An oil press. నూనె **తిలరసము** or **తిలభవము** *tila-rasamu.* n. Gingilly oil. **తిల్యము** *tilyamu.* n. A field in which a sesamum crop is raised తిలపంటకుపొలము. "కోటిపులన్నుస్సు తిల్యంబులిచ్చి." P. ii. 111.

తివ Same as తిక. (q. v.)

తివాసి, తివాసీ or **తివాస** *tirasi.* [H.] n. A carpet. దక్కన్‌కంబళి.

తివియు or **తిగియు** v. a. To pull, draw, drag. ఈడ్చు. "ఏనుగునుబంధించుటకిటు కోలి తివుచుమా." R. ii. 112. "తివుచుదివిటిం ద్రావిపోవుచు." BD. v. 184.

తివుము Same as తిరుము. (q. v.)

తివుట *tivuta.* [Tel.] n. Desire. కోరిక.

తివురు *tivuru.* కోరుట] v. t. & n. To desire. కోరు. To think ఆలోచించు. To try ప్రయత్నించు. To hasten, త్వరపడు. To rejoice సంతోషించు. To be angry కోపపడు. To excel, to resound మ్రోగు. **తివిరి** (past tense of తివురు.) *tiviri.* Having attempted or intended, intentionally, by attempting. ఆలోచించి, ప్రయత్నించిపూర్వకముగా, త్వరపడి. "తివిరిగోరినవారి తిలకించు." Sri Nivasa Satacam 14. "పిల్లనిగ్రోవిదివరకు వచ్చువర్యం డెనుగా తెమ్మించువాడు." R. iv. 75.

తిస్సాలా *tissala.* [Tel.] adj. Triennial, once in three years.

తీ ti

తీ *ti.* [Tel.] In compounds this stands for తిక as in తీవంచ.

తీండ్ర or **తీండ్రము** *tindra.* [Tel.] n. Splendour. ప్రకాశము. A. v. 155. Warmth, heat వేడిమి. Light, radiance తేజస్సు. Activity చురుకు. Enterprise చొరవ. **తీండ్రము** *tindramu.* adj. Hot, warm, తీక్ష్ణము, ప్రచండము. **తీండ్రింపు** or **తీండ్రిల్లు** *tindrimpu.* v. n. To shine, or be luminous. ప్రకాశించు. **తీండ్రతీగ** *tindra-tiga.* n. A certain medicinal plant. H. iv. 13.

తీక్ష్ణము *tikshnamu.* [Skt.] n. Heat. వేడిమి. Sharpness, haste, keenness, wit. క్షారము, చురుకు. adj. Sharp, hot, hasty, keen. చురుకైన, వాడియైన. **తీక్ష్ణగంధము** *tikshna-gandhamu.* n. The tree called పెద్దరుమ్మి, నెల్లిండి, పెందాపెట్టు. **తీక్ష్ణత్వము** *tikshnatvamu.* n. Asperity, pungency. తీక్ష్ణతుండము a musquito దోమ.

తీగ, తీగె or **తీవ** *tiga.* [Tel.] n. A creeping plant or vine: a tendril or spray. తంతి. A wire, the string of a lute, తంతి. A necklace of gold wire, a gold or silver belt, పింజల నూలు. A gold ornament worn by women, బంగారుపట్టీడ. కుర్చీతీగలు the rattan lacing in a chair. మెరుపుతీగ a flash of lightning. పాలతీగ, బంగారుతీగ, &c., are various creepers. **తీగెగరిక** *tige-garika* n. A creeping species of bent grass, called *Agrostis stolonifera.* తీగచెక్కేది a creeper, *Convolvulus repens.* See చెక్కేది. తీగెపుల్లు an arbour పాదరిల్లు. తీగెమెలుగు a low voice హీనస్వరము. **తీగబోడి** *tiga-bodi.* n. A slight and graceful girl. **తీగమల్లె** the creeping Jasmine. **తీగమెరుగు** *tiga-merugu.* n. Lightning without thunder ఉరుములేని మెరుపు. A sort of grain. **తీగబోడి** *tiga-*

mōḍi. n. Patterns of flourishes or carved work in carpentry. వ్రాతపని. ముత్తెములు తీగకూడిపట్టే పనుల embroidery in the fashion of sprigs of pearl. **తీగసాగు** *tīga-sāgu.* v. n. To increase, to prosper వృద్ధిఁజెందు. బాగా తీగలు సాగేలాగున కలిపిరి they mixed the mortar till it was of a proper consistency. **తీగెలుపారు** to spread వ్యాపిం చు. **తీగెలిలకాడు** an epithet of Manmadha. **తీగెసరులు** a kind of rice ధాన్యవిశేషము.

తీట *tīṭa.* [Tel.] n. Itching, smarting. దురద. Itch ఖజ్జి. Inclination, lust, liking. **తీట గోపుల** or **తీటకసింద** *tīṭa-kōcila.* n. Cowach, *Dolichos pruriens*; కసింద.

తీడిరించు *tīḍirinṭsu.* [Tel. another form of తీండ్రించు.] v. n. To shine. ప్రకాశించు.

తీడు *tīḍu.* [Tel.] v. t. To sharpen. దాడిచేయు. To trim or prune, as a bird does its feathers with its beak. To gnash the teeth or bite the lips in rage. మీసాలుతీడి twisting his mustaches.

తీడుకోత *tīḍa-kōta.* [Tel. from తీయు and కోయు.] n. Gleaning and reaping.

తీతువ or **తీతువు** *tītuva.* [Tel.] The yellow-wattled Lapwing, *Sarciophorus malabaricus.* **ఎర్రతీతువ** *erra-tītuva.* n. The Red-wattled Lapwing, *Sarcogrammus indicus.* (F. B. I.)

తీనయు, తీన్నయు, తీన or **తీన్నె** *tīnaya.* n. A stone bench, a pial అరుగు.

తీపి or **తీపు** *tīpi.* [Tel.] n. Sweetness. Love, liking ఇచ్ఛ. A pang, throbbing pain యాతన. adj. Sweet మధురము. **తీపిపుట్టించు** *tīpi-puṭṭinṭsu.* v. t. To give an appetite, or sharpen the inclination. **తీపిఱులు** or **పల్లఱులు** or **ఱులపుంకి** *tīpi-uḷaci.* n. A kind of fish, *Rhynchobatus djeddensis* (F. B. I.) తీపుత్రాడు a sweetened string for catching birds with. **తీపురము** *tīpuramu.* n. A joke. అపహాసము.

తీయగ or **తీయ్యగ** *tīyaga.* [Tel.] n. Sweetness.

తీయని *tīyani.* [Tel.] v. Neg. p. of తీయు adj. sweet. తియ్యని, సొంపగు.

తీయము *tīyamu.* [Tel. another form of తియ్యము.] n. Wish, desire. ప్రీతి. M. v. i. 40. XII. ii. 8.

తీయు *tīyu.* [Tel.] v. a. To take. To draw out, take out, extract. తీయు. To open, excavate, dig To deduct, take away, subtract. To find (a place in a book), to discover, bring to light. To turn out, discharge, remove. To exact, receive (payment). To collect, gather, levy as a tax, a fine, పన్ను, లేక, సుంకాదులను వసూలుచేయు. To pull off, take off. To extinguish or put out. To buy. కొను. See తీసికొను. దబ్బుతీయు to give a blow. తవ్వుతీయు, బావితీయు, to sink or dig a well or tank. పాతతీయు to open a pit or granary. పాలుతీయు to milk. పోదితీయు to trace, detect. చేరదీయు to draw towards, to patronise, take into one's service, to embrace. సానతీయు to whet on a stone. గోళ్లుతీయు to cut the nails. సొంపుతీయు to clear the way, to prepare a path. వాండ్లు వీనిన్నగలేసిరి they disgraced him. తాళముతీయు to unlock. వాకిలితీయు to open a door. ఊడతీయు to loosen or separate. వేరుతీయు to separate. ఎండ కంటె వీసెక్కులు తీస్తున్నది the sun is as dazzling as (though reflected from) polished metal. **తీయు** v. n. To go off, cease, diminish, disappear, be dispelled, intermit, desist from. To draw back, withdraw, retire, stand aside. To contract, shrivel, crack, open, split. జ్వరమువఱదతీసెను the fever went down. మన్నుతీయు to come forth, or be produced (as a sprout,) to bud. కాళ్లు తీయుచున్నవి my legs throb or ache. ఏరు తీసిపోయినది the river has gone down. వెన తీయు to fail, retire, withdraw, retreat, hesitate, or flinch. నాలుక తీసినది my tongue is dry, I am thirsty. వాడు ఒళ్లు మిక్కిలి తీసిపోయినాడు he is greatly fallen away in flesh. నిల్లు తీసిపోవు to dry up, sink, diminish, be exhausted. బలంతా తీసిపోయినది my strength has gone. పాట

దీసి యున్నది the granary was opened. తీయుక uninterruptedly, without intermission. తెగకతీయక without hesitation. తియ్యకుండా unfailingly, uninterruptedly, without intermission. తీయని incessant, unceasing. **తీయించు** *tīyiñcu.* v. a. To cause to remove, get removed. **తీసివేయు** *tīsi-vēyu.* v. t. To take away. To dismiss. To sever పదించు **తీసివేత కాకితాలు** *tīsi-vēta-kāgitālu.* n. Outside sheets of paper: paper that is taken away. **తీసిపోవు** *tīsi-pōyu.* v. n. To diminish. చెప్ప. తీసుక for తీసుకొని bringing. తీసుకరా bring. తీసుకపో take away. **తీసుకోను** or **తీసుకొను** *tīsukōnu.* v. a. To take, &c.: to buy; to eat or drink, &c. పనితీసుకొను to exact service. వాడు చాలాదినములనుండి తీసుకొంటున్నాడు he has been lingering for a long time. దండనమస్కారములు తీసుకొనెను he acknowledged or accepted the salutation.

తీరము *tīramu.* [Skt.] n. A shore, bank, edge, brink. చూ.

తీరు *tīru.* [Tel.] v. n. To end, stop, cease, elapse. To be finished, ended, complete, or ready. To be paid, delivered, discharged, avenged. To be qualified, accomplished, finished, adorned, trim, decked. To be gratified, satiated, wreaked (as passion;) to be assuaged or allayed, to go off. మనస్సు. చక్కి బుద్ధి. పరిపరిపోవు to the full; so as to satisfy one's desires. పని తీరు it came to nothing, it was ineffectual. కోరిక తీరి having gained his end. ఇది నాచేత తీరదు this is out of my power. నాకు తీరికలేదు I am hardly at leisure. తీరిపోవు to die. To be practicable, or possible. అక్కడికి రాతీరదు I cannot come there, I have not leisure to come. రాతీరు you must positively come. కుదిరి తీరదు I cannot help going. పాతకుండెలా నున్నాడు he is quite hackneyed. **తీరా** *tīra.* (Root in A of తీరు, with the intensive affix ఆ) adv. Ultimately, at last; fairly; just, merely, in short, simply. తీరా మధ్యాహ్నమయ్యేటప్పటికి when it was high noon. ఆ గోడ తీరా పడ్డది the wall actually fell down. తీరా పండుకొనేటప్పటికి when he was fairly asleep. ఆ సంగతి తీరా బయటపడేటప్పటికి when the matter at last became known. తీరా చెల్లించెను he paid it in full. **తీరిక** or **తీరీక** *tīrika.* n. Leisure. పనిలేక యూరకుండుట. తీరికచిక్కి having no leisure. Adorning, trimming, decoration. చిత్రము. **తీరిన** *tīrina.* adj. Full, finished, accomplished, cured, settled. **తీరు** n. Manner, way, mode, fashion, style, arrangement, విధము. Beauty సొగసు. వాడు ఒకతీరుమనిషి he is an odd man. వాడు ఒకతీరుగానున్నాడు he is but so and so, he is not well, he is not at ease. ఈతీరు thus. తీరుతప్పి ఉన్నాడు it is all over with him. **తీరుగా** *tīruga.* adv. Properly, duly, aright. దాని ముక్కుకిండ్లు తీరుగానున్నవి her nose and eyes are pretty. **తీరుగడ** or **తీరువడ** *tīru-gaḍa.* n. Ending, ముగియుట. **తీరుపు** or **తీర్పు** *tīrpu.* n. End, finishing. A decision, judgment, sentence, decree. తీర్పుచెప్పెను he gave his decision. Justice. న్యాయము. Setting right చక్కబాటు. **తీరుపరి** or **తీర్పరి** *tīrpu-ari.* n. A judge. న్యాయాధిపతి. An agent or ambassador రాయబారి. A superintendent. ఆధికారి, కార్యనిర్వాహకుడు. తీరుపడు to be destroyed నశించు. **తీరుబడి** *tīru-baḍi.* n. Leisure. సావకాశము. **తీరుపాటు** *tīrupāṭu.* n. A settlement, payment. Leisure. తీరుపాటుగానుండే unoccupied, at leisure. **తీరుమానము** or **తీర్మానము** *tīru-mānamu.* n. An ending, settlement, rectification. Pause. A decision, resolve. తీరుమానించు or తీర్మానించు to settle, to come to a decision. **తీరువ** *tīruva.* n. A settlement, discharge, payment. Duty, dues, fees. నడ్డతీరువ levelling the ground. తీరువ వేయు or తీరువకట్టు to levy a fee or contribution. **తీరువజాస్తి** *tīruva-jāsti.* [H.] n. An additional or supplementary assessment నిర్ణయించబడిన పన్నుకంటె హెచ్చు

కట్టెపుమన్ను. **తీర్చు, తీరుచు, తీరుపు** or **తీర్పు** *tirtsu.* v. a. To end, finish. To do with, accomplish, perform or play (his part,) go through. ముగించు. To order, arrange. చల్లబరుచు. To cool, quiet, assuage. To adjust, liquidate (a debt). To trim, deck, adorn, straighten, correct, rectify, regulate. దిద్దు. To set, place, draw (as the mark on the forehead). To pass (time, day, or night). To pay, give or issue (wages or batta). To settle. To determine, to resolve, to decide. To do away with. చూచు. తొలగించు. To destroy చూరగుచేయు. వాయసముతీర్చినది the crow gave a good omen (by crossing my path from left to right.) కోపముతీర్చు to revenge oneself, wreak one's anger. చలముతీర్చు, మదతీర్చు to satiate spite. దాహముతీర్చు to quench thirst. తనివితీర్చి satiating one's lusts. వాని పని తీర్చినారు they settled his business or they ruined him. **తీర్చుకొను** *tirtsu-konu.* v. a. To end, do away with. To settle or pay up as a debt, &c. **తీర్పించు** *tirpintsu.* v. a. To cause to decide, or determine.

తీర్థము *tirthamu.* [Skt.] n. Water. ఉదకము. Holy or sacred water. పుణ్యక్షేత్రము. A holy place. పుణ్యతీర్థము. **తీర్థమాడు** to bathe స్నానముచేయు; to be brought to bed. **తీర్థము ఇప్పించు** to swear a witness: because the oath is administered with holy water. **తీర్థయాత్రపోవు** to go on pilgrimage. In theological works **తీర్థము** means salvation, పాపము and **కుతీర్థము** is false doctrine. **తీర్థమూడుట** or **తీర్థమాట** *tirtham-aduta.* n. Bathing. స్నానము. **తీర్థవాసి** *tirtha-asi.* n. A pilgrim. **తీర్థసేవచేయువాడు. తీర్థీకరించు** *tirthi-karintsu.* v. a. To sanctify, hallow, purify.

తీర్పరి or **తీరుపరి** *tirpari.* See under తీరు.

తీర్పు or **తీరుపు** *tirpu.* See under తీరు.

తీలు *tilu.* [Tel.] n. The state of being low, lowliness, poorness, deficiency. అధికము.

తీలగు or **తీలుపడు** *til-agu.* v. n. To become little or poor, to be humble or lowly అడగు.

తీవ Same as తీగ. (q. v.)

తీవంచ *ti-vancha.* [Tel. తి+ఐంచ] n. (At dice.) Trois ace, i. e., four.

తీవరము *tivramu.* [From Skt. తీవ్రము]. n. Haste, speed. Intensity. వ్యాపకము. adj. Hurried, hasty, rapid. Intense, scorching. **తీవరించు** or **తీవరపడు** *tivrintsu.* v. n. To hurry. త్వరపడు, వ్యగ్రపడు. **తీవరుడు** *tivrudu.* n. A fisherman. పరువాడు. పైడి వేటగాడు.

తీవియ or **తీవె** *tivige.* Same as తీగ. (q. v.)

తీవిరము *tiviramu.* [Tel.] n. Itching. దురద.

తీవ్రము or **తీవ్ర** *tivramu.* [Skt.] n. Speed, quickness, sharpness, heat. adj. Much. అధికము. Hot కేవీరము, కారమయిన.

తు tu

తుంకి *tunki.* [Tel.] n. A certain tree. H. iv. 18.

తుంగ or **తుంగగడ్డి** *tunga.* [Tel.] n. A kind of coarse grass or bulrush. adj. Made of bulrush. **ఒక తుంగకాడ తీసుకొ** bring me a bulrush. Ainslie ii. 162. పెనుగరికతుంగ *Agrostis tenacissima.* నీటితుంగ *Cyperus tenuiflorus,* కర్రతుంగ *C. spinulosus.* కోన తుంగ *C. seminudus.* తెనుగుతుంగ *C. dubius.* పాలితుంగ *C. compressus.* వాకతుంగ *C. rotundus.* కుసితుంగ. *Scirpus hispicatus.* ముడుగాకతుంగ *S. tridentatus.* బుడ్డతుంగ *S. maximus.* కాండతుంగ *S. articulatus.* భద్రతుంగ మొదలైన of which the Sanskrit synonym of which is నిష్కుట. **తుంగ మూస్తె** *tunga-munte.* n. A pignut, or earthnut.

తుంగము *tungamu.* [Skt.] adj. Great, lofty. పొడవైన. Large, full. **తుంగభద్ర** *tungabhadra.* n. The river Tungabhadra. **తుంగవృక్షము** *tunga-vrikshamu.* n. The

tree named *Bottleria tinctoria*. వసంతకరండము. Rox. iii. 827.

తుంగు or **త్రుంగు** *tungu*. [Tel.] v. n. To break to pieces. తుంకలగు. Waste away, sink, be ruined, నశించు. **తుంచు, త్రుంచు** or **తుంపు** *tuntsu*. v. a. To break. త్రుంచి వేయుట. To pluck, nip, pull (as flowers or fruit); slay. తెల్లత్రుంచుట to behead, tear in two. See తుంపు.

తుంటి *tunta*. [Tel.] n. A bit, piece, fragment, splinter. తుంక. A staff or cudgel. A spar or rafter. A sugarcane: దొరకని, ఇనుపకట్టతుంటి an iron-bound cudgel. కూలాకు తుంటిపీరలు short rafters at the corners of a roof. తుంటిలంకాసు Manmadhu, whose bow is made of the sugar cane. తుంటవిరిగి చిగురేసె Dry-root cut off from the plant, adj. Wicked, naughty, mischievous. **తుంటపనము** *tuntapanamu*. n. Wickedness, mischievousness, naughtiness. **తుంటరి** *tuntari*. (తుంట+అరి.) n. A wicked person. దుష్టుడు.

తుంటి *tunti*. [Tel.] n. The hip or loin. కటి పార్శ్వభాగము, పిరుదు.

తుంటిసార or **రూటిసార** Same as తోలుసార. (q. v.)

తుండము *tundamu*. [Skt. & Tel.] n. The face. మొగము; the mouth నోరు; a bird's beak, పక్షిముక్కు; an elephant's trunk, తొండము. The pipe or hose of a fire engine. A bit, a fragment. ఖండము, Zacc. VI. 93. నాలుగేనుగుతుండములాగున వర్షిం the rain fell in torrents. **తుండి** *tundi*. n. A projecting navel. ఉబుకుబొడ్డు. తుండిభుడు, తుండిభుడు, తుండిలుడు or తుండిలుండు one who has a projecting navel. **తుండించు** *tundintsu*. v. a. To cut to pieces. To sever, ఖండించు, ఛేదించు. **తుండు, తుండె** or **రుండెము** *tundu*. n. A bit, a piece. ఖండము, తునక. A plot of ground. A block of wood, a piece of timber, a short beam. తుండు అనగా కొలిచి పెట్టిన unfinished, incomplete.

తుందము *tundamu*. [Skt.] n. The belly. కడుపు, ఉదరము, పుక్షి. **తుంది** *tundi*. adj. Pothellied. బొజ్జకడుపుగలవాడు. **తుందిలము** *tundilamu*. n. A sort of vegetable, *Bignonia indica*. మంచూకపర్ణము. **తుందిలుడు** or **తుండిలుడు** *tundiludu*. adj. Big-bellied, pot-bellied. దయాతుందిలుడు one who has bowels of compassion.

తుందుడుకు *tundudaku*. [Tel. తుందుకు+ తుడుకు.] n. Remorse, పశ్చాత్తాపము. Sorrow విచారము. Confusion కలత, క్షోభము. Temerity, foolhardiness. Tottering, shaking, motion. Uncertainty, changeableness. తొట్రుపాటు, దుడుకు, ఉప్పొంగిడుట, ఉద్రేకము, ఉల్లాసము. "తుదియనిచాటలంనిన్, తుందుడుకెకి పొమ్మయింటికిఁ." UII. iv. 183.

తుందుమకలు *tundumakalu*. [Tel. తుమకలు+ తుంకలు.] n. Little bits. చిన్నచిన్నఖండములు.

తుంపర or **తుంపుర** *tumpara*. [Tel.] n. A little drop, a sprinkling, a splutter. **తుంపిల్లు** *tumpillu*. n. A slight shower of rain. తూరగాలి.

తుంపు or **త్రుంపు** *tumpu*. [Tel. from తుంచు.] v. n. To nip, to cut, to pluck. తుంచు, తునుము నష్టముచేయు. A. vi. 24. n. A bit or fragment. ఖండము.

తుంపెసలు *tumpesalu*. [Tel. Connected with తుంచు.] n. Movement. చలనము. **తుంపెసలాడు** or **తుంపెసలుగునిదము** *tumpesal-adu*. v. n. To dance, as tresses; to be agitated, to palpitate, throb or tremble. కదలు, స్పందము, చలించు, ఆడు, ఊగాడు. "హారలతానుతుచ్ఛముల్ తుంపెసలాడ." Parij. ii. 9.

తుంపొడి *tum-podi*. [Tel.] n. The bittern: so named from its call, which sounds like *tump, tump*.

తుంబము, తుంబి, తుంబిక or **తుమ్మి** *tumbamu*. [Skt.] n. A gourd vine. పొరకెట్టు, ఆనుక కెట్టు. The belly of the lute. వీణెకాయ. తుంబీఫలము a gourd.

తుంబిక *tumbika.* [Skt.] n. The central hole in the wheel of a carriage through which the axle passes. బండిచక్రము నడిమిరంధ్రము.

తుకతుక *tuka-tuka.* [Tel.] n. Ebullition. ఉడుకుటయందు గర్వ్యానుకరణము Closeness. Sorrow సంతాపము. Anger కోపము. అంబలి తుకతుకమని ఉడుకుచున్నది the porridge is boiling aloud.

తుకము *tukamu.* [Tel.] n. An estimate of the seed sown in a field. పొలమాలిగలకుపుచు విత్తు, లేక అందువా. తుకముచూచు to value or estimate a field.

తుకాటము *tukāṭamu.* [Tel.] adj. Very old. మిక్కిలి పాతది.

తుకిడి *tukiḍi.* [H.] n. A district, a division. A part, piece.

తుక్క *tukka.* [Tel.] n. Rubbish, trash. Nonsense. తుక్కు-గుడ్డలు rags. తుక్కు-గిడ్డి mouldy hay. తుక్కుగొట్టు to beat one black and blue. **తుక్కుడు** *tukkuḍu.* adj. Worthless. పనికిమాలిన. **తుక్కు మూక** *tukku-muka.* n. A rabble, a mob.

తుచ్ఛము *tuchchamu.* [Skt.] adj Base, low, contemptible. పీనమైన. Groundless, false. తుచ్ఛము, నుచ్చాసనము a mean or degraded seat. **తుచ్ఛుడు** *tuchchhuḍu.* n. A mean or low man.

తుజగు *tujagu.* [Tel.] n. A hasty man. శీఘ్రబుద్ధిగలవాడు.

తుటాయించు or **తుటారించు** *tuṭāyiñcu.* [Tel.] v. t. To disregard. అవధీరణముచేయు. To scorn. తిరస్కరించు. **తుటారము** *tuṭāramu.* n. Firmness, boldness, forwardness. దిట్టతనము. A harsh word పరుష వచనము. **తుటారి** or **తుటారికత్తె** *tuṭāri.* n. A beauty, a darling. A bold or forward woman. ధీర, లేక స్వతంత్రురాలైన స్త్రీ. "ఘన పాపాచార నిర్ణయులబల్తుటారి." H. v. 2. **తుటారికాడు** *tuṭāri-kāḍu.* n. A bold or forward man.

తుటుక్క *tuṭukka.* [Tel.] (anuk.) adv. At once. n. Palpitation of the heart.

తుటుము *tuṭumu.* [Tel.] n. An assembly, a crowd. A flock or flight, a line or series: a clump of trees: a row of houses గుంపు, వరుస. "తుటుములలైకికడంపతుటాటంచు." Vedanta Ras ii. 17.

తుట్ట, తుట్టెయ or **తుక్కె** *tuṭṭa.* [Tel.] n. A crowd or multitude. పుట్టలు, కుప్పలు. A. iv. 17. 21. A flake of fire. తుట్టకేయు to breed quarrels.

తుట్టతుద *tuṭṭa-tuda.* [Tel. తుద+తుద.] n. The very end, the finale. చివరయు తుదయు.

తుట్టమార or **తుట్రమార** *tuṭṭa-māra.* [Tel.] adv. Wholly, entirely, completely, radically. పూర్తిగా.

తుట్టు *tuṭṭu.* [Tel.] n. Loss, failure in mercantile profits. నష్టము. ఈ వ్యాపారములో నా సొమ్ము తుట్టు చెందినది I incurred loss in this business. One who destroys నాశకుడు.

తుట్టె *tuṭṭe.* [Tel.] n. Trash, odds and ends, stuff, rubbish. A lump ఊట. A cluster గుంపు. కుసుమతుట్టె a bunch of flowers. ఈ పిండి తుట్టెతుట్టెలాయె this meal has run into lumps. తుట్టె తోడిన పేరు rough *clay* root that is uncleaned. See తుట్ట. **తుట్టెపురుగు** *tuṭṭe-puruguu.* n. A sort of venomous snake barred black and grey.

"ఈ తుట్టెపురుగుకరణము
నీ చేతిసంజీవి నీపుడు."
వెనా. viii.

తుట్ర or **తుట్రువ** *tuṭra.* [Tel.] (anuk.) n. A drizzle. తుంపర. తుమ్మెతుట్ర a heap of sweepings, చిమ్మిన మన్ను. Dirt and rubbish.

తుట్రమార Same as తుట్టమార. (q. v.)

తుడుము or **తుడ్చు** *tuḍuṭsu.* [Tel.] v. a. To wipe away (as water or tears.) To blot తడిపివేయుట. To sweep ఊడ్చు. **తుడుపు** *tuḍupu.* n. Rubbing, wiping, smearing, blotting, erasure, తుడుచుట. cf. "ఎనగుపుట్టి యెనగుడుపు." తుడుపుకర్ర a wooden plank with which salt is collected into a heap.

తుడుము *tuḍumu.* [Tel.] n. A kind of drum. తుడుమువాడు a drummer.

తుతార *tutāra.* [Tel.] n. A kind of trumpet. ఒక తూటువాద్యము.

తుత్తము or **తుత్తరము** *tuttamu.* [Tel.] n. Vitriol. పాలతుత్తము white vitriol, sulphate of zinc. నైలతుత్తము sulphate of copper, blue-stone.

తుత్తి, తుత్తిచెట్టు or **తుత్తిరిచెట్టు** *tutti.* [Tel.] n. The country mallow, Marsh mallow. *Sida populifolia.* మూరబెండ. (Rox. iii. 179.) అమదుత్తుత్తిచెట్టు *Sida kerta.* (Rottler.) తుత్తిరాకు mallow leaf. తుత్తి రిచెట్ల పాకు a species of the same. See under బెండ.

తుత్తినాగము *tutti-nāgamu.* [Chinese] n. Pewter. Zinc. లోహపుకేసము.

తుత్తుంభిక *tuttumbhika.* [Skt.] n. A sort of drum. H. iii. 88.

తుత్తునియలు *tuttuniyalu.* [Tel. తునియలు+ తునియలు.] n. Very small bits. చిన్నచిన్న తునకలు. **తుత్తునియలగు** or **తుత్తునకలగు** v. n. To go to pieces. **తుత్తునకలుచేయు** *tuttunakalu-chēyu.* v. a. To shiver or smash. తుత్తునకలయిన gone to pieces. తుత్తునియలుగా piecemeal.

తుత్తుమురు *tuttumuru.* [Tel. తుము+తత్తు మురు.] n. Bits, fragments. Fine powder మిక్కిలిపొడి. తుత్తుమురై broken to pieces or to bits. తుత్తుమురుగాచేయు to break to pieces, to cut to bits.

తుత్థ *tuttha.* [Skt.] n. The indigo plant. నీలి చెట్టు. H. ii. 248. **తుత్థాంజనము** *tuttha-anjanamu.* n. Blue-stone, sulphate of copper. మయిలుత్తుత్తము.

తుద or **తుది** *tuda.* [Tel.] n. The end, the point, the tip. చివర, కడ, అగ్రము, అంతము. Death చావు. తుదకు, తుదను or తుది at last, in the end, in short. In the next place. **తుదముట్టు** or **తుదిముట్టు** *tuda-muṭṭu.* v. a. To finish, reach the end. To die చచ్చు. తుదముట్టి to the end. తుదిని at the end; తుదిరేయి lit: the last night, i. e., the end of the Kalpa Yuga కల్పాంతము. తుదివాడు the last man. కడపటివాడు, కనిష్ఠుడు.

తునక or **తుణుక** *tunaka.* [Tel. from తునియు.] n. A bit or piece.

తునికోల *tuni-kōla.* [Tel. తూనిక+కోల.] n. A steelyard: తూచుకట్టికోల. Also, a stick used by toddy drawers to sharpen their knives on, or to carry the toddy vessels on.

తునియు *tuniyu.* [Tel.] v. n. To go to pieces, తునుక. To be cut to pieces, be severed or broken. ఖండితమగు. v. a. To cut or break to pieces. **తునియ** *tuniya.* n. A bit, a piece, a fragment. See తునుక.

తుని *tuni.* [Tel. corruption of తునియ] n. A bed in a salt pan. ఉప్పు.

తునుగు *tunugu.* [Tel.] v. n. To go to pieces. ముక్కలగు. **తునక** or **తుణుక** *tunuka.* n. A piece or bit. ముక్క. **తునుగు, తునుమాడు** or **తున్మాడు** *tunumu.* v. a To cut or break to pieces. ఖండించు. To smite; to pluck flowers. To slay, rout, or ruin. నంపు. See తునియు.

తుపాకి *tupaki.* [Tel.] n. A gun, a musket, a matchlock. తుపాకికాల్చు to fire a gun. తుపాకిగట్టించు to load a gun.

తుపాను *tupānu.* [H.] n. A storm, a cyclone. వాలివాన.

తుపుక్కు *tupukku.* [Tel.] (anuk) n. A sound like that made in spitting. తుపుక్కున ఉమి వేసాడు he spat right aloud, audibly.

తుప్ప *tuppa.* [Tel.] n. A bush, a small bush. చిన్నపొద. తుప్పచెట్టు a shrub.

తుప్పటిల్లు *tuppatillu.* [Tel.] v. n. To be satisfied. తనియు.

తుప్పర or **తుంపర** *tuppara.* [Tel.] n. A drop, a spray. చినుకు.

తుప్పలుదూలు *tuppalu-dūlu.* [Tel. తూలు+ తూలు.] v. n. To shake violently. మిక్కిలి చలించు.

తుప్పు or **తుప్ప** *tuppu.* [Tel.] n. Rust (of iron, not of other metals.) Tastelessness. అరుచి. Wool, fleck, worthless hair. కొత్త రోమము. A. vi. 21. (anuk) A noise made in spitting.

తుభ్భము *tubhamu.* [Skt.] n. A ram. మేక పోతు.

తుమికి or **కర్రతుమికి చెవ** *tumiki.* [Tel.] n. Ebony. *Diospyros glutinosa.* Rox. ii. 533. *Embryopteris glutinifera.* Linn.

తుమురు *tumuru.* [Tel.] n. A small bit, a piece. సూక్ష్మఖండము. తుమురులైన broken, shattered, in shivers. See తుత్తుమురు.

తుములము *tumulamu.* [Skt.] n. Confusion, uproar, clamour, a yell. Mass. A melee or mixed fight. కొట్లాట.

తుమ్మ *tumma.* [Tel.] n. The Babul tree *Acacia arabica*, which produces gum arabic. ముండ్లతుమ్మ the thorny species, Cockspur thorn. నల్లతుమ్మ *Acacia arabica.* తుమ్మజిగురు gum arabic. మూకితుమ్మ, కంపు తుమ్మ or వానతుమ్మ the Cassia flower tree. *Acacia farnesiana.* పాకితుమ్మ *Acacia latronum.* తెల్లతుమ్మ *Acacia Cucophlœa.* కస్తూరి తుమ్మ, పీతుమ్మ *Acacia jamesiana* (E. P.)

తుమ్మి *tummi.* [Tel.] n. A tree, *Phlomis indica.* Rox. iii. p. 9. 10. **తుమ్మికూర** *tummi-kūra.* n. A vegetable with a fruit like a mulberry. ఒకవిధమునకూరాకు. II. iv. 165.

తుమ్మిక Same as తుమికి. (q. v.)

తుమ్ము *tumma.* [Tel.] v. n. To sneeze. n. A sneeze.

తుమ్మెద *tummeda.* [Tel.] n. The large black carpenter bee. భ్రమరము. To clusters of these the poets often compare braided tresses. చెంగాయనెట్టు తుమ్మెద a large beetle that bores holes in the cocoanut tree. తుమ్మెదరేపుర్లు a certain game played by boys.

తురంగము, తురగము or **తురంగమము** *turangamu.* [Skt. from Turanian ✓ Tur= haste, త్వర, cf. Turk, త్వర & దొర.] n. A horse.

తురంగలింపు or **తురగలింపు** See under తురగలి.

తురక *turaka.* [Tel. from Turanian ✓ Tur =haste, cf. తురంగము, త్వర and దొర.] n. A Turk. A Mahomedan. తురకపిరిపిట్ట a species of పిరిపిట్ట (q. v.) **తురకపువ్వు** *turaka-puvvu.* n. A sort of flower. The marigold. బంతిపువ్వు. తురకరాయి laterite భూతరాయి. తురకవేప a species of margosa tree with very large leaves. **తురకాణ్యము** *turakāṇyamu.* Musulman rule. తురకాణ్య పువారు the Musulmans. **తురికి** *turiki.* (from తురుష్కము.) n. A horse.

"కరి శిరికంఠమునందు భూవర
స్ఫురన్మణి యూయన్నూపుతురికిని నాక్రం
తవిశ్వాకపోకప్రతి కే
చివిపర్చితిమకుల సిద్ధసాధిన కవియుక్."

పాండు. i.

తురగము Same as తురంగము. (q. v.) **తురగి** *turagi.* [Skt.] n. A horse. R. i. 78. A horseman, a cavalier. W.

తురగి *turagali.* [Tel.] n. Brightness. ప్రకాశము. **తురంగలింపు, తురగలింపు** or **తురగలిగొను** *turangalintsu.* v. n. To gleam, sparkle. ప్రకాశించు. Swa. iii. 42. To excel అతిశయించు

తురా or **తురాయి** *turā.* [Tel.] n. A bouquet, a nosegay, పూబంతి. A feather, a crest. తలమంచెపు భూషా విశేషము.

తురాషాహుడు *turā-shāhudu.* [Skt. from Turanian ✓ Tur = haste.] n. A queller of demons. A title of Indra or Jupiter, the "Titan-queller."

తురి *turi.* [Skt.] n. A cotton mill with spindles. కండెలుంచినేసేయంత్రము, వాడి.

తురికి See under తురక.

తురికొను Same as త్వరకొను (q. v.)

తురిమిడిఆకు *turimidi-aku.* [Tel.] n. A certain medicinal plant. వాకయాని or కోమూహ్వా.

తురిత or **తుర్వుత** *turita.* [Tel. from Turanian √ Tur = haste.] adv. Suddenly. తటాలున. "తురితనేమునట్టి పోడమోహ." యా. iii.

తురీయము *turiyamu.* [Skt.] adj. Fourth, చతుర్థము. ఆయన తురీయాశ్రమ స్వీకారము చేసికొనెను he entered upon the fourth estate, i. e., the hermit life.

తురుంభము *turumbhamu.* [Skt.] n. Tresses adorned with flowers. పుష్పాలు ముడిచిన కొప్పు.

తురుగు or **తురగు** *turugu.* [Tel.] v. a. To insert, stick in, as flowers, to cram in. To gag by thrusting a cloth into the mouth. To caulk (a ship.) ఓడకు లప్పము చేయు.

తురుము *turutu.* [Tel. from Turanian √ Tur = haste.] n. Quickness. శీఘ్రత, వేగిరపాటు. adj. Quick. శీఘ్రము. తురుతురుగా rapidly, quickly. **తురుపుతీర్పు** *turutu-tirpu.* n. Quick time in music. త్రుతలయ.

తురుపు or **తురుపు** *turupu.* [Eng. 'trump' & 'troop.'] n. A trump at cards. A troop of cavalry. గుర్రపుదండు.

తురుము *turumu.* [Tel.] n. Powder. పొడము. Braided hair or tresses. కొప్పు. v. a. To cram, or stick: to thrust in. To adjust, trim, deck the head with flowers. కొప్ప గావుదుము, కొప్పుగోలు. To grate, pound, reduce to powder or to chips పొడిచేయు. వాని నోట్లో గుడ్డతురుము కొట్టిరి they thrust a handkerchief into his mouth to beat him. **తురుముపీట** *turuṁu-piṭa.* n. A crooked knife with teeth at the end used to scoop out a coconut, &c. తురుముట కనువుగా చివరను వంకేర్పరచిన వంకర యినుప కమ్మిచెక్కిన పీట.

తురుష్కుడు *turushkuḍu.* [Skt. from the Turanian √ తుర్ = haste. cf. తురంగము, తురగ, త్వర, and తొర.] n. A "Turk," or Musulman. **తురుష్కము** *turushkamu.* n. Turkey.

తుర్యము or **తుర్యము** *turyamu.* [Skt.] adj. Fourth. నాలుగవది. **తుర్యావస్థ** eternal bliss, being the fourth state; death. మోక్షము, సమాధి. **తుర్యప్రకృతి** *turya-prakriti.* n. Passionateness, hastiness. A jovial jolly disposition.

తుర్రు *turru.* [Tel. inflection తుర్ల.] n. A village or hamlet. cf. మొగలితుర్రు Mogilitūr. మామిళ్లదుర్రు Mamildūr. పాట్లదుర్రు, infl. పాట్లదుర్ల.

తుర్రు *turru.* [Tel.] n. Haste. వేగిరపాటు. adv. Quickly. **తుర్రుమని** *turru-m-ani.* adv. Rapidly, hurriedly.

తుల *tula.* [Skt.] n. A balance, scales. The sign Libra. తూగు. Resemblance, similarity. పోలిక. Equality. సమానము. The measurement round a heap of grain. తులాదండము the measurement of a heap of grain with a cord both over the top (తుల) and round the bottom (ఆస్థ). **తుల దూగు** *tula-dūgu.* v. n. To weigh, in a balance, be heavy. To be opulent. R. iv. 60. **తులాభారము** *tula-bharamu.* n. A royal donation, according to which a prince is weighed against gold and jewels, which he then distributes as charity. **తులాయష్టి** *tulā-yashṭi.* n. Scales for weighing.

తులకింతు *tulakiṁtsu.* [Tel.] v. a. To seem, rival, resemble. To shine. ప్రకాశించు. To rejoice సంతోషించుట. **తులకింపు** *tulakiṁpu.* n. Semblance, seeming. Brightness ప్రకాశము.

తులము *tulamu.* [Tel.] n. A weight, (usually called a tola) being the weight of one rupee; or a పనకూకు or palam. The tola of gold is usually worth sixteen rupees.

తులసి or **తొలసి** *tulasi.* [Skt.] n. The Sacred Basil, *Ocymum sanctum.* This plant is sacred to Vishnu as the బిల్వ

is to Siva. Various species are called రామతులసి (Ocymum guatissimum), నీరు తులసి (Rox. iii. 17. 18.), విష్ణుతులసి, భూతులసి, and విష్ణుతులసి, కుక్కతులసి. The wild Basil. Ocymum album. తులసివనము or తులసికోట the name given to a flower-pot containing one or two of these plants.

తులాంబరము *tulāmbaramu*. [Skt.] n. Muslin or cambric. R. ii. 107.

తులాకోటి *tula-kōṭi*. [Skt.] n. A bell worn on the ankles. అందె. నూపురము.

తులితము *tulitamu*. [Skt.] adj. Equal, similar, rivalling. సరిపోల్పబడిన. Weighed తూచబడిన.

తులుచే *tulutsa*. [Tel.] adj. Swift. వేగముగల. **తులుచేవ** *tulutsava*. n. Swiftness.

తులుపర్ర or **తులులు** *tulupaṛra*. [Tel.] n. A species of fish: *Scomber, Cyprinus chorinemus*. Russell. No. 137, 138, 140, 208. A sort of sprat or Sardine.

తులువ *tuluva*. [Tel.] n. A wretch, a villain, a scoundrel. దుష్టుడుదుంటరి, పనికిమాలినవాడు, తులువమనిషి. n. A rake, a scamp. adj. Vile, abominable, light or worthless. దుష్టుడైన. **తులువతనము** *tuluva-tanamu*. n. Villainy, wickedness. తులువకత్తి a large crooked knife. వంపుడుకత్తి.

తుల్యము *tulyamu*. [Skt.] adj. Equal to, answering to; matching, comparable with. Like, similar to. సమము, సరి. **తుల్యుడు** *tulyudu*. n. One who is equal. సమానుడు.

తులుకరించు, తులుకరించు or **తులుకాడు** *tulukarintsu*. [Tel.] v. n. To shine. To be splendid. ప్రకాశించు. Dasav. viii 103.

తులువదేశము *tuluva-dēśamu*. [Tel.] n. The ancient name of the country about Vijayanaggur. cf. The *Tulu language*.

తుళ్లు or **తుళ్లు** *tuḷḷu*. [Tel.] v. n. To frisk, to be elated or puffed up. To writhe. To be conceited మిడిసిపడు. తుళ్లినదెద్దు ఎంతో యాయాసా must not a frisky bull bear a pack? (prov.) i.e., Pride must have a fall. తుళ్లిపడ్డాడు he tossed his head. n. Glee, friskiness, flow of spirits: exultation, pride. **తుళ్లించు** or **తుళ్లించు** *tuḷḷintsu*. v. a. To spoil with fondness. To cause to boil over (with rage), to be agitated. ఎగసిపడజేయు.

తువరము *tuvaramu*. [Skt.] n. Astringency. ఒగరు. **తువరి** *tuvari*. n. The grain called pigeon pea. కందులు.

తువాల or **తువాలు** *tuvāla*. [Eng. 'towel.'] n. A towel. చేతిగుడ్డ.

తువాళించు or **తువాళించు** *tuvāḷintsu*. [Tel.] v. n. To leap, to dance. తాండవించు, ఎగురు లవేయు. Kuchēlo. iii. 4. H. i. 71.

తువ్వ *tuvva*. [Tel.] n. A calf. దూడ. A child's word for water. నీళ్లు. **తువ్వ** or **తువ్వనేల** *tuvva*. n. A sandy ash coloured soil. బంగైనేల.

తువ్వర *tuvvara*. [Tel.] n. Drizzling rain, mizzle, sprinkling. తూర, తుంపర, తుంపరు, తుప్పర.

తుషము *tushamu*. [Skt.] n. Husk or chaff. ఊక. తుషమాత్రము mere chaff.

తుషారము *tushāramu*. [Skt.] n. Dew, snow, mist. మంచు. Small drops, a sprinkling, తుంపర. adj. Cool. చల్లని.

తుష్టి *tushṭi*. [Skt.] n. Satisfaction, fulness. సంతోషము. Profit or advantage. లాభము. ఆ నష్టికి ఈ తుష్టికి సరి this profit and that loss are equivalent. **తుష్టుడు** *tushṭudu*. n. One who is full or satisfied. సంతోషము పొందిన వాడు.

తుసుకు, తుసుక్కు or **తుస్సు** *tusuku*. [Tel. (anuk.)] n. Suddenness. **తుసుక్కన** *tusukkana*. adv. Suddenly.

తుస్సు or **తుస్సి** (నేల) Same as **తువ్వనేల**. (q. v.)

తుహినము *tuhinamu*. [Skt.] n. Dew, snow or hoarfrost. హిమము, మంచే. **తుహినకరుడు** *tuhina-karuḍu*. n. Lit. One

whose beams are dewy., i. e., the moon. చలివెలుగు.

తూ tū

తూ *tū*. [Tel.] Interj. Fie! ఛీ. The sound of a trumpet. **తూగోమ్ము** *tū-gommu*. n. A trumpet.

తూకము or **తూము** *tūkamu*. [Tel.] n. A make-weight: a poise or balancing weight used to keep a yoke, &c., steady. An attempt, undertaking, trial ప్రయత్నము. See తూకు.

"శా॥ తూకంబుల్ పెడిదేరులాకసమునన్
దూలంబులైతూలగా."

కై. vii.

తూకముచేయు to weigh. **తూకువేయు** to hang (a person).

తూకి *tūki*. [Tel.] n. A sort of wood like ebony. H. iv. 18.

తూకు *tūku*. [Tel.] n. Time. **ఒక తూకు** once. Kalah. iii. 66. See తూకము. **తూగోను** *tū-konu*. (తూకు+కొను.) v. n. To take, receive, to carry. To undertake, to try ప్రయత్నము. **తూగోను** (తూరు+కొను.) v. n. To enter. చొచ్చు.

తూగాడు *tū-gāḍu*. [తూగు+ఆడు.] v. n. Same as తూగు. (q. v.)

తూగు *tūgu*. [Tel.] v. n. To nod. To bow down, to be weighed down. To weigh తూనికపడు. To move or rock backwards and forwards. ఊగు, కదించు. To be paid or got. To sleep. కూను. To be carried on నడచు. పరితూగు to be equal in weight, to rival in excellence. పచ్చిమిరపకాయలకన్న ఎండుమిరపకాయలు నిండా తూగును dried chillies weigh heavier than the green ones. ఆ కూలి తూగికాక as he could not obtain payment. పనితూగకపోయెను the work was not carried through. n. Nodding; moving backwards and forwards; equipoise. ఊగుట. Weight. బరువు. Drowsiness, sleepiness. తూగుకోటలు పదితూగులు రవలు ten carats weight of diamonds. నాకు తూగుపట్టుచున్నది I am drowsy. **తూగించు** *tūgiñcu*. v. a. To accomplish, to carry through. **తూగుమంచము** or **తూగు టుయ్యాల** *tūgu-mañcamu*. n. A swinging cot, a cradle ఉయ్యాలమంచము. **తూగుజాడు** or **తూగుడు** the animal called a sloth.

తూచాతప్పకచదువు *tū-cha-tappaka-ṭsaduvu*. [Tel. Derived from Sanskrit conjunctions తు *if* & చ *and*.] v. n. To read without missing (a single syllable) an *if* or an *and*. ఇది తూచాతప్పక ఉన్నది this fitted him to a T or exactly.

తూచు *tūṭsu*. [Tel. from తూకు.] v. t. To weigh. **తూకవేయు, తూనికవేయు.**

తూట *tūṭa*. [Tel.] n. A bit, a fragment. ఖండము. adj. Wicked దుష్టమైన. **తూటుకట్టు** *tūṭu-kaṭṭu*. v. n. To be cut into pieces. ఖండితమగు. **తూటు** or **తూటరి** *tūṭu*. n. A wicked man.

తూటి or **తూటికూర** *tūṭi*. [Tel.] n. A certain herb. **తోటకూర.** Rox. i. 482. 500.

తూటు *tūṭu*. [Tel.] n. A hole. చిల్లి, రంధ్రము. **తూటుకట్టు, తూటువడు** or **తూటుపోవు** *tūṭu-kaṭṭu*. v. n. To be cracked, to have a hole. **తూటాడు** *tūṭāḍu*. v. a. To bore, to make a hole. రంధ్రముచేయు. To harass బాధించు.

తూడికూర *tūḍi-kūra*. [Tel.] n. The aquatic plant named *Pistia stratiotes*. వీరుబుడికి. Rox. iii. 131. హాళ ఆకే చెట్టు.

తూడు *tūḍu*. [Tel.] n. The root of the lotus. **తూడుతిండి** a swan which is so called because it feeds on తూడులు. One species is called **పెట్టతూటిపుల్ల.**

తూణము or **తూణీరము** *tūṇamu*. [Skt.] n. A quiver. అమ్ములపొది. **తూణించు** *tūṇiñcu*. v. t. To wriggle the loins in dancing. H. i. 242.

తూతకొమ్ము or **తూగొమ్ము** *tūta-kommu*. [Tel. from తూ q. v.] n. A flute. పిల్లనగ్రోవి.

తూతుఱు *tūturu.* [Tel.] n. A mulberry tree.

తూతూ See తూ.

తూతూరతుక్కము *tūtūra-tukkamu.* [Tel.] n. The name of a certain game played by children.

తూనిక *tūnika.* [Tel. from తూచు.] n. Weighing. తూచుట. Respect గౌరవము. తూనికచెడి be lost respect గౌరవము పోయెను. తూనికకోల or తూనికదండె *tūnika-kōla.* n. The beam of a balance. తూనికచేయు *tūnika-chēyu.* v. t. To weigh in a balance. తూచు.

తూనిగ or తూనీగ *tūniga.* [Tel.] n. A dragon fly, *Libellula linearis.* తూనిగపక్షి *tūniga-pakshi.* n. A bird like quail. తూనెగోల్లాట *tūne-kōḷḷāṭa.* A certain game among boys. H. iii. 188.

తూపరము *tuparamu.* [Tel.] n. A hole, a small hole. చిల్లి, రంధ్రము. తూపరాణి, తూపరాణము or తూపరాశ *tuparāṇa.* n. A water-course, a drain. నీళ్ళు పుచ్చుటకై నెమ్ము తూము.

తూపి *tūpi.* [Tel.] n. A car-like structure over the place where the principal idol in a temple is kept సుడిలో మూల మీద నాలు తూండే చోటుకెక్కైన బిమానమువలె ఎత్తుగా కట్టిన కట్టడము.

తూపింపు *tūpimpu.* [Tel. causal from తూచు.] v. a. To cause to be weighed, to get one to weigh (a thing.)

తూపు *tūpu.* [Tel.] n. An arrow. బాణము.

తూపుగాలి *tūpu-gāli.* [Tel.] n. A drain, a water course. A. vi. 9. నీళ్ళిపాఁ తూము.

తూపొడుము *tū-poḍumu.* [Tel.] v. t. To spit. ఉమియు. See తూ. To puff away with the breath: to blow off, to fumigate in order to keep off ill. To "blow upon" or perform a spell (saying తూ) so as to relieve the pain. తూతూ అను.

తూబరుడు *tūburuḍu.* [Skt.] n. A beardless youth. ప్రాయమునిండ గడ్డము మీసములు రాని వాఁడు. A watchman over a harem అంతఃపురపు కావలివాఁడు.

తూము *tūmu.* [Tel.] n. A drain, a sluice, a watercourse, an outlet, a fissure, a bore, a hole. ధాన్యము. రంధ్రము. The Indian bushel, equal to four Kunchams. నాలుగుసుంకములోలది, i. e., about fifteen English bushels. A measure of land (See ఇరస) being $\frac{1}{16}$ (*one anna*) less than acre." The central hole in a wheel through which the axle passes బండిచక్రములోని నడిమిరంధ్రము. The eye of a needle సూది చెవి.

తూర, తుపర or తుపర *tūra.* [Tel.] n. Drizzling rain, a drop of rain. వానచుక్క. A. iv. 169. A porpoise. జలపందిపేరు.

తూరపగోలలు or తూరపకుంకములు *tūrapa-gōḷalu.* [Tel.] n. A certain game played by boys.

తూరి *tūri.* [Tel.] n. A time or occasion తడవు. కార్యము. ఒకతూరి once.

తూరు *tūru.* [Tel.] v. n. To drizzle, as small rain. (వన్నచినుకులు) తూరుచుండు. To enter లోఁబడు. To struggle, endeavour ప్రయత్నించుట. Mand. 1. 67. T. v. 36. "తూరు దండలుండాడు" dangling wreaths. Anirud. iii. 80. n. Husks of corn, bran. పొట్టు. తూరిచుడు to enter. లోఁబడు. తూరుచుడు or తూర్చు to cause to enter. తూరజేయు. తూరుపట్టు, తూరుపారబెట్టు, తూరుపారబట్టు. తూరుపెట్టు or తూర్పెట్టు *tūru-peṭṭu.* v. t. To winnow grain by scattering it from a fan to the eastern breeze. To expose anything to the wind. దేనినైనను గాలిపాటుగా ఎత్తి విసుము. To sift or examine thoroughly: తూరు (bran) పొరుపట్టు ఎత్తు, రేకు, పట్టు. తూరుపు or తూర్పు *tūrupu.* [Tel. from తూరు. to enter. Lit. where the sun enters] n. The East. తూరుపుకొండ *tūrupu-konda.* n. The Eastern Hill, an imaginary hill supposed to be situated where the sun

rises. తూరుపుదిక్కు lit. the Lord of the East, i. e., Indra.

తూర్ణము *tūrṇamu.* [Skt.] n. Speed. త్వరి తము. adj. Speedy, rapid. త్వరితము. See త్వర.

తూర్పారబట్టు See under తూము.

తూర్పు Same as తూరుపు. (q. v.)

తూర్పెత్తు See under తూము.

తూర్యము *tūryamu.* [Skt.] n. A musical instrument. వాద్యము. Music. Clamour, roar, uproar. వాద్యధ్వనులతో.

తూల *tūla.* [Tel.] n. A kind of fish. బెండు చేప.

తూలము *tūlamu.* [Skt.] n. Cotton, down. దూది, హంసతూలము swan's down. The sky. ఆకాశము. **తూలి** or **తూలిక** *tūli.* n. A small feather, down. A brush or hair pencil. A paint brush: A. v. 158. చిత్రతూలికాకేకిలము, శతకం. **తూలికాతల్పము** a feather bed or quilt, a downy bed. **తూలిని** *tūlini.* n. Down: silky cotton. దూదిపింజ. **తూలి** or **తూలీ కారుడు** [Tel. తూల+ఇ.] n. A fisherman.

తూలిందము See under తూలు.

తూలు *tūlu.* [Tel.] v. n. To shake. వణకుట. To reel, to stagger. To faint, or become giddy. To be overcome with love, &c. To waver, hesitate. To be dazzled, to blink, as the eye. అడ్డముతూలుట to oppose or hinder. To avoid తొలగు. **తూల** *tūla.* [from తూలు.] adv. Down, off, roughly. **తూలనాడు** or **తూలుబల్కు** to use rough language. **తూలదన్ను** to knock down. **తూలగొట్టు. తూలుబడు** *tūla-baḍu.* v. n. To fall down, to totter. **తూలు** n. A stumble, a stagger. adj. Prolix, long, tedious. **తూలుము, తూల్చు** or **తూలించు** *tūlutsu.* [Tel.] v. a. To make one reel, to cause one to stagger, to knock down. To remove తొలగించు. **తూలబాచు** Same as తూలు. **తూలపోవు** *tūla-poru.* v. n. To be chagrined or disappointed. చిన్నపోవు.

తూలపుచ్చు *tūla-puṭsu.* v. t. To cause to be chagrined, to disappoint, to disgrace. **తూలాడు** (తూలి+ఆడు.) Same as తూలు.

తూష్ణీం *tūshṇīm.* [Skt.] adv. Silently, in silence. **తూష్ణీకుడు** a reserved man.

తృ tṛ

తృటితము *tṛiṭitamu.* [Skt.] adj. Broken, cut, severed.

తృట్టు *tṛiṭṭu.* [Skt.] n. Thirst. దప్పి. Desire ఇచ్ఛ.

తృణము *tṛiṇamu.* [Skt.] n. Grass, reeds. Corn. A straw, a blade of grass, a reed. A mere trifle. **తృణగ్రహి** *tṛiṇa-grahi.* Lit: "drawing straws," as amber. A sapphire, నీలము. వజ్రికెము. **తృణజలూకము** *tṛiṇa-jalūkamu.* n. The leaping leech, that jumps along, fixing its head and tail alternately. భా. 10. స్కం. భ్రా. తృణజలూకన్యాయము is an expression like "a bird in the hand is worth two in the bush," i. e., Securing one object before trying for another. **తృణత** *tṛiṇata.* n. Grassiness. **తృణధ్వాంక్షము.** A bow, ధనుస్సు. **తృణ్ణాత** Indra's bow, i. e., a rainbow. ఇంద్రధనుస్సు A. v. 154. **తృణద్రుమము** *tṛiṇa-drumamu.* n. The "grass-bearing tree," i. e., a tree belonging to the grass family. **తృణధ్వజము** *tṛiṇa-dhvajamu.* n. A bamboo, వెదురు. **తృణప్రాయము** *tṛiṇa-prāyamu.* adj. Worth a straw, worthless, contemptible. తృణరాజము the palmyra or the cocoanut tree. **తృణశూన్యము** *tṛiṇa-śūnyamu.* adj. Having no grass. తృణములేనిది. n. The Jasmine. మల్లె. **తృణీకరించు** *tṛiṇi-karintsu.* v. a. To look upon (a thing) as grass. To contemn, despise, slight, make light of తృణముగా ఎంచు, అవజ్ఞచేయు. **తృణీకారము** *tṛiṇi-karamu.* n. Contempt, disregard.

తృతీయము *tritiyamu.* [Skt. Cf. Eng. 'Three',] adj. Third. తృతీయావిభక్తి the third case of a noun, which has తో "with" or చేత "by" as its signs. మూడవ విభక్తి. తృతీయాకృతము *tritiya-kritamu.* adj. Thrice ploughed. మూడుచాళ్లు దున్నిన (వేల.)

తృప్తి *tripti.* [Skt.] n. Fullness, completeness, satisfaction. తనివి. తృప్తము *triptamu.* adj. Full, satisfied, satiated. తృప్తిపొందిన. తృప్తుడు *triptudu.* n. One who is satisfied.

తృష or తృష్ణ *trishna.* [Skt.] n. Thirst. దప్పి. Wish, desire. ఇచ్ఛ. తృషితుడు *trishitudu.* n. One who is thirsty. మృగతృష్ణ mirage.

తె te

తంకాయ Same as తెంకాయ. (q. v.)

తెంకి Same as తెంకి. (q. v.)

తెంచు or త్రెంచు *tenchu.* [Tel. The causal of తెగ.] v. a. To break, snap. తెగకోయు. తాడుతెంచు to break the cord, i.e., to make a woman a widow by breaking the cord which sustains the token of marriage (తాళిబొట్టు). Hence ఒకనితాడుతెంచు to break a man's cord, to ruin a man. This verb occurs in compounds signifying 'to come' or 'go,' as అరుదెంచు, వీనుదెంచు, ఏతెంచు, నను దెంచు, నొత్తెంచు, పదతెంచు, పారుదెంచు, పుత్తెంచు, &c

తెందు *tendu.* [Tel.] v. n. To sleep. నిద్రించు. To lie down, పరుండు. శయనించు.

తెండె *tende.* [Tel.] n. A dish, boat or trough. దోన.

తెంప *tempa.* [Tel.] n. A heap, a quantity. P. i. 496.

తెంపరి See under తెంపు.

తెంపి *tempi.* [Tel. from తెగు.] n. A widow. విధవస్త్రీ. See తెంచు. A wretch, jade, slut.

తెంపు or తెంపి *tempu.* [Tel. from తెగు.] n. Breaking. తెగుట. Bravery, daring, ardour, తెగువ. Insolence, rashness. An infraction of a rule. An outbreak, a breach of the peace. Harshness of temper. తాడుతెంపు ruin: See తెంచు. తెంపుచేసి వచ్చినారు they plucked up heart and came, they came in desperation. తెంపులతాడు a rope just breaking. తెంపు v. a. To break, to open a sluice, &c. తెంచు తెంపరి *tempari.* (తెంపు+ఆరి.) n. A brave man. సాహసికుడు.

తెక తెక *teka-téka.* [Tel. anuk.] adv. Hotly, fiercely. Much (referring to sunshine.) తెకతెకలాడుచున్నది it is hot, it is fierce.

తెకతేర *teka-téra.* [Tel.] adj. Quite unconnected. బొత్తిగాసంబంధములేని. తెకతేరగా *tekatéra-ga.* adv. Off, offhand, by accident, causelessly. బొత్తిగా సంబంధములేక. Quite useless by మిక్కిలి నిష్ప్రయోజనముగా.

తెక్కరము *tekkaramu.* [Tel.] n. A prank. విడ్డూరము. తెక్కరిడు *tekkari-du.* n. A rogue, a cheat.

ఎడు or **ఎడుపు** *pāḍu*. [Tel.] n. A trellis for a vine or other creeper; anything that spreads or creeps; mossiness; the scum or greenness on putrid water. Dirt on the teeth. పండ్లపాచి. Dirt, nastiness. మాలిన్యము.

పాడె *pāḍe.* [Tel.] n. A bier, a funeral pile. శవవాహము. **పాడెకట్ట** a wretch, villain; a fool, simpleton, booby. **నీవుపాడెకట్ట** perish thou.

పాడ్యమి *pāḍyami.* [from Skt. ప్రథమ.] n. The day after the full or new moon, పక్షమందు మొదటితిథి, ప్రథమ.

పాణి *pāṇi.* [Skt.] n The water or lustre of pearls. ముత్యపునీరు. The hand. **పాణితలము** the palm of the hand. **పాణిఘాతము** clapping the hand. **పాణిగ్రహణము** *pāṇi-grahaṇamu.* n. A wedding, nuptials. వివాహము, పెండ్లి. **పాణిగృహీతి** *pāṇi grihīti.* n. A wedded wife.

పాణిభస్త్రము *pāṇi-bhastramu.* [Skt.] n. A pair of bellows. తిమిస్త్ర. Darkness, చీకటి. A kind of drum. వాద్యభేదము.

పాణిక *pāṇika.* [Skt.] n. A spoon, a ladle.

పాణిపదము or **పాణిపడము** *pāṇipaḍamu,* [Tel.] n. A quiver. అమ్ములపాది, తూణీరము.

పాత or **పాత** *pāta.* [Tel.] adj. Old, decayed, worn out. పూర్వపునాటిది, పురాతన. **పాతకిరాణము** the old clerk, i.e., the former one (not one who is aged.) **పాతగుర్రము** a horse that has been with the owner for a considerable time. **అది పాతసంగతి** that is an old story. n. A cloth, clothes, usually conjoined with the word, బట్ట: thus, **బట్టపాట** clothing and raiment. An old cloth, జీర్ణవస్త్రము. **పాతబిలము, పాత నీళ్లు, పాతగిలు** or **పాతగిల్లు** *pātagilu.* v. n. To grow old. పాతదిగును. **పాతకాపు** *pāta-kāpu.* n. An old resident. **పాతరికము** *paturikamu.* n. Oldness. Experience.

పాత *pāta.* [Skt.] n. One who takes care of or guards. కాపువాడు.

పాతకము *pātakamu.* [Skt.] n. A sin, a crime. **పంచమహాపాతకములు** the five great sins, viz., killing a Brahmin (బ్రహ్మహత్య), stealing gold (బంగారుదొంగతనము), drinking intoxicating liquor (సురాపానము), dishonoring a teacher's wife (గురుభార్యాగమనము), and association with such as are guilty of any of these sins (ఇవి చేయువారితో కలిసి సహవాసము). **పాతకి** or **పాతకుడు** *pātaki.* n. A sinner.

పాతము *pātamu.* [Skt.] n. A fall, descent. పతనము, పాటు. నదిపాతభూమి land devastated by a flood, or that has fallen into a river. గ్రంథపాతము a passage that is lost from a book.

పాతర *pātara.* [Tel. పాతు+ఆర.] n. A grain pit or cellar built with a small mouth above, to preserve salt or grain ధాన్యాదుల దాచేగుంట. A treasury. నిధి. ధాన్యము పాతర పెట్టించాడు he stored up the grain in a pit. ఇదుకపాతర a pack of confusion, a puzzle, పాతర తీయుట to dig a pit, or to open a grain cellar. ఇదుకపాతరపాతళ్లు in a full stream. పడుపాతర a pit-fall, పాతరలు grain pits.

పాతరలాడు, పాతళ్లాడు *pātarāḍu.* [Tel. for పాత్రలాడు. See పాత్ర.] v. n. To dance about. స్థిరము, ఆడు. To be at a loss, to be perplexed or puzzled, to muse, తడబడు, పెనగులాడు. వగచు, భ్రాంతిపడు. "కి. ప్రీతిగోపకులుండగ, నీతెంబులపాడ దిరు లక్రందము సనుచున్." చేతులు త్రుప్పుచు పడి పడి. **పాతరలాడగ యశోదపాపడెడపోలి**." B. X. ch. 18. 15.

పాతాళము *pātāḷamu.* [Skt.] n. The nether world, Hades, క్రింది లోకము. **ఆ నుంతు పాతాళమువలెనున్నది** that pond is as deep as Hades. **ఈ బావిలో నీళ్లు పాతాళములో నున్నవి** the water is very low down in this well. "**పాతాళప్రశ్నలుమాని మేల్కొమ్ము.**" A. vi. 77. టీ॥ **పాతాళప్రశ్నలుమాని ఆద్యోపి ప్రశ్నలువిడిచిపెట్టి, దూరప్రశ్నలుమాని, నిండా మూఢముగా నుండేదానిని అడగమను వాడింపుకొని. పాతాళగంగ** *pātāḷa-gaṅga.* n. The name of the river that flows through the Hindu Hades. Also, the

name of that branch of the Krishna which flows past Sri Saïlum. పాతాళభేది *pātāla-bhēdi*. n. A grappling hook or drag to recover things sunk in a river.

పాతిక or పాతికె *patika* [Tel.] n. One-fourth or quarter of any thing. Thus పాతికరూపాయలు twenty-five Rupees. పాతికేండ్లు కలవాడు a person of 25 years of age. పాతికమంది 25 persons.

పాతివ్రత్యము *pati-vratyamu*. [Skt. from పతివ్రత.] n. Matrimonial fidelity, faithfulness in a wife. పతివ్రతాత్వము.

పాతు *patu*. [Tel.] v. a. To bury, fix, set up or fasten in the ground, పూడుము. n. The foundation, meaning that portion of a post, &c., which is under ground. కొండపాతు the roots of the hills.

"మ్రొగ్గనరదులపాతుగనులంగనేవేళ,
నోలిసప్తవాయువులుపీల."

HN. iv. 11.

పాతుకోను *patu-konu*. v. n. To become firm. పాతిపెట్టు or పాతివేయు *pati-pettu*. v. a. To bury. To plant, to fix. ఒక కంబము పాతిపెట్టినారు they set up a post. ఆ మొక్కలను పాతిపట్టినాను I planted those plants.

పాత్రము *pātramu*. [Skt.] n. A character in a play, an actress. నటకి. పాత్రి or పాత్రము n. A utensil, ఉపకరణము. Hardware. పాత్రసామాను or పాత్రసామగ్రి metal vessels. పాత్రలాడు See పాత్రలాడు.

పాత్రము *pātramu*. [Skt.] adj. Worthy, fit, adequate. యోగ్యము. పాత్రత *pātrata*. n. Fitness, worthiness. పాత్రుడు *pātruḍu*. n. One who is worthy, deserving or fit. అర్హుడు, యోగ్యుడు. ఆయనదయకు పాత్రుడనైతిని I was found worthy of enjoying his favour. వారు దండనకు పాత్రులైరి they were guilty, they were deserving of punishment. A king's counsellor or minister. మంత్రి. "కోటలో నిజపతివారు లేమలేట్టునుండిన పాత్రసామంతులను కొందరు మన్నెపువారినిని తాడా ఉంచినారు." పాత్రసామంతులు means principal servants. A title assumed by the members of a particular caste of Sudras in Ganjam and Orissa, as భోగన్నపాత్రుడు, వీరన్న పాత్రుడు, &c.

పాథము or పాథస్సు *pathamu*. [Skt.] n. Water. పాథశ్చరము n. fish. Vasu. ii. 57. Food, అన్నము. పాథేయము *pathēyamu*. n. Provision or provender for a journey. కావలెడిము. Parij. ii. 117. పాథోధి *pathōdhi*. n. The sea.

పాదట్టు *padaṭṭu*. [Tel. పాదము+ఎట్టు.] n. A cobweb. బూజు.

పాదము *padamu*. [Skt.] n. A foot. అడుగు. A root, మూల. A quarter, పాతిక. A foot or line of verse being a quarter of a stanza. పద్యములో నాలుగవభాగము. A ray of light, కిరణము. A small hill at the foot of a mountain. కొండపిల్ల దిబ్బ. తమ పాదాలనే నమ్మినచ్చినాను I came in reliance on your honour as my protector. This is a mere conversational compliment, like 'I kiss your hands' in Spanish. పాదతీర్థము water made holy by washing a saint's feet. పాదపద్మములు lotus-like feet. పాదరాగి red paint for the feet of women. పాదాణి, తమపాదాలపయిభారము నా కుమారుణ్ణి తెచ్చి అప్పగిస్తున్నాను permit me to introduce my son to your honour's protection. వాడు తండ్రిపాదాలమీద పడెను he fell on his father's feet. తమపాదాల ముందర before your honour, in your presence. తమపాదాల శరణు చొచ్చినాను I throw myself on your goodness. పాదచారి *pāda-chāri* n. A foot passenger. కాలిబంటు. One who goes walking, నడచిపోవువాడు. పాదజుడు *pādajuḍu*. n. A Sudra, because born from the feet of Brahma. పాదత్రాణము *pāda-trāṇamu*. n. A shoe or boot. మేజారు. పాదపము *pādapamu*. n. A tree. పాదపూర్ణము

pada-pūraṇa. n. An unnecessary word inserted in verse, to fill up the measure, such as in Sanskrit the words తు, హి, చ, స్మ, హి, కై, or, in Telugu poetry the words, ఒగి, ఱగ, మరి, ఇల, మదీ, or verbs, చెలగు, ఒప్పు, &c. పాదరసము *pada-rasamu.* n. Quick-silver, mercury. రసము. పాదలి *pādali.* n. A base or low man, అధముడు.

"పాపపు విప్రుని పనికిం గాముఁగొన్న,
శాపికాదైన పాపలిమండపడీడు."

HD. iii. 110.

పాదలేపనము *pada-lēpanamu.* n. A salve or unguent for the feet. పాదాంగదము *pād-āngadamu.* n. An ornament for the feet or toes. పాదపట్టము or పాదుపట్టము *pāda-paṭṭamu.* n. An anklet. అందె. కాలి అందె, చిరుదుపెండేరము, పాగడము.

పాదిరి or పాదిరీ *padiri.* [Tel.] n. The flower called *Bignonia suaveolens.* See పాటలి. Rox. iii. 105. పాటలీ, కృష్ణపుంజాతి, కుబేరాక్షీ, భూతపాదిరి are species.

పాదిరి *padiri.* [Fr. Padré, Eng. Father,] n. A Romish priest. A missionary, or clergyman, గురువు, క్రీస్తుమతబోధకుడైనగురువు

పాదివేట *padi-vēṭa.* [Tel.] n. Fowling or catching birds by decoy. కాజే పూ చేదులోనను పెంపుదు పిట్టలమూలముఁ బెట్టి మైనపిట్టలను పట్టేదు ఒకానొకవేట. పాది గువ్వ *padi-gavva.* n. A dove used in పాదివేట.

పాదు or పాది *pādu.* [Tel.] n. A garden bed or plot smaller than a మడి. Also, the watered earth round a tree. The area or areola round the nipple or round a sore. Underneath, the nether portion, క్రిందు. Steadiness, నిలుకడ. పాదుకట్టు *pādu-kaṭṭu.* v. n. To divide into beds. పాదుకోను or పాదునిలుచు *pādu-konu.* v. n. To be grounded, established firm. To take root or gather strength, have a footing. నాటుకోను, నెలకోను, తనుకోను, నిలుచు. పాదుకొన్న being well grounded. పాదుకొలుపు *pādu-kolupu.* v. a To fix, to ground, to establish. నాటుపట్టుచేయు, స్థిరపరుచు. "భక్తియుక్తిప్రపన్నత పంకజాతపు పాదపద్మంబులందునే పాదుకొలిపె." Vish. i. 3

పాదుకలు or పాదుపులు *pādukalu.* [Skt.] n. plu. Sandals, పాదరక్షలు. పాదుకాసిద్ధి the art of flying by means of seven league-boots. పాదూవాహుడు. *pādū-vāhuḍu.* n. A slipper-bearer, a menial. చెప్పులు తెచ్చు కొనేవాడు. A. iv. 6.

"వావిరయస్థంభ మాకొల్పి యధములు,
పాదుకాసిద్ధులు పరుసవేదులను."

L. xix. 58.

పాదొట్టు [Tel. పాదం + ఒట్టు.] Same as పాదెట్టు [q. v.] పాదొట్టుపురుగు *padottu-purugu.* n. A spider.

పాదుషా, పాదుసా or పాదుసాహా *pādusha.* [H.] n. Padshah, an emperor, చక్రవర్తి. A king, రాజు.

పాద్యము *pādyamu.* [Skt. from పాదము.] n. Water for washing the feet.

పానము *pānamu.* [Skt.] n. Drinking. Also, a draught (of water, &c.) అన్నపానాదులు food and raiment. పానకము *pānakamu.* n. A sweet drink, a beverage made of sugar and water and drunk as sherbet. పానకపూజ a certain rite performed in the hot weather, when they hold a feast of cooling diets and drinks, with amusements. A. ii. 84. 88. పానగోష్ఠి or పానగోష్ఠిక *pāna-gōshṭhi.* n. A dram shop, a place where people drink together. Visb. P. viii. 45. పానముచేయు *pānamu-chēyu.* v. a. To drink.

పానము *pānamu.* [from Skt. ప్రాణము.] n. Life.

పానలు *panalu.* [Tel.] n. plu. Doubts, సందేహములు.

"ద్వి బహువాయువగవిన్న లానలాండేల,
పనిబాలలకునైన ప్రబలదేట్టి."

BD. ii. 684.

పాణగిల్లు v. n. To doubt, to hesitate.

పాణవట్టము *paṇa-vaṭṭamu.* [Tel.] n. The base or trench into which libations, poured on the top of an idol, run down and flow to the spout. లింగపీఠము.

పాణసము *paṇasamu.* [Tel.] n. A kitchen. వంటయిల్లు. Cookery, వంట. పాణసపు బాడబులు Brahmin cooks, వంటబ్రాహ్మణులు. పాణసపుది a kitchen maid, వంటలక్క. "అన్నహీనుతి నీకవ్వడివాడవని యుడిగి నీవి పాండవాగ్రజుపయిం బాణపంబు వేయుడు నవంగిల వాడినవి." M. IV. i. 78. పాణసీడు *paṇas-iḍu.* n. A cook. వంటవాడు, స్వయంపాక. M. IV. ii. 12. & i. 72.

పాణారము *paṇāramu.* [Tel.] n. An unbroken betel nut. A ripe areca nut. బండుపోక, క్రమ్ముకపోచియ.

పాణీయము *paṇīyamu.* [Skt.] n. Water. నీళ్లు. adj. Drinkable. త్రాగడిగా. See పానము.

పానుకు *panuku.* [Tel.] n. A plant called *Rottlerlia perforata.* Rox. i. 356.

పానుపు or పాన్పు *pānupu.* [Tel.] n. A cot. మంచము. A bed or couch. పరుపు. విరిపాన్పు a flowery couch, a bed of roses. మల్లల పాన్పు a bed of jasmine buds.

పాప *papa.* [Tel. from పాము.] adj. Of the serpent, serpentine. పాపరేడు the king of serpents, నాగరాజు. పాపపాన్పు a serpent bed, i. e., the great serpent on which Vishṇu reclines. R. i. 46. పాపలోకము the serpent world, నాగలోకము. పాపజన్ని గట్టు or పాపజంవెన్నుడు *papa-dzanni gaṭṭu.* n. One who wears a serpent as his sacred thread, an epithet of Gaṇêsa, వినాయకుడు. పాపతూపు or పాపరమ్ము *papa-tūpu.* n. A serpent arrow, నాగాస్త్రము. పాపమీను *papa-mīnu.* n. A serpent-like fish. ఒకజాతిచేప. పాపమేపరి or పాపమేపరుడు *papa-mēpari.* n. One who feeds on serpents, i. e., an eagle, గరుత్మంతుడు; or a peacock, నెమలి. పాపమేతపక్కి *papa-mēta-pakki.* n. The "snake-eating bird," i.e., an eagle. పాపరమ్ము *papa-rammu.* n. A serpent arrow. పాపరేలు *papa-rēlu.* n. A sort of fish.

పాప *pāpa.* [Tel.] n. A child. The pupil of the eye. వంటిపాప. దానికి బిడ్డపాపలులేరు she has neither chick nor child.

పాపట *papaṭa.* [Tel. from పాయు.] n. The parting of the hair on the forehead. కేశవీధి. A flowering forest tree, *Ixora tomentosa.* వైకరుంకము. Rox. i. 385. పాపటబొట్టు or పాపటచేమ *pāpaṭa-boṭṭu.* n. A kind of head ornament, a brooch or locket suspended on the forehead from the parting of the hair. చేరుచేక్క. పాపటగోరింక *papaṭa-gōrinka.* n. The Black-headed Myna, *Temenuchus pagodarum,* (F. B. I.) పాపటపోవు *papaṭa-pōvu.* v. n. To get out of the way. దూరవిడిచితొలగు. పాపటపుచ్చు *papaṭa-puchchu.* v. a. To remove out of the way. దూరవిడిచి తొలగించు.

పాపటము or పాపతము *papaṭamu.* [Tel. from పాయు.] n. A harrow, or hoeing instrument. పాపటతోలు *papaṭa-tōlu.* v. n. To harrow. పాపడము *papaḍamu.* n. Harrowing. పైపాపడాకరుల the hire for harrowing.

పాపఠ్యమాన [Skt.] adj. Being read aloud or recited. పఠింపబడుచున్న. R. v. 109.

పాపడు *papaḍu.* [Tel.] n. A little boy, a little fellow. కూనడు. A male infant, పురుషశిశువు.

పాపము *pāpamu.* [Skt.] n. Sin, crime, evil. అతనిగురించి పాపము పుణ్యము రెండు ఎరుగను I know nothing about him either good or bad. interj. Alas! O dear! what a pity! unhappily! పాపము, వాపడిపోరు alas! they fell down. ఆపె అక్కకు అన్నానికిలేదు పాపము her sister, alas! has nothing to eat. ఆ చిన్నవాణ్ణి కొట్టకు పాపము

for shame! don't beat the boy. మహా చెలిసినవాడవు పాపము you are a clever fellow, to be sure! వాడు నమ్మినాడు పాపము he believed it, alas! పాపము ఆ రూకలు అతడు చెల్లించినాడు to do him justice, he paid the money. పాపాత్ముడు, పాప పురుషుడు, పాపి or పాపిష్ఠుడు *pāpātmuḍu*. n. A sinner, wretch, villain. పాపాత్మురాలు a wicked woman, a sinful wretch. పాపి *pāpi*. interj. A vocative particle addressed to a woman or man. My dear! ఒరేపాపి my good fellow! పాపికా, ఓపాపిష్ఠులారా O wicked woman. "లోపించి యూరందు గొంతి కిట్లనియెను, పాపికా బ్రమసితే? స్వామివల్లభుని రూపాడ నూరునే తుంపర్లనింక." BD. iii. 576. పాపిష్ఠి *pāpiṣṭhi*. adj. Horrid, scandulous, nefarious (a general term of disgust.) పాపిష్ఠుడు *pāpiṣṭhuḍu*. n. A great sinner, a miscreant. మిక్కిలిపాపి. పాపపు డు *pāpuḍu*. n. A sinner. A cruel man, హింసకుడు. A wretch, అధముడు. Bhag. X.

పాపర *pāpara*. [Tel.] n. The bitter apple, or colocynth (*coloquintida*), విశాలా, ఇంద్ర వారుణీ. Ainslie. i. 84. పాపర చెట్టు the bitter melon vine. కొట్టెపాపర the shrub called the Self-planter, as the indentations on each leaf contain the seeds. పాపర చేప *pāpara-chēpa*. n. A sort of fish.

పాపాచి *pāpāchi*. [H.] n. Prickly pear.

పాపు *pāpu*. [Tel. from పాపము.] v. a. To free from or deliver: to do away with or remove; to expiate or efface: to liquidate or pay, పాపుకోవు. To till, దున్ను, కల్మషములు బాపుట to do away with sin. "ఆత్మచిక్కు బాపుపతము." (M. XIII. iv. 371.) he who hath loosed the bonds of the soul. పాపుకొను *pāpu-koṇu*. v. n. To get rid of.

పాపుసు or పాపుసికోసు *pāpusu*. [H.] n. A shoe, మేర్పు.

పాపొలము *pā-polamu*. [Tel.] n. An old field, పాడుచేలు.

పాము *pāma*. [Skt.] n. A cutaneous eruption, herpes, scab or itch. సజ్జి. పాముడు *pāmuḍu*. n. One who is scabby or itchy. గజ్జకలవాడు.

పామరము *pāmaramu*. [Skt.] adj. Common or ordinary. Low, base, undignified, vulgar, stupid, senseless, illiterate. Lustful, cupidinous, avaricious. n. Nonsense, folly. వానిమీది పామరము వానికి ఇంకా చదల లేదు he has not yet ceased to dote on her. ద్రవ్యముమీది పామరము చెడ్డది it is miserable to have the heart set upon money. A sort of plant. నీళ్లపామరము *Myriophyllum tetrandrum*. Rox. i. 451. పామరుడు *pāmaruḍu*. n. A common or ignorant man, an illiterate man, అజ్ఞుడు. A wretch, a sinner. పీడుడు.

పాము *pāmu*. [Tel.] n. A snake or serpent, సర్పము. An eel of any kind, called కర్లేచ పాము, పాలుగుపాము, చెప్పేనిపాము, తలిటి పాము, కొమ్ముపాము and నడ్డిపాము Russell on Fishes, No. 31, 35, &c. నల్లిరంగ్లపాము the black dotted lizard. వాన పాము లు maggots in rain water. పాములగద్ద *pāmula-gadda*. n. A sort of heron. Jerd. Catal. No. 13. పాములనారిగాడు *pāmula-nāri-gāḍu*. n. The Common Heron, *Ardea cinerea*, or, the purple Heron, *Ardea purpurata*. (F. B. I.) పాములొండ *pāmu-donda*. n. A species of దొండ (q. v.). పాములవాడు *pāmula-vāḍu*. n. A snake catcher or charmer. పామువేలు *pāmu-vēlu*. n. A name for the middle finger.

పాము or పాము *pāmu*. [Tel.] v. a. To smear, rub, or wash, as a wall, &c. రాము, రుద్దు. "పసుపువేల పైపై పామరాదు." K.H. v. 52.

పాయ *pāya*. [Tel.] n. A clove or division of an onion or of garlick, వీడ. The branch of a river A piece, తునక. A tract or division of a country. Manner or mode ఓడపాయ the wake of a vessel. మంచిపాయలో పడేవాడు he has taken to

good ways, వానిపాయలేవు నాపాయలేవు his way and mine are different. పాయగొమ్మ *paya-gomma*. (పాయ+కొమ్మ) n. A forked branch, పంగలికొమ్మ. పాయపడు or పాయపాడు *paya-padu*. v. n. To split, చీలు. To separate, to avoid, తొలగు. To move out of the way, దారివిడిచితొలగు. To be excommunicated, వెలిపడు.

పాయకట్టు *paya-kattu*. [H.] n. A tract of land newly reclaimed from a jungle. A group of small villages that are connected with another important village. పాయకూలి *paya kūli*. n. A temporary or non-resident cultivator, a cultivator without hereditary interest in the soil. A sub-renter or under tenant, a tenant at will. A man who cultivates land lying in another village. పరగ్రామస్థులుపయిను, భోగపుకూలియు భూస్వామికంత్రియులేని రయిరు.

పాయమాలి or పాయిమాలి *payamāli*, [H.] n. Remission granted to a renter on account of the depredations of an enemy, cattle, &c.

పాయము *payamu*. [from Skt. వయస్సు.] n. Age, వయస్సు. Youth, యౌవనము.

పాయులాకు *payul-aku*. [Tel.] n. A plant used in medicine.

పాయవట్టుము See పాదపట్టుము.

పాయసము or పాయసాన్నము *pāyasamu*. [Skt.] n. Rice and milk with sugar, rice pudding, పరమాన్నము.

పాయి *payi*. [Tel. singular of పాలు.] n. Milk. పాలు. Breastmilk, కాయి. [Skt.] n. One who drinks. త్రాగువాడు. A drunkard, తాగుబోతు.

పాయిఖానా *payi-khana*. [H.] n. A privy or necessary, మరుగుకొట్టి.

పాయు *payu*. [Tel.] v. n To avoid. తొలగు. To be disentangled, చిక్కుడగు. To become rancid, as rice or butter, &c., పక్వపదార్థము పెట్టుండి చెడు. v. n. To quit, abandon, విడుచు

పాయుక *payuka*. adv. Constantly, without intermission. పాయుగిలు or పాయుగిల్లు *payugilu*. v. n. To avoid. తొలగు. పాయుబారు *paya-bāru*. v. n. To become rancid, పాయు.

పాయువు *pāyuvu*. [Skt.] n. The anus. గుదము.

పార *pāra*, [Tel.] n. A short hoe, a spade. తెప్పవొట్టి పారగదము. పారమీను *pāra-mīnu*. n. A fish called 'Old wife,' resembling a pomfret. పారమ్ము or పారమాణి *paramamu*. (పార+అమ్ము) n. A broad-tipped arrow. "పారమ్మునిదానిపట్టు పదునెరుంగుక్ష్మా." G. viii. 9. పారచేపి *pāra-chēpi*. n. A large sort of fish with a big head, a grampus. పారమట్టి a kind of sprat.

పారంపర్యము *pāram-paryamu*. [Skt. from పరంపర.] n. Succession, order, series, క్రమము. పారంపర్యముగా అనుభవించేభూమి land that is enjoyed from father to son.

పారణ or పారణము *paraṇa*. [Skt.] n. Eating after a fast, breaking a fast, ఉపవాసముండి మరునాడుచేయు భోజనము. Metaphorically used for eating. In Telugu it is applied to a peculiar sacrifice in honor of ancestors. అనతాం ధర్మబద్ధు ల్చే తృతాం పలెపాపకారిణాం, ఉపాసితేక్ష్వాకు ప్రభుస్య పారణాసమకూరాణం. "బడిక తీరిన్నీ మపు పారణసేయుము మైత్రిగల్గినట్లు." A. vi. 63.

పారతంత్ర్యము *pāra-tantryamu*. [Skt. from పరతంత్రం.] n. Dependence. పరాధీనత.

పారదము or పారతము *pāradamu*. [Skt.] n. Quicksilver, పాదరసము.

పారమార్థికము *pāram-arthikamu*. [Skt. from పరమార్థం.] n. Devotedness, loyalty, భక్తి. పారమార్థికుడు a devout man. భక్తిగల వాడు, పరమార్థబుద్ధిగలవాడు.

పారము *pāramu*. [Skt.] n. The further or opposite bank of a river, &c. అవతలి. The

end or extremity. అంతము. Nearness, సమీపము. పారంగతుడు or పారగుడు *pāran-gaṇḍu*. n. One who has crossed or gained the other shore, దరిచేరినవాడు. జ్యోతిషపారంగతుడై skilled in astrology. "కొడుకుచేఁదంగము కొంతచేయించి కడమ పారము మట్టరయ్యంబునేయు వచ్చితివి." Sár. D. v.110. అపారము, లేక, పారములేని endless. పారావారము *pārā-vāramu*. n. The sea or ocean. సముద్రము.

పారలౌకికము *para-laukikamu*. [Skt. from పరలోకం.] adj. Pertaining to the other world. పరలోకసంబంధమైన. n. Rice and milk with sugar, పరమాన్నము.

పారవశ్యము *para-vasyamu*. [Skt. from పరవశము.] n. Ecstasy, rapture. పరవశత్వము.

పారశీకము, పారసీకము or పారసికము *pārasīkamu*. [Persian.] n. Persia. A Persian horse. పారసీ *pārasī*. n. The Parsee language. adj Pertaining to Persia, పారసీకదేశసంబంధమైన. "పారసీపల్లవు" Swa. iv.

పారా *pārā*. [H.] n. Watching. కావలి. పారావాడు *pārā-vāḍu*. n. A guard, a sentry, కావలివాడు. పారాయుట్టు *pārā-iṭṭu*. v. n. To stand sentry.

పారాణి *pārāṇi*. [Tel.] n. Turmeric mixed with chunam smeared by women on their feet at a wedding. Decorating the feet with saffron powder, &c. Red dye applied by women to the instep. పాదము యందు కుంకుమద్రవలంకరణము. పారాణించు *pārāṇiṁṭsu*. v. a. To decorate the feet by reddening the instep.

పారాయణము *pārāyaṇamu*. [Skt. from పారము.] n. Whole, అంతయును. Going over, reading or doing any thing completely, అంతయు చదువడము. Reading a Purāṇa, or holy book at daily lessons. వేదపారాయణము the recital of the Vedas. ఆతడు నిత్యము రామాయణ పారాయణము చేయుచున్నాడు he reads the Rámáyaṇam daily in regular lessons.

పారావతము *pārāvatamu*. [Skt.] n. A dove or pigeon. పావురము.

పారాశరి *pārāśari*. [Skt. from పరాశర.] n. A name of the poet Vyása. Also, a monk, సన్యాసి.

పారి *pāri*. [Tel.] n. Time, season. ఒకపారి once. మరొకపారి once again. Earth, మన్ను. [Skt.] n. A pail. పాలుపిదికెకుండ, కిండి, కొడుముంత.

పారిక *parika*. [Tel.] n. A maid servant, a slave. పారికాపు *pari-kāpu*. n. An attendant, a servant, పరిచరుడు.

పారిజాతము *pāri-jātamu*. [Skt.] n. Amaranth. The Coral tree, *Erythrina fulgens*. నందివర్ధి. Also, the *Mimusops elengi*. One of the trees in Paradise. కల్పవృక్షము. పారిజాతాపహరణము *pārijāt-apahaṛaṇamu*. n. The "Rape of the Amaranth." This is the title of a popular poem.

పారితథ్య *pāri-tathya*. [Skt.] n. A trinket worn on the back of the head. బావిడి, జవరిక్క, సీగపువ్వ. కొప్పున అలంకారార్థమైపెట్టే సున్నాది చిత్రమైన వలయము.

పారితోషికము *pāri-tōshikamu*. [Skt.] n. An honorary gift, a donation. సంభావనము, బహుమానము. A. iv. 3. and iv. 274.

పారిభద్రము *pāri-bhadramu*. [Skt.] n. A tree called the Coral tree. దేవతావృక్షము. (The name is given to some other trees.)

పారిభావ్యము *pari-bhavyamu*. [Skt.] n. A plant or tree called పెంకుళ్ళు.

పారిమాండిల్యము *pari-māṇḍilyamu*. [Skt.] n. An atom invisibly small.

పారివాడు or పారికాపు *pari-vāḍu*. [Tel.] n. A servant, పరిచరుడు.

పారిహార్యము *pari-hāryamu*. [Skt. from పరిహారము.] n. A bracelet worn by women. నాడిబంద. పారిహారికుడు *pari-hārikuḍu*. n. A flower-boy, a maker of garlands. పుష్పలావికుడు.

పార్‌ఇంద్రము *pār-indramu.* [Skt.] n. A lion. సింహము. N. ix. 60.

పార్‌ఖత్తు *pari-khattu.* [H.] n. An acquittance, a deed of release from all demands; a deed of dissolution of partnership. A bill of divorcement. A receipt, acquittance or release. విభాగ పత్రము, అన్నిలేకాదాలను వీర్చుకొనినట్లు వ్రాసి కొన్నచీటి.

పారీణత *pārīnata.* [Skt. from పారగు.] n. Complete knowledge, expertness, పారీణుడు Same as పారంగతుడు. (See under పారగు.) సకలశాస్త్రపారీణుడు he who has thoroughly mastered all the sciences.

పారు *pāru.* [Tel.] v. n. To run or run away. పరుగెత్తు, పాఁపోవు. To purge, పాచేసుకొను. To fly or rise in the air, ఎగురు. To flow as water, ప్రవహించు. To creep or crawl, పాకు. To grow, or become. To take effect, as a spell or medicine. To begin. n. A ledge of rock, a flat rock under earth. మందలుగూడు చొరబారు మహిషసంఘంబులు the buffaloes were rushing to enter the pools. కుక్కను కొట్టిన యిల్లంతా పారును if you beat the dog it will befoul the house. ఈ రొంపిలో పారే పక్షులు మిడిసిపడి చచ్చును in this heat birds on the wing fall down dead. ఆ తోటకు ఈ నీళ్లు పారవు this water does not reach that garden. నీళ్లుపారనియేరు the river which has ceased to flow. నేలబారే నల్లచీమ a black ant that crawls on the earth. నాలుక నల్లబారినది the tongue turned black. నా మంత్రము పారలేదు my spell did not take effect. ఆకులు పండుబారుచున్నవి the leaves are turning yellow. అతనిమీద నా దృష్టి పారినప్పుడు when my eye lighted on him. ఆరాతిమీద నీడ పారినప్పుడు when the shadow fell on that stone. నాని మనసు దానిమీద పారుచున్నది his thoughts run or are bent on her. ఆది పగుళ్లుపారుచున్నది it is splitting. ఎండిపోనారంభించినది it is beginning to dry up. కఱకుపారు to grow hard. బిరుసుపారు to grow stiff. "ఆట్లు తన చేత హతశేషులైన జనుల బారగనొని రథ మెక్కి..." పోవుచుండుమున." M. X. i. 198. పారజల్లు *para-jallu.* v. a. To sprinkle, or scatter abroad. పారజాఁచు *para-jāchu.* v. a. To extend, as the arms or legs. కాళ్లిపారజాఁచు to open or straddle the legs. పారజూచు *para-jūchu.* v. a. To look through, go over, view, examine well, విచారించిచేయనగా చూచుచు సరిచేయు పాటి జూచి." T. iii. 128. పారదోలు *para-dōlu.* v. a. To drive out or away, to defeat, తరుము. పారబట్టు *pāra-battu.* v. a. To winnow in the wind, to let down grain against the wind. ధనధేయంబులు పారబట్టి నవారు, అరగా పాలుభీతిని తూర్పాయమారను చేసినవారు. L. ii. 29. and ii. 1. పారబోత *para-bōta.* n. The act of pouring out or throwing away. పారబోయుట. పారబోయు *para-bōyu.* v. a. To pour away, to pour off, or empty out. పరిమార్చు. పారము *pāramu.* [negative verbal noun from పారు.] n. The act of not flowing or running. ప్రవహింపకపోవుట, పరుగెత్తకపోవుట. "ఇట కరుణించినన్నిట్లు పారమిడిస్సి." BD. iv. 1825. అడుగున బిరుసులు సుఖముగా జరుగనియందుకు కినిక, పారవేయు or పారద్రోచు *para-vēyu.* v. a. To fling or throw away, to lose, కనిపించకుండ చేయు, పదులుకొను, పోగొట్టుకొను. పారాడు *pār-āḍu.* (పారు+ఆడు.) v. n. To creep or crawl. పారిపోవు *pari-pōyu.* v. n. To run away, escape. పారుకాడు *paruk-āḍu.* (పారుక+ఆడు.) v. n. To run, పరుగెత్తు. To creep, to roam, to ramble. "పారుకాడు కొలఁది నెంత యడవి సీగులందు పారుకాడఁ బ్రియము పుట్టుచుండలరాదు." Sar. D. 615. పారుటక్క or పారుటక్క *pāru-ṭ-akka.* n. A Brahmin woman. A. 452. బ్రహ్మరాక్షసి. పారుటసురుడు *pāru-ṭ-asuruḍu.* n. A demon who was formerly a Brahmin, బ్రహ్మరాక్షసుడు. A. v. i. 57. పారుటాకులు *pāru-ṭ-ākulu.* n. Autumnal leaves. Leaves, which have got a red tinge but are not withered. (This is the clothing of

hermits.) "మంచెలుదాటి పెక్కుకటికిందలిచుట్టిన పారుటాకులిల, చించుకచందలించి." Kālahas. iii. 12. పారుడు *pārudu.* (పారు+వాడు.) n. A Brahmin. బ్రాహ్మణుడు. M. XII. iii. 460. A motion of the bowels, పాచేనము. The act of flowing, ప్రవహించుట. A stream, ప్రవాహము. పారులెండు or పార్లెండు *pārulenḍu.* v. n. To come running, పరుగెత్తిరమ్ము. "వచ్చిరాహవమొనరింపవారిలోన పదతిరొక్కొకె మున్నాడి పారులెండి." Jaimini. v. 726. పారుబోతు or పారుమాతు *pāru-bōtu.* n. A fugitive, a coward. పిరికివాడు. పారువేట *pāru-vēṭa.* n. The chase, game that is hunted. A festival, దేవోత్సవము.

పారుపత్తెము or పార్పత్తెము *pāru-pattemu.* [Tel.] n. The duty or office of a manager or superintendent of a village or temple. Authority, అధికారము. పారుపత్తి or పారుపత్తెగాడు *pāru-patti.* n. The officer in charge of a village or temple. A man in authority. అధికారి.

పారుపు *pāruvu.* [Tel.] n. Sight, a glance. A trace, జాడ. అతనికి పారువిమ్ములు he has not good eyes. అతనికి గరుడపారువ lit. he has an eagle's glance; (used to mean) he has habitually a side glance. గరుడపారువ a spell to remove the venom of a snake. "ఏమన్నమైనందువిల్ల వనిపోయినాడని తెలిసి గరుడిపారువమొదలైన అనేక మణిమంత్ర ఔషధులచేమాని." Local Records. iii. 305. ఇది పారువగురుము this is a disease brought on by magic. "పారువపట్టేనెమి" ఈ. రా. vi. A certain attitude in dancing, ఆటలో నొకరీతి. "పాదపారువ, హస్తపారువ, దేహపారువ, వయపారువ, భృంగిపటలము, రుంపుటెక్కు, కరిలాఘవనంబులూనియూరితులు నేర్చి." H. i. 247.

పారువము or పార్వము *pāruvamu.* [Tel.] n. A dove. పారావతము "పారునముపొలంను పోరెడు సరోరుహాలోచన." పా. ii.

పారుష్యము *pāruṣyamu.* [Skt. from పరుష.] n. Harshness, roughness. కాఠిన్యము, పరుషవచనము, పరుషత్వము. దండపారుష్యము personal violence. వాక్పారుష్యము violent language.

పార్టీ *pārṭi.* [Eng. 'party.'] n. A faction. ఇది నిండా పార్టీల్లగ్రామము this is a most factious village.

పార్థసారథి *pārtha-sārathi.* [Skt.] n. An epithet of Krishna as the charioteer of Arjuna (పార్థుడు).

పార్థివ *pārthiva.* [Skt.] n. The name of a Telugu year.

పార్థివుడు *pārthivuḍu.* [Skt. from పృథివి.] A king. పృథివీశుడు. పార్థుడు *pārthuḍu.* n. A king, రాజు. Also, a name of Arjuna.

పార్వణము *pārvaṇamu.* [Skt. from పర్వము.] n. A certain funeral rite. పిండ్లనేపలుకూరలను నిచ్చేపండుము, పిండప్రదానము. పార్వణపుముద్దలు the funeral cakes.

పార్వతి *pārvati.* [Skt. from పర్వతము.] n. Parvati, the wife of Siva. పార్వతీకందనుడు. the son of Pārvati, i.e., Kumārasāwmi.

పార్శ్వము *pārśvamu.* [Skt.] n. A side, a part. ప్రక్క.

పార్ష్ణి *pārṣhṇi.* [Skt.] n. The heel. కాలిమడమ. The rear of an army, సైన్యపుతుది, సైన్య పృష్ఠము. The back, వీపు. A violent woman, దుర్జని, ఉగ్రస్త్రీ. S. iii. 282. పార్ష్ణిగ్రాహుడు *pārṣhṇi-grāhuḍu.* n. An enemy behind an invading king. పార్ష్ణిత్రము *pārṣhṇitramu.* n. The vanguard of an army, ముందటనుండి రక్షించుసేన.

పాల *pāla.* [Tel. from పాలు milk.] n. The bird called the Indian Roller, *boracias indica* (F. B. I.), the flight of which is consulted as an omen. It is erroneously called a blue jay. Various varieties are called గొల్లపాలపిట్ట and కేకపాలపిట్ట.

See Jerdon No. 243. A treatise on Omens says. "పాలనరుడతెప్ప పక్షిజాతులెక్కిన మెడమయండికపడికి మెనగుపులదుమ." పాల or పాలతీగ n. A certain tree, ఇక్కుపంగ, క్షీరకాకోళి; of which there are various species as, అడవిపాలకొ *Nerium reticulatum*, కాకిపాలకొ *Asclepias asthmatica*, దూదిపాలకొ *Asclepias volubilis*, మట్టపాల తీగ *Concolvulus paniculatus*; చిరుపాల, అనగా ఊరని. Q. నున్న పాల, అనగా ఉత్పల కృష్ణ. Q. పాలగుండు, అనగా కిపిట్ట. Q. Various species of the "milk plant" are called మేకపాలకొ, కుక్కపాలకొ, &c. పాల adj. White. పాల వెండి pure silver. పాలకన్న *pāla-kanna*. n. A sort of grain. పాలకూర *pāla-kūra*. n. A certain pot herb. *Oxystelma esculentum*. కుక్కపాలకూర a forest plant, *Trianthema crystallina*. Rox. ii. 444. పాలగవ్వ, పాలగార or పాలసున్నము *pāla-gavva*. n. Fine lime plaster, సున్న సున్న పుటాతే. పాలబుగ్గలు (S. iii. 435.) Infant's cheeks, పిడ్డలచెక్కిళ్లు. పాలగరువు or పాలగార *pāla-garuva*. n. A sort of earth, a whitish marl. పైని చిసుకనల కనుజేసే. పాలగుమ్మ Same as పాలపిట్ట. పాలగోరు *pāla-gorru*. n. A rake used in husbandry. పాలగోకుడు *pāla-gōkuḍu*. n. The butter that sticks to the bottom of a milk pot. పాలచెట్టు *pāla-chettu*. n. A species of the *Mimosops* tree. పాలచేప *pāla-chēpa*. n. A sort of Salmon. పాల చేరులు or పాలచేర్లు *pāla-chērulu*. n. The nerves. బీజములకు పైనుండుకరాలు, గజ్జెరాలు. "నీ పాలచేరులుపట్టే తూలించు బలిమి నీదక్కోని డొంకలదూ చుట్టదెబ్బలు." Swa. iv. 68. "నీ కటికి నెత్తుగులలో నండిలుర్లమండు, జేర బండులపాలచేర్లకరము." S. i. 202. పాలతేకు or పాలతేకు *pāla-tēku*. n. The white wooded teak tree. పాలద *pālada*. (పాలు+అదుగు) n. A shell used as a spoon or ladle in giving milk to a child. పాలతుత్తము or పాలతుత్తరము *pāla-tuttamu*. n. White vitriol. పాలపండ్లు *pāla-paṇḍlu*. n. Milk teeth. Also (from పండు,) a sort of sweet white berries. A. iv. 114. పాలపాపడు *pāla-pāpaḍu*. n. An infant at the breast. పాలపిచ్చిక or పాలపిట్ట *pālapiṭṭa*. n. The Grey headed Myna, *Sturnea malabarica* (F. B. I.) పాలబొంత *pālabonta*. n. A fish called the white mullet, *Chanos salmoneus*. పాలమన్ను *pāla-mannu*. n. White earth, pipe clay సుద్ద. పాలమాని చెక్క *pāla-mānichekka*. n. The 'white wood' produced by the పాలచెక్క. పాలసుగంధి *pāla-sugandhi*. n. A plant called Country Sarsaparilla. పాలసున్నము *pāla-sunnamu*. n. Fine lime plaster, సున్నము. పాలసొర or పాలసోర *pāla-sora*. n. A fish, *Carcharias laticaudus* and also *Carcharias elliotii* or *Carcharias macloti*. పాలసొర (F. B. I.) The white shark. కుయ్యద్రవందు మనుష్యులను కృశింపచేసే పట్టి చేప. పాలాకు *pāl-āku*. n. A certain herb. చిటిపాలాకు is one sort. పాలానుగు *pālānugu*. n. The white gourd, ఆనుకుంగ, దుద్ది తుంది. See పాల.

పాల *pāla*. [Tel. ablative of పాలు, a side, a part.] adv. On behalf of. మాపాలనిలుడు దేవుడు God is on our side. See పాల a share.

పాలకి or పల్లకి *pālaki*. [H.] n. A palanquin.

పాలలము *pālalamu*. [Tel.] n. A certain creeping plant.

పాలసుడు *pālasuḍu*. [Tel.] n. A wretch, a fool. పండు, దుర్జనుడు. పాలసురాలు *pālasu-rālu*. n. The feminine of పాలసుడు.

పాలాడు See under పాల.

పాలాశము *pālāśamu*. [Skt. from పలాశ.] adj. Belonging to the tree called పలాశము, i.e., the *Butea frondosa* (మోదుగ), the leaves of which are proverbial for brightness of deep green, and the flowers for a scarlet hue. Green. పాలాశపుపుష్పవర్ణము red colour.

పాలానత్రాళ్లు *palasa-trāḷlu*. [Tel.] A horse's leg ropes.

పాలి or పాలితి *pāli*. [Tel. from పాలు a part or share.] adj. Connected with, appertaining to Near. పాలికాడు or పాలివాడు a comrade, a partner, భాగస్థుడు. n. A partner, proprietor or share-holder. A farm-servant. నాపాలిదైవము my tutelary god. వారిపాలి మృత్యువు the death that was doomed them. వాపాలికిపోగా he went up to them. తన పాలిభాగ్యదేవత అని లోనికి కొంచు పోయి he looked upon the guest as a God and took him in. Vish. P. iv. 222.

పాలించు *pālinṭsu*. [Skt.] v. a. To nourish, cherish, foster, protect. To rule, govern. పోషించు, రక్షించు, ఏలు, కాపాడు. పాలిక *pālika*. n. An earthen vessel containing mould in which nine sorts of seed are sown, in accordance with a rite in Hindu weddings. పాలికలు ఏలాడు నుసు the bridesmaids perform a certain ceremony, as the conclusion of the wedding. పాలితము *pālitamu*. adj. Protected, cherished, nourished. పాలిని *pālini*. n. She who protects or rules. పాలించునది. పాలకుడు *pālakuḍu*. n A guardian, protector. రక్షకుడు. పాలనము *pālanamu*. n. Preserving, guarding, cherishing: government. రక్షించుట. ఆలన పాలన eating, heeding, regard.

పాలు *pāḷu*. [Tel.] n. A share or portion. భాగము, పంతు. Possession, charge, వశము. infl. పాలి, or పాలితి; local ablative పాల or పాలితి. plu. పాళ్లు. నాపాలు నీపాలుచేసి నాను I yielded up my youth to thee. ఆతని పాలికి వచ్చినది యిట్లైనది is what fell to his share. నీపాలిదైవము or నీపాలిటిదైవము your good angel, your tutelary God. వాడు నాపాలిటి యముడు he has been a curse to me. కేసులుపండి కాకులపాలైనవి a proverb regarding the wealth of a prodigal. పరుల పాలైన given up to others or sacrificed. దొంగలపాలైన abandoned to thieves. కష్టాల పాలుకావడము to become a prey to ridicule, to become a laughing stock. అప్పుల పాలయినాడు he has fallen into debt. పాలుబాన or పాలుబాన *pāḷu-bāna*. n. The ryot's share of the crop, ఊడ్చయరాశి అంబారములో కాపునకు చేసే పట్టెడధాన్యము. "కట్టపడి హైరుచేసే రంపాని, మర్రిచీమ, వివసునినిచాటు, నుగ్గిల్లికింద, పాలబాన, రాని అడుగు, ఇవి పుచ్చుకొని." Miscell. iii. 430. పాలాడు *pāḷ-āḍu*. v.a. To divide into shares. To cut, to sever, to separate, ఖండించు. పాలారుచు or పాలార్చు *pāḷ-ārtsu*. (పాలు + అరుచు.) v. a. To disregard, to neglect, ఉపేక్షించు. భార. iii పాలుచేయు *pāḷu-cheyu*. v. a. To hand over, give over to, deliver, sacrifice. నన్ను అప్పులపాలుచేసినాడు he plunged me in debt. పాలుపడు or పాల్పడు *pāḷupaḍu*. v.n. To undertake, to enter upon, to share, to engage in, భాగమగు, పైనవేసికొను To be subject to, స్వాధీనమగు. "పిడికిలెత్తేటలకు బాలుపడి" B.X. ii. 30. పాలుపుచ్చు or పాలుపెట్టు *pāḷu-puṭsu*. v. a. To deduct or subtract: to divide or separate, విభాగించు. To decide or settle, నిర్ణయించు. వేదనపాలుకాలేక I cannot endure being a prey to grief. పాలువాడు a co heir, a cousin. దాయాదుడును, "పాలు వాడును మన కొకఁడుఁలేఁడొక, తాఁనాపాలు వచ్చెఁగా." A. iii. 39. పాలుపోవు *pāḷu-pōvu*. v.n. To be divided or shared. నిశ్చయమగు. To be decided, నిర్ణీతమగు. ఒకరికిని పాలుపోక ఆ పని ఆట్లే పడివేసిపెట్టబడినది no one undertook the work, so it was left undone. ఆది యెట్లు వ్రాయవలెనో పాలుపోకవదిలించినాను unable to decide how to write the passage, I omitted it. పాలుభోగగ్రామము *pāḷu-bhōga-grāmamu*. n. A village wherein each field is held as one man's separate property.

పాలు *pālu*. [Tel.] n. Milk. Milky juice or sap. చనుబాలు or నమ్మపాలు woman's milk, human milk. కొబ్బరిపాలు the juice

of the sugar cane. కొబ్బరిపాలు the white juice expressed from the cocoanut kernel by pounding. (కొబ్బరినీళ్లు is the water in the cocoanut.) మర్రిపాలు the milky juice of the banyan tree. పాలవంటివాడు, పాల వంటి కులము men (or a tribe) like milk, i.e., candid, simple, pure, unspotted, blameless, honourable. పాలవంటి మనసు a pure mind, a simple heart. పాలుకారేముఖము a milk-distilling face, i.e., a face radiant with loveliness. పాల్గారు రొమ్ములు radiantly polished cheeks, bearing with beauty. పాలకడలి, పాల్కడలి, పాలగుండ్లు, పాలముంగిరు, పాలవాము or పాలవెల్లి *pāla-kadali*. n. The Ocean of milk. క్షీరాబ్ధి. పాలముంగిటికూతురు Lakshmi. పాలముంగిటి అల్లుడు Vishṇu. పాలకాయ *pāla-kāya*. n A sort of biscuit, ఫక్కి విశేషము. పాలగుండ *pāla-kuṇḍa*. n. The milk pot, a certain fee claimed by various hangers on on every crop of grain. పాలవన్నె *pāla-vanne*. adj. Milky white, whitish, pale. పాలవన్నెము. పాలవెల్లి *pāla-velli*. n. The sea of milk. పాలపుగుడ్డము. The decorated booth or shrine erected in houses for the worship of an idol at certain feasts. పాలావు *pāl-āvu*. n. A milch cow. పాలిచ్చేఆవు. పాలిండ్లు *pāl iṇḍlu*. [from పాలు milk and ఇల్లు a home.] n. A woman's breasts. పాలేరు *pāl-ēru*. (పాలు+ఏరు.) n. The river or sea of milk. పాల కడలి. A river in South India, the Palar.

పాలు *palu*. [Tel.] v. n. To be pallid or turn pale. తెల్లగను, శోకముచేత తెల్లబారు. ఒళ్లువాలిపి the natural complexion faded.

పాలుమాలు, పాల్మాలు పాలుమాలు or పాల్మాలు *palu-māḷu*. [Tel. from పాలు a share, మాలు to be without, to go without.] v.n. To fail, neglect, slacken in exertion. To be listless or reluctant, బద్ధకించు. To be unwell, out of sorts. To procrastinate or put off for the present.

పాలుమూలిక or పాల్మూలిక *palu-mūlika*. n. Heaviness, laziness. Listlessness, putting off the evil day, imbecility, want of energy, ill-health. బద్ధకము, శక్తిహీనత. నాకు దేహము చాలా పాలుమూలికగా మున్నది నేను ఎట్లు వత్తును ? I am so heavy or indisposed that I cannot come.

పాలే *pāle*. [Tel.] n. A button or round plate of metal. పాలెలకులెలదాము n zone formed of such pieces. See పాళెము.

పాళెము, పాళెము or పాళియము *pāḷemu*. [Tel.] n. Watching or guarding. కావలి. A town ruled by a Poligar or petty baron, పాళెగాని ఊరు. A hamlet, a small village, పల్లె, చిన్నగ్రామము. An army, a force, troops, దండు. A camping ground, దండుబిడియముచోటు. Encamping, halting. A barony or county under a petty chief పాళెములున్నవారు soldiers in garrison. "మెలకువమీరి కోటములకడాటి పాళెమున్న వారిపై కొల్కిబూపి దమన్నజల్లి, పెద్దమరులల కొంతమూలద్రవ్వి." G. 120. "మృగయారూఢులై మూల్ చేపవలిర్చుకేయుటకుశీఘ్రముపాళియమెత్తి." Kalabas. iii. 71. పాళెగాడు or పాళెగాడు *pāḷe-gāḍu*. n. A feudal retainer, a petty chieftain called a Poligar. పాళెపట్టు *pāḷe-paṭṭu*. n. Feudal tenure in fee. Villages held by petty chiefs free of assessment. పాళెముపట్టు *pāḷemu-paṭṭu*. n. An encampment. దండుబిడియనిస్థలము. A polygar's estate, పాళెగాని రాజ్యము.

పాళేరు *pāḷēru*. [Tel. పాలు+ఏరు.] n. An under tenant, who holds land in fee. An under farmer, a sub-renter, పాయకారీ గనీకరంమండి దున్ని ఫలమనుభవించేవాడు. A hired cultivator or labourer. పాళేరుతనము *pāḷēru-tanamu*. n. The state of being an under tenant. Vassalage.

పాళ *pāḷa*. [Tel.] n. The husk or outer coat of a bud, as of that a cocoanut. Parij. iv. 18.

పాళము *palamu.* [Tel.] n. A manner or method. విధము. Season, time. సమయము, A lump, ingot, or mass of metal. కడ్డి. Extent, కొంత. ఇద్ద ఆఁలిపాళమెరికి guessing when the child would be hungry. ఆ పాళపువారు men of that class. ఒక చెంచాపాళముగా as much as a spoonful. ఒక పాళముగా మంచిండ్లు a moderate sized house. ఆతడు వచ్చే పాళముగానున్నది it looks as if he will come. పాళా *pāḷa.* n. An ingot or bar of metal. కడ్డి. పాళాపుజొన్న *pāḷapu-jonna.* n. A species of millet (జొన్న), which is of slow growth and has a large head.

పాళి *pāḷi.* [Skt.] n. A dice board. జూదమాడే పలక. The sharp edge of a sword or cutting instrument, ఆయుధధార. The lobe of the ear, చెవిదిక్కై. A line or row, వ్యక్తి దివక్తి. కర్ణపాళి the tip of the ear. ఖడ్గపాళి the edge of the sword. కపోలపాళి the temples of the head. కలముయొక్కపాళి the point of the pen. This word is often omitted in translation, as జానుపాళి the haunches. పాళిక *pāḷika.* n. The lobe of the ear. A quantity. సముదాయము. "కమలధూళిపాళికా శేఖరంబొక్క." R. i. 162. పాళీ or పాళి *pāḷi.* [Tel.] n. The slit of a pen. A chess table, or cloth marked with squares. జూదమాడేపలక. Dice-play or gambling. దాసుడు. A slave. A furrow. An assemblage. సమూహము, సముదాయము.

పాళెము See పాలెము.

పావ or పావు *pāva.* [Tel.] n. A sandal, a wooden shoe, పాదరక్షము. పావలు, పావులు, పావాలు or పావాలు sandals. పావకోడు *pāva-kōḍu.* n. A sandal. పాదుక. Plu. పావకోళ్లు.

పావంచ or పావంచా *pāvancha.* [Tel.] n. A stair, a step, సోపానము. మెట్టు. Plu. పావంచలు steps, మెట్లు.

పావకుడు *pāvakuḍu.* [Skt.] n. Lit: "He who purifies." పవిత్రము చేసేవాడు. An epithet of Fire: అగ్నిహోత్రుడు.

పావడ *pāvaḍa.* [Tel.] n. A petticoat, a slip worn under a gown, లంగా. A white cloth, ధౌతవస్త్రము. A cloth, వస్త్రము.

పావడము *pāvaḍamu.* [Tel.] n. A present, gift. కానుక.

పావనము *pāvanamu.* [Skt.] adj. Pure, clean, purifying, holy. పవిత్రము. నేడు మనము చూ జన్మము పావనమాయెను this happy day blots out all my sins: (a common phrase of joy). పరముకన్నది నేమి పావనమాస్మ్ is wealth any object in comparison with heaven? పరమపావని O most holy One! పావనముచేయు to purify. ఆయన ఈ రాజ్యమును పావనముచేసెను he reformed this realm. n. Penance, purification. ప్రాయశ్చిత్తము. Water. జలము. A vow, వ్రతము. "పావన క్రియావిశేషాతముల భవ్యగుణార్చలొనర్చి నిత్యె మఱ." Chenn. v. 264. పావనక్రియమనగా, జలాశయము. పావని *pāvani.* [from పవనము, wind.] n. A name of Hanuman or Bhima. R. vi. 67. A pure or holy woman, పవిత్రురాలు. పావనుడు *pāvanuḍu.* n. The purifier: an epithet of Agni, the god of fire. పరమపావనుడు the all-holy one.

పావాడము Same as పవాడము (q. v.).

పావి *pāvi.* [from Skt. పాపి.] n. A sinner, పాపి.

పావిలి or పావలి *pāvili.* [Tel.] n. The herb called the Thick-leaved Sorrel. Its species are బండపావిలి, *Portulaca crystallina,* Rox. ii. 464. and బుడ్డపావిలి *Trianthema monogyna,* (Heyne). Also నొడ్డుపావిలి, ఘుల్లపావిలి, పెద్దపావిలి, సన్నపావిలి, కుక్కపావిలి and బొడ్డుపావిలి.

పావు *pāvu.* [H.] n. A quarter. మూపావు three fourths. పావులా a quarter of a rupee, a four anna piece.

పావుకోడు Same as పావ (q. v.).

పావురము, పావురా or పావురాయి *pāvuramu*. [Tel.] n. A pigeon. నల్లపావురము the Indian Blue Rock Pigeon, *Columba intermedia*. పచ్చపావురము the Green Pigeon, *Crocopus Chlorogaster*. (F. B. I.) పావురాపలుకు *pāvura-paluku*. n. Cooing, the cry of a pigeon.

పావులూరు *pāvul-āru*. [Tel.] n. The name of a village. The పావులూరికణితము (as we say the Eton grammar) is a well-known system of Arithmetic, mensuration and geometry written by వీరాచారి.

పాశము *pāsamu*. [Skt.] n. A cord, తాడు. Metaphorically, a check, a tie, a bond or instrument of curbing. A multitude. సమూహము. కేశపాశము much (or flowing) hair. భక్తపాశము the ties of rectitude. పాపపాశము the bond of iniquity. ఛత్ర పాశము a shabby umbrella, a mere stick of an umbrella, an apology for an umbrella. కర్ణపాశము a strikingly beautiful ear. మృత్యుపాశములు the bonds of death. పాశాష్టకము the eight ties: i.e., the attachment a man has to his wife, child, wealth, cattle, conveyance, land, house and friend. పాశముక్తుడు freed from all earthly ties.

పాశుపతము *pāśu-patamu*. [Skt. from పశుపతి.] adj. Appertaining to Siva. పాశుపతమతము *pāśupata-matamu*. n. A name of the Vira Saiva creed. పాశుపతము or పాశుపతాస్త్రము *pāśu-patamu*. n. A sort of arrow. శైవాస్త్రము.

పాశుపాల్యము *pāśu-pālyamu*. [Skt. from పశుపాలనము.] n. The business of a grazier, rearing and keeping cattle. గవాశ్వాదిపోషణము, గోపాలవృత్తి.

పాశ్చాత్య *pāschātya*. [Skt.] adj. Western. పాశ్చాత్యుడు a westerner, పడమటివాడు.

పాషండము *pāshaṇḍamu*. [Skt.] n. Heresy; heterodoxy. పాషండుడు or పాషండి *pāshaṇḍudu*. n. A heretic, schismatic, unbeliever, blasphemer, freethinker, or heterodox Hindu. వీరశైవ్యాదులు, శివపాషండులు the intolerant sect of Saivites, or Jangams. విష్ణుపాషండులు bigoted worshippers of Vishṇu. In the ఆశ్చర్యాష్టోత్తరశతము is this verse, "నాస్తిక, ప్లేచ్ఛ, పాషండ, బౌద్ధ, ప్రాకృత, దుర్గమం" the atheist, the foreigner, the heretic, the Buddhist, the base man and the evil-doer.

పాషాణము *pāshaṇamu*. [Skt.] n. A stone. (In Telugu), Poison. నా జీవనములో పాషాణమువేయుదువా do you wish to throw a stone (or poison) into my food? శంఖపాషాణము or తెల్లపాషాణము white arsenic, *Arsenicum album*, (Watts.) There are four drugs known in the shops by these names: ఉప్పిపాషాణము corrosive sublimate, కెల్లిపాషాణము, దొడ్డిపాషాణము and గారపాషాణము. పాషాణత్వము *pāshāṇatramu*. n. Stoneness, the being a stone, పాషాణదారణము *pāshaṇa-dāraṇamu*. n. A stone chisel, కాకి ఉలి. పాషాణభేది *pāshaṇa-bhēdi*. n. A stone cutter, a hewer of stone. "అపుడు పాషాణభేదులకర్థమిచ్చి, తీసి కొక దీప శంబుగట్టించి పుడు." H. i. 208.

పాసంగు *pāsangu*. [Tel.] n. A kind of good rice. శాలిధాన్యవిశేషము. భీ. ii.

పాసనము Same as పాడేము (q.v.).

పాసిగర్లు *pāsi-gurlu*. [Tel.] n. Thugs or professional murderers.

పాసు *pāsu*. [Tel.] n. Nastiness, filth, foulness. పాచి.

పాసెము *pāsemu*. [Tel. Corruption of పాయసము.] n. Rice-milk with sugar. పరమాన్నము. "పాసెంబడిసివారిలె వీరలె." A. v. 60.

పాహి *pāhi*. [Skt.] interj. Save! save us! look upon us mercifully.

పి pi

పింగ *pinga.* [Skt.] n. Oxgall. గోరోజనము. adj. Of the color of oxgall. గోరోజనపు రంగుగల.

పింగతింతు *pingatintsu.* [Tel.] v. n. To brag, to give oneself airs.

పింగళి *pingaḷi.* [Skt.] adj. Being behind, following. వెనుకటి, వెనకయైన. నిర్వ. vi.

పింగళ *pingaḷa.* [Skt.] n. The name of a Telugu year.

పింగళము *pingaḷamu.* [Skt.] adj. Brown, swarthy, tawny, red like a lion, or of the colour of honey, the colour of the mongoose or ichneumon. గోరోజనవర్ణము, సింహపుతివర్ణము. **పింగళాక్షి** *pingaḷ-akshi.* adj. Fiery eyed, red eyed. **పింగళనాడి** *pingaḷa-naḍi.* n. An anatomical phrase, used in the Yoga school of philosophy, for a particular vessel of the body, which runs from the os coccygis to the head, and which is the chief passage of breath and air. See సుషుమ్న.

పింగాణి *pingaṇi.* [Mahrati పింగాణి, a butterfly or moth.] n. A china plate, so called because it is sometimes painted with figures of these insects. **పింగాణులు** or **పింగాణిపాత్రము** *pingaṇulu.* n. Crockery. "గాజుపింగాణి." భక్త. iv.

పించము *pinchamu.* [Eng.] n. Pension.

పించెము or **పించియము** [from Skt. పించము.] Same as పించము (q. v.).

పించేము *pintsamu.* [Tel.] n. Nerve, manliness, bravery, vigour, pride. నరము. **పించేమణచు** *pintsam-aṇaṭsu.* v. a. To crush one's pride, to humble. To kill. చంపు, ఉడ్రగొట్టు.

పించేసేయు *pintsu-séyu.* [Tel.] v. a. To scatter, shiver, destroy. ఛిన్నాభిన్నము చేయు. "చిరుదుమగలనమర్చిన పిండుబింబసేయ, బలితంపు సేర్పులచ్చిరువు దెనువ." M.IX.i.137. అనగా కూరులయిన వైరాధిపతులను వీర్యరహిత గుండును ఛిన్నాభిన్నము చేయుడానకు విశేషమయిన చాతుర్యములు ఆశ్చర్యమును కలుగ జేయగా.

పించ్ఛము *pinchchamu.* [Skt.] n. A peacock's tail. నెమలిపుర.

పింజ *pinja.* [Skt.] n. Cotton. దూది. **పింజము** *pinjamu.* n. Strength. బలము. **పింజనము** *pinjanamu.* n. A cotton cleaning instrument. దూదేకుఱ్ఱు. **పింజికె** n. A roll of cotton, నూలిచుట్ట.

పింజరము *pinjaramu.* [Skt.] n. Tawny yellow color. ఎఱుపుమించిన పసుపురంగు. adj. Tawny or reddish yellow. "పింజరీభూత మంజరీపుంజ." R. i. 176.

పింజె *pinje.* [Tel.] n. The tuck in front of a Hindu's dress. మడతలుపెట్టిదోచే పట్టెనెంగు. "తడియారకూరుపండెడుపాతదోతబట్టి కేమరు పింజెలు పెట్టికట్టి." S. ii. 320. "కాచి దోపరి పింజెకట్టి మాగాళ్లపైనారసి కరాడంక." Surabhi. 58. **పింజించు** *pinjintsu.* v. a. To tuck up, as cloth into folds, పింజెలు పోయు. To scatter, as water, నీళ్లు చిలుక లలపోయు. **పింజనగొట్టి** a syringe, చిమ్మన గొట్టి.

పింజె *pinjza.* [Tel.] n. The feather part of an arrow. బాణపుంఖము. Also, same as పింజనము (q. v.). **పింజారి** or **పింజరి** *pinjaṛi.* [H.] n. A cotton cleaner, దూదేయువాడు. A poor miserable wretch, దిక్కుమాలినవాడు.

పిండము *pinḍamu.* [Skt.] n. A lump of rice, అన్నపుముద్ద, A ball. ముద్ద. A body, form, living frame. ఆకారము, శరీరము. The foetus or embryo, గర్భస్థశిశువు. The oblations that are made to deceased ancestors. పితృదేవతలకిచ్చు అన్నపుముద్ద. ఈ నిండుము గడిచి పిండము బయటపడితే చూడిము when the fray is over we shall see what happens. వాడు ఉత్తమ పిండము he is a perfect hero. వాకు పిండా

నికిలేక చస్తున్నాను I am dying for a bit of bread. పిండము పెట్టు to offer balls of rice to the manes of ancestors. Vēma. iii. 192. పిండలి or పిండలివండ *pinḍali*. (from పిండము.) n. A lump or mass. ముద్ద, గడ్డ. పిండలివిండు or పిండిలివిండు mud and slush. గడ్డలుమ నీళ్లును, గడ్డలుగట్టేనీరుపురుడి. "తురగఖురో ద్ధూతధూళితో పెరపిని, వనధిపిండలి విందుగాన." M. IV. iii. 150. పిండాకూడు or పిండాకుడు *pinḍa-kūḍu*. n. A contemptuous word for food.

పిండారి *pinḍari*. [Mahrati.] n. A Pindari or plunderer, a freebooter or mosstrooper. పిండారీలు a gang of mounted robbers.

పిండి *pinḍi*. [Tel.] n. Flour. పిట్టయ్యిలోకను వాని పొడి. [Skt.] n. A multitude. సమూహము. వెన్నెల పిండి ఆడిపోసినట్టుగానున్నది there is bright moonlight. తెలికపిండి a residue of sesamum seeds after the oil is extracted, oil-cake. ఈ మాట పిండికిని పదును పిదుగునకును పదును this is equivocal, it is neither chalk nor cheese. పిండిబలపము a whitish kind of slate stone. పిండిరాయి a soft kind of stone; also a mica or slate. బలపము. పిండిమిరపయను a sauce made of herbs and chillies mixed with rice flour. వేలపిండి flour of parched grain. పిండికూర or పిండిబొద్దికూర *pinḍi-kūra*. n. A kind of vegetable. పిండికొండ *pinḍi-doṇḍa*. n. The herb called *Acrua lanata*. (Watts.) H. iv. 12. పిండివంటలు *pinḍi-vanṭalu*. n. Pastry, cakes.

పిండిక *pinḍika*. [Tel.] n. The nave of a wheel.

పిండితము or పిండీకృతము *pinḍitamu*. [Skt.] adj. Squeezed, పిదుకబడిన, ముద్దగా చేయబడిన. Close, దట్టము.

పిండితకము *pinḍitakamu*. [Skt.] n. The tree called మంగిచెట్టు, స్త్రీపతివిరి పుచెట్టు or మరువము.

పిండు *pinḍu*. [Tel.] n. An army, a multitude, crowd, flock. సమూహము, గుంపు, చక్కటంగ బలయుతసేన. R. i. 2. [Skt.] n. A ball. చెండు. పిండుకట్టు *pinḍu-kaṭṭu*. v. n. To form or gather in a crowd. గుంపుకూడు.

పిండు *pinḍu*. [Tel.] v. a. To press out, squeeze, wring. రసము పిదుకు. To milk. పాలుపితుకు. అతడు పిండినపాలు పిండినట్టే మాట్లాడినాడు he is no hypocrite, he speaks the simple truth.

పిండె or పిండియ *pinḍe*. [Tel.] n. A tender fruit. చింతపిందె a very raw tamarind fruit.

పింపిరీ *pimpiri*. [Tel.] n. A woman's hair separated into four tails and then braided into one. "ము ఐడిగొప్పెన్నులనిం తితాను ముని వేసుంబూనమన్నింపంగీ, ఐడలక పాను టరాపరిక జగిపోచ్చిన గొప్ప పింపిరి." Satyab. iii. 145.

పింపిళ్లు, పింపిళ్లులు or పింపిసలు *pimpiḷḷu*. [Tel.] n. plu. Antics, skips, leaps. గంతులు, తూతూ అనే ఆటలలో భేదము. పింపిళ్లాడు, పింపిసలాడు or పింపిళ్లుతూను *pimpiḷḷāḍu*. v. n. To dance, నర్తించు.

పికపికలు *pikapikalu*. [Tel.] n. Confusion, dispersion, scatteredness, చెల్లాచెదరు. పిక పికలను to be scattered. చెల్లాచెదరగు.

పికము *pikamu*. [Skt.] n. The Cool or Indian cuckoo, కోయిల. పికవర్ణకము *pika-varṇakamu*. n. A crow.

పికిలి, పిక్కిలి, పికిలిగాడు, పికిలిగువ్వ, పికిలిపిట్ట, పిలిలి or పిలిలిపిట్ట *pikiḷi*. [Tel.] n. The Common Madras Bulbul, *Molpastes hæmorrhous*. తురకపికిలిపిట్ట the Southern Red-whiskered Bulbul, *Otocompsa fuscicaudata*. తోకపికిలిపిట్ట the Indian Paradise Flycatcher, *Terpsiphone paradisi*. పాండుపికిలిగాడు the White-browed Bulbul, *Pycnonotus luteolus*. కొండపాండుపికిలిగాడు the yellow-throated Bulbul, *Pycnonotus xantholæmus*. పికిలి చెండు a tuft made of the feathers of this

bird. పికిలిపూసలు *pikili-pūsalu.* n. plu. A kind of beads. "గోరోజన, మిద్దులుఁ, పికిలిపూసల్, మోపిపండులు, కుండేళ్లు." R. ii, 4.

పిక్క *pikka.* [Tel.] n. The calf of the leg, జంఘ. A tamarind seed, చింతగింజ.

పిక్కటిల్లు or పిక్కటిలు *pikkatillu.* [Tel.] v. n. To rise, swell, spread; to burst forth, as scent, anger, sound, passion, నిండు, వ్యాపించు, విజృంభించు, పనుము, వగ్గిల్లు. "దుందుభిధ్వనులు పిక్కటిల్ల." Vish. P. iii. 94.

పిక్కటాను *pik-karu.* [Tel. పండు+కారు.] n. The after or next season.
మంత్ర *mandra.* [Tel.] n. A kind of thorny tree. H. iv 10.

మంత్రగబ్బ *mandra-gabba.* [Tel.] n. A large black scorpion. పుట్టతేలు, నల్లని పెద్దతేలు.

మంద్రాడు *mandr-āḍu.* [Tel.] v. n. To be grieved, సంతాపించు. **మంద్రాటము** *mandr-āṭamu.* n. Grief, సంతాపము, ఉ. హ. ii.

మంద్రె *mandre.* [Tel. for మనుదురా.] v. inter. Will they live! బ్రతికురా. "ధూపితిలేకున్న మంద్రె" M. XII. ii. 273.

మంత *manta.* [Skt.] n. One who considers, a thinker. ఆలోచించువాడు. **మంతనము** *mantanamu.* n. Secrecy, a secret place, a place of concealment, రహస్యము, ఏకాంత స్థలము, ఏకాంతము. A secret consultation, secret advice, రహస్యాలోచన. "కలసియొక్కొంతసేపు శృంగాటకములు, నగరిజనుమాటలు మంతనంబులాడినవని విచ్ఛేదింపుచిండ్లకు." A. iv. 6. **మంతరసాని** Same as మంత్రసాని (q. v.) **మంతిరి** Same as మంత్రి (q. v.) **మంతిరింపు** Same as మంత్రింపు (q. v.). **మంతవ్యుడు** *mantavyuḍu.* n. One who is fit to be consulted with, ఆలోచింపదగినవాడు.

మంతు *mantu.* [Tel.] n. Greatness, glory, nobility. భూతి, ప్రసిద్ధి. "వెలయలమగరా, మంత వలమంతుకెక్కినవు, మంతెపుపనినవికాలోన." Ila. i. 113. [From Skt.] n. A minister, మంత్రి. The Queen in chess. Also, same as మంత్రము (q. v.).

మంతువు *mantuvu.* [Skt.] n. A fault, offence, transgression, అపరాధము. Understanding, intellect. బుద్ధి. తెలివి.

మంతుడు *mantuḍu.* [Skt.] An affix, denoting One who has. బుద్ధిమంతుడు one who is wise.

మంత్రము *mantramu.* [Skt.] n. A sacred text or hymn. A verse sacred to some deity, used as a prayer. A spell, a charm, incantation. జాలవిద్య. Secret consultation, secret counsel. రహస్యము, మంత్రోక్త రహస్యపుమాట. Help in a woman's confinement, ప్రసవోపాయము. **మంత్రపుష్పము** consecrated flowers. **మంత్రాక్షతలు** blessed rice, i. e., rice over which incantations have been pronounced. నీదివ్యనామ మంత్ర మునేర్ by the force of thy blessed name. **మంత్రణ** or **మంత్రణము** *mantraṇa.* n. A secret consultation, రహస్యాలోచన. **మంత్రకాడు** or **మంత్రవాది** *mantra-kāḍu.* n. A magician, conjurer. మాంత్రికుడు, ఇంద్రజాలవిద్యకెరిగినవాడు. **మంత్రసాని** or **మంతరసాని** *mantra-sāni.* n. A midwife, **మంత్రసానితనము** *mantra-sāni-tanamu.* n. Midwifery. మంత్రసానికి ఒళ్లుదాచుకొలవా

can you conceal the truth from your midwife? **మంత్రాంగము** *mantr-angamu.* n. Machination, trickery. **తంత్రము.** **మంత్రి** *mantri.* n. A minister, a counsellor, or adviser, బుద్ధిసహాయుడు. The queen at chess. **మంత్రించు** or **మంత్రింపు** *mantrinchu.* v. n. To charm, or perform magic spells over. మంత్రముచేయు.

మంథము, మంథానము or **మంథరము** *manthamu.* [Skt.] n. A churning staff, కవ్వము. **మంథము** n. An emulsion of medicine in fine powder with four parts of cold water. ఒకమూకుడులో 4 పలుముల నీళ్లో ఒకపలుమునుపోసి అందోళ పలపల్లాగున బొడ్డిగ్రహ్యములను వేసక్రమి పంచిపైని చిలికి వడియకట్టుట. కాశీఖండము, p. 151. **మంథనము** *manthanamu.* n. Churning, త్రచ్చుట. **మంథని** *manthani.* n. A churn. **మజ్జిగచిలికే కుండ.** తొలకపవ, కర్ణకీ. **మంథరజ్జువు** *manthara-jjuvu.* n. A churning rope, తెడ్డుత్రాడు. **మంథాద్రి, మంథాచలము మంథశైలము** or **మందరగిరి** *manth-adri.* n. The name of a mountain which served as a churning rod for the Ambrosia. కవ్వపుగొండ.

మంథర *manthara.* [Skt.] n. The name of a female slave of Kaikeyi. A scheming woman. తాంత్రపురాలు.

మంద *manda.* [Tel.] n. A flock or herd of cattle. పశుసమూహము. A place where the flocks or herds are kept outside a village, ఊరికిబయట పశువులుండుచోటు. A hamlet, inhabited by herdsmen, గొల్లపల్లె. **కుక్కల మంద** a pack of dogs. **మందకట్టు** or **మంద కట్టుబాటు** the bye-laws of shepherds. గొల్లలు పేర్వేరచుకొన్న ఏర్పాటులు. ఆ చేలకు **మందకట్టిరి** they manured the field by penning sheep or goats on it. **మందగూడు** *manda-gonu.* v. n. To come together in a crowd, మంద గానుండు. **మందపిచ్చిక** *manda-pichchika.* n. The name of a little white breasted bird with a black-head. పెదమంద పిచ్చిక a species witha yellow breast. **మంద ప్రోయాలు** *manda-proyalu.* n. A shepherdess, గొల్లది.

మందట *mandata.* [Tel.] n. Nearness, సమీపము. Weakness, బలహీనత. adv. Near, along with, at, before.

మందటిల్లు or **మందటిలు** *mandatillu.* [Tel. from మందము.] v. n. To subside, to grow weak, అడగు.

మందడి *mandadi.* [Tel.] n. A stable, గుర్రపుశాల. **మందడిగోడ** a partition wall. **మందడీడు** *mandad-idu.* n. A groom, a horse-keeper గుర్రపువాడు.

"తీ॥ లాయములున్న,
యపుడుదొసగించుకయం చేనియట్లుగాగ,
మాటిమాటికిబరికించి మందడీల.
కెల్లనూరటయనుచుపల్లసేర్తు."
M. IV. i. 89.

మందము *mandamu.* [Skt.] adj. Slow, tardy, dull, stupid, heavy, foolish; gentle, soft, not violent, మెల్లని. **మందమారుతము** a gentle breeze. **మందగమనము** a gentle pace. **మందబుద్ధి** dull intellect. **మందమతి** a block-head. **మందస్వరము** a low tone. **మందాహారము** generous diet. n. Thickness, slowness, indigestion, loss of appetite. మాంద్యము, చెరుము. వానికి కడుపులో **మందము** గానున్నది he suffers from indigestion. **మందగాము** *manda-gami.* n. One who walks slow, పెల్లగానడచువాడు. **మందగమన** or **మందగామిని** *manda-gamana.* n. The 'gentle mover,' an epithet of a graceful woman. **మందగించు** *manda-ginchu.* v. n. To become dull, to lose one's appetite. To fall, as price. **మందముగు.** ఇప్పుడు సరి **మందగించినది** the market is now dull. సరిదక్కినది. **మందస్మితము** or **మంద హాసము** *manda-smitamu.* n. A smile, a gentle laugh, చిరునవ్వు. **మందాగ్ని** *mandagni.* n. A slow fire. Want of appetite:

(hunger being considered as fire.) అగ్ని మాంద్యము మందాగ్నిమము mand-agnimamu. n. Modesty, bashfulness, shame. సిగ్గు, లజ్జ. మందోష్ణము mand-ōshṇamu. n. Slight warmth, lukewarmness, gentle heat. మందోష్ణ, ఇందుకోడి. adj. Warm, tepid, lukewarm. మందోష్ణపు, గోరువెచ్చని.

మందరము mandaramu. [Skt.] n. The mountain Mandara, the Indian Olympus. The gods are said to have churned the ocean with it and it now lies at the foot of Mount Meru. మందరధరుడు (A. v. 172.) an epithet of Vishnu.

మండల mandala. [Tel.] n. A limit, boundary, extent. మేర. Manner, విధము. Life, జీవము. The act of living, మనుటలు. Nearness, చనవు.

మండలించు manda-lintsu. [Tel.] v. n. To tell, చెప్పు. To suggest, warn, allege, mention, remonstrate. ఎచ్చరించు. బుద్ధి చేయు. To command, order, ఆజ్ఞాపించు. To think, తలచు. To pacify. "నీవు ప్రతియుంకు కారణంబిగియటించు, మండలింపుము నాయానమందయా." Ila. iv. 65. మండలింపు mandalimpu. n. Business, వ్యాపారము. A suggestion, remonstrance.

మండస or మండసము mandasa. [from Skt.] n. A chest, a large bin, an ark or great box. పెట్టె.

మందాకిని mandakini. [Skt.] n. The Ganges of heaven. A woman sixty years old. "ఆమందాకిని మాయిల్లు." Vasa. Intro. vi.

మందారము mandāramu. [Skt.] n. One of the five celestial trees, ఐదు కల్పవృక్షములు. The Gigantic Swallowwort, or Coral tree, *Calotropis gigantea*. జిల్లేడుచెట్టు. దీనిమందారధరుడు he who is to the wretched a tree of life.

మందారము mandāramu. [Tel.] n. Cloudy or gloomy weather. మేఘాంధకారము, మబ్బు పట్టియుండుట. ఇప్పుడు మబ్బుమందారముగా నున్నది the weather is now gloomy.

మంది mandi. [Tel.] n. People, జనసమూహము. A retinue, పరివారము. Infantry, కాల్బలము. అయిదుమంది five persons. కొంత మంది a few persons. సగముమంది half the people. ఎంతమంది how many persons? పదిపదిహేనుమంది ten or fifteen persons.

మందిరము mandiramu. [Skt.] n. A house, గృహము. A town, పట్టణము. A temple, దేవతాలయము. రామమందిరము Rama's temple.

మందు mandu. [Tel. cf. Tam. మరుందు.] n. Medicine, physic, a drug. ఔషధము. A love powder, వశ్యౌషధము. An antidote, ప్రతిక్రియ. An expedient, ఉపాయము. దీనికొక మందుచెప్పెదను I will tell you a device for this. Poison, విషము. Gunpowder, తుపాకి మందు. A rarity, a scarce thing. ఇంట్లో బియ్యము మందుకైనలేదు there is no rice to be had for love or money. మంచివానికి మాట్లాడిన దోషమందు if you are silent towards a good man it is a punishment to him. నీలిమందు indigo. కల్లమందు opium. మందు తాగినా or కల్లమందుతాగినా an opium eater. మలపుమందు or వశ్యమందు love powder. మందుకాటుక eye salve. మందుపెట్టు to drug, to infatuate a person by administering to him or her a love powder, to poison. మందోవ్యాధికి మందులేదు there is no cure for the heart-ache. మాటమందు మాని కొంపకొల్లేరు the love powder administered by her has turned his head. adj. Impossible, దుర్లభము. "మందుమందనుచు మందుమందిందు." భార. iv. మందుపట్టడ mandu-paṭṭaḍa. n. A place where fireworks are prepared, బాణసంచాచేయుచోటు. మందుమల mandu-mala. n. A hill on which drugs are found, an epithet applied to a hill called ద్రోణము. మందులమారి mandula-māri. n. One who administers

love powders. **మందాకు** *mandāku.* n. A medicinal herb, ఓషధి. "కోటబంగారుగా జేయుకొరకుమన్ను, భస్మపడిచిన మందాకు పసరి నంగ." A. ii. 8. **మందులవాడు** *mandula-vāḍu.* n. A druggist.

మందుడు *mandudu.* [Skt.] n. A blockhead, a fool, మూఢుడు.

మందుర *mandura.* [Skt.] n. A stable, నాటి శాల. స్థానము. **మందురకుడు** *mandura-kuḍu.* n. A horsekeeper, హయపాలకుడు. గుర్రపువాడు.

మందేమేలము *mande-mēlamu.* [Tel.] n. Over-familiarity leading to insolence, meddling, impertinence. మించిచనవు. అధికస్నేహము, అధికప్రసంగము. Disregard, carelessness, ఉపేక్ష. "మమపితృత్రనామరశంఖికిరీటవిచిత్రశయ్యాసౌధసింహాసనంబులుక్రిందనుట మనమందమేలంబుబంగాదె." B. X. ii. 666. "చిన్నవాడితి మనకెలిమినహించి, మన్నింపవల సినమందమేలంబు." Sārang D. ii. 238.

మంద్రము *mandramu.* [Skt.] n. A base, or low sound, such as that of muttering thunder. హృదయజాతి నంభీరధ్వని.

మంపు *mampu.* [Tel.] n. Drowsiness, intoxication, tipsiness, heaviness, నిద్రమబ్బు. మత్తు, పైకము. "ఉగ మంపెసగనిచూతులవ మూత్రముచేతని ముజ్జగంబు మో, హింపగజేయందొరి మిక నీవుపహించితిగాన." Vijaya Vilasa. i. 92. **మంపిల్లు, మంపిలు** or **మంపుగొను** *mampillu.* v. n. To be heavy, to be drowsy. నిద్రమబ్బుగానుండు. To be intoxicated, మత్తిల్లు. "క్రోల్ పులుల్ మంపిల్లినోటగోటమనియార్చి,బలు పింగములైన బట్టజూచు." Sārang. i. 70.

మంబరము *mambaramu.* [Tel.] n. Burning, దహనము. **మంబరముచేయు** *mambaramu-chēyu.* v. a. To burn, దహించు.

మకమక *maka-maka* [Tel.] n. Dimness, as of the light of a lamp. **మకమకలాడు** *maka-maka-lāḍu.* v. n. To be dim, obscure, or dull. నిస్తేజస్కమైనాయుండు, నుద్దీపనముండు, మకిలగానుండు.

మకరందము *makarandamu.* [Skt.] n. The nectar or honey of a flower. పూదేన.

మకరము *makaramu.* [Skt.] n. An alligator, మొసలి. The sign of the Zodiac called Capricorn, రాశిభేదము. **మకరసంక్రమణము** or **మకరసంక్రాంతి** the passing of the sun into Capricorn. This is observed as the Pongul feast, పొంగలిపండుగ. **మకరకంఠి** *makara-kaṇṭhi.* n. A necklace shaped like an alligator. మొసలిమూతులుగనిలకంఠాభరణము. **మకరకుండలము** *makara-kuṇḍalamu.* n. An earring bearing the figure of a crocodile's head. మొసలిముఖముగల కర్ణభూషణము. **మకరతోరణము** *makara-tōraṇamu.* n. A festoon of cloth shaped like a crocodile, మొసలిమొదలైనరూపములను చిత్రించిచిత్రమగాకుట్టినవీధులలోకట్టేతోరణము. **మకరధ్వజుడు. మకరకేతనుడు** or **మకరధ్వజుడు** *makara-kuḍu.* n. An epithet of Manmadha, whose banner is an alligator. మన్మథుడు. **మకరాలయము** *makara-ālayamu.* n. The sea, సముద్రము. **మకరి** *makari.* n. A crocodile, or alligator, మొసలి. **మకరిక** or **మకరికాపత్రము** *makarika.* n. Figures of crocodiles drawn in gold dust on the cheeks or breasts of women, నెత్తిన్లేమీదను రొమ్ములమీదను వ్రాసే మొసలిఆకారము. "మకరీమకరికలు లవర్ణంబుల భాసిలుచున్న ముద్రలయిభాసిల." Vij. Vil. xi. 97. **మకరివల** *makari-valu.* n. A snare to catch crocodiles.

మకరతేము Same as **మాకతేము** (q. v.).

మకాము *makāmu.* [H.] n. A halting place, lodging, station. **మకాముగా** settled permanently.

మకిల *makila.* [Tel.] n. Dirtiness, soil, dirt, మాలిన్యము, **మకిలి** మకిలిగానున్న dirty, dim, tarnished, unclean, impure, మలినముగా నున్న.

మకుటము *makuṭamu.* [Skt.] n. A crest, tiara, crown, head dress. కిరీటము, తొడిగే కిరీటము.

మకురము *makuramu.* [Skt.] n. Glass, a mirror. అద్దము.

మకురు or మకురుతనము *makuru.* [Tel.] n. Obstinacy, stubbornness, మూర్ఖత్వము, పెండితనము, పెంకితనము.

మక్క, మక్కపగాయు or మక్కలైనము *makka.* [Tel.] n. A boil on the abdomen, పొత్తి కడుపుమీదని పెత్తురుగడ్డ.

మక్కళింపు *makkaliṁpu.* [Tel.] v. n. To come back, to reappear, as intermittent fever, మళ్లు, మళ్లుకొను, తిరుగుకొను, To agree, పడుపడు. To resemble, పరిపోలు. v. a. To cause to come back or reappear. తిరుగుకొనజేయు, మళ్లుకొనజేయు. To jut out, as the belly, ఉబ్బునట్లుంచేయు. To cause to be contained, పరిపరుచు, ఇమిడ్చు. To cause to resemble, పరిపోల్చు. "నీ వికోయు మైనయొడ్డాణంబులనడిచే మక్కళించిపోట్టమిక్కళించి. Swa. i. 15. "నీ మూర్ఖుండుర్రలోమక్కళించుకసంది గట్టిన చంద్రశేఖరుడెలయ." H. i. 212.

మక్కా *makka.* [Arabic.] n. Mecca.

మక్కు *makku.* [Tel.] v. n. To fade, spoil, lose colour. కాంతిహీనమగు, పనికిరాకుండు To die, చచ్చు. To scratch, కీఱు. n. Dirt, మురికి. "వెలవెలనైనగోరిదారలుమక్కు." Kanyaka viii. 315. మక్కించు *makkiṁchu.* v. a. To kill. చంపు. Parij. iii. 46. మక్కి *makki.* adj. Weak, fleshless, emaciated, thin, దిస్సారము. "రే॥ మందరసదిక్షపీ నొరిపెలుమక్కిరొండ్లం." H. v. 36. మక్కిక్కు *makkikku.* v. n. To become dim or dull. మసిలుఅగు. "నీ॥ Xంపులజ్వలితకరుల చూడ మక్కిక్కి మంXకేంద్రులు తిప్పలుదేనపడుపున." A. vi. 17.

మక్కువ *makkuva.* [Tel.] n. Affection, love; desire, lust; wish, inclination, ప్రేమ, ప్రేమము.

మక్కె or మక్కు *makke.* [Tel.] n. A bone. ఎముక. The hip-joint, the part of the body just above the hip-joint.

మక్త *makta.* [H.] adj. Fixed. n. A fixed rate or rent. A contract. మక్తాలు a special agreement given to a tenant. మక్తానర్త a contract or lease of land occupied at a fixed rate, and not liable to extra cesses. మక్తాదారుడు *makta-daruḍu.* n. A contractor.

మక్షిక *makshika.* [Skt.] n. A fly. ఈగ.

మఖము or మఘము *makhamu.* [Skt.] n. A sacrifice, or oblation. యజ్ఞము, శతమఖుడు an epithet of Indra, who performed a hecatomb. మఖవాజి a horse fit for being sacrificed in the అశ్వమేధయాగము. **మఖవంతుడు, మఘవంతుడు, మఘవుడు or మఘవుడు** *makha-vantuḍu.* n. Indra as being the god who offered sacrifices. **మఖి** *makhi.* n. A sacrificer, one who celebrates a sacrifice. యజ్ఞముచేయువాడు.

మఖమలు or మొగమలు *makhamalu.* [H.] n. Velvet.

మగ *maga.* [Tel.] adj. Male. మగపోనిమి యొయనిది a pure maid. మగలమగడు a phrase meaning the chief of men, a hero. ఎండిపోనిచెట్టు, "నడయూరుమగిడ్డ వాండ్రు లలమగ్గ, డాలయము." Swa. iv. 169. మగ పుడు want of men. **మగటిమి or మగంతనము** *magaṭimi.* n. Manliness, పౌరుషము, పురుషత్వము, మగతనము, శౌర్యము. **మగడు or మగండు** *magaḍu.* n. A male, a man, పురుషుడు, మనుష్యుడు. A husband, పెనిమిటి. A ruler, a king. రాజు. A hero, a courageous man, శూరుడు "మనుజులుమగలనిరొయనయదు." R.ii.112. "మన్నెరాజులెల్ల మగడనైయుండు, నన్నెనలి చిక్కనాయిద్దురుకూడ." I. viii 30. **మగతనము** *maga-tanamu.* n. Manliness, potency. పురుషత్వము, పౌరుషము. **మగది** *magadi.* n. The male of any animal. **మగనాలు** *maga-nalu.* (మగ+ఆలు.) n. A woman whose

husband is alive. మగడుండగల్గి. A good woman. **మగపాడి** *maga-paḍi.* n. Courage, manliness, శౌర్యము. **మగబీర** *maga-bira.* n. Malabar Cat-mint, *Isiomalos malabarica.* **మగమాణిక్యము** or **మగరాయి** *maga-māṇikyamu.* n. A diamond. వజ్రము. **మగమాణిక్యపునాలు** or **మగరాతినాలు** *maga-māṇikyapu-nāḷu.* n. Indra's thunderbolt, వజ్రాయుధము. **మగరాకి** *magarāki.* [H.] n. Haughtiness, arrogance. **మగలింగము** *maga-liṅgamu.* n. A common plant called 'the stinker.' Rox. i. 109. **మగవాడు** *maga-vāḍu.* n. A man, a male, పురుషుడు. A hero, శూరుడు.

మగిడి *magiḍi.* [Tel.] n. A snake charmer, పాములవాడు. A snake charmer's flute, పాములవానినాగస్వరము.

మగుడు or **మగుడుబడు** *maguḍa.* [Tel.] v. n. To return or turn back. మరలు. మళ్లుకొను. **మగుడ** or **మగుడి** *maguḍa.* adv. Again, anew, in return మళ్లి, తిరిగి, వెనుకకుమళ్లి. **మగుడించు, మగుడుచు** or **మగుడ్చు** *maguḍiṁsu.* v. a. To turn back, to avert. మళ్లించు. తప్పు. **మగుడకేరుట.** "మా ణంబు నెందిం మగుడించుగాక," BD. v. 842.

మగుళు or **మగులు** *maguḷu.* [Tel.] n. The coping of a wall. మగులు. **మగులుగోడ** a wall that has a cope or crown, మగులు గోడ.

మగువ *maguva.* [Tel.] n. A woman. స్త్రీ. ఆడుది. **మగువమగనికి కొకమంత్రి** a wife is a minister to her husband. **మగువతనము** *maguva-tanamu.* n. Womanhood. స్త్రీ త్వము. "మగువతనంబులజగముల లేములమొందింపగోరంతె రెడవెమకుందా." B. viii. 446.

మగ్గము *maggamu.* [Tel.] n. A loom, నేత యంత్రము **మగ్గముపెట్టు** to set to work, మొదలుపెట్టు, ఆరంభించు. **నా మగ్గము చెడగొట్టి వాడు** he baffled my efforts. **మగ్గపు** *maggapu.* (మగ్గము+ఆడు) n. A weaver, సాలె వాడు.

మగ్గు *magga.* [Tel.] v. n. To become mouldy by dampness and heat ఊక్కుచే చెమ్మగిలి చెడు. అది మాచానికి మగ్గుచున్నది she is too proud to stoop to her present condition. **మగ్గుడు** *maggaḍu.* n. The act of becoming mouldy, మగ్గుట. **మగ్గుడుపాసు** *maggaḍu-pāsu.* v. n. To become mouldy.

మగ్గురాలు *magaḍāru.* [H.] n. Power, authority, అధికారము, ఏర్పే.

మగ్నము *magnamu.* [Skt.] adj. Plunged, immersed, sunk, drowned. మణిగిన. **మగ్నుడు** *magnuḍu.* n. (In composition.) One who is immersed. మణిగినవాడు.

మఘము *maghu.* [Skt.] n. The name of the tenth lunar mansion. మఘానక్షత్రము.

మఘవుడు See మఘవు. మఘవానింద్రుడు Arjuna, as son of Indra. **మఘోని** *maghōni.* n. The wife of Indra. ఇంద్రాణి.

మచ్చిక *machchika.* [Skt.] adj. Best, excellent. శ్రేష్ఠ మైన, సొల్లజము. మంచికి. **మచిలీమాపు** *machili-māru.* [from Skt. మచ్ఛి a fish, and Arabic మారూ abode.] n. A fishery. మచిలీ పన్ను or మచిలీకము a tax levied on a fishery.

మచ్చిక or **మచ్చిగ** *machchika.* [Tel.] n. Love, attachment, affection, liking, fondness, familiarity, tameness. ప్రేమ, ఆసక్తి. స్నేహము. **మచ్చికపడు** *machchika-paḍu.* v. n. To become tame or used to, to love, మరలు కొను, మరగు. ఆలవాటుపడు.

మచ్చెము *machchemu.* [from Skt. మత్స్యము.] n. A fish, చేప. **మచ్చెకంటి** *machche-kaṇṭi.* n. A woman with eyes as lovely as those of a fish.

మచ్చె *matsse.* [Tel.] n. A mole, freckle, stain, scar or spot on the skin. పుట్టుమచ్చలు natural marks on the skin, birth-marks. **మచ్చేమాయు** *matsse-māyu.* v.

ము. To be ruined or destroyed, నశించు. **మత్సించుము** *matsiṁchumu*. v. a. To ruin, destroy. నీకర్ర మత్సించుకొందును look out, I will certainly ruin you. **మత్సెము** *matsemu*. n. A mark, గురుతు.

మత్సర్యము *matsaryamu*. [from Skt. మత్సర్య ము.] n. Malice, hatred, envy, spite. మత్సెర్యము, చేలము, ద్వేషము, అసూయ, ఓర్వలేనితనము. "మత్సెర్యమునిరహింపుండిరి, జిచ్చరవిమునులమహో నిశ్చలదివ్యమునులకా." M. III. vii. 138. **మత్సెర్యకము** *matsaryakamu*. n. Malice, envy, చేలము, ద్వేషము. Rivalry, పోటి. **మత్సర్యకింపు** *matsaryakiṁpu*. v. n. To be spiteful, or envious. అసూయపడు. చేలపట్టు. ద్వేషించు. **మత్సెరి** or **మత్సెరిడు** *matsari*. n. A spiteful person, చేలపాది. An enemy. ద్వేషి. **మత్సెరించు** or **మత్సెరపట్టు** *matsariṁchu*. v. n. To be spiteful. చేల మవట్టు. To hate, dislike. ద్వేషించు. "వాడు నీతోడనెప్పుడు మత్సెరించును." Hari Vams. Pt. II. Bk. i. 171.

మత్సు *matsu*. [Tel.] n. A model, standard, sample, pattern, specimen. మాదిరి, నమూనా. An upstair-house. A terraced house, మిదకట్టనిమేడ. A shelf. A bait, మృగాదులు కలలో తనులో మటుకు ఉంచబడే ఆహారము. Love powder, చోక్కుపొడి. Manner, way. "మేళ్లమ్చులు చేసి" going upstairs. UH. iv. 25. మచ్చుల గుది a bunch of samples of gold or silver. మచ్చు చల్లు to sprinkle with love powder, i. e., to bewitch. మరులమందుచేల్లి. ఆ రెండ్యు మంతా ఒక చేమచ్చుగానున్నది all the rice is alike, ఆరోగము ఆదేమచ్చుగానున్నది the disease is in the same state. **మత్సుకత్తి** *matsu-katti*. n. A bill-hook or large wood knife. కట్టెలనరికేకత్తి. **మత్సుపొడి** *matsu-podi*. n. A love powder, an aphrodisiac. మరులమందు.

మత్స్యము *matchchhamu*. [Skt. another form of మత్స్యము.] n. A fish. చేపము.

మజిలీ *majili*. [H.] n. A stage in a journey.

మజూరు or **మజ్కూరు** *majukūru*. [H.] adj. Before mentioned, aforesaid.

మజూతు *majubūtu* [H.] adj. Strong, powerful.

మజుమూమ *majumūmu*. [H.] n. The purport or contents of a letter.

మజూరి *majūri*. [H.] n. Hire, the wages of a day-labourer, కూలి.

మజూరు or **మజ్దూరు** *majūru*. [H.] n. A workman, a labourer.

మజ్జ *majja*. [Skt.] n. Marrow, pith, sap. సారము, చేవ, ఎముకలలోనిగుజ్జు.

మజ్జనము *majjanamu*. [Skt.] n. Bathing, ablution. A bath, స్నానము. **మజ్జనశాల** A bath room. **మజ్జనమాడు** to bathe

మజ్జిగ *majjiga*. [Tel.] n. Butter-milk. చేట్ల మజ్జిగవెలుల mildew in corn which turns it white. పెరుగుమజ్జిగ whey.

మజా, మజే, మజ్జే, మజ్జా, మజ్జాక, మజాక or **మజ్జాకె** *maja*. [Tel. inter.] Hail! Huzza! Hurrah! ప్రబంధాదికృతి యందు మా జేజాబ్రహ్మ జంగమయోగ్యా." Charitra. i. 4559.

మజా *maja*. [H.] n. Taste, flavor. రుచి.

మజాకా *majakā*. [H. n. A jest, a joke.

మటమట *mata-mata*. [Tel.] n. Boiling, rage. మలమల ఉడుకుట. **మటమటలాడు** *mata-matal-āḍu*. v. n. To burn, to flame forth, మండు, జ్వలించు. To fume, or be enraged. గుమగుమలాడు.

మటుమాయ *matu-maya*. [Tel. మాయ Skt.] n. Disappearance, vanishing. అన్నట్లనమాయం అనుమాటకి పాఠాంతరం. **మటుమాయము** *matu-mayamu*. adj. Very deceitful, మిక్కిలిమాయము. **మటుమాయలాడు** *matu-mayal-āḍu*. n. A very deceitful or artful person. మిక్కిలి మాయలుగల వాడు.

మట్ట *matta.* [Tel.] n. A bough or stem (of the palm, cocoanut, or date tree.) తాళ వాకేళాదులకొమ్మ. కలబందమట్ట the stem of the Aloe plant. The tail of an animal, ఆవులలోనవుచానితోక. The sucking fish, called the *Echeneis*, or *remora*. Several species of this are called కొండమట్ట, పయి రోనుమట్ట, మట్టుపడకెం or మట్టుగొండెం, పూలమట్ట, మాలమట్ట and కడిచెనమట్ట. See Russell, Plates. 82 and 84. **మట్టుగీడుసు** *matta-gidusu.* n. A sort of fish.

మట్టము *mattamu.* [Tel.] n. Measure, extent, level, కొలది. A pony. పైగోమట్టము a Pegu pony. A goldsmith's secret term for Silver. adj. Small, scanty. పరుచుగా నుండే. Low, తక్కువ. Short, పొట్టి. "గట్టుదే మాపులుడాసి కంజివుమట్టపు బొట్టల నిండమేపి." Sūrya. ii. 10. **మట్టుగీనము** *matta-ginisu.* v. a. To lessen, diminish, or depress. తగ్గించు. **మట్టుపలక** *matta-palaka.* n. A flat ruler, a bricklayer's level. మూలమట్టపలక a carpenter's rule. **మట్టుపాటు** *matta-pāṭi.* adj. Small, petty, scanty. పరుచుగానుండే. **మట్టుసము** *mattusamu.* adj. Small, petty, scanty. పరుచుగానుండే. Limited, పరిమితము. **మట్టుసి** *mattusi.* n. A short man, పొట్టివాడు.

మట్టుమధ్యాహ్నము See under మధ్యాహ్నము.

మట్టి *matti.* [Tel.] n. Earth, soil, mud. Scurf or dandruff. మట్టితిన్న పామువలె పడి యున్నాడు he is as stupid as a snake gorged with mud. మట్టిగుర్రమును నమ్మి యేటిలోదిగుట to rely on a mud horse and go into a river, i. e., to trust to appearances. **మట్టితైలము** or **మట్టిమరా నె** *matti-tailamu.* n. Earth oil, kerosine or petroleum. **మట్టాడు** *matti-āḍu.* (మట్టి+ఆడు.) v. n. & a. To walk. నడచు. To wander, roam, సంచరించు. To spread, వ్యాపించు. To cut to pieces, తునుమాడు. "అత్తూపునములు తుత్తుమురుదొట్టి మట్టాడి అట్టహాసంబుసేసె." R. v. 191. **మట్టిరము** Same as మట్టి and మట్టె (q. v.). **మట్టు** *mattu.* v. a. To tread or trample, to crush, తొక్కు. n. Trampling, walking over, తొక్కుడు. Limit, bounds, measure, restriction, extent; moderation. మర్యాదయు, ప్రమాణము, మితి, కొలత, తగ్గుదల. A settle or ring of cord, fibre, &c., to prevent a pot from rolling over, కుదురు. A place, ప్రదేశము. పైమట్టు the upper place or part. అడుగుమట్టు the bottom. ఆ బల్లమట్టుబట్టి తీసుకొనిరా measure the plank కావడిమట్టు the frame or bottom of the slings in a Kāvadi. వానికి తెలివిమట్టు he is wanting in sense. వానితో చెప్పనది నాబుద్ధి మట్టు I was a fool to tell him this. ఈ సంవత్సరము జనము మట్టు this year the assembly is but small. వానికి పుణ్యానకుమట్టు he has no chance of heaven. మట్టుబీర a kind of బీర కాయ (q.v.). మట్టుగిన్నె a cup with a foot or base attached to it. adj. Limited, small. మితము. తక్కువ. మట్టుకు as far as, up to, as much as, in regard to, until, as long as. దీనికి ఒకమట్టుమొయిలేదు there is no end or limit to it. మట్టుమర్యాదలేనివాడు he who has neither modesty nor moderation. మట్టుమీరవద్దు you must not go beyond bounds. అతడు వచ్చునటకు అని దీనిక ఒకమట్టు పెట్టిరి they laid it aside until his arrival, "మనసుచెదరకిక మట్టుపెట్టి." (Vēma. ii. 278.) curbing and restraining the mind. ఈ మట్టుకు లేచిపోయిరి with this they went away or thereupon they went away. పిడుగుపడి అంతమట్టుకు వాన నిలిచినది there was a thunderbolt and then the rain ceased. వానికి అంతమట్టుకు తెలియదు he does not know so much. ఎంతమట్టుకు పోయినావు how far did you go? గొంతుమట్టుకు నీళ్లున్నవి the water is up to the neck. వాడు ఎంతమట్టుకుంకో అంతమట్టుకు సంతోషిస్తాడు he contents himself with as much as he gets. నా ప్రాణము ఉన్నంతమట్టుకు as long as

I have life. నాయట్టుకు నేను ఉంటాను నీయట్టుకు నీవు ఉండు I shall keep to myself, you keep to yourself. నీయిష్టము కానలసిన మట్టుకు నీకున్నన్ని you can get as much rice as you want. నాకేలయట్టుకు నాకు వద్దు as for the jewels I do not want them. అంతమట్టుకు ముందుని చెప్పితి so far you did well. ఇంతకు ట్టుకు వచ్చిన తరువాత ఇక నేమి బాకీయ్యము when the matter has come to such a push what is the use of delicacy? వానికి తిండి మట్టుకు బాగా కావలెను he cares for nothing but his dinner. నేనొట్టుకు పోతిని I alone went. వాని ఒళ్లు కానాట్టుకు చాలీగానున్నది his health is in a great measure recovered. మట్టుతగ్గు, మట్టుకోసు or మట్టువడు *mattu-agu.* v. n. To lessen or be diminished. తగ్గు, ఆడను, మెరుగవడు. రోగము మట్టువడినది the disease is moderating. వానికి దాహము మట్టువడినది his thirst was slackened. మట్టుగా *mattu-gā.* adv. Moderately, మితముగా. వర్షము మట్టుగానున్న ప్పుడు when the rain is moderate. దగ్గు మట్టుగా నున్నది the cough is now moderate. మట్టుగా తిన్నాడు he ate moderately. మట్టు చేయు or మట్టువరచు *mattu-cheyu.* v. a. To lessen, moderate, diminish. తగ్గించు. వానికి జీతము మట్టుచేసిరి they diminished his pay, వానికి జీతము తగ్గించిరి. మట్టుపెట్టు *mattu-pettu.* v a. To keep down, suppress, అణచు. To kill, చంపు. మట్టుమీగులు or మట్టు మీరు *mattu-migulu.* v. n. To exceed the limits, అతిక్రమించు.

మట్టె or మట్టెర *matte.* [Tel.] n. A ring worn on the toe. కాలికెలయందు పెట్టేటిది. చెప్పుమట్టె a shoe-heel, చెప్పుమడిమ. adj. Dappled. బట్టాలంగల. మట్టెలావు a dappled cow, బట్టావు. H. ii. 88.

మేటు *matra.* [Tel.] n. An unploughed piece of land between two furrows, పెట్ట లేల, దున్నబడుదు రొండ్రతిమ్మగక నడుమనుండు రొంచెముభాగ.

మఠము *mathamu.* [Skt.] n. A monastery, convent. పండ్రాములు మెండైనవారు ఉండే స్థానము. మఠముచేసుకొనిరూచుండు to squat as the images of Buddha are seated.

మడ *mada.* [Tel.] n. A small opening out of a channel into a field, నుడిదారి నీళ్లు పోదోవ, ప్రవాహమార్గము. "పాపలవ్యాపులు నీడలను మడలతీరంబులమరులు మేటిపడియలం." Navana. D. 59. మడ చెట్టు *mada-chettu.* n. The mangrove. తెల్లమడచెట్టు the white mangrove, *Avicennia officinalis.* ఎల్లమడచెట్టు *Avicennia tomentosa.* (Watts.)

మడక *madaka.* [Tel.] n. A plough with bullocks complete. వానికి ఎడ్లమంద్రిని యరక, అరక, ఏరు. A folding, a fold, కుంపటి. A promontory of land, ఏటిమలకసందు. వానికి నాలుగుమడకలు సాగుచున్నవి he has four ploughs in use. రెండుమడకలసేల as much land as requires two ploughs. మడకలు కట్టేదకంటె after he yoked the cattle to his ploughs. మడకలువిప్పినాము they loosed the cattle from the plough.

మడకర్ర *madakarra.* [Tel.] n. A stout piece of wood. లావుకర్ర.

మడగు or మడుగు *madagu.* [Tel.] v. n. To bend, to be folded, వంగు, మడతపడు. To turn, మరలు, తిరుగు. మడతొక్కు *madatokku.* (మడవక + తొక్కు.) v. a. To pile palm leaves and then trample them flat. మడచు or మడుచు *madachu.* v. a. To fold, to plait, to bend To slay. To abolish. "ఇహపరంబులకుమ ఇది హేతువనంబరి. స్వానిమిది మన్నవారిక్షి, మన్యాశ్రయిస్తిమనుమ మహాంతరాయమును మూలమైనుక్తిమించిమేము." Vema 1388. మడత *madata.* n. A fold, plait, crease. A kind of cake. "వేలంవిరియాస్త్రీలు మడతలుపప్పలూలు." H. i. 117. మడతకత్తి a clasp knife. మడతతడికి a folding screen. మడతతీయు *madata-tiyu.* v. a. To unfold. మడతపెట్టు

or మడతపెట్టు *madata-pettu*. v. a. To fold, to double up, to crease. See మడుచు.

మడతి, మడంతి or **మడుఁతుక** *madati*. [Tel.] n. A woman, స్త్రీ.

మడమ, మడిమ or **మడిమె** *madama*. [Tel.] n. The heel. గుదికాలు. పారమడమ the back of a hoe. గొడ్డలిమడమ the back of an axe. తుపాకిమడమ the butt end of a gun or musket, కుంటా. మడిమెత్తుపరుగు running quickly. "మడిమెత్తుపరుగులో మంత్రాత్మతమ్ము లియ్యి." S. i. 369. "మడిమలు మ్రోగినా మైల గోదలుకట్టి." Mand. iv. 104.

మడవ or **మడువ** *madava*. [Tel.] n. A small dam or dike to stop water; a small opening out of a channel into a field, అడ్డకట్ట. మళ్లికు పాదులకు నీళ్లుపోయేదో నియొక్క మొదటిభాగము. "మళ్లికు మడవలుమార్చిమార్చి." KP. iv. 105. **మడవచేప** *madava-chēpa*. n. A kind of fish, మత్స్యవిశేషము.

మడపు *madapu*. [Tel.] v. n. To turn away, as the face, to turn back, to withdraw from, విముఖమగు. To become useless, నిష్ఫలమగు.

మడి *madi*. [Tel.] n. A field, a sub-division of a field, a garden-bed or plot. పరిపాలము. కాలుమడి urine. మళ్లెలుక the field mouse. మళ్లీర muslin woven in little lattice-like squares. **మడిపెసలు** *madi-pesalu*. n. A kind of green grain, పెసరలో నైన పెల్లపెసలు.

మడి *madi*. [Tel. from మడుపు.] n. Purity, an unpolluted cloth, clean clothes, శుచి, స్వచ్ఛత. మడిగోనుగు to be dressed in clean garments, as a Brahmin, when he takes his meals. ఎక్కడికిపోయినా నా మడితెప్పను go where I may, I will not break the rule of purity. adj. Pure, clean. శుచిగానుండే. మడిబట్ట a clean cloth. **మడికాసు** *madi-kasu*. n. Silver, వెండి. (Thus, white money was an old English word for silver.) మడికాసుకొండ the hilt of silver, i. e., రజతగిరి. "ఆదిపురాకారచింపుమాకాసు మడికాసువన్నె వేలుపుటన్ను వర్ణగాని." P. iv. 251. **మడిచేరు** *madi-chēru*. n. The end of a woman's cloth tucked up behind. **మడివేలు** *madi-vēlu*. n. A washerman. చాకలి. **మడిసంచి** *madi-sanchi*. n. A pure or sacred bag. మడివస్త్రములను ఉంచుసంచి. **మడిసంది** *madi-sandi*. n. The arm pit, చేంక, కక్షము.

మడిమంచి or **మడిమంచిది** *madimanchi*. [Tel.] adj. Weak, బలహీనము.

"చు చెల్లుపట్టెమను.ప్రాతి దశరంబులతోడనోలెనా,
మునిరోరిమంచిరాజు మడిమంచిదనగో
యిలనంటఁ జెల్లుగాక." సౌ. vi.

"ధృష్ట బలదేవుడుద్ధతి నాముంగుబాని,
మలయుసుగ్రీవు మడిమించుబోరు." భా. x.

మడియపడు *madiyapadu*. [Tel. from మడ్డి.] n. An ignorant person, a blockhead, బుద్ధిహీనుడు.

మడియు *madiyu*. [Tel.] v. n. To die, perish, చచ్చు. To break to pieces, తునుగు. **మడియించు** *madiyintsu*. v. a. To kill, assassinate, destroy, చంపు.

మడుగు, మడువు, మడ్డు or **మడ్వ** *madugu*. [Tel.] v. n. To be kept down, అణుగు. To be bent, వంగు. n. A proportion, ratio, నిష్పత్తి. దీనికంటె అది యెన్నిమడుగులు హెచ్చు how many times is it larger than this? A basin, pond, lake, a deep or hollow place, a hole or pool in the bed of a river or tank. పరిచర్యమడుగున్నత్రాసము. కొలను. A clean cloth. స్వచ్ఛత్వము. Purity, శుచి, పవిత్రత్వ. A weight of eight viss, మణుగు. Humility, submissiveness, suppression of the desires, moderation. అణకువ, ఊపకాంతి. A fold of a leaf, ఆకుమడుపు. adj. Pure, పరిశుద్ధము. "నిండారాకమ్మదీనియ మడ్డనంబోడి. కెమ్మెయిమ్మనీడ నిన్నమడుగుకొట్టి."

P. iv. 243. అక్కడ నెత్తురు మడుగు కట్టియుండి నది the blood was standing in pools. **మడుము** *maḍuṭsu.* v. n. To fold, plait, bend, crease, clasp. To shut, or close (as a book). మడుచుకోడము. See మడుచు. కాలు మడుచు lit. to sit down to pass water. **మడుపు** *maḍupu* n. A fold or plait, మడత. A fold of betel leaf, ఆకుమట్ట. Clean linen fresh from washing, మడుచుకున్నబట్ట. "మా ముఖకళలెంచి మడుపులన్నియును కళింబుల్ గాకుండ పుట్టించిమడుపు." BD. iv. 35. **మడుపు కత్తి** *maḍupu-katti.* n. A folding or clasp knife.

మడ్డి *maḍḍi.* [Tel.] n. Dregs, lees, sediment మడ్డిస్తంభము a pole or mast smeared with lees, up which boys climb, on festival days, for prizes placed on the top. ఆముదపుమడ్డి the dregs of castor-oil. adj Foul, dull, stupid, awkward, clumsy. మడ్డియెఱుపు a dull red. మడ్డితిండి foul feeding. మడ్డినిద్ర deathlike sleep, dead sleep. వాడు మట్టిమడ్డ he is a blockhead. **మడ్డికాగితము** *maḍḍi-kāgitamu.* n. Coarse paper, మట్టికాగితము. **మడ్డిచెక్క** *maḍḍi-chekka.* n. A sort of forest wood used for dyeing cloth red. *Morinda citrifolia.* Ainsl. ii, 254. *Morinda bracteata.* Rox. i. 544. Wight's Plate, 126. మంజనికెక్క. **మడ్డితనము** *maḍḍi-tanamu.* n. Rudeness, rusticity, clownishness, stupidity, ఎడ్డితనము, కొంటెతనము, మొద్దితనముండుటము. **మడ్డిమైనము** *maḍḍi-mainamu.* n. Bees-wax. మట్టిమైనము.

మడ్డు *maḍḍu.* [Tel.] n. An iron ball, ఇనుము గుండు, "ఊఁ ఎన్నిగా నాసిమడ్డిం దండమంగంను బెట్టి నిమండునట్లనికా." Prabhavti, v. 62.] Great heat, అత్యుష్ణము, వానికడుపులో మడ్డు పోసినట్లు ఉన్నది he is in bitter grief. adj Red hot. **మడ్డుకత్తి** *maḍḍu-katti.* n. A bill hook, మచ్చుకత్తి.

మడ్డువు *maḍḍuvu.* [Skt.] n. A sort of small drum. ఉడుము, గుమ్మెట.

మణగు, మణుగు. మడగు or **మడుగు** *maṇagu.* [Tel.] v. n. To be bent, to bend. మేకులు మణగగొట్టు to clinch nails. మణగగొట్టినమేకు a rivet. **మణచు** or **మణుచు** *maṇaṭsu.* v. a. To bend. మడుచుకత్తిని మణచు close the clasp knife. See మడచు, మడుచు and మణచు.

మణి *maṇi.* [Skt.] n. A gem, a precious stone. పచ్చేరాయిలోనగునది. A pearl, ముత్తెము లోనగునది. In compounds this denotes Unrivalled excellence, as వాయికామణి a woman who is a gem of her sex. విప్రమణి the noblest of Brahmins. సుందరీమణి the loveliest of women. అనవద్యామణులు lovely women. దినమణి the gem of day, i. e., the sun. నవమణులు nine precious stones, viz., గోమేధికము Onyx, నీలము Sapphire. పగడము Coral, పుష్యరాగము Topaz, మరకతము Emerald, మాణిక్యము Ruby, Carbuncle; ముత్యము Pearl, వైడూర్యము Cat's eye, lapis lazuli; వజ్రము Diamond. మాటలదాచెక్కిన మణికంకణాల్లో jewelled letters, i. e., disguised difficulties. **మణికంఠకము** *maṇi-kaṇṭhamu.* n. The Indian Roller, *Coracia indica,* కాకము, పాలపిట్ట. **మణికట్టు, మణికట్టు** or **మణిబంధము** *maṇi-kaṭṭu.* [Tel.] n. The wrist: మణికట్టుమడచినట్టు to cut off the hands. **మణికారుడు** *maṇi-kāruḍu.* n. A jeweller. A lapidary, or worker in precious stones. రత్నములకు పాలు బట్టువాడు. **మణిపట్టు** *maṇi-paṭṭu.* n. A sort of flowered silk. ఒకవిధమైనపట్టు. **మణిప్రవాళము** *maṇi-pravāḷamu.* n. A doggerel verse: or a mixed language, part Sanscrit, part Telugu or Tamil. రెండుభాషలనుకలిపి కవిత్వము. **మణిభేది** *maṇi-bhēdi.* n. A diamond. Lit. "the ruby cutter." వజ్రము. **మణిమాల, మణిమాలిక** or **మణిబింబమాలిక** *maṇi-mālā.* n. An impression left by a bite. పంటిక్రిందిదేహము. A

necklace. పర్యాయం. "మనిగణములకు-బిరుదు లగు మహనీయ్యక్కలాంఛనాదులు రాజిల్లన్." T. iii. 196.

మణికము *manikamu.* [Skt.] n. A water jar, or pitcher. పెద్దకుండ, కాను. A small pot, కుంట.

మణిగ or మణిగ *maniga.* [Tel.] n. A wholesale shop. అంగడి. A shop, దుకాణము.

మణిగాసము *mani-gasamu.* [Tel.] n. A thin coating of whitewash or lime, సున్నపుగుమ్మ పుపూత.

మణితము *manitamu.* [Skt.] n. A low murmuring sound, గద్గదము. A cuckoo's cry, కోకిలధ్వని.

మణిగాడు or మణిగాడు *manigadu.* [Tel.] n. The Superintendent of a village or temple. పాలుపత్తి.

మణిపము or మణిగము *mani-vamu.* [Tel.] n. Authority. అధికారము మణిపకాడు *manira-kadu.* n. One who is in authority or power, a superior officer, అధికారి.

మణిశిల or మణిసిల *mani-sila.* [Skt.] n. Realgar; red sulphuret of arsenic. ఒక విధమైన ఎర్రమన్ను.

మణుగు or మడుగు *manugu.* [Tel.] v.n. To be folded, beat. To die, to expire. అణుగు. n. A clean cloth. ధౌతవస్త్రము, బట్ట. "ఏకార్ణవంబైయెడ నజాండములు, జీకాకుబడికాదు చాక్షుషవాదము, మహిం బెరధర్తాకి మణుగులఱాశ, మహిం నెఱుడుమడివాలు మాచయ్యయనగ." BD. iv. 146. మణుగు or మణువు *manugu.* n. A maund or weight of eight visa., i. e., forty seers or twenty-five pounds. ఎనిమిదిసేర్లు. మణుగుబువ్వలు *manugu-bvvulu.* n. Vermicelli. పేంటాలలో భేదమైనభక్ష్యము లు. H. i. 117. మణుము or మడుము *manumu.* v. a. To fold or bend. See మడుము.

మత్ *mat.* [Skt.] adj. Mine, my. మదీయ్ *madiyamu* my word. మచ్చరిత్ర *my* history. మదాజ్ఞలు my servants, మచ్ఛునకము my dog. మన్నామము my name. మన్నియమము my custom, my order. మన్నియోయ్యులు those who obey me.

మతంగుడు *matangudu.* [Skt.] n. The name of a Rishi. A man of the chuckler or shoe-maker caste. మాదిగవాడు. మతంగజము or మతంగము *matanga-jamu.* n. An elephant. మతంగస్త్రీ *matanga-stri.* A chuckler woman. మాదిగది.

మతకము *matakamu.* [Tel.] n. Deception, illusion, delusion. మాయ. "మనమునవా మాయ మతకమంటియనుచు, గనుగొన్న ధనమ్ముంతుగా నవిట్టనిదియె." L. iii. 396. మతకరి *matak-ari.* (మతకము+అరి.) n. A deceitful person, a deluder. మాయలకూరి, మాయాది. "మతకరి చిత్రాంగిమత్సరంబునను, మకరంబిపై కపటంబుమూర్ది కల్పించె." Sar. D. 350.

మతము *matamu.* [Skt.] n. Opinion. అభిప్రాయము. wish, idea. A doctrine, creed, sect, religion, శాస్త్రము. Consent, సమ్మతి. త్రిమతములు the three creeds, i. e., the Vaishnava, Madhwa and Smarta creeds. షణ్మతములు the six creeds, viz. వైష్ణవము, శైవము, శాక్తము, కాణాదము, పౌరము and కాపాలికము. వామమతము (in magic) is the *mode* wherein the alphabet is recited the right way while పాదిమతము is reciting the alphabet backwards, the wrong way, beginning with హ which is the last consonant.

మతలబు *mata-labu.* [H.] n. Purport, meaning. A topic, subject, contents, as ఆర్జీ మతలబు.

మతల్లిక *matallika.* [Skt.] n. (In composition,) the best or most excellent of all things. మిక్కిలిశ్రేష్ఠమైనది. వధూజనమతల్లిక the gem of her sex. Vasu. vi 84.

మతాబు or మత్తాబు *matabu.* [H.] n. A blue-light, చంద్రకోశిక.

మతి *mati.* [Skt.] n. Understanding, intellect, consciousness, judgment; sense, memory, recollection; wish, desire, inclination, బుద్ధి, తలంపు, ఇచ్ఛ. **మతిభ్రమ** mental aberration, perplexity, పిచ్చి, వెర్రి. **మతి తప్పినవాడు** one out of his senses. **మతిమంతుడు** *mati-mantudu.* n. A man of sense, a clever man, బుద్ధిశాలి. **మతిమరుపు** *mati-marupu.* n. Forgetfulness, absence of mind, పొరపాటు. **మతిహీనుడు** *mati-hinudu.* n. A senseless or foolish man. బుద్ధిహీనుడు.

మతింపు *matintsu.* [H.] v. a. To estimate, appraise. మతింపు same as మదింపు (q.v.).

మత్కుణము *matkunamu.* [Skt.] n. A bug. నల్లి.

మత్తము *mattamu.* [Skt.] adj. Intoxicated, drunk, tipsy. Infatuated, wanton, lustful. Mad, insane. Proud, gay, merry. **మత్తగజము, మత్తకరి** or **మత్తేభము** an elephant in rut. **మత్తకోకిల** the amorous dove, the lovelorn nightingale. **మత్తకాశిని** or **మత్తకాశినీ** *matta-kasini.* n. A wanton woman. మదించిన స్త్రీ. **మత్తకోకిల** *matta-kokila.* n. The name of a certain Telugu metre. **మత్తి** *matti.* n. Intoxication, amorous desire. కామము. **మత్తికాడు** *matti-kadu.* n. A lewd wretch. కాముకుడు. An impudent fellow. తలకొవ్వినవాడు. "చిక్కిబోనేడుసాచేమత్తికాడు, చిక్కులపెట్టి కాశుని మెప్పింతు." HD. ii. 536. **మత్తు** or **మత్తా** *mattu.* [from Skt.] n. Intoxication, drunkenness, pride, arrogance. కైపు, మదముకము, గర్వము. **మత్తుమందు** an intoxicating drug. **మత్తిల్లు, మత్తిల్లు** or **మత్తుగొను** *mattillu.* v. n. To be intoxicated, to be inebriated. నిషాచేయు, గర్వించు, కైపెక్కు. **మత్తుడు** *mattudu.* n. A drunkard, a lustful man. A proud man. **మత్తుగొన్నవాడు**, మదించినవాడు. **మత్తేభము** *matti-bhamu.* n. The name of a Telugu Metre.

మత్సరము *matsaramu.* [Skt.] n. Envy, impatience of another's success or prosperity, jealousy, passion, anger. **ఈర్ష్యి క్రోధము.** adj. Envious, inimical, **ఈర్ష్యలు క్రోధములు.**

మత్స్యండి *matsyandi.* [Skt.] n. Coarse or unrefined sugar. Molasses, బెల్లము. Crystallised sugar. కండచక్కెర.

మత్స్యము *matsyamu.* [Skt.] n. A fish, చేప. **మత్స్యకధ్వజుడు** *matsya-dhvajudu* n. An epithet of Manmadha. మన్మథుడు. **మత్స్యాక్షి** *matsy-akshi.* n. The moon plant, *Asclepias acida.* పాల్గంటిమొక్క.

మథనము *mathanamu.* [Skt.] n. Churning చిలకడము, త్రచ్చుట. **మథించు** *mathintsu.* v. a. To churn, చిలుకు, త్రచ్చు. **మథితము** *mathitamu.* n. Butter-milk. మజ్జిగ. adj. Stirred, churned, agitated, distressed, grieved. త్రచ్చబడిన.

మదటి *madati,* [from Skt. మదము] n. An intoxicated person, మత్తుడు. **మత్తురాలు.** A clownish boor, a stupid rustic, మందుడు, జడుడు. **మదటితనము** *madatitanamu.* n. Stupidity, clownishness, rusticity. జడత్వము, మాడ్డితనము. "ఇటివాయి దినాళిని సడనము నీకిదయిలువ జనుపె మురారీ మదటితనమడిగియెంతే కిటులనుటయ్యనిన." P. iii, 108.

మదనుడు *madanudu.* [Skt.] n. Manmadha. **మదనము** *madanamu.* n. The Thorn Apple, *Datura fatuosa.* ఉన్మత్తపు చెట్టు, దుత్తూరము. Wax, సిందూరము. "మదనా దికరింద మధుర్యమునాదేలు మధురంబులో లంసేమదనాములకు." B. vii. 17. **మదన గ్రంధి** *madana-gyandhi.* n. A plant called *Spermatoce hispida.* పాలిచేర. Ainslie. ii. 259. **మదనచేతులు** *madana-chetulu.* n. The wooden frame work over the beams in the roof of a Hindu house. శ్రేణి, దంతెలు, మూలమీది అంగ

దాయవులు, ఇంటిపనులుజాలమిగిలేయు పట్టెలు. "మదనచేతులచాతుర నెయ్యపుంసురుంజూవిదలు దార్పు విష్ణుపదమొత్తపురీగృహాలక్ష్మినూన్నతా." A. ii. 17. "నీ తమవెల్లవేల్లగానయువినక్కున బొదువనిచేతులుమదనచేతులనయుంబు." Paidi. i. 129. **మదనపత్రిక** *madana-patrika.* n. A billet doux, or love-lotter, విరహవేదనాదులు తెలియచేయుము వ్రాసికొనినజాబు. **మదని** *madani.* n. A civet cat, జెవ్వాదిపిల్లి.

మదము *madamu.* [Skt.] n. Fat, కొవ్వు. Pride, arrogance, lust, frenzy, madness. కస్తూరి. Musk, కస్తూరి. **మదాంధత** the blindness of pride, haughtiness. **విద్యామదము** the pride of learning. **ధనమదము** the pride of wealth. **ధనమదాంధుడు** he who is blinded by riches. **కులమదము** the pride of caste or birth. **ఉద్యోగమదము** the pride of office. **రూపమదము** the pride of beauty. **యౌవనమదము** the pride of youth. **అన్నమదము** the pride of plenty. **స్త్రీమదము** the pride of passion. **మదాలస** indolent, heavy as with tipsiness or lust. **అతని మదమణిగినది** his lustful arrogance has gone, he has sown his wild oats. adj. Proud. **మదగజము** an elephant in rut. "**మదద్విరేద్విషదీహమూర్తి.**" G. viii. 4. **మదించు** *madinchu,* v. n. To become fat, proud, or arrogant, to be in rut. కొవ్వు, అహంకరించు, మత్తిల్లు. **మదపుటేనుగు** *madapu-t-enuga.* n. An elephant in rut. (The ట is inserted to prevent elision.) **మదమడచు** *madam-adachu,* v. n. To put down pride, to kill. చంపు. **మదవతి** *madavati.* n. A wanton woman. **మదావళము, మదహస్తి, మదవారణము** or **మదకలము** *madavalamu.* n. An elephant in its prime.

మది *madi.* [from Skt. మతి.] n. The mind, మనస్సు, బుద్ధి. **మదించు** to think, తలచు. **మది మది** *madi-madi* n. Great calmness, నెమ్మది. Steadiness, నిశ్చలత. "మదిమదిరాజ్యము విడిచి మంకుతనంబున దెందరానిమేల్, పద పులంగోరగల్గొనె తపంబు ఘటింపుము." UK. iv. 183. **మదింపు** or **మతింపు** *madimpu.* n. An estimate, valuation. **మదింపు** or **మతింపు** *madimpu.* v. a. To make an estimate. మనింపుచేయు.

మదిర *madira.* [Skt.] n. Spirituous or fermented liquor, సుర, కల్లు. **మదిరాక్షి** or **మది లేక్షణ** a wanton eyed girl, a giddy woman, మదమునకప్పిన కన్నులుగల ఆడుది. **మదిరాయతేక్షణ** one who has drink-swollen eyes.

మదిర *madira.* [Tel.] n. A heap of earth or gravel.

మదీయము *madiyamu.* [Skt.] adj. Mine, appertaining to me.

మడుగు, మడుము or **మడువు** *madugu.* [Tel.] n. A sluice, a flood-gate. కూము.

మడుపు *madupu.* [Tel.] n. Green color, ఆకుపచ్చ.

మడుము or **మడులు** *madumu.* [Tel.] n. Coping, the cope or crown of a wall; or thatch placed on the top of a wall. గోడపైకప్పు. **మడుములోడ** an enclosing wall. III. ii. 1038. **మడుము పోయు** to put a coping on a wall. **మడుములమీదిపిల్లి** a cat on the roof, i. e., a calculating man; one who "sits on the fence."

మడురువు *madhuruvu.* [from Skt. మధు.] n. Intoxicating liquor, మద్యము. Intoxication, మత్తు.

మడ్గువు *madguvu.* [Skt.] n. An aquatic bird: the cormorant, నీరుకాకి, కొంగజాతి. A kind of fish. మత్స్యభేదము.

మద్దతు *maddatu.* [H.] n. Assistance, help, abetment. **మద్దతుదారు** *maddatudaru.* n. An assistant.

మద్ది *maddi.* [Tel.] n. The tree called *Mentuptera arjuna.* అర్జునము. Rox. ii. 438 *Terminalia alata.* Koenig. Ainsl. ii. 193. *Ailanthus malabarica.* (Watts.)

There are various species called ఇసుమద్ది, కూసుమద్ది, పీరుమద్ది, ఎఱ్ఱమద్ది or చిరుమాను and దూసిమద్ది, *Briedelia retusa*. **మద్దికాయలు** *maddi-kayalu*. n. The fruit of the tree. A kind of earrings worn by boys.

మద్దెల *maddela*. [from Skt. మృదంగ.] n. A small drum. మృదంగము. **మద్దెలరూపురిక్క** *maddela-rupu-rikka*. n. A constellation called ధనిష్ఠానక్షత్రము.

మద్యము *madyamu*. [Skt.] n. An intoxicating drink, toddy, liquor. కల్లు, సారాయి, సుర. **మద్యపాయి** n wine-bibber, a drunkard, మద్యపానము wine drinking. **మద్యపానము మానుము** give up drink.

మధురము *madhuramu*. [Skt.] adj. Sweet, delicious, agreeable. రుచిరమైన, స్వాదుమైన, ప్రియమైన. n. Sweetness, తియ్యన. **మధురరస** *madhu-rasa*. n. The vine tree, ద్రాక్షచెట్టు. **మధురిమ** or **మధురిమము** *madhurima*. n. Sweetness, తియ్యన.

మధువు *madhuvu*. [Skt.] n. Wine, spirits, కల్లు. Honey, తేన. The sweet juice or nectar of flowers. మకరందము, పూదేన. The spring time of the year. చైత్రమాసము. ఒక సంతబుతువు. **మధువ్రతము** *madhu-vratamu*. n. A bee. తుమ్మెద. **మధుసఖుడు** *madhu-sakhudu*. n. An epithet of Manmadha. **మధుకరము** *madhu-karamu*. n. A bee, as the *maker of honey* (మధువు.) తుమ్మెద. Also, boiled rice given as alms, భిక్షాన్నము. **మధుపము** *madhupamu*. n. A bee, as 'sucking honey.' తుమ్మెద. **మధుపర్కము** *madhu-parkamu*. n. Honey mixed with curds. వధిసంయోక్తమధువు. A bridal dress. పెండ్లిలో వధూవరులకు ఇచ్చే వస్త్రము. **మధుయష్టిక** *madhu-yashtika*. n. Liquorice, ఆతిమధురము. **మధులిహము** *madhu-lihamu*. n. The honey bee, తేన చూగ. **మధువారము** *madhu-varamu*. n. Tippling, drinking frequently. మద్యపానకర్మము. **మధూకము** or **మధుకము** *madhūkamu*. n. The tree called *Bassia latifolia*. ఇప్పచెట్టు. **మధూచ్ఛిష్టము** *madhū-chhishṭamu*. Bees wax. Lit: the refuse of honey. మైనము. **మధూలకము** *madhūlakamu*. n. The lesser species of *Bassia latifolia*. పీరుఇప్ప. కొండయిప్ప. **మధూళిక** or **మధూళిక** *madhūlika*. n. The pollen or dust of flowers. పుప్పొడి. A stream of honey. మకరందధార. "నిదుర మధూళికల్ వదుమునేకొని దివులుపాకశేష్టుకొం, చదరికొదారకానికటకాళ్ళతి పుల్లపెంచెగాడు పూల్, జడగతిసిన్నవీన పరిషత్తటునిశ్వసికొనంద బెదుర్చుడమరిపార్శ్వపై సుదతుండగుడు సుప్తుడగ్రు క్కినోయనుచున్." A. v. 130. టీ॥ **మధూళికల్**. మకరందధారలు.

మధుసూదనుడు or **మధుసిపుడు** *madhu-sūdanuḍu*. [Skt.] n. An epithet of Vishnu, as having slain the giant Madhu.

మధ్యము *madhyamu*. [Skt.] n. The middle, the waist, the middle part. నడుము, నడిమి భాగము. adj. Middle, that which is in the middle, centric; mean, as opposed to extreme. Middling, that is neither good nor bad, poor, indifferent. నడితరము, నడుమనుండే. **మధ్యపుకెండి** inferior silver, much alloyed. **మధ్య** *madhya*. n. A girl of from 13 to 18 years of age. A youthful maiden. **మధ్య** adv. affix: Between, in the midst, amongst, amidst, meanwhile. **ఆమధ్య** thereabouts, during that interval. **తొమ్మిదో మాసము ఆమధ్య** about the ninth month. **ఇవరిఆమధ్య** about January. **ఈ మధ్య** lately, recently. **మధ్యమధ్య** here and there, between whiles, now and then, at times, occasionally, అప్పుడప్పుడు, **ఆక్కడక్కడ**. **మధ్యదేశము** *madhya-deśamu*. n. The central portion of the Bharata Varsha, i. e., of Northern India. **మధ్యమ** *madhyama*. n. The middle finger. నడిమికేలు. **మధ్యమము** *madhya-mamu*. n.

The fifth note of the Hindu gamut; Tenor. adj. Middle, centrical, intervening. Mean, ordinary, middling, నడిమి. మధ్యమమైన కొండి base or ordinary silver. వానికిదృష్టి మధ్యమముగా నున్నది his eyes are not good. **మధ్యమపురుషము** *madhyama-purushamu.* n. The second (or middle) person in Grammar. Thou, you. ఎదుటివానినితెలుపు మాట. **మధ్యముడు** *madhyamudu.* n. One who is middling, i. e., neither good nor bad. నడిమివాడు. **మధ్యరాత్రము** *madhya-rātramu.* n. Midnight. అర్ధరాత్రము, నడిరేయి, నిశీథము. **మధ్యవర్తి** *madhya-varti.* n. An arbitrator, a third person, a mediator, referee, nominee, umpire. **మధ్యవర్తిత్వము** or **మధ్యస్థము** *madhya-varitvamu.* n. Mediation, arbitration. **మధ్యస్థుడు** *madhya-sthudu.* n. A third person, umpire, referee, mediator. మధ్యవచ్చి, నడుమనుండి పక్షపాతములేక యిరుతెగల వారికి న్యాయముచెప్పువాడు. **మధ్యాహ్నము** *madhy-ahnamu.* n. Mid-day, noon. పట్ట పగలు.

మనము *manamu.* [Tel.] pron. We, (including the person or persons addressed,) as distinguished from **మేము** which excludes the person addressed. మనము మాడలేదే neither you nor I saw it.

మనము *manamu.* [Skt.] n. The mind. మనస్సు. **మననము** *mananamu.* n. Minding, understanding, thinking, reflecting, ధ్యానము.

మనవర్తి *mana-varti.* [Tel.] n. Corruption of మనోవృత్తి. (q. v.)

మనవి *manavi.* [Tel.] n. A request, solicitation, petition, విన్నపము.

మనసు or **మనస్సు** *manasu.* [Tel.] n. The internal organ of cognition, the intellect, understanding, mind. Inclination, wish, will, pleasure, ఇష్టము. adj. Liking, ఇష్టము.

మనసగు *manas-agu.* (మనసు+అగు.) v. n. To like, ఇష్టమగు. మనోవేగముగా పోయినాడు he went as quick as thought. మనోవ్యాధికి మందులేదు there is no cure for the heart-ache or for a mental disease. వాణ్ణి పిలవడానకు నీకెట్లామనస్సువచ్చినది how could you find it in your heart to call him? నీకు మనస్సువచ్చినదానిని తీసికొనవచ్చును you may take which you choose. దానిని చేయడానకు వానికి యింకా మనస్సురాలేదు he is not yet inclined to do this. తెమరు మనస్సుపట్టితే అవును if you once set your heart upon it it will be done. వానికిమనస్సునిస్తే ఒకటి, మనస్సురాకపోతే ఒకటి he is guided by fancy or whim. మనస్సే కైలాసము heaven is in the heart. వానిమనస్సు అగోచ్యము his thoughts are inscrutable. వానిమనస్సును ఎందుకు నెప్పింపజెప్పవు why should you grieve him or his heart? వానిమనస్సు విరిగినది he is heart-broken. ఈమాట నీమనస్సులో ఉండనీ you must keep this to yourself. ఆది యేడ్చితే వానిమనస్సు తాళలేదు he could not endure to see her weep. వాని మనస్సు తిరుగలేదు he has not altered his opinion. వానికి మనస్సులో ఒకటి, పయిట ఒకటి he has one thing in his heart and another in his mouth. నామనస్సు ఒకవిధముగానున్నది I know not what to think, my mind is confused. "ఇంద్రియములుమనస్సులో" the senses are dependent on the mind. M. XII. v. 596. మనస్సులోనిమాట the thought of his heart. మీమనస్సు as you please, your pleasure. వానిమనస్సువచ్చినట్లు as he chose, as he pleased. మనసిచ్చినట్లేలేదు he did not tell his real thoughts. నీమనస్సువచ్చినట్లా or నీమనస్సుపోయినదే దోవా what! are you to do as you like! మనస్సుంచు to give close attention. మనస్సులోనిమాట one's real opinion. తనమనస్సువచ్చినపనులు whatever jobs he pleased. ఇట్లుచేయుటకు మనస్సురానందున as (he) could not find it

వందర *vandara.* [Tel.] n. A piece, fragment, bit. తునక. Also, a favourable lease or rent. వందరభూమి land unfit for cultivation. **వందరలాడు** *vandaral-adu.* v. a. To mangle. ఛిన్నాభిన్నముచేయు. To cut, sever, ఖండించు. "కి॥ యుత్తుల మెలిగినిశాతఖడ్గా. వా బట్టీంద్రుడు వ్రచ్చివందరలాడెన్." M. I. ii. 100.

వందిలి *vandili* [Tel.] n. Calamity, embarrassment.

వందు *vandu.* [Tel.] v. n. To grieve, sorrow, be afflicted. దుఃఖపడు, విచారపడు, సంతాపించు. "యుక్తకార్యయత్నము ఫలియించుమెక్కి యొడదక్కనేయనవందనేటికిక." BRK. 715. **వందురు** *vandiru.* v. n. To grieve, to be

vexed or sorrowful. దుఃఖము, విచారము. "వారలంగట్టి కూరలశనముఁ బుక్కవరకుఁబోవి వజ్రపర్వతమో యదియందురిపళ్లమ మృష్టలరాజ్యమైన బోరులమైకొనుంగాని." M. III. v. 373. "ఇట్ట వనమంతరి వందువిచారమిరావమ్మ ముక్, దెవకదలంకురు." M. III. v. 386.

వందె or **వందియ** *vande.* [Tel.] n. A kind of grass, తృణవిశేషము.

వందోండు *vandondu.* [Tel.] n. A kind of fish.

వంమ్మము See under వందనము.

వంధ్య *vandhya.* [Skt.] n. A childless woman. గొడ్రాలు. A barren cow. గొడ్రావు. **వంధ్యము** *vandhyamu.* adj. Barren, as a tree. కాయని (చెట్టులోనగునది).

వంపు *vampu.* [Tel. from వంగు.] n. Crookedness; a bend, curve. వక్రత్వము, వంకర. తలవంపులు hanging the head; shame, disgrace. adj. Bent, crooked, వంగిన, వంకరైన.

వంబుత్రాడు *vambu-tadu.* [Tel.] n. A certain rope belonging to a waterlift. కవలంకపోకి ఒక తాడు.

వంశము *vamsamu.* [Skt.] n. A race, line, lineage, family, stock, extraction; a dynasty. తండ్రి తాతమొదలైనవారి వరుస. A bamboo. కెరుక. A multitude, సమూహము. **వంశోద్భవుడు** *vamsa-udbhavu.* n. A man belonging to a family. కులస్థుడు. **వంశావళిచరితము** *vamsa-avali-charitamu.* n. A pedigree, genealogy, a chronicle, or genealogical history. వంశచరిత్ర. **వంశావళి** *vamsa-avali.* n. Genealogy. వంశక్రమము. **వంశవృక్షము** *vamsa-vriksha mu.* n. A genealogical tree.

వకవకలు or **వకావకలు** *vaka-vakalu.* [Tel.] n. plu. Splashings, చెదరుటలు. Pieces, fragments, bits, చిద్దలు.

వకాలతు *vakalatu.* [H.] n. Agency, attorneyship, power of attorney. **వకీలు** *vakilu.* n. An attorney or agent. A vakil or pleader in a law court.

వకుళము *vakulamu.* [Skt.] n. The plant termed *Mimusops elengi.* పొగడచెట్టు.

వక్క *vakka.* [Tel.] n. A bit, fragment, shiver or piece, as of glass, or areca nut. తునక, పోకచెక్క. వక్కలు areca nut bits or fragments. తెల్లవక్క చిద్దు a kind of rice, ఒకవిధమైనబియ్యము.

వక్కణ or **వక్కాణ** *vakkana.* [from Skt. వచ్ to speak.] n. The heading of a letter, &c. Compliments written at the head of a letter, జాబు మొదలైనవాటి మొదట్రాసే వాడుకమాటలు. "ఆ నిమిటు వ్రాయుపద్యమునయంబుగ వ్రాసినజాబుపక్కాల్ దిని తన మంత్రిశేఖరుని." Bmj. iii. 256. Titles, బిరుదావళి, చిరునామా. A commentary, వ్యాఖ్యానము. **వక్కణించు** Same as వక్కాణించు (q. v.)

వక్కరము *vakkaramu.* [from Skt. వక్రము.] n. Same as వంకర (q. v.) **వక్కరాలు** *vakkaralu.* n. A jade, scold. An impostor. కుటిలస్త్రీ, వంచకురాలు. "వెనకవక్కసినవక్కరాండ్లి లిని." R. vi. 171. **వక్కరించు** or **వక్కరింతు** *vakkarinchu.* v. n. To err, go crookedly, to follow an irregular course. వంకరదోవలబోవు. To oppose, rebel, తిరుగుబడు. "బుజ్జనింపకునలం బొక్కరించెనినవన్న మానవు వెక్కసించెదవు." Charitra. ii. 1535.

వక్కాకు or **వక్కలాకులు** *vakk-aku.* [Tel. వక్క+ఆకు.] n. Betel nut, i. e., betel and nut. తాంబూలము. అకువక్క.

వక్కాణించు *vakka-nunchu.* [from Skt. వచ్ to speak.] v. a. To tell, narrate, describe. చెప్పు, వాక్రుచ్చు. "ధర్మకాస్త్రములంవక్కాణింపగ బోచినాకాకేశ." N. ix. 309. To write a comment on, to comment on, వ్యాఖ్యానముచెప్పు. **వక్కాణము** *vakkana mu.* n. News, సమాచారము. See వక్కణ.

వక్కి *vakki.* [Tel.] adj. Lean, fleshless. చిక్కినైన, బలము, శక్తము. **వక్కిపక్కి, వక్కిపోకి** or **వక్కిపోతు** *vakki-pokki.* n. A

starveling. బక్కవాడు. బిక్క. *vakku.* v. n. To become lean. బక్క-చిక్క, కృశించు. "ము నివురువిసుమునిని తుద్దలైనుద్దలై, పనరవరివనరి బక్క-బక్క, తిరిగితిరిగిని మిక్కిలైయుండుట." Vema. 816. బక్క, బక్క-కోగ or బక్క-పులుగు *vakku.* n. A heron, బగము.

వక్త *vakta.* [Skt. from వచ్ to speak.] n. One who speaks, మాట్లాడువాడు. A speaker, an orator. సభలలో నిర్భయముగా మాట్లాడువాడు, వాచాలుడు. A learned man, పండితుడు. వక్తవ్యము *vakta-vyamu.* adj. Fit or proper to be spoken, or said. చెప్పదగిన, మాటాడదగిన. n. A word, speech, మాట. అవక్తవ్యము unspeakable, unutterable, not to be mentioned.

వక్త్రము *vaktramu.* [Skt.] n. The mouth, face, countenance, ముఖము, మోరు.

వక్రము *vakramu.* [Skt.] adj. Crooked, awry, bent, curved, twisted. వంకరైన. Cruel, perverse, wicked. క్రూరమైన. "ఎహాము లన్నియుంవక్రగతులుండిచె." (Vish. viii. 267) all the planets moved in irregular courses. వక్రతిమనులు *vakra-timanulu.* n. Lit. 'Most crooked' ones, In Telugu grammar, this term denotes the diphthongs ఐ and ఔ. వక్రత్వము *vakratvamu.* n. Crookedness. వంకరతనము. Perversity, cruelty. వక్రములు *vakramulu.* n. plu. In Telugu grammar this term denotes the vowels ఎ, ఏ, and ఒ. ఓ. వక్రించు *vakrintsu.* v. n. To err, or go in an irregular course, as planets. To turn, మరలు, మరలుచుడు. వక్రిమ or వక్రిమము *vakrima.* n. Crookedness, కుటిలత. "కమబొమ్మల్ వక్రిమగకమున్న." H. ii. 109. వక్రోక్తి *vakr-ōkti.* n. Equivoque, a hint, insinuation, evasion, అలంకారభేదము.

వక్షము or వక్షస్సు *vakshamu.* [Skt.] n. The chest. రొమ్ము. వక్షోజము or వక్షోరుహము *vakshō-jamu.* n. A woman's breast. స్తనము.

వక్ష్యమాణము *vakshya-mānamu.* [Skt.] adj. That which is about to be said, చెప్పబోయెడిది.

వగ *vaga.* [Tel.] Grief, vexation, melancholy, regret, remorse. దుఃఖము, సంతాపము, విచారము, శోకము. Intention, ఆలోచన. Mode, way, manner, విధము, రీతి, ధోరణ, గతి. Amorous action, శృంగారచేష్ట, విలాసము. కూటికిగతిలేనివాడు he who has no means of living. "కను శ్రీరాముడుసీయలమట, లారసి పలు మనలబలుకొనర్థగభీరో, దారోక్తించెను మనకు, మూరీ." R. v. 37. "మనచిత్తంబొయినకార్యము, మనుడుచెన వగమంగా లోకమునుండగనే, నగపుణ్యగతికి మూలము, నగ చెల్లవిధాల విధువలయు వరేంద్రా." M. XI. i. 22. adj. Beautiful, handsome. అందమైన. "కాపురుషనవ్వుకొవగోల కొప్పనువ్వ." T. ii. 98. వగకత్తె or వగలాడి *naga-katte.* n. A coquette, belle. శృంగారచేష్టలలకల్పి, విలాసవతి. A rogue, a deceiver, మాయలాడి. వగకాడు or వగలాడు *vaga-kādu.* n. A fop, a beau, a gallant. వయ్యెకాడు, వీరుడు, సొగసుకాడు, విలాసపరుడు. వగచు *vagatsu.* v. n. To grieve, sorrow, దుఃఖించు, శోకించు. To regret, repent, పశ్చాత్తాపపడు. To cry, ఏడ్చు. v. a. To consider, think, విచారించు, ఆలోచించు, తలచు. "నీపరాభవంబె నాపరాభవమూర్య వనసుంచు మనుచ వనుచనస్త." R. v. 274. వగతెగు *vaga-tegu.* v. n. To be settled or decided. తీరు, పరిష్కారమగు, పరిష్కారమగు. వగతెంచు *vaga-dentsu.* v. a. To decide, settle, determine. వగతెనట్లుచేయు. తీర్చు, పరిష్కారముచేయు. "తెలియగజాలకున్న వగదెంచెద కేవలియింటికేగ." S. iii. 509. వగవ or వగ వగ *vagava.* adv. Grievingly, sorrowfully. "వనవగసాధులను వేదనాకికి నిర్జరులొయిన నేయుదురు." M. I. i. 130. వగపు *vagapu.*

n. Grief. మనోదుఃఖ రూపమైనవికారము, శోకము.

వగరు, వగరము, వగరుపు or **వగర్పు** *vagaru.* [Tel.] n. Hard breathing, panting. శ్వాసశోకము. **వగరుచు** or **వగర్చు** *vagarutsu.* v. n. To breathe hard, to pant. శ్రమపో.

వగరు or **ఒగరు** *vagaru.* [Tel.] n. and adj. Astringent.

వగైరా *vagaira.* [H.] adj. Etcetera, and so forth. ఇత్యాది. రామయ్యవగైరాలు Ramayya and others.

వగ్గు or **వగ్గు** *vaggu.* [Tel.] adj. Lean, skinny, decrepit. ముదిమిచేత ఎండిపడుగుగా మండే, బక్కచిక్కిన. "నగ్గులోకికివిమువచ్చిన కన్య." HD. iii. 348. "కడలుచుమవ్వగ్గు వటపిక టముండిరా." Swa. iv. 123. ముసలివగ్గ a decrepit old man.

వచనము *vachanamu.* [Skt. from వచ్ to speak.] n. Speech, speaking. A word, మాట. A sentence. A dictum, an aphorism, a rule. భర్తృహరిప్రభువులోని ప్రమాణ వాక్యము. Prose (as distinguished from metre) ఛందోబద్ధము కాకుండా మాటలుగా వ్రాసినది, ఎద్య. Number, in the grammatical sense, as ఏకవచనము the singular number, ద్విపచనము dual, and బహువచనము plural. వ్యాకరణములో ఏకవచనాదులు. **వచస్సు** *vachassu.* n. Speech, speaking. మాట. **వచించు** or **వచియించు** *vachintsu.* v. a. To say, speak, tell, relate. పలుకు.

వచ్చే *vatchtsa.* [Tel.] n. A canker worm or blight which destroys trees. చెట్టుకు పట్టే పురుగా నాశముచేసే ఒకవిధమైన చీడ.

వచ్చు *vatchu.* [Tel.] v. n. To come, arrive. To happen, occur, take place. చేరు, సంభవించు, కూడు, ప్రాప్తమగు. రేపువత్తురు they will come to-morrow. నిన్నవచ్చితిమి we arrived yesterday. నాతోకూడావచ్చినాడు he accompanied me. మనసువచ్చినన్ని కాగితాలు పుచ్చుకొన్నాడు he took as many papers as he pleased. నీ మనసువచ్చినట్టుచెయ్యి do as you please. This verb is used (like Come in all languages), in numerous senses. వచ్చేతేప next time. వచ్చేనెలలో in the next month. వచ్చేకడగండ్లు రాకమానవు the evil that must happen will happen. As an auxiliary, it is added to the present participle of any verb to denote long habit or continuance, as చదువుచువచ్చినాడు he continued to read. ఆట్లుచేయుచువచ్చినాను I have been doing so all along. ఆక్కడికి పోవుచువచ్చినాడు he used to go there. It is also joined to the past participle of the verb వలయు. ఇట్లు చేయవలసివచ్చినది it became necessary to do so. It is added to the infinitive in A, ఇది మాకు తెలియవచ్చినది it came to our knowledge. నాకు బుద్ధిచెప్పవచ్చినాడు he went so far as to advise me. వచ్చు or వచ్చును (the third person singular aorist of వచ్చు) is used with the infinitive as an auxiliary signifying permission, possibility or probability. నీవు ఆక్కడికి పోవచ్చును you may go there. మేము రావచ్చునా? may we come? అట్లు కావచ్చును it may be so perhaps. రాదు (the neg. aor. 3rd person singular) means must not or cannot. నీవు ఆక్కడికి పోరాదు you must not go there. నేను చేయరాదు I cannot do it. అట్లా చెప్పరాదా can you not say so? Added to a dative, వచ్చు is used to mean To be got, gained, acquired, to be available. ఆ భాష వానికి వచ్చినది he has learned the language, he knows that tongue. ఈ బియ్యము నాలుదినాలకు వచ్చినది this rice lasted for one month. వానికేమివచ్చినది what happened to him? ఇయ్యమనసువచ్చినది he was inclined to give it. వానికి బుద్ధివచ్చినది he has learnt sense. వానికి మీసాలువచ్చినవి his whiskers have grown. వానికి

మళ్లీ కండ్లంవచ్చినది she has recovered her sight. ఆ బిడ్డకు పళ్లువచ్చినది the child has cut its teeth. ఇక్కడ సకారముపకు లోపమువచ్చినది there is here an elision of the letter S. వానికి ఆహ్నానికి లోపము వచ్చినది he is even in want of food. వానికి ఒంటికివచ్చినది he fell sick. ఇది పనికివచ్చును this will do, this will be useful. ప్రాణము కువచ్చే perilous, hazardous. ఇది నీ ప్రాణము నకువచ్చును this will put your life in peril. నోటికివచ్చినట్టు వానిని తిట్టినాడు he gave them all the abuse he could think of. ఆతని పేరు నాకు రాలేదు I cannot recollect his name. ఆ పాఠము వానికి రాలేదు he does not know the lesson. **వచ్చుబడి** *vachchu-badi*. n. Income. ఆయతి. రాబడి. వానికి నిండా వచ్చుబడియున్నది he has a large income. **వచ్చురాములు** *vachchu-rāmulu*. (వచ్చుట+రాము.) n. Coming and not coming. వచ్చులయును రాములయును.

వజా *vaja*. [H. from Arabic.] n. Deduction, subtraction, మినహాయింపు.

వజీరు, వజీరుడు, వజ్జీరుడు or **వజీరు** *vajīru*. [H.] n. A 'vizier' or minister. మంత్రి. A hero, శూరుడు. A commander. సేనాని. "వానా వజీరు సేనానాథుఁ డేదునుంతును." Vasu. (preface.) 24. టీ॥ వజీరు, మ్లేచ్ఛప్రధానులయొక్క. "లావుగ సార్చుచుఁ గలనులాయపులేజవజీరు డంకురంబా నబజారిపై బరుఁ." T. v. 136. టీ॥ కలనులాయపులేజవజీరు, బొక్కలు స్థానమునానికిఁ బొలుకవానము నలికిటియంటి విఘ్నేశ్వరుడు. "చిచ్చురుంజేకత్తిజతీయసజ్జపయాయుంజిక." H. ii. 189. టీ॥ మన్నగుజ్జె లత్యుముచేయకుండా ఉండెను. Plu. వజీర్లు. "నీ ప్రతూరునియలు కేయామేలైనవతీర్లునుచ్చి పలాముచేసివిలను." సా. i. "మనితాముత్తెపుబంటుఁబంటి మొనగ్రీడుహాయంచు" Satyabha. iii. 79.

వజ్జరము or **వజ్రము** *vajjaramu*, [Tel.] n. A kind of sea fish. ఒకవిధమైన సముద్రపుమత్స్యము. Glue used by carpenters, వెక్కము ఆతనుటకు వేసేజిగట.

వజ్రము *vajramu*. [Skt.] n. A diamond, రవ, వజరత్నములలో నొకరత్నము. Adamant: a thunder-bolt; the weapon of Indra. వజ్రాయుధము, వజ్రకుంతుడు a block head. **వజ్రకీటము** *vajra-kīṭamu*. n. A worm that bores through hard stone. **వజ్రవండము** or **వజ్రదండపురుగు** *vajra-daṇḍamu*. n. An insect engendered in an ulcer. వ్రణములోపుట్టేపురుగు. వజ్రదేహము an adamantine frame, a strong constitution, a constitution of flint. **వజ్రదేహి** *vajra-dēhi*. n. A man of iron constitution. **వజ్రనిర్ఘోషము** *vajra-nirghōshamu*. n. A clap of thunder. పిడుగుచేప్పుడు, ఉరుము. **వజ్రపుష్పము** *vajra-pushpamu*. n. The blossom of the sesamum. నువ్వుపువ్వు. **వజ్రవల్లి** *vajra-valli*. n. The plant termed *Cissus quadrangularis*. నల్లేరు. **వజ్రాంగి** or **వజ్రాంగినిజోడు** *vajr-āngi*. n. Admantine armour, వజ్రమయకవచము. **వజ్రి** *vajri*. n. One who has or carries a thunder-bolt. వజ్రాయుధముగలవాడు. An epithet of (Indra) as armed with the thunderbolt. ఇంద్రుడు.

వజ్రే *vadzdza*. [Tel.] n. An expedient, ఉపాయము, వెలవ.

వటకము *vaṭakamu*. [Skt.] n. A kind of cake, వడియము. A pill, a bolus. మాత్ర.

వటుగ, వటుగా or **వఠాగా** *vaṭuga*. [Tel.] adj. Clever, skilful, నేర్పరుల, సమర్థులైన.

వటువు *vaṭuvu*. [Skt.] n. The Banyan or Indian fig tree. మర్రిచెట్టు. వటుపత్రము a fig leaf.

వటారము or **వటారు** *vaṭāramu*. [Tel.] n. A lodge. బస. A palace, నగరు. "నిన్నిదరహాసమునుఁ జొచ్చిదనఁ జూడనఁ, కరిగిమంత్రులు కొలువనునాకనిరి." Navanaudha. 306.

వటూకి See under వటుక.

వటించు *vaṭiṁcu.* [Tel.] v. n. To starve. పస్తుండు. ఉపవాసముచేయు. వాడు అన్నానికి లేక వటించినాడు he starved for want of food.

వటువు, వటుడు or వటుకుడు *ṭuḍu.* [Skt.] n. A bachelor, an unmarried Brahmin, a celibate. బ్రహ్మచారి. A boy, బాలకుడు. **వటుత్వము** *vaṭutvamu.* n. Bachelorship, the state of being unmarried, celibacy. బ్రహ్మచర్యము.

వట్ట *vaṭṭa.* [Tel.] n. The bar that turns the centre post of a sugar mill. చెరుకు గానుక రోటినడిమిరోకలికి వేయు అడ్డమాను. **వట్టకాయలు** or **వట్టలు** *vaṭṭa-kāyalu.* n. plu. The testicles. వృషణములు, వీజములు. **వట్టలుకొట్టు** to castrate. lit: to strike the (bullock's) stones, (which are crushed with a mallet, not cut out.)

వట్టము *vaṭṭamu.* [Tam.] n. The agio allowance, a rate of exchange, abatement.

వట్టి *vaṭṭi* [Tel.] adj. Empty, mere, plain, simple, naked, downright, utter, gross, false, vain: unprofitable, groundless. ఊక్తి. ఏమియులేని. ప్రయోజనములేని. **వట్టిఆవు** a dry cow. **వట్టికాలు** a shin bone, పిక్కలెన్న పటికాలు. **వట్టిగోడ** a mere wall, a blind wall. **వట్టికాళ్లతో** వచ్చినాడు he came barefoot. **వట్టి మన్ను** loose earth. **వట్టిగాలి** mere wind, without rain. **వట్టిప్రయాసము** unprofitable labour. **వట్టిమాట** an untrue word, a meaningless word, లేని మాట. అపవాదము. **వట్టిసరి** or **వట్టిసరులు**, a kind of grain. సజ్జవిశేషము. **వట్టివాడు** an empty fool, వ్యర్థుడు. **వట్టివేరు** *vaṭṭi-vēru.* n. A fragrant grass usually called Cuscus. *Andropogon muricatus.* (Watts.) Same as ఆవుపురుగడ్డివేరు. ఆవురువేరు, విడనలివేరు. ఉశీరము. లామజ్జకము. **వట్టు** or **వట్టిపోవు** *vaṭṭu.* v. n. To dry, become dry, be drained, నీరు ఇంకు. నీరు ఎండిపోవు. ఇంకు. To become lean, కృశించు. n. Drying up, draining, నీరువట్టిపోవడము. A dried vegetable, పరుగు. A scab, ఎండినపక్కు. A hoop, కొయ్య కుగాని దూలముకుగాని బలమిచ్చుటకు వేసిన కట్టు. A limit, మేర. ఇంతవట్టు thus far, ఇంతమట్టుకు. "అనుజులదనయులమత్తేభజులమలన సమయించివారుసమరోల్లాసంబుఁ మెఱయఁ జూ పోనేర్తురజనాథునఁ కింతెట్టుసంజయనెపుమా." M. IX. ii. 16.

వట్నము *vaṭnamu.* [Tel.] n. A sack or gunny bag filled with grain. ధాన్యాదులు నించిమోసె. **వట్నాలకర్ర** n. stick used to carry such a bag.

వట్ర or **వట్రవ** *vaṭra.* [from Skt. వర్తులము.] n. Roundness. వర్తులము. నుండ్రము. **వట్ర, వట్రి** or **వట్రముగాఁబండే** adj. Round. నుండ్రము. **వట్రము** *vaṭramu.* adj. Short, హ్రస్వము. n. A bag in which betel and nut are kept. సక్కాపళ్ళ. **వట్రపడు** *vaṭrapaḍu.* v. n. To become less, to be diminished, decreased, or lessened, తగ్గు. **వట్రపెట్టు** *vaṭra-peṭṭu.* v. a. To diminish, decrease, make less, తక్కువపరచు. తగ్గించు. **వట్రించు. వట్రిల్లు** or **వట్రులు** *vaṭriṁcu.* v. n. To make round, or cut round. నుండ్రముగా చేయు. To turn, తిరుగు. To turn back, పరావర్తనముగు. To happen, occur, కలుగు. వచ్చు. సంభవించు. To be agreeable or pleasant. ఇష్టము "నగుబాటు వట్రిల్లెనాయుల్లంబు." BD. v. 103. **వట్రువ** or **వట్రువు** *vaṭruva.* adj. Round, circular ఆటుపైన, నుండ్రము. n. Roundness, నుండ్రము, వర్తులము. **వట్రువసుడి** *vaṭruva-suḍi.* n. Lit: "The round twirl," i. e., the letter ఒ. the secondary form of ఱు.

వఠార, వఠారి or **వఠాలి** Same as వటూ. See under వటుక.

వడ *vaḍa.* [Tel.] n. Heat, వేడిమి. ఎండసెగ. తాపము. Trouble, pain, labour, శ్రమము.

A sort of cake. గారె. A kind of hot cake. adj. Hot, వేడి. ఎండతొట్టె వచ్చిపోయినవాడు or ఎండతగిలి వచ్చిపోయినవాడు he died of sunstroke. "నిప్పులు నిపంతములాడు నెండిలవడబల్లపడినటి వాయువులను." P. i. 304. **వడగల్లు** *vaḍa-gallu*. n. A hailstone. "రా లెకొ యిన్ని వడగండ్లు సాపండ్లు." A. iv. 118. **వడగవ్వ** *vaḍa-gavva*. n. The name of a certain fish, a species of Scomber. Russell, plate 139. **వడగాలి** or **వడగాడ్పు** *vaḍa-gāli*. n. The hot or land wind. పిప్పగాలి. **వడగొను** *vaḍa-gonu*. v. n. To feel hot, తాపమునుపొందు. **వడపప్పు** *vaḍa-pappu*. n. A dish of green gram, split and soaked in water, with salt, pepper, assafœtida, &c. బఱలికి తీరటకు వాఁ చేసి కొఁ డలు తెచ్చి ఇంటనుకలిపి. "వడపప్పు." **వడపిండె** *vaḍa-piṇḍe*. n. A tender fruit that falls down from a tree through the heat of the weather. **వడముడి** *vaḍa-muḍi*. n. One who makes it hot for his enemies. శత్రువులకు తాపమును కలుగజేయువాడు. A Telugu name of Bhima, one of the heroes of the Pāṇḍu race. భీముఁడు. "కిరి కిమ్మరి వేనియంతరాంతరమిమ్మడిఁ గిరాతవేషంబు పోలుపులు కపటాకృతిముడియుడిపి తిమ్మెన్నడిన్ వెదకి తేలు వడిమ వడియక." M. VI. ii. 375.

వడకట్టు Same as వడియుఁబోయు. See under **వడియు.**

వడకు *vaḍaku*. [Tel.] n. The North, ఉత్తర దిక్కు. **వడకుగుబ్బలి** or **వడకుకొండ** *vaḍaku-gubbaḷi*. n. The Himālayas. హిమవత్పర్వతము. వడకుతోఁ same as ఉత్తరాభిముఖము.

వడకు or **వణకు** *vaḍaku*. [Tel.] v. n. To tremble, shake, quiver, shudder. కంపించు. **వడకుఁ** or **వణకుఁ** *vaḍakuṭa*. n. Trembling, shaking, shuddering. వడకాడు (వడకి+ఆడు.) Same as వడకు. **వడకించు** or **వణికించు** *vaḍakiṁchu*. v. a. To cause to tremble, to shake. వణుకుట్టుచేయు.

వడకు See వడుకు.

వడతోలు *vaḍa-tōlu*. [Tel. వడము+తోలు.] n. A leather rope, used by toddy drawers. కల్లుగీతవాడు వడమునకు కట్టుకొనేతోలు. A leather hunting-coat. వేటకాడు శరీరమునకు తొడిగికొనేతోలు.

వడప *vaḍapa*. [Tel.] n. The web which surrounds the lower parts of the stem-leaves of a palm tree. జెట్ట.

వడపు *vaḍapu*. [Tel.] n. A den: the spot under a over-hanging cliff. "మాచర్లలోనిమానినులెల్ల నింప్రక్కనికుగూడి నమరచియిచట నాడకాపకు నపాయముపొందు వారిని, వారాపాపమెన్నఁడుపుట్టి కీడు వచ్చి మిమ్మెరి వకుఁ బ్రొమ్మనుడు." Pal. 30.

వడపోయు or **వడుపోయు** Same as వడియు పోయు. See under వడియు.

వడము *vaḍamu*. [Tel.] n. A very thick rope. మోకు. A garland, దండ. తేరువడము a rope used to drag a car.

వడలు or **వడులు** *vaḍalu*. [Tel.] v. n. To fade, or wither. ఎండ్రుపులుకొనుఁ.

వడవడ *vaḍa-vaḍa*. [Tel. anuk.] adv. Violently (shaking), వడవడ.

వడవారము or **వడవారము** *vaḍavāramu*. [Tel.] adv. Totally, entirely, బొత్తిగా.

వడి *vaḍi* [Tel. n. Quickness, briskness, celerity, rapidity: sharpness, violence. వేగము, తీవ్రము. Prowess, courage. శౌర్యము, ధైర్యము. Time. కాలము. as in ఇదమిత్థపువడి, కొంతవడి. పెద్దవడి. The twist of a cord. నారమడిచి, పూనికను, పూనికవుఁ బడించిన్ఁ. (In prosody) rhyming syllables. కవిత్వపు యంతి. బంధయతి. plural వడ్లు. **వడికాడు** *vaḍi-kāḍu*. n. A quick or brave man. వేగముకలవాడు, శౌర్యముకలవాడు. వడిమలతనము courage, bravery, వడిమలవానితనము, శౌర్యము. **వడితోలుపు** *vaḍi-tolupu*. v. a. To twist.

మెలిపెట్టు. "మొలకమీసలువడిగొల్వముదవు వొక్కి." T. ii. 73. To hasten, to cause to be quick. వేగముకలుగజేయు. **వడిగొను** *vaḍi-gonu.* v. n. To become twisted, మెలిపడు. To be fast, వేగముకలుగు. **వడిగల** *vaḍi-gala.* adj. Quick, brisk, violent, clever, brave, వేగము గల, శూరత్వముగల. వాడు మంచివడిగలవాడు he is very quick or clever. adv. Quickly, freshly, త్వరగా, వురిగొని. "పడుచులేమచుదు నచువడిగొంచొడవెదుకినుకల గడుచెట్టిదమున." M. V. ii. 348. **వడివడు** *vaḍi-vaḍu.* v. n. To be troubled, afflicted, oppressed; to toil. **వడిపెట్టు** or **వడివేయు** *vaḍi-peṭṭu.* v. a. To twist. మెలిపెట్టు. మలుచు. "తే॥ నీ. ఆలుక చేసుండెయిగ్గలునలిచితిట్టెలొడలువడి పెట్టి కోదండమమర నట్టిరట్టతెగట్టి." H. ii. 180. To trouble, annoy, persecute, బాధపెట్టు. **వడినుడి** *vaḍi-suḍi.* n. A whirlpool, ఆవర్తము.

వడికట్టు or **వడిగట్టు** Same as వడియగట్టు. See under వడియ.

వడియము *vaḍiyamu.* [Tel.] n. A cake made of black gram (split, soaked and ground,) mixed with salt, chillies, and assafœtida; it is dried in the sun and eaten as pickle. పంచోకోవడమునకైమిపప్పుమిరపకాయలు ఇంగువవేసి నూరివేసి యెండబెట్టిన పిండివంటకము.

వడియు *vaḍiyu.* [Tel.] v. n. To flow, to drip down or trickle as tears from the eyes, to distil or fall by drops. To decrease, to be diminished, as water in a river, to sink into the ground. ప్రవహించు, జోరు, కారు, పట్టిపోవు, తరుగు, ఇంకు. చెరువులో నీళ్లన్నియు వడిసిపోయినవి the water in the tank is all dried up. To become lean or thin, కృశించు. చిక్కు. వాని ఒళ్లు మునుపటికంటె ఇప్పుడు మిక్కిలి వడిసిపోయినది his body is now much thinner than before. **వడియగట్టు, వడియ బోయు, వడకట్టు, వడబోయు** or **వడికట్టు** *vaḍi-giṭṭu.* v. n. To strain or filter. ద్రవద్రవ్యమును శుద్ధిచేయు, నలకలులు మొదలగునవి లేకుండా చేయు. **వడియబోత** *vaḍiya-bōta.* n. Filtering, straining. ద్రవద్రవ్యమును శుద్ధి చేయడము. **వడుపు** *vaḍupu.* v. a. To cause to be strained or filtered. వడియజేయు. To cause to drip, కార్చు. **వడుపు** *vaḍupu.* n. The state of being emaciated, వడియుట, కృశించుట.

వడిసెల or **వడిసె** *vaḍi-sela.* [Tel.] n. A sling for throwing stones. వడుము రాయి పెట్టికిప్పి రువ్వే త్రాటిసాధనము. **వడిసెగడ్డ** *vaḍise-gaḍḍa.* n. A bubo. గజ్జలలోలేచే చేమరుగ్రంథి. పంకటిపుబిళ్ళ.

వడుకు *vaḍuku.* [Tel.] v. a. To spin thread. రాట్నము మొదలగువాటిపై పత్తినినూలుగాఁజేయు. **వడుకుడు** *vaḍukuḍu.* n. The act of spinning cotton into thread.

వడుగు or **వడువు** *vaḍugu.* [Tel.] n. Mode, manner, style, way. పద్ధతి, రీతి. "లలి నూర్వమండలములొక్కి-వడువనూడియొన్న వైఖరి డిసుచ్చి." Bilana. iii. 451. The ceremony of initiation into the Dwija or twice-born castes. ఉపనయనము. **వడుగు, వడువు** or **వడుగడు** n. A Brahmin bachelor. బ్రహ్మచారి.

వడుము and **వడుపు.** See under వడియు.

వడుసు *vaḍusu.* [Tel.] n. The act of being torn when a cloth is handled to be ironed or bleached. మొంటుతనముగా చేలువచేయుట చేత వస్త్రములందు వడుగుపేకలుసందిచ్చి వంకర గాతొలగుట. **వడుసుడి** *vaḍu-suḍi.* (వడుసు+ సుడి.) n. A fine (paid to the king). (రాజు లక్ష్మి) దండము. **వడుసుపోవు** *vaḍusu-pōvu.* v. n. To be torn, as a cloth. వస్త్రము వడుసు కిలిదియగు.

వడె or **వడియ** *vaḍe.* [Tel.] n. A peg, చిలుకొయ్య.

వడ్డన See under వడ్డించు.

వడ్డీ *vaḍḍi.* [from Skt. వృద్ధి.] n. Interest on money. ధనముకు వచ్చు వృద్ధి. నిర్ణవడ్డీ legal interest. చక్రవడ్డీ compound interest. వడ్డికివ్వు to lend on interest. **వడ్డీబ్రతుకు** *vaḍḍi-bratuku.* n. Living by lending money at interest. **వడ్డీభోగ్యము** *vaḍḍi-bhōgyamu.* n. Usufruct of a field, given in lieu of interest on money borrowed. అప్పుచ్చిన కూలకు వడ్డీకిచ్చినట్లు అనుభవించుచుండు.

వడ్డించు *vaḍḍiñcu.* [Tel.] v. a. To help at meals, to serve up a meal. అన్నమిడు. వాడన్నమాటలకు నీకునీవే యేల వడ్డించుకొంటున్నావు why do you take his words to yourself? "అనుటయుమఱికొనకి యన్నిటిలో నునికినీవి వడ్డించుకొనుజనకే." Abud. ii. 46. "అతివవడ్డించుదివ్యాన్నమారగించి." Ha. ii. 71. **వడ్డన** or **వడ్డిన** *vaḍḍana.* n. Serving out, or helping food. ఇడుటకును, వడ్డించుటకు. వడ్డనఅయింది dinner is served. రండువడ్డన the second course.

వడ్డె See వడ్డ.

వడ్రంగి, వడ్లంగి, వడ్లవాడు or **వడ్లబత్తుడు** *vaḍrangi.* [Tel.] n. A carpenter. **వడ్రంగము, వడ్లవని, వడ్రము** or **వడ్లంగితనము** *vaḍrangamu.* n. The trade of a carpenter. వడ్లవాని స్త్రీ. వడ్రంగికుటి. **వడ్రంగిపిట్ట** or **వడ్లంగిపిట్ట** *vaḍrangi-piṭṭa.* n. A woodpecker. దార్వాఘాటము. **వడ్లకంకణము** *vaḍla-kaṅkaṇamu.* n. A ourlew. ఉల్లంకులలో భేదము. **వడ్లత** or **వడ్లది** *vaḍlati.* n. A woman of the carpenter caste.

వడ్లు *vaḍḍu.* [from Skt. వృహి. and plu. of వరి.] n. Paddy, rice in the husk, rice grain. వరిధాన్యము, శాలిధాన్యము. పిచాపువడ్లు a fine sort of paddy. **వడ్లశిలుక** *vaḍla-chiluka.* n. A kind of insect that infests rice.

వణకు or **వణుకు** See వడుకు.

వణిక్కు or **వణిజ్య** *vaṇikku.* [Skt.] n. Trade, traffic, commerce. వాణిజ్యము, వర్తకము, క్రయవిక్రయములు. **వణిక్కు** or **వణిజుడు** *vaṇikku.* n. A merchant or trader. వర్తకుడు. "వణిజులు లోకప్రసిద్ధులం బులకిల్ల మహకాశకులు." M. XIII. v. 11. **వణిక్పురి** a mayor or chief merchant. **వణిగ్జనము** *vaṇig-janamu.* n. Tradesfolk, merchants as a body. వర్తకులు.

వణికేము *vaṇikamu.* [Tel.] n. A district, country, తొలాకా, సంబెము.

వతంసము or **అవతంసము** *valaṃsamu.* [Skt.] n. A crest: an ornament on the head: an earring. శిరోభూషణము. పెనిబంది. వెనిక్రి: మంచేపుష్పపల్లవాదులు, ఘ్రాణమ్ము. Metaphorically, the crest or chief, as హయవతంసము the noblest of horses.

వత్త *vatta.* [Tel.] n. A dried vegetable, anything that has dried up or withered. వసుము.

వత్తి *vatti.* [from Skt. వర్తి.] n. A wick. దీపపు వత్తి మైనపువత్తి a wax candle. వత్తివలెనున్నది it is as soft as a wick.

వత్తుగా *vattu-gā.* [From Skt. వత్.] adv. Accordingly. వ్రాసినవత్తుగా. వచ్చినవత్తుగా according to rule.

వత్సము *vatsamu.* [Skt.] n. The breast, the chest. రొమ్ము. A year. సంవత్సరము. A calf. ఆవుదేవడూడ. A boy, కొలుపు. **వత్సతరము** *vatsa-taramu.* n. A steer. ఎదిదూడ. "దత్సమువోవెవర్తిలుంబలికిరి." M. XII. iv. 40 **వత్సలత** *vatsalata.* n. Tenderness, affection, love. స్నేహము, విశ్వాసము, వాత్సల్యము. **వత్సలము** *vatsalamu.* adj. Affectionate, kind. స్నేహము, విశ్వాసము గల. **వత్సలుడు** *vatsaluḍu.* n. A kind or affectionate man, వాత్సల్యము గలవాడు. **వత్సుడు** *vatsuḍu.* n. A little boy. ముద్దుపిల్ల, కొలుపు.

వత్సనాభము or **వత్సనాభి** Same as వత్సనాభి. (q. v.)

వత్సరము *vatsaramu.* [Skt.] n. A year. సంవత్సరము, ఆబ్దము.

వదంతి *vadanti.* [Skt.] n. Talk, report. rumour. లోకప్రవాదము.

వదనము *vadanamu.* [Skt.] n. The face, countenance, mouth. ముఖము, నోరు. **వదన** *vadana.* adj. Having a face. పంచవదన having a face as bright as the moon.

వదనిక or **బదనిక** *vadanika.* [Tel.] n. A parasitic plant, *Epidendron tesselaides* and other species. ఈ వంటి కొన్ని తీగ, వృక్షములు.

వదరు or **వదురు** *vadaru.* [Tel.] v. n. To spread. అదరు, వ్యాపించు. To prattle, chatter, jabber. ప్రేల. "నోరుంబిలుచుకవదరెదరు." Vema. iii. 305. n. Chattering, prattling. ప్రేలుడు. The long gourd, సొరకాయ, ఆనపకాయ. ఎవరుతీగ the creeping plant of the long gourd, *Cucurbita lagenaria.* ఆనపతీగ, సొరతీగ. "ఆ, వదరుబోనుయిూరుకునిము వనిదియొక్కఁ- నెదురుపుట్టెనట్టిదొయిను మదానిబాధ మనగూనున్న." M. III. iii. 44. **వదరుబోతు, వదరుబోతు** or **వదర** *vadaru-bōta.* n. A chatterbox, an empty talker. ప్రేలువాడు.

వదలు or **వదులు** *vadalu.* [Tel.] v. n. To be loosened, to be slackened or untied; to cease, depart, disappear. వదలు, ఊడు, వీడు. జ్వరము వదిలిపోయినది the fever went off. నా ప్రసూచారము వదిలేకాలమువచ్చినది the time has arrived for my ill-luck to come to an end. ఆకర్మము వదిలిపోయినది that trouble is now over. v. a. To loosen, let go, quit, renounce, abjure, give up, abstain from. విడిచిపెట్టు, విడుము, మానుకొను. The act of leaving, విడుపు. **వదలించు, వదిలించు** or **వదల్చు** *vadalinṭsu.* v. a. To loosen, slacken, release, get rid of. విడిపించు, సడ్లించు, పోగొట్టు, వారికర్వమును వదలించినాడు he crushed their pride. **వదలివేయు** or **వదలుకొను** *vadali-vēyu.* v. a. To abandon or leave, to desist from, get rid of, abstain from, మానుకొను, త్యజించు.

వదాన్యము *vadānyamu.* [Skt.] adj. Liberal, generous, munificent. బహు ప్రదమైన. మిక్కిలి ఇచ్చునట్టి. Speaking kindly, eloquent. మనోహరముగామాట్లాడే. వదాన్యసైనికి = కామధేనువు. Parij. ii. 130. **వదాన్యుడు** *vadānyuḍu.* n. A liberal man. దాత, కుబేరుడు. One who talks sweetly. మనోజ్ఞముగా మాట్లాడువాడు.

వది *vadi.* [Tel.] n. A pit to catch elephants in. A trap. మాడు.

వదిన or **వదినియ** *vadina.* [Tel.] n. An elder brother's wife. అన్న భార్య. The daughter of a mother's brother or of a father's sister, if older than one's self. తనకంటె పెద్దదైన మేనత్త మేనమామల కూతురు. The elder sister of a wife or husband. కుముడి అక్క లేక పెండ్లానికి అక్క. మీయన్న యు వదినెయు your elder brother and his wife. వాపదినె a prostitute, which Shakespeare also calls an "aunt." "వాపనినిపెండ్లి వానివిన్నవులు చాడిగానిచే జాపెట్టి. మాధవమాతులకులమునిమతోజ్ఞానము." Vema. 1689.

వదుడు *vaduḍu.* [Skt.] n. One who speaks. మాటలాడువాడు. ప్రియంవదుడు one who uses kind words.

వదులు Same as వదలు. (q. v.) adj. Loose. విసుకుకాని. **వదులుడి** *vadulugi.* (వదులు+ బూడి.) n. A crack. బీటిక.

వది, వదియ or **వంది** *vade.* [Tel.] n. A kind of grass. తృణవిశేషము.

వద్ద or **ఒద్ద** *vadda.* [Tel.] adj. and affix. Near, with, by, at, to. సమీపము. ఇంటివద్దనున్నాడు he is at home. నావద్దలేదు I have not got it. నీవద్దనున్నదా have

you got it? అతనిచెప్పి they told it to him. తీరమువద్ద close by the shore. వద్ది *vaddi.* (infl. of వద్ద) adj. Near, which is near. తనవద్దిచెలులు her playmates that were with her. నావద్దిచుట్టములు the bonds which are with me, నాయొద్దనున్నచుట్టములు.

వద్దు *vaddu.* [Tel. contracted from వలదు the neg. aor. of వలయు to will.] Do not, must not. See వలదు.

వధ or వధము *vadha.* [Skt.] n. Killing, slaying, murder. చేయుట, మారుట. వధించు or వధియించు *vadhinchu.* v. a. To kill, slay. చంపు.

వధువు or వధూ *vadhuvu.* [Skt.] n. A woman, lady. ఆడది, స్త్రీ. A wife. కూతు, పెండ్లాము. A daughter-in-law. కోడలు. A bride. పెండ్లికూతురు. వధూవరులు bride and bridegroom, man and wife. వధూమణి the flower of her sex. వధూజనము *vadhū-janamu.* n. Women, womankind. వధూటి *vadhūṭi.* n. A woman. చనిది. A virgin, కన్యక. A daughter-in-law. కోడలు.

వధ్యము *vadhyamu.* [Skt. from వధ.] adj. Deserving death, condemned to die. చంపబడగిన. "కినుగొనివధ్యశృంగారంబుచేసి," (BD. iv. 782.) decking out a victim for sacrifice, or adorning a culprit for the halter. వధ్యుడు *vadhyudu.* n. A culprit: one who is condemned to death, చంపదగినవాడు.

వనట See under వనము.

వనము *vanamu.* [Skt.] n. A forest, a wood, అరణ్యము, ఆడవి. An orchard, grove, fruit garden, తోట, తోపు. Water, జలము. చింతవనము a tamarind grove. A multitude, సమూహము. సరోవనము a group of lakes. వన *vana.* adj. Wild, not domesticated or tame, ఆడవిసంబంధమైన. వనగజము a wild elephant. వనమల్లిక a wild jasmine. వన మల్లీ a gaddfly. వనచరము *vana-charamu.* n. Lit. a wood rover: i. e., a monkey, వానరము. వనజము *vana-jamu.* n. A lotus or water-lily. తామరపువ్వు. A wild elephant. A wild bird. వనజలోచనుడు *vanaja-lōchanudu.* n. An epithet of Vishṇu, విష్ణువు. వనజసంభవుడు *vanaja-sambhavudu.* n. The one who sprang from the lotus, i.e, Brahma, చతుర్ముఖుడు. వనజాక్షీ *vanaj-akshi.* n. The lotus-eyed; a poetical word for a lady. వనిత. వనదము *vanadamu.* n. A cloud. మేఘము. కడదళ్ళ మము sky blue. వనదీపము *vana-dīpamu.* n. The glory of the garden, an epithet of the Champaka flower. సంపెంగపువ్వు. వనధి *vana-dhi.* [from వన water + ధి. place for.] n. The sea. సముద్రము. "వనధి జీరములలగలించి." R. v. 275. వనప్రియము *vana-priyamu.* n. A cuckoo, కోయిల. వనభూషణము *vana-bhūshaṇamu.* n. A bird called the Mocking bird. వనభోజనము *vana-bhōjanamu.* n. A picnic. వేరుక నా మిత్ర బాంధవులతోకూడ వన తోటలయిం ఆక్కడ భోజనముచేయుట. A kind of bird, the Green Bulbul, *Chloropsis jerdoni.* (F. B. I.) వనమాల *vana-māla.* n. A chaplet, or garland. వనమాలి *vana-māli.* n. An epithet of Krishna. కృష్ణుడు. వనవిహారము *vana-vihāramu.* n. Rambling in a garden for pleasure. తోటలో వేడుకగా తిరుగడము. వనశృంగాటము *vana-śṛngāṭamu.* n. A plant, *Ruellia longifolia,* కొయ్యపుదుము, బల్లేరు. వనస్పతి *vanaspati.* n. A tree which bears fruit without flowering, పూచికాచేచెట్టు. వనాటము *vanāṭamu.* n. An animal that lives in the woods.

వనగు *vanāru.* [Tel.] v. n. To grieve, pine, sorrow. దుఃఖించు, శోకించు, విలపించు, దీనాలాపముచేయు. వనకు, వనపు or వనట *vanāru.* n. Grief, pining. మనోదుఃఖ రూపమైనవిచారము, దుఃఖము, శోకము, వగపు. "ఆవయఁబునుపనటమునిని మోహారవముల్ మిను పిధిమట్టోహ మొనరించి." M. XV. ii. 183.

వని *vani.* [Skt.] n. A forest, వనము, అడవి. **వనిక** *vanika.* n. A forest, అడవి. A park, grove, తోట, తోపు. "ఆనగరోపకంఠవని కావనిశాలకౌచరస్తమోవానరయూథ ముద్దవిడి నచ్చి." P. i. 134.

వనిత *vanita.* [Skt.] n. A woman, damsel. స్త్రీ.

వనిపకుడు *vanipakuda.* [Skt.] n. A beggar. యాచకుడు.

వనౌకసము *vanau-kasamu.* [Skt. from వనము.] n. A monkey. కోతి.

వన్నె or **వర్ణియ** *vanne.* [from Skt. వర్ణము.] n. Colour, hue, రంగు, వర్ణము. Beauty, అందము. Ornament, అలంకారము, శృంగారము. Brightness, కాంతి. Fame, ప్రసిద్ధి. Manner, విధము. A paint, వర్ణపుపూత. Affected airs, gestures. Touch, quality of precious metals, బంగారుకాంతి, బంగారు వెండిలోనుండే మేలిమి. Honour, esteem, గౌరవము. "లోక మువాయమెన్నగా, వన్నెకువాసికెక్కి." T. ii. 38. ఎనిమిదవవన్నె బంగారు gold of the eighth touch (of 8 carats fine,) that is, half pure. పదహారవవన్నె బంగారు gold of sixteen carats, that is, quite pure. adj. Coloured. వర్ణము. **వన్నెకత్తె** or **వన్నెలాడి** *vanne-katte.* n. An elegant or graceful girl. శృంగారము. సొగసుకత్తె. **వన్నెకాడు** or **వన్నెలాడు** *vanne-kādu.* n. A beau, a handsome man. శృంగారవంతుడు, సొగసుకాడు. **వన్నెచీర** *vanne-chira.* n. A coloured cloth, రంగుబట్ట. **వన్నెపులుగు** or **వన్నెల పులుగు** *vanne-pulugu.* n. Lit: The painted bird, i. e., a pheasant, కోడిజాతి.

వన్య *vanya.* [Skt.] n. A multitude of groves or forests. A quantity of water, a flood, a deluge. సమూహము, ప్రవాహము. **వన్యము** *vanyamu.* adj. Forest, savage, wild, produced in a wood. అడవిసంబంధమైన, అడవిలోపుట్టిన.

వప *vapa.* [Skt.] n. The mucous, or glutinous secretion of the flesh or bones: a coat of fat. కడుపులో బొద్దువద్దనుండే బట్టి వంటిపొర.

వపనము *vapanamu.* [Skt.] n. Shaving, గుండ్రము, గొరుగుట. Sowing, విత్తుట. **వప్త** *vapta.* n. One who sows, విత్తెడువాడు. Father, తండ్రి.

వపువు or **వపుస్సు** *vapuvu.* [Skt.] n. The body. శరీరము.

వప్రము *vapramu.* [Skt.] n. A fort, a citadel. కోట. A mud wall, a rampart, the glacis of a fort, కోటగోడ, పుట్టకోట. కొండవిత్తము, కోటఅడుగునపెట్టేకొండరాయి మట్టిగోడ మొదలైనవి. A shore, ఒడ్డు. "రాజులూ నిలిచుట్టుంగలవప్రంబు." Sar. D. 112. **వప్ర క్రీడ** *vapra-krida.* n. Butting, as of an elephant or bull, &c. ఏనుగులు మొదలైనవి కొమ్ములతో ఏటవెడమలను పెళ్లగించేఆట.

వమధువు *vamadhuvu.* [Skt.] n. Water ejected from the elephant's trunk. ఏనుగు నోటినుండిపుచ్చు. Vomiting, వాంతి.

వమనము *vamanamu.* [Skt.] n. Vomiting, వాంతి. **వమనకాకి** *vamana-kaki.* n. A bird, the small green-billed Malcoua, *Rhopoliptis viridirostris.* (F. B. I.)

వమ్ము *vammu.* [Tel.] adj. Vain, fruitless. వ్యర్థము, పనికిరాకుండా. "వమ్ముజేయకు." M. N. i. 74. "వమ్ముపుచ్చుకొంటి వమ్మవారి చలన." HD. ii. 250. "సొమ్ములమ్మయ్యెనె." Kálahas. iv. 56. n. Ruin, wasting. నాశనము, పాడుచేయుట. **వమ్ముపోవు** *vammu-pōru.* v. n. To become useless, వ్యర్థమగు. To be wasted or lost, నష్టమగు. పాడైపోవు.

వమ్రి *vamri.* [Skt.] n. The white ant. చెదలు. A kind of black ant. చెట్టుమీదతిరిగే పెద్దనల్లచీమ.

వయసు or **వయస్సు** *vayasu.* [Skt.] n. Age, time of life, any period of life, ప్రాయము, శైశవము. Youth, యౌవనము. వయసుమచ్చినవాడు a full grown boy. వయఃకాలము youth, maturity. వయసుమచ్చినచిన్నది a grown girl. వయస్తంభము the art of prolonging youth by finding the philosopher's stone. "వాడ వయస్తంభవిద్యోద్ధతులు." I. vii. 370. **వయసుది** *vayasu-di.* n. A young woman. యౌవనవతి. **వయసుమాడు** *vayasu-vādu.* n. A young man. యౌవనవంతుడు. **వయస్థుడు** *vayas-thudu.* n. A man in the prime of life. పడుచువాడు. **వయస్య** *vayasya.* n. A female friend. సఖి, చెలి. **వయస్యుడు** *vayasyudu.* n. An equal, a friend. స్నేహితుడు, సఖుడు.

వయాళి or **వయ్యాళి** *vayāli.* [Skt. from వాహ్.] n. Galloping, speed, going at a rapid pace. పరుగు, పరుగున, విహారము. A car, a chariot. రథము. "మేయబోయినవోట ముడవెంద్రుకలుపట్టి ఆకతాయలు వ్యాళిదోళి నోలి." H. v. 47 When the procession called వరుడోత్సవము takes place at great temples there is a custom of advancing and receding alternately; this is called వయ్యాళి.

వయ్యము or **వాయము** *vayyamu.* [Tel.] adj. Vain, useless, నిష్ఫలము.

వర *vara.* [Tel.] n. A limit. మేర, పర్యంతము, ఇదివరలో before this time. ఆదివరలో before that time. [for ఒర.] Kind, sort. ఈ వరవంటాయి gold of this kind. A kind of grain, ధాన్యవిశేషము. **వర** (for ఒర) n. A scabbard, a sheath. ఖడ్గకోశము. వరదూయు to unsheath or draw out of the scabbard. పోయినది వర ఉండేది కత్తియనియెయు what we have lost is the mere sheath but what we have got is the very blade, i. e., he who is dead is nothing to his successor. **వరకట్టు** *vara-kattu.* v. n. To test gold by rubbing it on a touchstone. Also, to prepare land for cultivation. **వరగొడ్డము** *vara-goḍḍamu.* (వర+గొడ్డము.) n. A crooked word, వంకరమాట. **వరకు** or **వరకును** *vara-ku.* postp. Until, as far as, పర్యంతము. ఇదివరకు until this. ఆదివరకు so far, until that time. ఆవరకే పాతి పోయియుండిరి they had already fled. ఎంత వరకు to what extent? how far? ఆయన దివంబోయేవరకు up to the time of his death. నేను వచ్చేవరకు until I come. **వర** or **ఒర** *vara.* n. The large circular ring of pottery sunk in a small well, to prevent the earth from falling in. మూతికొప్పెర.

వరండము *varaṇḍamu.* [Skt.] n. A hayrick or bundle of hay. వడ్డివాము, వడ్డికట్ట. A pimple on the face. ముఖముమీది చెంబేము.

వరకము *varakamu.* [Tel.] n. The multiplier in Arithmetic. A rut cut by water. Imprisonment with hard labour. **వరకములు, వరగలు** or **వరిగెలు** *varakamulu.* n. The pulse termed Wild Kidney Beans, See వరకలు.

వరకు or **వరసు** *varaku.* [Tel.] n. An intricacy, difficulty. చిక్కు. సులభము. కిటుకుపుపదవము. A metal plate, రేకు. Gilding, పెలాము.

వరగచేప *varaga-chēpa.* [Tel.] n. A kind of fish. మత్స్యవిశేషము.

వరగలించు *varaga-lintsu.* v. n. To shine, or glitter. ప్రకాశించు.

వరగలు or **వరిగెలు** *varagalu.* [Tel.] n. A kind of grain called Wild Kidney Beans, *Panicum miliaceum.* ఆరుకలు.

వరట *varaṭa.* [Skt.] n. A goose. A female swan. ఆడుహంస. Vasu. ii. 84. **వరటు** [Tel.] n. A lump of dried cowdung. ఎండిన పేడచెక్క. **వరటు** *varaṭu.* v. n. To pine, to become lean or lank. కుమ్మించు, "ఇంకరాత్రి నెల్లమంచల్లార్చి మిక్కి లివరి టీనాడు

మహోపవాసములవలె." Kuchēlo. i. 38. వరటినాడు=కృశించినవాడు. "మినుకువరటున్న"= మిక్కిలి కృశించియున్న. ib. iii. 10.

వరడు *varaḍu.* [Tel. Tam. and Mal.] n. An old fox. ముదినక్క. A large kind of fox. పెద్దజాతినక్క. A fox, నక్క. "వరడులుతమ చేయవచ్చిరగుట బిట్టెగురు గాలియడరుట X డ్రిల్ వరచుX నాడుట." M. VIII. ii. 126. "క॥ గృహరాష్ట్రమన్ని హోతాత్రి, యతనంబునవరిచెవరిడులు." భార. సభా. ii.

వరణము *varaṇamu.* [Skt.] n. An outer building, enclosure, or wall. ప్రాకారము. R. i. 119.

వరత్ర *varatra.* [Skt.] n. A leathern thong or girth. టెంకనాడి. "మహిథోXముల పెనుపడి మహిరంబొగిసాహిసోనస్రల్ స్రవ్యబోరిపాఱి." P. i. 65.

వరద *varada.* [Tel.] n. The overflow of a river, a torrent or flood. An inundation. నదిలోనుంచి పైటికివచ్చిన ప్రొత్తనీరు, ప్రవాహము. **వరదగుడి** *varada-guḍi.* n. A halo round the sun or moon, సూర్యాదిపరివేషము. **వరద పాఱు** or **వరదలుపాఱు** *varada-paṛu.* v. n. To flow in a torrent or torrents.

వరదుడు See under వరము.

వరపు *varapu.* [Tel.] n. Drought, want of rain. అనావృష్టి, వానలేమి. "వరపునలతెకూన వాడినయట్లు." Abhi. D. 317.

వరము *varamu* [Skt.] n. A boon or blessing sought in prayer, a divine gift. దేవతాదుల వల్ల పడసిన అనుXహము. adj. Best, excellent, noble. శ్రేష్ఠమైన. వరరత్నము an excellent gem. సరోవరము a beautiful lake. **వరదుడు** *vara-ḍuḍu.* n. A benefactor, one who bestows a boon. వరమిచ్చువాడు, కోరికలు పండించువాడు. **వరవర్ణిని** *vara-varṇini.* n. An excellent woman, a woman in general. ఉత్తమస్త్రీ. ఆడుంది. **వరసతి** *vara-sati.* n. A fine or excellent woman. ఇండా పతివ్రతగానుండేది. Vēma. **వరాంగము** *var-aṅgamu.* n. The head, శిరస్సు. The organ of generation. **వరారోహ** *var-aróha.* n. An excellent woman, a lady. ఉత్తమస్త్రీ. **వరుడు** *varuḍu.* n. An excellent man. శ్రేష్ఠుడు. One who chooses or selects (a wife), వరించినవాడు. A husband, మగడు. A bridegroom, పెండ్లికొడుకు.

వరలు *varalu.* [Tel.] v. n. To shine or be splendid. ప్రకాశించు, కలుగు. To continue, to be, to behave. ప్రవర్తిల్లు. To spread, వ్యాపించు. "మెరుగులనన్నులమిరుమిట్లుగొనగ, నా లెదురత్నహర్మ్యమెలర్తిన." BD. iv. 2063.

వరవ *varava.* [Tel.] n. A channel of supply to an artificial lake or tank. చెరువుకు నీళ్ళిమ్మిట చేసినచిన కాలువ. **వరవచేప** *varava-chēpa.* n. A kind of fish. మస్యవిశేషము.

వరవడి, వరుపడి or **ఉరవడి** *varavaḍi.* [Tel.] n. The top line, a copy set to school boys learning to write. మేలబంతి.

వరవు or **వరవుడు** *varavu.* [Tel.] adj Slavish, servile. ఊడిగపు. n. A servant or slave. దాసి. సేవకుడు. **వరవుడము** *varavuḍamu.* n. Service, servitude. దాస్యము. "నీపులొల్లి కిట్టివాడు వైనరింపుమని వారినిశ్వాశ శాపమిచ్చిరి." M. XIII. i. 60.

వరస or **వరుస** *varasa.* [Tel.] n. A line or row, శ్రేణి. A series or order, పరంపర. A mode, way, క్రమము, విధము. Relationship, బంధుత్వక్రమము. Usage, వాడుక. A turn, relief, or time, ఇంత. ?-శవరసు once. Likeness, similitude, సామ్యము. A present, a donation, a gift solemnly presented by a procession of relations or friends. బంధువులుగాని మిత్రులుగాని వాద్యసహితముగా తీసికొనివచ్చే బహుమానము. "మీమునుంటిపెద్దలెతను వారియొవరుసదప్పనించిన." URK. iv. 273. ఆ పని యీవరుసమండగా when the business was in this state. లేవు అనివరుస it is

his turn to-morrow. నన్ను వాడు ప్రతుకనిచ్చే పనిపనపడదు there is no chance of his sparing me. వరుపతప్ప to commit incest. ఎప్పటం చెప్పేవరుసకే చెప్పినారు they talked as they have always done. వరుసజ్వరము remittent or recurring fever such as tertian or quartian. వరసగా or వరుసగా *varusa-gā.* adv. In a line, in order, regularly. క్రమేణా, క్రమముగా. ఆన్నదమ్ముల వరసగానున్నారు they are connected as brothers. వరుసమొగ్గరము *varusa-mogga-ramu.* n. A military evolution. పండ్ర వ్యూహము.

వరహా or వరా *varaha.* [From Skt. వరాహము.] n. The gold coin bearing the impression of a boar (వరాహము), and termed a pagoda, equal to 3½ rupees. కనకవరహా a coin equal to four rupees. కంఠీరవరాయనవరహాలు Kanterai pagodas, 105 of which are equal to rupees 305-7-4. The weight called వరహాయెత్తు is equal to 52·56 grains avoirdupois. తొమ్మిదిచిన్నముల్లయెత్తు బంగారపుయుక్తి.

వరాటకము or వరాటిక *varāṭakamu.* [Skt.] n. The small shell called a cowri which is used as a coin. కవ్వ. The seed vessel of the lotus, తామరదుద్దు.

వరాశి or వరాసి *varāsi.* [Skt.] n. A coarse cloth. మతకబట్ట.

వరాహము *varāhamu.* [Skt.] n. A boar or hog. ఆడవిపంది. వరాహావతారము the third incarnation of Vishnu in the shape of a boar. వరాహకూర్చము (or, vulgarly వరాకచ్చె) *varāha-kūrchamu.* n. A brush made of hog's bristles.

వరి *vari.* [from Skt. వ్రీహి.] n. Rice in the husk, usually called paddy. వల్లం. వరిచేను or వరిమాగాణి a rice field. ఎర్రవన్నవరి a small kind of rice with a red husk. తెల్లవన్నవరి a small kind of rice with a white husk. చవుకవరి the crop that rises from grains of paddy that have fallen accidentally. వరిగడ్డి *vari-gaḍḍi.* n. Rice straw. వాల్చినాము. వరిగింజలు *vari-giṇḍalu.* n. Rice in the husk. వరిపొట్ట *vari-poṭṭa.* n. The unopened ear of rice. కలమనర్భము. వరిబీజము *vari-bījamu.* n. Swelled testicle, orchitis, hydrocele, or hernia. ఒకపక్కవాచిన వృషణము, బుడ్డ. వరిముల్లు *vari-mullu.* n. The awn or beard of rice in the husk. ధాన్యసూకము.

వరించు or వరియించు *varinṭsu.* [Skt.] v. a. To desire, wish for, covet. To choose for (one's) husband. పొందు, కోరు, వలచు. "అరిదిపుష్పగంధబూనవతిని నరియింపుమొల్లక బ్రహ్మ నిర్మితము నివెలంకియయ్యో స్త్రీమంచిపేరె." M. IX. ii. 274. "ఇది నాతలోన్లి వరియించు బుద్ధి భార్య." ib. I. i. 186.

వరిగెలు Same as వరిసెలు. (q. v.)

వరిష్ఠము or వరీయము *varishṭhamu.* [Skt.] adj. Very excellent, supreme, best, most preferable. మిక్కిలిశ్రేష్ఠమైన. వరిష్ఠుడు or వరీయుడు *varishṭhudu.* n. A chief, a noble man. మిక్కిలి గొప్పవాడు. అతిశ్రేష్ఠుడు.

వరుగు *varugu.* [Tel.] n. Vegetables, fruit or fish preserved by drying. ఎండబెట్టినకాయలుమొదలైనవి. A kind of Vulture, గృధ్రవిశేషము. ఎండనవంకాయ dried brinjals. మామిడి వరుగు sun-dried mangoes. వరుగుచేప *varugu-chēpa.* n. Dried fish. ఉప్పుచేప. వరుగైన *varugaina.* adj. Dried, dry. ఎండకుమ్మించిన.

వరుజో *varuḍzu.* [Tel.] n. A ridge to retain water in corn fields, నీళ్లకుకట్టేగట్టు. నిదా. "కట్ట వరుజోబడిరొంపిగొన్నిక." A. iv. 163.

వరుడు See under వరము.

వరుణుడు *varuṇuḍu.* [Skt. cf. Gk. Ouranos.] n. Varuna, the Hindu Neptune, who is the god of the waters and regent of the west. ఒకదిక్పాలుడు, పడమటిదేవుడు. వరుణుడు

వరు a prayer offered to Varuna for rain in time of drought. **వరుణము** *varunamu.* n. Water, జలము.

వరువట్టులు or **వరుపట్టు** *varu-vattulu.* [Tel. వట్టులు+పట్టులు.] n. Quite empty or dry (things.) మిక్కిలివట్టులు. **వరువట్టుగొను** or **వరువట్టువట్టు** *varu-vattu-gonu.* v. n. To dry up entirely, బొత్తిగా ఎండిపోవు. MI. V. ii. 94.

వరువాయి *varuvayi.* [Tel.] n. The dawn, morning, ప్రాతఃకాలము. **వరువాత** (in the locative case.) In the morning, ప్రాతఃకాలమందు.

వరూస See వరుస.

వరూథము *varuthamu.* [Skt.] n. Armour, a piece of armour, a coat of mail. కవచము. A sort of wooden fender or ledge round a carriage, as a defence from collision. రథమును సంరక్షించే వ్యాక్షచర్మాదికము. A piece of leather inserted in the bush of a carriage wheel to prevent the axle from being worn out, a washer, ఇరుసరంధ్రము లందు చొప్పించేచెమ్ములు.

వరూథిని *varuthini.* [Skt.] n. An army, సేన. Also, the name of a mountain nymph, ఒక దేవతాస్త్రీయొక్కపేరు.

వరేణ్యము *varenyamu.* [Skt.] adj. Chief, noble, principal, pre-eminent. శ్రేష్ఠమైన, ముఖ్యమైన. **వరేణ్యుడు** *varenyudu.* n. A chief, or pre-eminent man, శ్రేష్ఠుడు, ముఖ్యుడు.

వర్గము *vargamu.* [Skt.] n. A class or tribe, a group or set of things, the whole group or body of a number of similar things. సజాతీయసమూహము. A chapter, అధ్యాయము. భూవర్గము the chapter regarding the earth. కవర్గము the class of guttural letters. త్రివర్గము a class of three (objects, as love, duty, and wealth.) ఆప్తవర్గము a body of friends, a band of allies. తమపోష్యవర్గములో నున్నానుగుక as I am one among the number of your dependants. ఆఱుషడ్వర్గము the six classes of foes to good, i. e., the six passions. కామక్రోధలోభమోహమదమాత్సర్యములు. desire, wrath, covetousness, lust, arroganec, and envy. కట్టువర్గము a dress, or suit of clothes. **వర్గావర్గి** *varga-vargi.* [Mahr.] n. Exchange, transfer, income, resources. వచ్చుబడి. **వర్గావర్గిచేయు** *varga-vargi-chāyu.* v. a. To change, or exchange. మార్చు. **వర్గు** or **వర్గువు** *varga.* n. A square number (in arithmetic), సమసంఖ్య. In accounts, it means a ledger. ఆసామివారిగా వ్రాసినలెక్క—సేనానుపగా వ్రాసినలెక్క. Change of appointment, ఉద్యోగనిలుపుమార్పిడము. **వర్గించు** *varginchu.* v. a. To classify, class, post, arrange. తెరచితిగా ఏర్పఱచు, నిర్ణయించు

వర్చస్సు *varchassu.* [Skt.] n. Form, figure, shape, రూపము. Light, lustre. కాంతి, జ్వాల, తేజము.

వర్జించు *varjinchu.* [Skt.] v. a. To relinquish, give up, abandon. విడిచిపెట్టు, "నిద్రయుమాన్పించి యిడుసులార్తు." M. XIII. ii. 304. **వర్జనము** *varjanamu.* n. Quitting, abandonment, shunning, avoiding, విసర్జనము, మానుకొనడము. **వర్జనుడు** *varjanudu.* n. One who quits, avoids or abandons. విడిచిపెట్టువాడు, మానుకొనువాడు. "అమాయాపాప్తనుడై తగ విప్రకోటిసంభావింపక." M. XII. ii. 411. **వర్జితము** *varjitamu.* adj. Abandoned, avoided, excepted, excluded. విడిచిపెట్టబడిన, తీసివేయబడిన, త్యజింపబడిన. **వర్జితుడు** *varjitudu.* n. One who is shunned, cut off, abandoned, త్యజింపబడినవాడు. **వర్జ్యము** or **వర్జనీయము** *varjyamu.* adj. That which should be abandoned, avoided, shunned, renounced, given up. విడిచిపెట్టబడిన, త్యజింపబడిన. **వర్జ్యము** n. An evil hour, an unlucky period

of the day. త్యాజ్యము, విడువబడిన దోషయుక్తమైనవస్తువులను.

వర్ణము *varṇamu.* [Skt.] n. Colour, hue, tint. రంగు. A tribe, class, caste, order. కులము, జాతి. A letter of the alphabet. అక్షరము. వర్ణవిభేదన discrimination of caste. వర్ణక్రమము the order of the letters, spelling. వర్ణాచారములు the rules of caste. వర్ణానుసారముగా conformably to the caste rules. **వర్ణకము** *varṇa-kamu.* n. Sandal paste, చందనము, గంధము. Perfume, ointment. Paint, pigment, as indigo, orpiment, &c. లేపనము, నీల్యాదిలేపనద్రవ్యము. A case ending in Telugu grammar. ప్రత్యయము. **వర్ణన** or **వర్ణనము** *varṇana.* n. Description. A characteristic, feature, Praise, panegyric. స్తోత్రము. వర్ణనాంశము a descriptive passage, a thing that is the subject of description. **వర్ణనీయము** *varṇanīyamu.* adj. Fit to be described, delineated, or praised. స్తోత్రముచేయదగిన. నిర్వర్ణనీయము indescribable. **వర్ణమాల** *varṇamāla.* n. The alphabet. అక్షరసమూహము. **వర్ణి** *varṇi.* n. An unmarried Brahmin boy. A bachelor, బ్రహ్మచారి, బ్రహ్మచారి. A painter, చిత్రపువ్రాయువాడు. **వర్ణింపు** *varṇimpu.* v. a. To praise, describe, depict. స్తోత్రముచేయు, వినుతించు. **వర్ణితము** *varṇitamu.* adj. Described, praised, స్తోత్రముచేయబడిన.

వర్తకము *vartakamu.* [Skt.] n. Trade, traffic, commerce. వ్యాపారము, వ్యాపారము. A sort of quail, *Perdix olivacea.* పిలిచెట్టి, మానవుల్లంకిపిట్ట. **వర్తకుడు** *vartakuḍu.* n. A merchant, or trader. వ్యాపారముచేయువాడు.

వర్తనము *vartanamu.* [Skt.] n. Conduct, behaviour, నడవడి. Staying, abiding. ఉనికి, స్థితి. Profession, occupation, livelihood. వృత్తి, వ్యాపారము, జీవనోపాయము. An act, పని, కృత్యము. "అనఘామణినవ్వి నా వర్తనము నీవచెవిప్పిపిలింక నేకెప్పవలెను. KP. iv. 2. "భూనభంబులవర్తనంబులునీకు నేటుపడనివిధంబుగా వున." M. XII. i. 20. "స్వకార్యవ్యవస్థవర్తనపరుల పింపు." T. ii. 161. **వర్తన** *vartana.* [from వర్తనము.] n. A fee. **వర్తనుడు** *vartanuḍu.* n. (In composition) One who practises, or behaves, వ్యాపారముగలవాడు. పాపవర్తనుడు an evil doer. సద్వర్తనుడు a well doer, one who acts properly. "నా వరుంగనీయీపాపవర్తనుండు." Kaluvai. § 134. ఆజ్ఞావర్తనుండై obediently, in obedience or conformity to the command. **వర్తమానము** *vartamānamu.* n. Situation, condition, circumstance. స్థితి, సంగతి. News, intelligence. సమాచారము, వృత్తాంతము. The present time. The present tense, in Grammar. వర్తమానము, జరుగుచున్న కాలము. "ఆవాగితివర్తమానంబులు నుచితాసనచితి భూవార స్వంబులం దెలుపుమనిన." H. i. 51. **వర్తమానము** adj. Being, existing, living, being present. స్థితిగల. విద్యమానమైన. సర్వవ్యాపకమైన omnipresent. Anand. i. 11. **వర్తి** *varti.* n. One who is, behaves or acts, వర్తించువాడు. Sandal, perfume. గాత్రానులేపని, పరిమళద్రవ్యములుకూర్చిన గంధపుబిళ్ళ. The foil placed under a precious stone of the same colour to increase its lustre. మణిరంజకద్రవ్యము. The wick of a lamp, దీపపువత్తి. **వర్తింపు, వర్తిలు** or **వర్తిల్లు** *vartintu.* v. n. To be, remain, abide; to act, behave. ఉండు, నిలుచు, ప్రవర్తించు. "ఎయ్యెడనివాసంబెందున్నంతం." URK. ii. 262. ఈపదము మూడు లింగములయందును వర్తించును this word is used in all genders, i. e., it is of the common gender. **వర్తిష్ణువు** *vartishṇuvu.* adj. Staying, abiding, being stationary, or fixed. ఉండేవాడు, నిలుకడగానుండువాడు, వర్తించువాడు.

వర్తులము *vartulamu.* [Skt.] adj. Round, circular, globular, spherical. గుండ్రని, వట్టులైన, బట్టలైన. "నన్నులొత్తిరిమి." ఏము. v.

వర్త్మము *vartmamu.* [Skt.] n. A road, path, way, course. మార్గము, త్రోవ.

వర్ది *vardi.* [H.] n. Report, news; an order, warrant. **వెళ్ళువర్ది** a warrant of attachment.

వర్ధకి *vardhaki.* [Skt.] n. A carpenter. వడ్రంగి వాడు.

వెల్ల *vella.* [Tel.] n. Whiteness. తెల్లదనము, ధావల్యము, శ్వేతవర్ణము. adj. White, తెల్లని, ధవళితము, "కుంభధవళిమపాచార్యుల యుజ్జ్వలిమలు వెల్లలు." భార. విరా. v. **వెల్లగింజె** *vellagise.* n. Flax, తెల్లఅవిసె. **వెల్లగింజెలు** linseed or flax-seed. **వెల్లగుర్రము** Same as వలిమావు. (q. v.) **వెల్లచేరపు** *vella-tsarapu.* n. White-washing, సోపైని తెల్లసున్నము చేయడము, సున్నముకొడము, సున్నపుపూత. **వెల్లదన** or **వెల్లదనము** *vellu-na.* n. Whiteness. తెల్లదనము. Paleness. వెలవెలపాటు, పాండురత్వము. "ఇంద్రరాజ్యలక్ష్మీ ముఖమండలంబున వసించిన వెల్లదనంబు కైవడిన్." Parij. ii. 43. **వెల్లబడు** or **వెల్ల బారు** *vella-n-agu.* v. n. To become white, తెల్లనగు. **వెల్లని** *vellani.* adj. White, తెల్లని. **వెల్లనికన్నులు** white eyes. **వెల్లబాటు** *vella-batu.* n. Becoming white. తెల్లనగుట. **వెల్ల మావు** Same as కల్వపుమావు. (q. v.) **వెల్ల యేనుగు** *vella-yenugu.* n. Indra's elephant. ఐరావతము. **వెల్లసున్నము** *vella-sunnamu.* n. Whitewash, సోడుకొట్టడము వలె కలుపుకొన్న సున్నము. **వెల్లాటుకత్తె** or **వెల్లాటుపుకత్తె** *vell-ata-kattc.* n. An adulteress. జారిణి, వేశ్య. **వెల్లాటము** or **వెల్లాటకము** *vell-atamu.* (వెల్ల+ఆటము.) n. Notoriety, publicity, ప్రసిద్ధి. **వెల్లావు** Same as కామధేనువు. (q. v.) **వెల్ల వేయు** to white-wash. **వెల్లుల్లి** *vell-ulli.* (వెల్ల+ఉల్లి.) n. Garlic, వెల్లలశుక. **వెల్లేలుక** *vell-eluka.* n. A white rat.

వెల్లకి or **వెల్లంకి** *vellaki.* [Tel. anuk. to the word వేము.] n. A root, నిష్ట, వేరు. **వెల్లకి** or **వేమువెల్లంకులు** root and all. "మెత్తకయి వేమువెల్లకియు ద్రవ్వదుకర్షింపట్ల." A. iv. 266.

వెల్లకీల or **వెనికీల** *vella-kila.* [Tel.] adv. Supinely, with the face upward, ఉత్తానముగా. **వెల్లకీలవేయు** to turn on the back.

వెల్లడి *velladi.* [Tel.] n. Openness, publicity, బయలు, ప్రసిద్ధి. Emptiness, శూన్యత. క్రమేణ అరణ్యము వెల్లడియయిందుట ఏనుగులు కనిపించక as the forests were cleared away the elephants disappeared. **వెల్లడిచేయు** or **వెల్లడిపరుచు** *vellad-i-cheyu.* v. a. To publish, to make known.

వెల్లాయి or **వెల్లోయి** *vellayi.* [Tam.] n. The steam of water used in bleaching cotton cloth, నూలి వెల్పుట. ఉడకవేయుట.

వెల్లి, వెల్లిక or **వెల్లుక** *velli.* [Tel.] n. A flood, stream, ప్రవాహము. A series, పరంపర. Whiteness, తెలుపు. **వెల్లివేసుడు** as it dawned, అరుణోదయకాలమురాగా. "వెల్లివేసుడు స్వచిత్తోల్లాసమున." BD. iii 410.

వెల్లికొలుపు, వెల్లికొల్పి or వెల్లికొలుపవ *velli-kolupu.* v. a. To inundate. "ఆ శాకప్రధానిరిలంబీయు భుజబలాంధి వెల్లి గొల్పుచున్." Swa. ii. 33. వెల్లిగొను *velli-gonu.* v. n. To flow, to run as water, to be spread. ప్రవహించు, పరంపరగా వెడలు. ప్రసిద్ధమగు. "కమనవాక్కుల కమలాసనుల వెల్లిగొన శ్రీ మాధవుకథలు భక్తుండు." BD. v. 409. వెల్లివిరి *velli-viri.* adj. Made known, made public, ప్రకటితము. వెల్లివిరియు or వెల్లివిరుగు *velli-viriyu.* v. n. To break forth, spread; to overflow, teem. వ్యాపించు, విస్తరించుట, వరదలైపొరలు. To become public or famous, ప్రచురమగు, ప్రసిద్ధమగు. To swell, ఉబ్బు. "ఇట్టిమాయాభూతులున్న చోట సర్వంబు మూలబలికిన్ వెల్లివిరియదు." P. i. 53.

వెల్లువ See under వెల్ల.

వెల్లువ *velluva.* n. A flood, a stream, an inundation. ప్రవాహము. A number of men, a troop, సేన. "డెబ్బదిరెండు వెల్లువలైన నవనరపతుల భూపరులజయించి." DRY. 1494. "ఏకకాలమున హెచ్చినవంబు వెల్లువలో." Kod. ii. 43. వెల్లువకట్టు or వెల్లువలుకట్టు *velluva-kattu.* v. n. To flow in streams, to form a pool, ప్రవహించు, మడుగుకట్టు.

వెల్వడు or వెలువడు *vel-vadu.* [Tel. వెలి+ పడు.] v. n. To go out, start, బయలుదేరు. వెల్వరించు *velva-r-intu.* v. a. To cause to start, బయలుదేరదీయు. See వెలువడుము.

వెల్వెల్ల *vel-vella.* [Tel. వెల్ల+వెల్ల.] adj. Very pale, మిక్కిలి వెలవెల్లము.

వెవ్వేరు See under వేరు.

వెళ్లు *vellu.* [Tel. short for వెడలు.] v. n. To go, proceed, depart. To pass, or elapse. To be emitted. పోవు. కడుపు వెళ్లివున్నది she bowels are loose. కాలంబడినమీదుట వెళ్లినతర్వాత after four days passed. కడవెళ్ల చదివినాడు he read it to the end. చాలిమేర వెళ్లగొట్టు to tread the boundary line, i. e. to settle the boundary. వెళ్లగక్కు *vellagakku.* v. a. To vomit up, disgorge, unload, వమనముచేయు, ఉద్గిరణచేయు. వెళ్లగొడుము, వెళ్లగొట్టు or వెళ్లతోలు *vellagodu.* v. a. To drive out, chase away, eject, expel, పారతోలుచేయు. "అరిసైన్యము వెళ్లగొడుము వెన్నుని ధ్యానము వెల్లంబుమొందుటకాదె." Pal. 449. వెళ్లతీయు *vellatiyu.* v. a. To take out or extract, బయటికితీయు. వెళ్లిపోవు *vellipōvu.* v. n. To go away, depart.

వేన *vēna.* [Tel.] n. Haste, speed. శీఘ్రము, త్వర. వేనన *vēnan.* adv. Hastily, with haste, speedily. శీఘ్రముగా.

వేనపాము Same as వ్యజనము. (q. v.)

వేనల or వేనలి *vēsala.* [Tel.] n. A deep saucer, or shallow earthen bowl. ఆకర. A cooking pot, వంటకుండ.

వే vē

వే *vē.* [Tel.] pron. Same as వేయి (q. v.) adj. Thousand, సహస్రము. Many, అనేకము. కోరులు many times. adv. Quickly, speedily, శీఘ్రముగా. "దేవాస్త్రశతైర్వాక్యైరంబరేవాచ్చి." G. ii. 80. "రథమువేగ నడపుమ." DRAyo. 127. "దివసవశంబిన వేదధనుల." M. XV. ii. 143. వేగంటి or వేగన్న లక్షాయి *vē-ganti.* n. Lit. the thousand-eyed; a name of Indra. ఇంద్రుడు. "దీనికనుగొన్న వేగంటి మోదమున, వచ్చేదిట్టాయి చుక్కిటి వడలకన్న." R. vii. 112. వేడెంగుల పాగ *vē-tsungula-paga.* (వేడెంగులు+పాగ.) n. The serpent called శేషుడు. Lit. one who has a thousand-folded turban. వేవెలుగు or వేవెలుంగులిలోర *vē-velugu.* n. The sun, సూర్యుడు. "వేవెలుంగులిలోర లోడు వేవెలుగ." A. i. 22.

వేంచేయు *vēn-cheyu.* [for Skt. దయచేయు.] v. n. To proceed; to deign to come; to condescend to go. వచ్చు, పోవు. To come and take a seat, కూర్చుండు. To live or

dwell. ఉండు, విహరించు. మాయింటికి వేంచేస్తారా will you do me the honor to come to my house? ఆయన కంచిలో వేంచేసియున్నారు he lives at Conjevaram.

వేంద్రము *vēndramu.* [Tel.] n. Heat, either of the sun or of a pungent taste, ఉగ్రము, కారము. **వేంద్రపడు** *vēndra-padu.* v. n. To be hot or angry, మండిపడు. "తల్లికికల సైన దయలేదు వామాద తండ్రియెప్పుడు చూచి వేంద్రపడును." H. iii. 195.

వేకటి or **వ్రేకటి** *vēkaṭi.* [Tel.] n. Pregnancy, కడుపు, గర్భము. **వేకటిమనిషి** *vēkaṭi-manishi.* n. A pregnant woman.

వేకరము *vēkaramu.* [Tel.] n. Danger, harm, ఉపద్రవము.

వేకరి *vēkari.* [Tel. వేకము+అరి.] n. A gypsy tribe.

వేకి *vēki.* [Tel.] n. Fever. జ్వరము. **మలవేకి** Malaria or hill fever. **లోవేకి** internal fever. "ఎర్రనాడు దానియేపూటి జూచిన వెర్రి పట్టిమనుల వేకిపుట్టు." Vēma. 170.

వేకువ *vēkuva.* [Tel. from వేగు.] n. The dawn, morning. ప్రభాతము. **వేకుజాము.** **వేకువజాము** *vēkuva-jāmu.* n. The morning watch. తెల్లవారిజాము. **వేకువనే** *vēkuva-nē.* adv. Early in the morning

వేగ *vēga.* [from Skt. వేగ.] n. Swiftness, speed, haste, వడి, త్వర. **వేగ, వేగముగా** or **వేగమే** *vēga.* adv. Speedily, hastily, quickly. శీఘ్రముగా, త్వరగా. "కుండలంబులు వేగవిడమ్ము నాలవనాటికి." M. I. i. 164. **వేగము** *vēgamu.* [Skt.] n. Swiftness, celerity, velocity, speed, haste, త్వర. త్వరితము, జవము. A stream, flow, current. ప్రవాహము. **వేగపడు** *vēga-padu.* v. n. To make haste, త్వరపడు. **వేగపాటు** or **వేగర పాటు** *vēga-paṭu.* n. Hurry, haste, త్వర, శీఘ్రము. "వేగపాటేలయతడని విధుడగుటను." A. v. 86. **వేగవతి** *vēga-vati* n. The name of a river that runs by Conjevaram.

వేగరి See under **వేగు.**

వేగి *vēgi.* [from Skt. వాజిన్.] n. A tiger, పులి. [Skt.] n. A horse. Lit. that which goes fast.

వేగి or **వేగిన** *vēgi.* [Tel.] n. A tree, *Pterocarpus bilobus.* పర్ణకవృక్షము, రక్తబీజ. Various kinds are called **బట్టవేగి** and **మల్లువేగి.** "వేగివేనుపెండలుగానలమ్రానుల." P. iv. 545

వేగి, వేగీ or **వేగినాడు** *vēgi.* [Tel.] n. The country round Rajamundry, రాజమహేంద్రవరముచుట్టుపుండు దేశము. "జమ్మిలోయబడి వేగిదేశించె." A. preface 43.

వేగింపు See under **వేగు.**

వేగిరము *vēgiramu.* [from Skt. వేగము.] n. Haste, speed, swiftness, త్వర, శీఘ్రము. adv. Quickly, త్వరితము. **వేగిరించు** or **వేగిరపడు** *vēgir-intsu.* v. n. To hurry or hasten. త్వరపడు. "శామసించినేను దనజట్టి కార్యంబు వేగించుపఁడియు విమిమనుగును, వచ్చి కాయజాచ్చి పడనేయు ఫలమవ్వని." Vēma. 103. **వేగిరకాడు** *vēgira-kāḍu.* n. A quick man; a hasty or rash man, త్వరకలవాడు. **వేగిరకత్తె** *vēgira-katte.* n. A quick woman, a hasty or rash woman, త్వరకలది. **వేగిర పాటు** *vēgira-paṭu.* n. Hastening. త్వర పడుట. **వేగిర పెట్టు** *vēgira-peṭṭu.* v. a. To cause to hasten, to expedite, త్వరపెట్టు.

వేగు *vēgu.* [Tel.] v. n. To dawn. తెల్లవారు, ఉదయమగు. To watch without sleeping, నిద్రమేలుకొనియుండు, జాగరముచేయు. To fry, or be fried. వేపించు. To endure, suffer, grieve. సహించు, పడు. "కంటికిని ద్రానకొరుగరంబుడి వేగెదమిందు." A. iii. 40. **వీనితో వేగడమకష్టము** I cannot get on with him. "వేదనవేగికే, దుర్భరవినాడుతో లలమాగితూరి." R. v. 228. "తెలతెలవేగుదు బులుగులు, కలికులబలకంఠ జనముకన్నులదాకా తెలతెలవేగుదమ్మ్రాచెలి యల్లన యుయిలు శిఖరి శిఖరంబెక్కెఁ." Padma. iii. 34. n. Public news, news. రాజ్యసమాచారము, సమాచారము. Espionage, పొంచి రహస్యముగా

మర్మము కనుక్కొనుట. "వేగులవిచారించి వెరగొందుదురి." BD. iii. 1416. కుంది, దొంగండి, వేగు, వేగుడాడు, వేగులవాడు *vēgu.* n. A spy, scout. చారుడు, దూర్తుడు, వేగిరి *vēg-uri.* (వేగు+ఉరి.) n. A messenger, spy, scout, చారుడు, దూర్తుడు, వేగులవాడు. "ఇనకులుఁ డిట్లనుచు వేగుల్లకుఁ జెప్పెఁ." వేగింపు *vēginṭsu.* v. n. To keep awake. జాగరము చేయుట, మేలుకొనియుండు. To cause to be fried. వేఁకించు. వేగింపు *vēgimpu.* n. Waking from sleep, జాగరము. The ceremony performed on the consummation of a marriage. శోధనము. వేగు చూడు *vēgu-chūḍu.* v. a. To spy out, reconnoitre, to explore, రహస్యముగాపోయి లేక వచ్చి మర్మమును కనుక్కొను. వేగుచుక్క, వేగుజుక్క or వేకువచుక్క *vēgu-chukka.* n. The morning star, the planet Venus, శుక్రుడు. వేగుజాము *vēgu-jāmu.* n. The morning watch. రాత్రి చివరిజాము, వేకువజాము, తెల్లవారుజాము. వేగుఝాడ, వేగుఝాము or వేకుఝాము *vēgu-jhāḍa.* n. Matin hour, the time of dawn. ప్రాతఃకాలము. వేవిన *vēvina.* adv. At dawn. తెల్లవారఁగా. "వేవినఁగనిడెకి వేవేల్విధముల." BD. v. 284. "వేవకమేదైన." A. v. 15. ib. v. 164.

వేగురు *vēguru.* [Tel. from వేయి.] n. A thousand persons, వెయ్యిమంది.

వేఁచు *vēṭsu.* [Tel. from వేఁగు.] v. a. To fry, or grill. To torment, persecute, grieve. To wish for, hope, expect, watch for, వేయించు, వేఁడుకొను, ఆశించు, అసూయించు, కనిపెట్టు, ఎదురుచూచు. "పాంచికపేదిమనుల వేఁచిరి." A. v. 157. "రుచిరవ్రతుఁ డేచితిరుగుచు." M. XIII. ii. 192.

వేఁట *vēṭa.* [Tel. from వేయు and వేటు.] n. Hunting, the chase. మృగయ, ఆడవి లేదా మృగములను చంపడము. A sheep or goat set apart for slaughter. కోడె, వేఁకపోతు. చూడుము. "భూపాలవాహనం బెక్కి వేఁటకుఁ బోవుచోఁ గనుఁగొని." H. ii. 109. వేఁటకాఁడు, వేఁటరి or వేఁటరి *vēṭa-kāḍu.* n. A huntsman, మృగయుడు. A slaughterer, చంపరకుడు. వేఁటకుక్క *vēṭa-kukka.* n. A hound, a hunting dog. మృగయులకుక్క. వేఁట పల్లె *vēṭa-palle.* n. A village inhabited by huntsmen, బోయపల్లె. వేఁటపిట్ట *vēṭa-piṭṭa.* n. A fowler's decoy bird. దీనిపుట్టె. వేఁటపోతు *vēṭa-pōtu.* n. A ram. చూడుము. వేఁటాడు or వేఁటలాడు *vēṭ-āḍu.* v. n. To hunt, to follow the chase. ఆడవిలో పశువులను మృగము లను చంపు. To kill, slaughter, చంపు, వధించు.

వేటికి or వేటికి *vēṭiki.* [Tel. from ఏది which.] n. To which things: the dative plural of ఏది which things. Also, it is the anuk. of the phrase పోటికి, as పోటికిపోటికి in rivalry. "పోటికిపోటికిఁ బలుకు నిచ్చలుగా."

వేటు or వ్రేటు *vēṭu.* [Tel. from వేయు.] n. A blow, a stroke. A shot, the discharge of a gun or cannon, దెబ్బ, తాకు, మందుతో నిండిన వైపాటిని ఒకటిగా కాల్చడము. "పిఱిగాని మూటరాతిచేటు." Vēma. 259. వేటుపాటుపడి పిండిరి they began to fire. వేటుపాటు fighting, coming to blows. వేటులాడు or వేట్లాడు *vēṭu-l-āḍu.* v. n. To fight, to deal blows. కొట్లాడు. "భుజవ్యాయామ వేట్లాడి." Charu Chandrod. iv. 92.

వేడబము *vēḍabamu.* [from Skt. విడంబనం.] n. Curiosity, wonder, amusement. వింత, కౌతుక, వింతచూడ్కి. A trick, trickery, deceit, మాయ, మోసము. A mask, వేషము. "విలసత్కాలమందు విశ్వంబునిఁ బెట్ట, కడుపులోన దానుగడిది మేటి, నటుదీనిపుట్టు మేము నాగర్భజాతులమట మరు పురమ వేడబంబగాదె." (B. x. iii. 27). "ఆస్థానబుధరంజనంబును, కవిత్వవ్యాసటు ల్యట్టిదే డబుమదెల్యొడకనంజే." Kasi. Kan. viii. 66.

వేడము or వేడెము *vēḍamu.* [from Skt. వేష్టనము.] n. Riding or running round in a ring, మండలాకృతిగా తిరుగుట.

"కేడెంబుమ నొవి, వేడెంబుమ దురగంబు పరపి తెరవిగని." TT. చుట్టువరుగుతోడ గుర్రాన్నివడి పించి. **వేడింపు** *vēḍimpu.* v. n. To go round. చుట్టివచ్చు.

వేడి *vēḍi.* [Tel.] n. Heat, warmth. వేడిమి, ఉష్ణము, తాపము. Sharpness, చురుకు. Brightness. తేజము. adj. Hot, warm. ఉష్ణమైన. **వేడినీళ్లు, వేణ్నీళ్లు** or **వేనీళ్లు** hot water. **వేడికంటి** *vēḍi-kaṇṭi.* n. Lit: the hot-eyed; an epithet of Siva. **వేడిమి** *vēḍimi.* n. Heat, warmth. వెచ్చెవ, ఉష్ణత్వము. **వెన్నెల వేడిమి** the warm beams of the moon. Grief, తాపము. Sharpness, acuteness, మొనకు. **వేడివెలుగు** *vēḍi-veluguu.* n. The Sun, సూర్యుడు. Sunshine, సూర్యకాంతి. **వేడి వేలుపు** *vēḍi-vēlupu.* n. The sun, as being the god of heat. సూర్యుడు. Also, the god of fire, అగ్ని.

వేడు *vēḍu.* [Tel.] pron. Who? ఎవడు?

వేడు *veḍu.* [Tel.] v. a. To pray, beseech, entreat, solicit, beg for, ask for. To wish, desire, బతిమాలుకొను, కోరు, అడుగు. చూపించు. "పాయువరంబు వేడుమను." Rama Stava. i. 135. **వేడుకోడు** or **వేడికోడు** *veḍu-koḍu.* v. a. To pray, beg, entreat, solicit. ప్రార్థించు. **వేడుకోలు** or **వేడికోలు** *veḍu-kōlu.* n. Praying, beseeching. An entreaty, prayer. బతిమాలుకోవడము.

వేడుక or **వేడ్క** *vēḍuka.* [Tel.] n. A spectacle, show, display, pomp, feast, festival. Curiosity, interest, joy, glee, delight. కుతూహలము, సంతోషము, వినోదము, సంబరము, ఇచ్ఛ, ఆభిలాష. **వేడుకపడు** to be happy or pleased. adj. Novel, curious. Delightful, pleasant, amusing. Happy, pleased. వినోదకరము, కుతూహలమైన, సంబరమైన. **నిండా వేడుకగా నుండినారు** they were much pleased, very merry. **వేడుకగా** or **వేడ్కగా** *vēḍuka-gā.* adv. Pompously, splendidly, in an interesting manner, pleasantly, happily, cheerfully. సంబరముగా, ఇంపుగా. **వేడుక కత్తె** *vēḍuka-katte.* n. A belle. A courtezan, a harlot, an adulteress. జారస్త్రీ, వేశ్య. **వేడుక కాడు** or **వేడ్కగాడు** *vēḍuka-kāḍu.* n. A fop, a man of pleasure, a lover, an adulterer. విటుడు. క్రీడాసక్తుడు. One who takes a delight in anything, కుతూహలపడు, అభిలషించువాడు, వినోదకరుడు. **వేడుక జూదము** *vēḍuka-jūḍamu.* n. Gambling for pleasure. **వేడుకపడు, వేడ్కపడు, వేడుకచేయు** or **వేడ్కచేయు** *veḍuka-paḍu.* v. n. To rejoice, to be delighted, to desire eagerly, కుతూహలపడు, అభిలషించు.

వేడెము Same as **వేదము**. (q.v.) **వేడెపెట్టు** *vēḍe-peṭṭu.* v. a. To cause to surround, ఆవరింపజేయు.

వేణి *vēṇi.* [Skt.] n. A plait or braid of hair. Plaited tresses. జడ. A stream, నదియొక్క పాయ. A canal or channel, కాలువ. The junction of two or more streams, అనేక ప్రవాహములయొక్క కూడిక. A kind of grass, *Andropogon sorratum.* **వేణిక** *veṇika.* n. A plait or braid of hair, plaited tresses, జడ.

వేణువు *vēṇuvu.* [Skt.] n. A bamboo. వెదురు. A pipe, a flute. **వేణులావకుడు** *vēṇu-lāvakuḍu.* n. A basketmaker. బుట్టలు వాడు.

వేణ్నీళ్లు See under **వేడి**.

వేత or **వ్రేత** *vēta.* [Tel. from వేయు.] n. Throwing, casting, a toss, a throw, a cast. వేయుడము.

వేతనము *vētanamu.* [Skt.] Wages, hire. కిరాయి. కూలి.

వేతసము or **వేతస** *vētasamu.* [Skt.] n. A kind of reed or rattan creeper. విమరము, ప్రబ్బెట్లు, ప్రబ్బలి.

వేత్త *vētta.* [Skt. from విద్ to know.] n. One who is versed in or acquainted with.

తెలిసినవాడు. తత్త్వజ్ఞ one who has a knowledge of the truth.

వేత్రము *vētramu.* [Skt.] n. A rattan, cane, stick, staff, బెత్తము. A cane tree, a rattan tree. **వేత్రధరుడు** *vētra-dharudu.* n. One who carries a cane in his hand. A mace-bearer, a staff-bearer, a door-keeper. ద్వార పాలకుడు. **వేత్రపాణి** *vētra-pāṇi.* n. The leader of a musical band. వాద్యము వేర్చు వాడు. "వలిచినవాల్యమునకు వేర్చరియైన వేత్రపాణికంటెనుంబుగలేదె." Pal. 284, **వేత్రవతి** *vētra-vati.* n. The river Betwa, which rises in the province of Malwa and falls into the Jamna. నదీవిశేషము.

వేదండము *vēḍaṇḍamu.* [Skt.] n. An elephant, ఏనుగు. **వేదండగతి** a soft pace.

వేదన *vēdana.* [Skt.] n. Pain, smart, ache, agony, torment, torture, distress, కాఠిన్య, కష్టము, వ్యథ, దుఃఖము. Perception, sensation, feeling, knowledge, తెలియడము, తెలివి.

వేదము *vēdamu.* [Skt. ✓ *vid.* to know.] n. Knowledge, art, science, విద్య, జ్ఞానము. Divine knowledge or science, the sacred or inspired writings. The Veda or sacred books of the Hindus. బ్రహ్మముఖమందు పుట్టినవదువు, శ్రుతి, శాస్త్రము. వాడు చెప్పినది వేదము all he said was taken for gospel. **వేదమూర్తి** his reverence, his holiness, a title given to learned theologians. ధనుర్వేదము the art of the bow, i. e., archery. **వేదశాస్త్రము** *vēda-śāstramu.* n. The Vedanta or philosophical portion of the Hindu Scriptures. **వేదాంగములు** *vēd-āngamulu.* n. plu. The sciences dependant on or auxiliary to the Vêdas. వ్యాకరణాదులైన ఆఱంగశ్రవణములు. They are శిక్ష, the science of pronunciation and articulation, కల్పము the detail of religious ceremonies, వ్యాకరణము grammar, ఛందస్సు prosody, జ్యోతిషము astronomy, నిరుక్త the explanation of the difficult or obscure words and phrases that occur in the Vedas. **వేదాంతము** *vēd-āntamu.* n. The theological part of the Vedas, i. e., the Upanishads, ఉపనిషత్తులు. A name given to the Advaita system of philosophy. **వేదాంతి** *vēd-āntī.* n. A follower of the Vedanta philosophy, వేదాంతశాస్త్రము చదివిన వాడు, వేదాంతము తెలిసినవాడు. A bachelor, బ్రహ్మచారి.

వేది or **వేదిక** *vēdi.* [Skt.] n. A terrace, a piece of raised ground, a platform. An altar. యజ్ఞాదులుచేయడమునకై చదునుచేసిన భూమి, అరుగు, తిన్నె. **వేది** n. One who knows or is acquainted with. ఎరిగినవాడు. An epithet of Brahma. బ్రహ్మ. A man of learning. విద్వాంసుడు. **త్రికూపవేది** one who knows all nature.

వేదు *vēḍu.* [Tel.] n. A stench, bad smell, దుర్గంధము. A smell, గంధము. Nausea, వెగటు. A disgusting word, వెగటుమాట.

వేదురు *vēḍuru.* [Tel.] n. Madness, foolishness. పిచ్చి, ఉన్మాదము. "వసుధ వేదురుగొన్న వానిభంగి." HK. ii. 118. "శోలతవేదురు గొన్న రుష్యశృంగుఁడు." HD. i. 1385. A madman, fool, ఉన్మత్తుడు, మూఢుడు. "ఏల యుండుచున్నవే వేదురలారా." భార. అశ్వ. iv.

వేద్యము *vēdyamu.* [Skt. విద్ to know.] adj. Fit to be known or evident, knowable, తెలియదగిన. ఇది తమకు వేద్యమగును it will be clear to you. **వేద్యుడు** *vēdyuḍu.* n. One who may be known. తెలియదగినవాడు, ఎరుగదగినవాడు. **వేదాంత వేద్యుడు** one who may be known through or by means of the Vedanta Philosophy.

వేధ *vēdha.* [Skt.] n. A name of Brahma, బ్రహ్మ. A learned man, విద్వాంసుడు.

వేధము *vēdhamu.* [Skt.] n. Pain, grief. బాధ. **విఘ్నవేధలు**, లేక, **విఘ్నవేధలు** obstacles, hindrances. H. iv. 74. **కాలుడుగ్రహవేధలు** or **చేయు** the evil influence of a star.

వేధింపు *vēdhiṁpu.* v. a. To pain, torment, tease. బాధించు, పీడించు. వేధితము *vēdhitamu.* adj. Pained, teased, tormented, బాధింపబడిన.

వేనలి *vēnali.* [from Skt. వేణి.] n. A braid of hair, a woman's hair tied in a tuft, a queue. జడ, కొప్ప. A hair, వెండ్రుక. "వేనలిబారనిక్కి యురమే నెయ్యార మైవా లాగా." Parij. ii. 11.

వేనవేలు See under వేయి.

వేప *vēpa.* [Tel. from వేము.] n. The Margosa or Neem tree, నింబవృక్షము. వేపాకు the leaves of this tree. వేపనూనె margosa oil. కరివేపచెట్టు a tree called *Bergera koenigii*, whose aromatic leaves are used in cookery. వేఁవేము Colombo-root, *Jatrica.* కొండవేము a tree, a beautiful variety of the *Melia azadirachta.* తురక వేపచెట్టు *Olax scandens* or *Melia sempervirens.* Rox. వేపపూపండుగ or పండుగరాని పండుగ the feast held at the season when the Margosa tree is in flower. This is the Telugu New Year's Day. See వేము.

వేపథువు *vēpathuvu.* [Skt.] n. Tremor, trembling, tremulousness, కంపము. వ్యర కంపము. The shaking palsy, Paralysis agitans. వరా. p. 224. వేపనము *vēpanamu.* n. Shaking, shivering, trembling, nervousness, కంపనము, వణకుట. వేపితము *vēpitamu.* adj. Quivering, shaking, trembling, కంపితమైన.

వేపి or బేపి *vēpi.* [Tel. from వేగు] n. A dog, కుక్క. "వేట వేపులఁబడి వేలుమచ్చికమాఁడి." Jagann. i. 15. "తొల్చి వేపులు మానినికోతులాది యైనవన్నియుఁ." S. i. 130. "జడలచెక్కినలిం గంబాపాకలాడి గైకొనవేపికడెంనిలిపిచ్చికినాయ పోలెఁ." S. ii. 49.

వేపు *vēpu.* [Tel. from వేగు.] v. a. To fry, roast, bake. వేయించు, వేచు. "విదిలించుఁగా నితెచ్చి వేపిదంపించి." BD. iv. 1942. వేపు or వేపుడు n. The act of frying, వేయుట, వేయించడము. వేపు or వేపుడు adj. Baked. వేయించిన, వేపిన. వేపుడంబియ్యము roasted rice, fried or baked in a pan without ghee. n. A frying pan. వేయించు కొట్టి.

వేపోక Same as వేనపోక. See under వేను.

వేమము *rēmamu.* [Skt.] n. A loom. నూలు వాడు నేయుపలక, నేతపలక, మగ్గము.

వేము *vēmu.* [Tel.] n. The Margosa or Neem tree, *Amanyadirachta indica.* నింబవృక్షము. See వేప.

వేముడు or వేమడు *vēmuḍu.* [Tel.] n. A name used for God. దేవుడు. "ఆమడకామడకివులు, గ్రామములఁ బొలుపుదులుకొల్పిమలంతే, తామందులోనిదిగ, వేమడుతోడనుమవ్వు వెంటనె." Vēma. 2150.

వేయి, వేలు or వెయ్యి *vēyi.* [Tel.] pron. A thousand. సహస్రము. Plu. వేలు. వేనవేలు *vēna-vēlu.* n. (వేల+వేల.) Many thousands. అనెకవేలు. వేమరు or వేమారు *vēmaru.* adv. A thousand times, again and again, over and over, often, constantly. పలుమారు, మాటిమాటికి. వేమాఱుకి *vē-māṭiki.* adv. Again and again. వేయంచుల్ఖడ్గము *vēy-aṁchula-khaḍgamu.* n. Lit. a thousand edged weapon; an epithet of Vishnu's discus, విష్ణుచక్రము. వేయిచేతుల వెడు *vēyi-chētula-vēḍu.* n. Lit: the thousand handed lord, i. e., the sun, సూర్యుడు. వేలవేలను the sun. వేయిచేతులయకిమిడు an epithet of కార్తవీర్యార్జునుడు. వేయు వేల or వెయ్యేల *vēy-u-n-ēla.* Why a thousand words? In a word, in short. వేలతరబడి *vēla-tarabaḍi.* adv. Thousands on thousands, అనెకసహస్రములు.

వేయించు *vēyiṁchu.* [Tel. for వేపించు or వేపు.] v. a. To fry, heat, warm, roast, bake. వేనవట్లుచేయు. [Causative of వేయు.] To cause to throw, వేయువట్లుచేయు.

వేయు *vēyu.* [Tel.] v. a. To throw, cast, or fling. To discharge a missile weapon, or fire arms. To let drop, విడిచుట. To place, put, put on, as a dress. తొడుగు. వానిని చెంపమీద ఒక దెబ్బ వేసినాడు he gave her a slap on the cheek. ఆ గుడ్డను బల్లమీద వేసినాడు he put the cloth on the table. నాపాలిలో రాయి వేసినాడు he threw a stone into my food, i.e., he injured my livelihood. మూత వేయు to put a lid on, shut. తలుపు వేసినాడు he shut the door. రాత్రియంతా నేను కన్ను వేయలేదు I did not close my eyes all last night. కోలాటము వేస్తున్నారు they are dancing a Kolatam. గంతులు వేయు to leap. బండికట్టు or వేయు to make the carriage ready. గుఱ్ఱము వేయు or జీనికట్టు or వేయు to saddle a horse. ప్రశ్న వేయు to ask a question. గుడిసె వేయు to build a hut. దివిటీలు వేయు to light torches. లెక్క వేయు to add up an account. ఆ యావు దూడ వేసినది the cow calved. మబ్బు వేసినది it is now cloudy. మేత వేయు to give fodder. కూత వేయు to give a cry. "వేయ్యునొక్కటి బ్రహ్మని వినుకకుబడ్రోలిపుత్రు వేసిరా వెలుచకా." Vish. ii. 14. పడమటిగాలి వేసేటప్పుడు when the land-wind blows. వాసు భయము వేస్తున్నది I am afraid. కంపు వేస్తున్నది it is stinking. As an auxiliary added to some past participles, it denotes completeness of action and may be expressed by "up, off, on, down, through, away." కోసివేయు to cut off. మూసివేయు to shut up. తోసివేయు to push away. పీకివేయు to draw out. పీకివేయు to pluck up or out. కొట్టివేయు to strike down or cut off. వ్రాసివేయు to write off. ఇచ్చివేయు to give away. తినివేయు to eat up. It is also used with an infinitive; as పడవేయు to cast down; పారవేయు to throw away. వేసికోను *vēsi-konu.* v. a. To put, place, eat, consume. ఆ పొక్కుడు వాని కొడుకులో వేసికొన్నాడు he devoured my property. ఆ మూర్ఖుడు కోపం వేసుకొన్నాడు he put the pill in his mouth. టోపీ వేసుకొన్నాడు he put on his hat. చెదలు వేసుకొన్నది వస్త్రం worm eaten up by the locusts.

వేరియ *vēriya.* [H.] n. A tack in sailing. వేరియతీరాయించు to make a tack or turn.

వేరు *vēru.* [Tel.] n. Separation, division, విభాగము, విభజన. Difference, distinction. భేదము. adj. Other, another, అన్యము. Separate, distinct, different, other, another. ప్రత్యేకము-గానుండే, భేదముగల, వేరే. "మమకాదుబంధాత్రికంటె వేరులవియటంచు తలచుటాదు." B. iii. 18. వేరిమి or వేరిదము *vērimi.* n. Difference, enmity, భేదము. వేరము or వేరము *vērami.* n. Enmity, విరోధము, పగ. వేరుపడు or వేర్పడు *vēru-padu.* v. n. To be separated, to differ, భేదపడు. వేరుపాటు or వేర్పాటు *vēru-pāṭu.* n. Separation. భేదపడుట. Enmity, విరోధము. Difference, distinction, భేదము. వేరుపోవు Same as వేరుపడు. వారు వేరు పడినారు they separated. వేరుపుచ్చు *vēru-puchchu.* v. a. To divide, separate. ప్రత్యేకపరచు, ఎడబాచు. వేవ్వేరు *vēr-vēru.* (వేరు+వేరు.) adj. Separate, distinct. వేరువేరుగా, వేర్వేరు or వేరేవేరే *vēru-vēruga.* adv. Separately, differently, distinctly, each by itself. ప్రత్యేకముగా. వేరే *vēre.* adj. Other, another, distinct. ఇతరమైన, భిన్నమైన. వేరొక *vēr-oka.* adj. Another, మరియొక. వేరొకడు another man, మరియొకడు.

వేరు *vēru.* [Tel.] n. A root. మూలము, plu. వేరులు or వేళ్లు. వేరిడి *vēr-iḍi.* [వేరు+ఇడి.] n. A fool, a mad man. అవివేకి, వెఱ్ఱివాడు, వెఱ్ఱిస్త్రీ. "వృథాబోధకుండవేడిశాడే." P. i. 729. వేరిడించు *vēridintsu.* v. n. To cause to become foolish, అవివేకమందించుట. వేరు పారు or వేరుతన్ను *vēru-pāru.* v. a. To take root. వేరుపనస *vēru-panasa.* n. That kind of jack tree, the fruit of which springs from the root. A. i. 21. వేరుమల్లె *vēru-malle.* n. A creeper called *Ipomœa tymosa.* వేరుసంపెంగ *vēru-sampenga.* n. A

plant called *Polyanthes tuberosa*. వేరు శనగ *vēru-senaga*. n. The ground nut. *Arachis hypogæa* (Watts). వేరుశాచెము. వేరుశిత్తు *vēru-sittu*. n. A bane, ruin, destroyer. నాశకము, నాశకుడు. "మనవేమాత్ర మశేషదుర్జనులన్నశా." M. VIII. iv. 247. "భుం జాలవేరుసత్త." H. iii. 268.

వేల *vēla*. [Skt.] n. A limit, boundary, the sea-shore, పాలిమేర, సముద్రపుగెలియుతుట్ట. An inundation of the sea, ఉప్పెన. Painless death, అవాయుమరణము.

వేలము *vēlamu*. [from Skt. వేష్టనము.] n. A camp, శిబిరము, పాళెము, దండుదిగియుండు చోటు. "అవిరేలమందరియుఁబుడుచాటించి." Pal. 308. "వచ్చినయాయుఁడి వేలముఁజొచ్చి." ib. 200. Also, same as వేడము (q. v.)

వేలము or వేలాము *vēlamu*. [H.] n. An auction. వేలముపాడు or వేలము వేయు *vēlamu-pāḍu*. v. a. To auction, to sell by auction. వేలంపాట, వేలముపాట or వేలాముపాట *vēlam-pāṭa*. n. An announcement in an auction sale.

వేలాఁర్చు *vēl-arṭsu*. [Tel.] v. n. To throw away, cast off, get rid of. పారఁజల్లు. "తద్వేదవేలార్చుఁబో." M. VIII. ii. 241.

వేలిమి *vēlimi*. [Tel.] n. A burnt offering. హోమము. "వేలిమియుఁగూర్చునాయు, విప్రసపర్యయుఁజెక్కి." Swa. ii. 57. వేలిమి కట్టెలు firewood used in a burnt sacrifice. వేలిమిబొట్టు a mark made on the forehead with the ashes from a burnt sacrifice, రక్ష. "కాసలివేలిమిబొట్టు మనిమాన మ్మగ నాళికిలలంబుఁబుగాదీర్చవచ్చు." R. ii. 109.

వేలు, వ్రేలు, వేలాడు or వ్రేలాడు *vēlu*. [Tel.] v. n. To hang, to be suspended, to dangle, ఎంకిరము. వేలుబడు or వ్రేలుబడు *vēla-baḍu*. v. n. To hang, be pendent, వేలాడు. వేలవేయు *vēla-vēyu*. v. a To hang, to suspend, వేలాడవేయు. తలవేలవేసి కూర్చుండ్రాడు or ముఖము వేలవేసికొండుండ్రాడు he is downcast, i. e., hanging down his head. A. iv. 22. వేలుడొక్కే a big paunch.

వేలు *vēlu*. [Tel. plu. of వేయి.] pron. Thousands, బహుసంఖ్యలు. "కొండ్రవేల్వురు." B. i. 111. ఆకసాన చాలుమల్లించిరున్నవని వేలాదిగా వండుము,

వేలు or వ్రేలు *vēlu*. [Tel.] n. A finger, a toe, a claw. An inch. అంగుళము. పెద్ద వేలు or బొటనవేలు the thumb or great toe. చిటికెనవేలు the little finger or toe. అవిద్యలో వాడు వీనికంటె రెండువేళ్లు మించిన వాడు that man is a little above this one in learning. వేలువిడిచినమేనమామ an uncle removed by one step of relationship, lit: by the omission of one finger. ఏవైనా వేలుకు వేలు విడమే every two fingers are separate: a proverb, meaning that there is a difference even between those (son, nephews, &c.) who appear to be equally in favour. నోట్లో వేలుపెట్టుకొనిపోయినవాడు he went off with his finger in his mouth, i.e., he was disappointed or cheated.

వేలుము, వేల్చు or వ్రేల్చు *vēlutsu*. [Tel.] v. a. To offer up a burnt sacrifice, హోమముచేయు. infin. వేల్వ. వేల్పించు *vēl-pintsu*. v. a. To cause to offer a burnt offering. హోమముచేయించు. "హోమము వేల్పించి." ND. ii. 553.

వేలుపు or వేల్పు *vēlupu*. [Tel.] n. A god or goddess, దేవుడు, దేవి. ఇలవేల్పు a god of this world, i.e., a Brahmin. ఇంటివేల్పు a patron saint, a genius or household god. వేలుపుటమ్మ a goddess. దేవకాస్త్రీ. T. ii. 106. వేలుపులోయేరు or వేలుపుటేరు the heavenly stream, the celestial Ganges, ఆకాశగంగ; the river Ganges, గంగ. వేలుపుగాఁ a mythological being, a Gandharva, గంధర్వుడు. వేలుపుగడ్డి or వేల్పుటావు the mythological cow that grants all wishes, కామధేనువు. వేలుపుచెట్టు the divine

tree that grants all wishes, కల్పవృక్షము. వేలుపు వేడనాఁ the divine ascetic or monk. i. e., Narada, నారదుడు. వేలుపుటొజ్జ the divine preceptor or Guru, i. e., Brihaspati, బృహస్పతి. వేలుపుదాయ an enemy of the gods, i. e., an Asura, వేలుపు బాస the language of the gods, i. e., Sanskrit. వేలుపుబోనము the food of the gods, i. e., Ambrosia, అమృతము. వేలుపుమల or వేల్పుకొండ the hill of the gods, i. e., Mount Meru. వేలుపుమానికము the diamond of the gods, i. e., the philosopher's stone, a jewel that grants all that may be desired, చింతామణి. వేలుపులేడు or వేల్పుదొర the lord of the gods, i. e., Indra, వేలుపుసాని a fortune teller, సోదెచెప్పునది, దైవజ్ఞ. వేలుపుగారు the white elephant of the gods, ఐరావతము. వేలుపులలోన the sky, ఆకాశము. వేలుపులోకము heaven, స్వర్గము. వేల్పుదొరవాయి the general of the gods, i. e., Kumáraswámi, కుమారస్వామి. వేల్పుపెద్ద Brahma, బ్రహ్మదేవుడు, సురజ్యేష్ఠుడు. వేల్పువైద్యుఁడు the physician of the gods, i. e., Dhanvantari, ధన్వంతరి. వేల్పుడు *vēlpuḍu*. n. Worship, పూజ.

వేల్మిడి or వ్రేల్మిడి *vēl-miḍi*. [Tel.] n. A snap or sound of the thumb and finger, చిటిక. "వ్యధుపూజ వేల్మిడింబోవ వివిధబంధయుతము." BD. v 468. వ్రేల్మిడింబోవ in a moment. చిటికవేయునంతసేపులో.

వేల్లనము *vēllanamu*. [Skt.] n. Surrounding, వేష్టనము. Shaking. కదులడము, చలనము, ఊగడము. "డోలా వేల్లనసుఖులోలుఁడై." G. ii. 101.

వేల్లితము *vēllitamu*. adj. Shaken, trembling, tremulous. కదలింపబడిన, వ్రేలాడుచున్న. Crooked, bent, వక్రమైన, సంకీర్ణ.

వేళ *vēḷa*. [Skt.] n. Time, a time, period or opportunity. కార్యోచితసమయము, కాలము, ఈ. ఈవేళ to day, this time. ఆవేళ that day, that time. ఇంకొకవేళరండి come another time. ఒకవేళ perhaps. గంటవేళ one hour's time. రాత్రివేళ night time. సంధ్యవేళ the evening. ఆవేళకాఁ at that time. వేళలు (or సమయములు) కాచుచుండెడివారు they who watch for an opportunity. అట్లుచెప్పేవేళకు on his saying so. వాఁడు వేళాపాళాచూడఁడు he does not care for time or season. వేళకు *vēḷamu*. [from Skt. వేళ.] adv. Quickly, త్వరితముగా.

వేళాకోళము *vēḷa-kōḷamu*. [Tel.] n. Intricacy. చిక్కు. Ridicule, derision, joking, పరిహాసము. వేళాకోళమునొందు to be caught in difficulties, చిక్కులఁబడు; to be ridiculed, పరిహసింపబడు. "ఆలుంబిడ్డలకూటమైలంబడి ధనముగూర్చుచచ్చినదనుక వేళాకోళము నొందుచు స్త్రీలోలుండైనవాఁడెచిపోవలె." Ramastava Raj. ii. 62. వేళాకోళపు *vēḷa-kōḷapu*. adj. Intricate, puzzling. చిక్కు గానుండే. "కం వేళాకోళపుదీగెలు, చేతికలంగొనసములుమ వీరజడలుంగా, బాలుచుపెట్టెగామింటఁ, జీలాహరిదోలనిఁ జేర్చియయ్యెఁగా." KP. iii. 79. Ridiculing, joking, derisive. పరిహాసమైన.

వేమి or వేమిసేమ *vēmi*. [Tel.] n. A field ploughed last year but this year lying fallow. విసుమందున్ని నిలిపిపొలము. A field cultivated only at intervals. An uncultivated field, దున్ననిపొలము. A field, పొలము. adj. Occasional, done at intervals.

"కం" దేవార్చనానిమిత్తము,
దావేళాకతోటసేయదలచియుఁడా,
రావుగ్నహస్థులచేత,
వేమిలిసుమ్మేశ్వరుమివిలుఁగొనియెన్."
సా. i.

వేవిళ్లు *vēviḷḷu*. [Tel.] n. The longing, sluggishness and other affections of a pregnant woman. గర్భిణీస్త్రీయొక్క వాంఛ్యాది వికారములు.

వేవు Same as వేగు, to dawn (q. v.) వేవుజాము Same as వేగుజాము or వేకువజాము. See under వేగు.

వేళ్ళము same as వేళము. (q. v.)

వేశము *vēśamu.* [Skt.] n. A house in general. గృహము. The abode of harlots. "వేశ్యవాడ వేశము *vēśyavāḍa vēśamu* ib., A house. భాగ. H. ii. 220. వేశ్య or వేశ్యాంగన *vēśya.* n. A hariot, a prostitute. కొరమంది. వేశ్యానురాగము a harlot's love, pretended affection.

వేషము or వేళము *vēshamu.* [Skt.] n. Dress, garb, habit, a fashion or manner of dress, costume, a disguise or guise. వస్త్రభూషణాదులు అలంకరించుకొనుట. మారు వేషము a false garb, a disguise. "తపమువుండు నన్న వేషధరుడై." M. I. i. 151. వేషము వేయు to put on a disguise. కృష్ణవేషము వేసినాడు or కట్టినాడు he dressed or disguised himself as Krishna. తలకొట్టినాయన్నదని వేషము వేసినాడు he feigned a head-ache. వేషగాడు *vēsha-gāḍu.* n. An actor; an impostor, వేషములు వేసేవాడు. వేష ధారి *vēsha-dhāri.* n. A person in disguise, a hypocrite, an impostor. మారు వేషము వేసుకొన్నవాడు. వేషాలమారి *vēshāla-māri.* n. One who feigns, a pretender, a cheat. మాయల మారి. వేషి *vēshi.* n. One who is disguised. వేషధారి. "ఇంద్రుడు ప్రియంబుగ నాకమ్ము వేషియైనవాడన." BRY. v. 37.

వేష్టనము *vēshṭanamu.* [Skt.] n. Surrounding, encompassing. చుట్టుకొనుట. వేష్టించు *vēshṭinṭsu.* v. a To surround, encompass, encircle; to wrap round, twist round. కట్టుకొను. చుట్టు. వేష్టితము *vēshṭitamu.* adj. Surrounded, encompassed. చుట్టుకొనబడిన. వేష్టము *vēshṭamu.* n. (from, రుమ, roam. బంక. A hedge all round, చెట్లంచెలంగ. వేష్టవ *vēshṭava.* (from వేష్టనము.) n. A garment. రోంది.

వేసంగి, వేసగి or వేసవి *vēsaṅgi* [from Skt. వైశా.] n. The summer, the hot season, ఎండకాలము, గ్రీష్మఋతు. వేసంగిసెలవులు mid-summer holidays.

వేసట *vēsaṭa,* [Tel. from వేసుట.] n. Fatigue, weariness, vexation. అలసట, అలుపు, శ్రమము, విసుకు. "జలము త్రావినవేసటదీరుచుండు." Sar. D. 209.

వేసడము *vēsaḍamu.* [from Skt. వేసరము.] n. A mule. ఖచ్చేరగాడిద. [Tel.] A kind of hawk, ఒకవిధమైనడేగ. "విడిచెవడిగ్రైనగాకిచ్చి వేసడంబు." Swa. iv. 85.

వేసము *vēsamu.* [from Skt. వేషము.] Same as వేషము (q. v.) Plu. వేసాలు. "వేసాలై జగతిలో గాసాలకగాముక్తిలిపికేలో." వేసగాడు *vēsa-gāḍu.* n. A person in disguise, a masker, అన్యవేషములు వేసికొన్నవాడు. వేసాలమారి *vēsāla-māri.* n. One who feigns, మాయలమారి.

వేసరము *vēsaramu.* [Skt.] A mule. వేసడము. [Tel.] n. Fatigue, trouble, vexation, శ్రమము. వేసరి *vēsari.* n. A tormentor, బాధకుడు. వేసరింపు *vēsarimpu.* v. a. To fatigue, vex, or disgust. విసికించు, అలసటనొందించు, శ్రమపెట్టు. వెసరు or వేసారు *vēsaru.* v. n. To be fatigued, vexed, disgusted, విసుగు, అలసటపడు, బడలు. To be troubled or pained, శ్రమపడు. కొల్పో. To be grieved, విచారముకొందు.

వేసవి Same as వేసంగి. (q. v.)

వేస్తము Same as వేసడము. (q. v.)

వై Vai

వైకక్షకము or వైకక్ష్యకము *vai-kakshakamu.* [Skt.] n. A garland worn like a sash. వేంకమువలె వేసికొనుపూదండ.

వైకటికుడు *vaikaṭikuḍu.* [Skt.] n. A lapidary, రత్నములుసానబట్టేవాడు.

వైకల్పికము *vai-kalpikamu.* [Skt. from వికల్పము.] adj. Doubtful, alternative,

optional, వికల్పముచేయఁబడిన, సంబంధమైన, చమత్కారమైన.

వైకల్యము *vaikalyamu.* [Skt. from వికలము.] n. Lameness, mutilation. Deficiency, defect. Agitation, flurry, confusion, perturbation, వికలత, వికలత్వము, వికృతభావము. అంగ వైకల్యము maimedness or lameness. చిత్తవైకల్యము confusion of mind, blindness of heart.

వైకుంఠము *vaikunthamu.* [Skt.] n. The paradise of Vishnu. విష్ణువుండెడిస్థానము. మా కండ్రికి వైకుంఠప్రాప్తియైన తరువాత after the death of my father. **వైకుంఠుడు** *vaikunthudu.* n. A name of Vishnu. విష్ణువు. Also, applied to Indra.

వైకృతము *vaikritamu.* [Skt. from వికృతి, adj. Changed, modified, వికృతిఁజొందిన, మారుపాటుగల.

వైఖరి *vaikhari.* [Skt.] n. Manner, appearance, way, రీతి, విధము.

వైఖానసుడు *vaikhanasudu.* [Skt.] n. A monk. మాన్యపుష్ఠుడు.

వైగుణ్యము *vai-gunyamu.* [Skt. from వైగుణము.] n. The state of having no qualities, విగుణత్వము.

వైగై *vaigha.* [Skt.] n. The name of the stream near Madura.

వైచక్షణ్యము *vaichakshanyamu.* [Skt. from విచక్షణుఁడు.] n. Discrimination, విచక్షణత.

వైచిత్ర్యము *vai-chitryamu.* [Skt. from విచిత్రము.] n. Strangeness, peculiarity, diversity, విచిత్రత.

వైచు or **వయిచు** *vaitsu.* [Tel. connected with వేయు.] v. a. To cast, throw, పడవేయు, To throw down, పడవేయు.

వైజాతవము *vai-jananamu.* [Skt.] n. The last month of pregnancy, ప్రసవమునకు నెల, తొమ్మిదవ నెల, పూర్ణగర్భిణి. A. iv. 176.

వైజయంతము *vai-jayantamu.* [Skt.] n. Indra's palace. ఇంద్రభవనము. **వైజయంతి** *vai-jayanti.* n. A banner, a flag. ధ్వజము. The garland of Vishnu. విష్ణుమాల. **వైజయంతికుడు** *vai-jayantikudu.* n. A standard bearer. ధ్వజమును పట్టువాడు.

వైజాత్యము *vai-jatyamu.* [Skt. from విజాతి.] n. The state of belonging to a different caste, విజాతిత్వము. **వైజాతి** or **వయిజాతి** *vai-jati.* n. A certain low caste among Komatis. కోమట్లలో ఒకవిధమైన వీరపులు. "నఁ ఆగసాలె, పాలె, పటువాలె, బారి, వైజాతి." A. iv. 56. **వైజాతితొండ** *vai-jati-tonda.* n. A chameleon. ఊసరవెల్లి. "వీ చెల్లకొల్ల మంత్రోపదేశంబునఁబట్టి సొమ్ములుసడలకుండ కోమట్లను లాము, చేసేకవిత్వంబించి వారిచెప్పుచిమ్మల వల్పరిచుచు వైజాతితొండ." పంచ. కేం. i.

వైజ్ఞానికుడు *vai-gnyani-kudu.* [Skt. from విజ్ఞానము.] n. A skilful person, an expert. నేర్పరి.

వైడము See వైరము.

వైడూర్యము *vaidûryamu.* [Skt. from విదూరము.] n. Lit. Pertaining to a country called విదూరము. The stone called a cat's-eye, lapis lazuli. విదూరమణి. పిల్లికన్నరత్నము.

వైణవము *vainavamu.* [Skt. from వేణువు.] adj. Made of bamboo. Produced by the bamboo, వెదురుతోఁజేయఁబడిన, వెదురునఁబుట్టిన. n. Bamboo rice, వెదురుబియ్యము. **వైణవికుడు** or **వేణుకుడు** *vainavikudu.* n. A flute-player. పిల్లంగ్రోవియూదువాడు. Vasu. v. 81.

వైణికుడు *vainikudu.* [Skt. from వీణ.] n. A player on the *Veena*. వీణవాయించువాడు.

వైతనికుడు *vaitanikudu* [Skt. from వేతనము.] n. A hired labourer, a cooly. కూలి వాడు, కూలికి పనిచేయువాడు.

వైతరణి *vaitaraṇi.* [Skt. from వితరణ.] n. The river of fire that is said to exist in hell. The Hindu Styx. నరకంలోని నిప్పునది. The name of the mother of the Rākshasas or giants. రాక్షసులతల్లి.

వైతాళిక *vaitālika.* [Skt. from వితాళము.] n. A melody or tune which is without a marked time. తాళంలేనిపాట. **వైతాళికుడు** *vaitālikudu.* n. A king's bard. రాజుయొక్క కీర్తిప్రతాపాదులను పాడువాడు, భట్టారకుడు. "ఒక్కవైతాళికేయుడంది పథలోకమ్ము నిల్పి" *Sri Bhā.* G. xi. 135.

వైదగ్ధి or **వైదగ్ధ్యము** *vaidagdhi.* [Skt. from విదగ్ధము.] n. Dexterity, subtlety, cleverness, skill. విదగ్ధత, విదగ్ధత్వము, చాతుర్యము, వైచక్షణ్యము, నేర్పు.

వైదర్భి *vaidarbhi.* [Skt. from విదర్భ.] n. The lady born at Vidarbha, a name of Damayanti wife of Nala or Rukmini the wife of Krishna. దమయంతిశబ్దార్థములకీ. Also, a certain style of composition, ఈ విధమగు.

వైదికము *vaidikamu.* [Skt. from వేద.] adj. Pertaining to the Vedas; conformable to the Vedas. Canonical, clerical, sacred. వేదమంత్రములకు సంబంధించిన, వేదసమ్మతమైన. n. Conformity to the Vedas; any sacred pursuit. ఈరోజు మాయింట్లో కొంచెము వైదికము a certain religious rite is to be celebrated in my house to-day. వాడు లౌకికవైదికము లందు సమానుడు he is equally skilled in sacred and secular pursuits. వైదికవిద్యలు the sacred studies. వైదికాగ్ని the sacred fire, i. e., fire on an altar, sacrificial fire as distinguished from లౌకికాగ్ని common fire. "మఱియింత వైదికంబుగ లౌకికంబుగ నెందు విధులయం దయ్యె విధులు." M. XIII. v. 193. వైదికి or వైదికారము the clerkly hand, a round antique mode of writing like law-text. వైదికబ్రాహ్మణుడు a Vaidika Brahmin, i. e., one who is set apart for religious duties or studies; **వైదికుడు** *vaidikudu.* n. A Brahmin who knows the Vedas, వేదము తెలిసిన బ్రాహ్మణుడు. One who is engaged in sacred pursuits or studies. వైదికుడులౌకికుడు. One who does not know the world, లోకము తెలియనివాడు. ఇతడు కద్దవైదికుడు he is a very simple man.

వైదుషి or **వైదుష్యము** *vaidushi.* [Skt. from విదుషి.] n. Learning, wisdom. విద్వజ్జనము, విద్వాంసునికర్మము, పాండిత్యము, జ్ఞానము.

వైదేహి *vaidehi.* [Skt. from విదేహ.] n. A title of Sita, wife of Rāma. సీతాదేవి. A female merchant, వర్తకురాలు. **వైదేహుడు** a merchant.

వైద్యము *vaidyamu.* [Skt. from విద్ to know.] n. The art of medicine, surgery, రోగచికిత్సాశాస్త్రము. **వైద్యుడు** *vaidyudu.* n. A physician or surgeon, a doctor వైద్యశాస్త్రము, వైద్యుడు.

వైధవ్యము *vaidhavyamu.* [Skt. from విధవ.] n. Widowhood. విధవాత్వము. ముండెకొంటి తనము.

వైనతేయుడు *vaina-teyudu.* [Skt. from వినత.] n. Lit. The son of Vinata a name of Garuda, the Brahminy kite. గరుత్మంతుడు.

వైనము or **వంకమము** *vainamu.* [from Skt. విధానము.] n. Particulars, detail, విధానము. A convenience, expedient. ఉపాయము. A cause. కారణము. Order, క్రమము. Manner, way, పద్ధతి, మార్గము. నాకొక వైనము చేసెదను I will try a plan regarding it. వైనముగాచ్చు కొన్నాడు he hold it cleverly so as to be handy. వాడు రాకుండా ఉండేవైనమేమి what can be the cause of his not coming?

వైపరీత్యము *vaiparityamu.* [Skt from విపరీతము.] n. Diversity, contrariety, opposition, adverseness. విపరీతత్వము, వ్యత్యయము, వ్యతిరేకత్వము, వ్యతిక్రమము, తిరుగుబాటు.

వైపు or **వంకమ** *vaipu.* [Tel.] n. A direction, side, quarter, దిక్కు, దిక్కు. An expedient.

convenience, way, manner, ఉపాయము, ఓపుబు, లక్ష్యము. ఆ కొండపయికి ఎక్కడము నకు వైపుచిక్కలేదు I did not find a way to go up the hill. "వైపుతెలిసినవలుకవలయు వేమ." Vema. 107. ఈవైపువారు people of these parts. "కొనరువైపుల నిన్ని కొనగోటురుచివినాక మివిన్నంచు వేరెలిరుబోకి." Sakuntala. iii. 53. వైపుకాడు or వంపుకాడు *vaipu-kādu*. n. A skilful contriver. ఉపాయశాలి. A man of resources. "నీవు మంత్రులయూహవంబు, వడిచిన్ని చెప్పుచున్నట్టివైపుకాడు." Surabhanda. 45.

వైభవము *vaibhavamu*. [Skt. from విభవము.] n. Wealth, riches, grandeur, splendour, విభవము, ఐశ్వర్యము, మహిమ. "ఆవాఙ్మి సోతిమతర్క్యవైభవంబు." Lalito. viii. 27. వైభవుడు *vaibhavudu*. n. One who is flourishing or blooming. విభవమునిలవాడు. "పవయూపవైభవుండు." Vish. ii. 87.

వైమనస్యము *vai-manasyamu*. [Skt. from విమనస్క.] n. Aversion, dislike, estrangement, ill will, విముఖభావము, దుఃఖముతోం డినమనస్సునిలవాపితినము, పగ, విరుద్ధము, స్నేహభంగము

వైమాత్రేయుడు *vai-mātrēyudu*. [Skt. from విమాత్ర.] n. A half brother by a different mother, సవతితల్లికొడుకు.

వైమానికుడు *vaimāni-kudu*. [Skt. from విమానము.] n. One who rides in a celestial car. విమానమెక్కి సంచరించువాడు.

వైమాలము *vaimālamu*. [Skt. from విమాలము.] adj. Great, much, అధికము. వైమాల్యమనస్సు great shame. వైమాల్యకోపము great anger.

వైయాకరణుడు *vaiyākaraṇudu*. [Skt. from వ్యాకరణము.] n. A grammarian, వ్యాకరణశాస్త్రము తెలిసినవాడు.

వైయాత్యము *vaiyātyamu*. [Skt. from విరూక్షము.] n. Boldness, courage, ధైర్యము.

వైరము *vairamu*. [Skt. from విరము.] n. Enmity, hostility, antipathy. శత్రుత్వము. వైరనిర్యాతనము or వైరశుద్ధి *vairaniryātanamu*. n. Revenge, retaliation, requital of injury. ప్రతీకారము, పగతీర్చుకొనుట. వైరి *vairi*. n. An enemy, foe, adversary, శత్రువు, రిపుడు, పగవాడు. వైరి the elephant's foe, i. e., the lion. adj. Hostile, inimical, విరోధియైన. వైరింపు *vairintu*. v. n. To entertain enmity, పగగొను.

వైరులు, వైరాలు or వయిరాలు *vairavulu*. [Tel.] n. Charcoal fire, a burning brand or coal, కొల్లలనిప్ప, అంగారము.

వైరస్యము *vairasyamu*. [Skt. from విరసము.] n. Ill-will, enmity, విరసత్వము, ద్వేషము.

వైరాగి *vai-rāgi*. [Skt. from విరాగము.] n. An ascetic, a devotee; a monk, విరక్తుడు, వైరంగి. వైరాగ్యము *vai-rāgyamu*. n. Freedom from passion or worldly attachments, విరాగత్వము, విరక్తి. పుస్తకవైరాగ్యము the self restraint caused by reading pious books. ప్రసూతివైరాగ్యము the continence that impresses the mind of an accouchee. శ్మశానవైరాగ్యము the feelings of repentance caused by a funeral.

వైరి, వైరింపు See under వైరము.

వైరూప్యము *vai-rūpyamu*. [Skt. from విరూపము.] n. Ugliness, deformity, విరూపత.

వైల or వంపుల *vaila*. [Tel.] n. A kind of hawk.

వైలక్షణ్యము *vai-lakshaṇyamu*. [Skt. from విలక్షణము.] n. Contrariety, disparity, a difference. విశేషము, వైలక్షణ్యము.

వైలోమ్యము *vai-lōmyamu*. [Skt. from విలోమము.] n. Reversal, reading a magic

spell, adv. backwards. విలోమక్రమము, అడ్డగా తిరుగుటలో మొదటిది చివరయగుట మొదలైనది.

వైళము or **వైళమ** *vaiḷamu*. [Tel.] n. Haste, speed. adv. Speedily. శీఘ్రముగా. "వచ్చి వెళ్లిపోవుట వైళంబయ్యెను." HD. ii. 298. "తిరిగి వైళమునకు మెచ్చి వాడుండు." Pal. 497. **వైళము** or **మేలంవైళము** *vaiḷamu*. n. A certain measure of musical time. కాల విశేషము. "ఖండితంబగు వైళంబులోపలి, నాలి వెల్లిపోయెనాలి." BD. iii. 1870.

వైవధికుడు *vaivadhikuḍu*. [Skt.] n. One who carries a వివాది. A hawker or pedlar, a news-bearer, a messenger. వార్తాహరుడు, చిల్లరఅంగడివాడు, ఉప్పుమిరపకాయలమ్మేవాడు.

వైవర్ణ్యము *vai-varṇyamu*. [Skt. from వివర్ణము.] n. Change of colour, becoming pale, వివర్ణత, తెల్లబోవుట.

వైవస్వతుడు *vaivasvatuḍu*. [Skt. from వివస్వత్.] n. A title of Yama. యముడు. The name of a Manu, ఒకమనువు.

వైవాహికము *vaivāhikamu*. [Skt. from వివాహము.] adj. Nuptial, matrimonial, relating to marriage, వివాహసంబంధమైన. "వైవాహికులందు వైవాహికులందు వ్యాపించి యిట్టి మాయాకర్మంబందు." Bhag. vii.

వైశాఖము *vaiśākhamu*. [Skt. from విశాఖ.] n. The name of the second lunar month, ఒక నెలపేరు. A churning staff. చిల్లము.

వైశారద్యము *vai-śāradyamu*. [Skt. from విశారద.] n. Skill. విశారదత్వము, నేర్పు. Learning, పాండిత్యము.

వైశాల్యము *vaiśālyamu*. [Skt. from విశాలము.] n. Breadth, width, extent. విశాలత్వము, వెడల్పు.

వైశికము *vaiśikamu*. [Skt. connected with వేశ్య.] n. Harlotry, a courtezan's wiles or allurements, వేశ్యలమోసములు. Cunning, కపటము. adj. Pertaining to a harlot, వేశ్యకు సంబంధించిన. Blameworthy, దూష్యము. **వైశికుడు** *vaiśikuḍu*. n. A gallant, వేశ్యాలంపటుడు లోలుపడేవాడు. A licentious man.

వైశేషికము *vaiśeshikamu*. [Skt.] n. One of the six philosophical systems (Darsanas) of the Hindus, in which seven primeval principles are maintained as existing, సప్తపదార్థములను చెప్పబట్టి తర్కించుశాస్త్రము, దర్శన భేదము, షడ్దర్శనములలో ఒకటి. వైశేషికశాస్త్రము a treatise explaining this system.

వైశ్యుడు *vaiśyuḍu*. [Skt.] n. A man of the third Hindu caste, a merchant, వైశ్యవర్ణపువాడు, వ్యాపారి వాడు.

వైశ్రవణుడు *vaiśravaṇuḍu*. [Skt.] n. A name of Kubera, god of riches. కుబేరుడు

వైశ్వదేవము *vaiśva-dēvamu*. [Skt. from విశ్వదేవ.] n. A form of sacrifice or prayers offered to all the gods of the world, పంచ యజ్ఞములలో నొకటి. విశ్వదేవులనుగూర్చి చేయు పూజాదులు.

వైశ్వానరుడు *vaiśva-naruḍu*. [Skt. from విశ్వానర.] n. An epithet of the god of fire. అగ్ని.

వైషమ్యము *vaishamyamu*. [Skt. from విషమము.] n. Unevenness, inequality, విషమత్వము, అసమత్వము. Enmity. శత్రుత్వము, వైరము.

వైషయికము *vaishayikamu*. [Skt. from విషయము.] adj. Pertaining to the phenomenal, cognisable by the senses, విషయసంబంధమైన.

వైష్ణవము *vaishṇavamu*. [Skt. from విష్ణు.] adj. Relating or belonging to Vishnu. విష్ణుసంబంధమైన. n. Vaishnavism, విష్ణుసంబంధమైనమతము. **వైష్ణవుడు** *vaishṇa-vuḍu*. n. A follower of Vishnu, విష్ణుభక్తుడు.

వైసారిణము *vaisarinamu.* [Skt.] n. A fish. చేప, మత్స్యము. Chen. iv. 346.

వైసిక or వంచనీక *vaisika.* [from Skt. చేయు.] n. Cunning, hypocrisy, కపటము.

వైస్వర్యము *vaisvaryamu.* [Skt. from విస్వరి చేయు.] n. Discordance of the voice. విస్వరిల్లుము.

వైహాయసము *vaihayasamu.* [Skt. from విహాయస్సు.] adj. Ethereal, heavenly, ఆకాశసంబంధమైన. "ఆకసీకుసుమవాసితదేహుఁడై నవైహాయసవిధి వారిచిముఖామరసంయమీశ్వరనీయెడ." Parij. iii. 10.

వైహళి *vaihali.* [Skt.] n. Same as వాహ్యాళి (q. v.) Also, Tumult. పుడమి. "భక్తిరసంగాఁదిశ్వరియుండుమ నిలుపంబడి విస్తారంబుగాఁగల వైహాళిదీర్చియొజ్జలనుగూర్చుండ నియమించిగల స్థలంబుట్టుకుండ నెడనెడందలవరులనిలిపి." G. vii. 63.

వో vo

వోఢ *voḍha.* [Skt.] n. A charioteer, a car-driver తేరుతోలువాడు. A carrier బోయి.

వ్య vya

వ్యంగ్యము *vyangyamu.* [Skt.] n. Sarcasm, irony, covert expression of contempt, &c. అవజ్ఞాపము, శ్లేషకథ. వ్యంగ్యోక్తి a sarcastic speech or expression. "కాంతిక్షణదియొవ్యంగ్యముగానబడున." L. viii. 84. Impropriety, indecency, indelicacy, ఎబ్బెరగు. ఇది వారి వ్యంగ్యముకాదు among them this is no indecency. వ్యంజకము *vyanjakamu.* adj. Making clear or plain, distinguishing, indicative or expressive of passion or feeling. ప్రకాశమైన, సూచకమైన, బోధకమైన. వ్యంజకము *vyanjanamu.* n. A mark, sign, token. గురుతు, చిహ్నము. A consonant (in grammar.) హల్లు, వ్యాప్తిఅక్షరము. A sauce, or condiment. అప్పుపచరిణము, కూర. వ్యంజితము *vyanjitamu.* adj. Made visible, manifested. తెలుపెట్టబడిన. "జలధి వ్యంజనితాదములో ప్రళయనర్థి శేషసంవాదములో." N. iv. 40.

వ్యక్తము *vyaktamu.* [Skt.] adj. Apparent, clear, manifest, evident, disclosed, revealed, distinct, specified, తెల్లమైన, స్పష్టమైన, ప్రకాశితమైన, తెలియబడిన. వ్యక్తత or వ్యక్తత్వము *vyaktata.* n. Distinctness, manifestation. స్పష్టత. వ్యక్తి *vyakti.* n. An incarnation, జాతికిఁజేర జాతిఁ ఆశ్రయించిన స్వరూపము, పృథక్స్వరూపము. An individual, a person, a man, జనుఁడు, ఒకడు. Manifestation, స్పష్టము. "భక్తహితార్థమైపై భవించెనిట్లు, వ్యక్తిగాఁజెప్పితి మనకుమింత." BD. i. 477. వ్యక్తిగా, అనఁగా స్పష్టముగా. "భక్తునకుమదోడు పరిపాలునిచ్చి, వ్యక్తిసందర్శనశక్తిఁ జెంది." ib. v. 444. వ్యక్తుడు *vyaktudu.* n. A man of the world, a man of understanding. తెలిసినవాడు, తెలిఁకలవాడు. వ్యక్తురాలు *vyaktu-r-alu,* n. A clever woman, a woman of understanding. తెలిఁకలది.

వ్యగ్రము *vyagramu.* [Skt.] adj. Bewildered, confused, perplexed. Eager, ardent, zealous. వ్యాకులమైన, ఆసక్తికల. "కాంతుఁడిట్లు వ్యగ్రాంతరంబందు." Swa. i. 39. వ్యగ్రత *vyagrata.* n. Perplexity, anxiety. కాకలము. చింత. వ్యగ్రుడు *vyagrudu.* n. One who is perplexed or anxious, వెరపుపడువాడు.

వ్యజనము *vyajanamu.* [Skt.] n. A fan. కాశ్యపంతిము, విసనకర్ర.

వ్యతికరము *vyati-karamu.* [Skt.] n. A misfortune, calamity, reverse, grief, trouble, ఆపద, కీడు. వ్యతనము. Reciprocity, reciprocal action, వ్యతిహారము, పరస్పరక్రియ.

వ్యతిక్రమము *vy-ati-kramamu.* [Skt. వి+అతి+క్రమము.] n. Contrariety, irregularity, transgression, wrong, క్రమవిపర్యయము. అక్రమము.

వ్యతిరేకము *vy-ati-rikamu.* [Skt.] n. Contrariety, difference, opposition, disagreement, change, విరోధము, భిన్నకర్తృకము, మారు. అవ్యతిరేకములు తెలియరాదు whether it will succeed or no is uncertain, ఆనుకూల్య ప్రాతికూల్యములు తెలియరాదు. adj. Contrary, opposed to, negative. విరోధమైన. ఆజ్ఞకు వ్యతిరేకముగా against orders. వ్యతిరేకార్థకము. (in Gram.) the negative form of the verb. **వ్యతిరిక్తము** *vy-ati-riktamu.* adj. Different, distinct, contrary, opposite, excepted, withdrawn, భిన్నమైన. వేరుపడిన. మారుపడిన.

వ్యతీపాతము *vy-ati-patamu.* [Skt.] n. The seventeenth of the astrological Yogas. ఒక జ్యోతిషయోగము, పంచాంగయోగవిశేషము. A portent, a prodigy indicating calamity, as a comet, earthquake, &c. అరిష్టోత్పాతము, ఉపద్రవము. Applied figuratively to a naughty, troublesome, mischievous child. Contempt, అసహ్యము, Fleeing from a battle, యుద్ధమున వెనుదీయుట. ఓరీపో! వ్యతీపాతి go along, you fool! "ఆలుకలిమేమర్త్యునికిని జాలించిని యూరుచూతమునింయ పుట్టదన్నిటి పంచాంగమున వ్యతీపాతంబున్న మాడమిరొక్కటు మున్నకొంటిమదియ." T. v. 120.

వ్యత్యయము or **వ్యత్యాసము** *vyatyayamu.* [Skt.] n. Difference. భేదము. Contrariety, opposition, variation, inverted or retrograde order. విపర్యయము, వ్యతిక్రమము. వ్యత్యయముగా contrarily, విరుద్ధముగా. **వ్యత్యస్తము** *vyatyastamu.* adj. Differing, contrary, opposite, reverse, వ్యత్యాసపడిన.

వ్యథ *vyadha.* [Skt.] n. Pain, soreness, ache, agony, torture, suffering, distress, బాధ, భేదన. **వ్యథితము** *vyadhitamu.* adj. Pained, hurt, sore, distressed. బాధింపబడిన, బాధాకరమైన.

వ్యపదేశము *vy-apa-disamu.* [Skt. వి+అపదేశము.] n. A great pretence, a notable fraud, a stratagem, మిక్కిలి కపటము, మిష, వ్యాజము.

వ్యభిచరించు *vy-abhi-char-intu.* [Skt. వి+అభి+చరించు.] v. n. To go astray, తప్పిపోవుట. To commit adultery, రంకుపోవు. **వ్యభిచారము** *vy-abhi-charamu.* n. Deviation from the common rule: fornication, adultery, తప్పిపోవుట, భ్రష్టాచారము, రంకు. **వ్యభిచారి** or **వ్యభిచారిణి** *vy-abhi-chari.* n. An adulteress, a harlot, jilt. రంకుది. రండ. **వ్యభిచారుడు** *vy-abhi-charudu.* n. An adulterer.

వ్యయము *vyayamu.* [Skt.] n. Spending, expense, expenditure. Ruin, waste, పాడు కావడము. వడుట, నాశము, అర్థవినియోగము, కర్చుకావడము, వెచ్చము, ఖర్చు. "ధనమొం కిన లాభాన్వయమున, వ్యర్థవిధానవిచారమున." M. I. iii. 246. **వ్యయము చేయు** or **వ్యయించు** *vyayamu-cheyu.* v. a. To spend, expend, వెచ్చించు.

స్నాతకుడు *snātakuḍu.* [Skt.] n. A Brahmin who is a householder, duly initiated after completing his studies. విద్యాధ్యయనానంతరము సంస్కారపూర్వకముగా స్నాతకవ్రతము చేయంబడినవాడు, స్నాతకుడు, సమావర్తనము చేసిన గృహస్థు ఆయినవాడు. If at the end of this period, he has not acquired a knowledge of the Vedas, he is called వ్రతస్నాతకుడు. If he has acquired this knowledge before the end of the period, he is called విద్యాస్నాతకుడు. If he finishes his studies with the expiration of the period, he is termed ఉభయస్నాతకుడు. **స్నాతుడు** *snātuḍu.* n. One who has bathed. స్నానము చేసినవాడు, నీళ్లుపోసుకొన్నవాడు. "నుస్నాతుఁడై." M. XIII. iii 102. **స్నానము** *snānamu.* n. Bathing, ablution, a bath. మునుగడము. కంఠస్నానము bathing all but the head. శిరస్స్నానము bathing the whole body. కటిస్నానము bathing up to the middle. **స్నానఘట్టము** a bathing place. **ప్రాతఃస్నానము** a morning bath. అభ్యంగస్నానము bathing after having anointed the head with oil. **స్నానానంతరము** after bathing. **స్నాతుఁడై** having bathed. **క్రైస్తస్నానము** Christian baptism.

స్నాయువు *snāyuvu.* [Skt.] n. A tendon, a muscle, described as a tubular vessel attached to the bones at either end, and conveying vital air. సంధిబంధనము, నరము, సన్న పుపరము. **స్నాయుబంధనము** a ligament. **స్నాయువక్త్రములు** muscle rings.

స్ని sni

స్నిగ్ధము *snigdhamu.* [Skt.] adj. Smooth, soft. మృదువు. Thick, సాంద్రమైన, చిక్కని. Amiable, affectionate, kind, స్నేహముగల.

స్ను snu

స్నుష *snusha.* [Skt.] n. A daughter-in-law. కోడలు.

స్నే snē

స్నేహము *snēhamu.* [Skt.] n. Love, affection, fondness, friendship. ప్రేమ, చెలిమి. Oil, unguent, తైలము, చేమురు. ప్రాణస్నేహము intimate friendship. స్నేహింపు or స్నేహముచేయు *snēhintsu.* v. a. To cultivate or court another's friendship. విహితముచేయు. స్నేహితుడు *snē-hituḍu.* n. A friend. నేస్తకాడు. స్నేహితురాలు *snē-hitu-r-alu.* n. A female friend, నేస్తురాలు. స్నేహోత్పాదకగ్రంథులు sebacious glands.

స్ప spa

స్పందము *spandamu.* [Skt.] n. Motion, a slight movement, shaking, vibrating, fluttering, quivering, agitation. ఇంచుకకంపము, చలనము, కదలుడము, మాకడము. స్పందితము *spanditamu.* adj. Agitated, moved, shaken. n. కంపితమైన, కదలింపబడిన.

స్పర్ధ *spardha.* [Skt.] n. Emulation, jealousy, envy, vying, competition, rivalry. పోటి, విరప్రతివిరవాదము, సంఘర్షణ. పరస్పరస్పర్ధలు mutual emulations. స్పర్ధాళువు *spardhā-luvu.* n. A competitor, a rival. స్పర్ధ Xలవాడు. స్పర్ధి *spardhi.* adj. Envious, emulous. పోరాడే, వాదించే.

స్పర్శ or స్పర్శము *sparśa.* [Skt.] n. Touch, contact. Feeling, the sense of touch, తాకడము, తగలడము. రక్తస్పర్శము contact with blood. జలస్పర్శము the usual phrase for making water: because water must afterwards be touched in purification. స్పర్శనము *sparśanamu.* n. Touching, coming into contact with, తాకడము, తగలడము. A gift, donation, దానము. "భరణస్పర్శనంబుచేసి." M. XIII. iii. 335. స్పర్శనాదులు sensory nerves. స్పర్శనుడు *sparśanuḍu.* n. The god of the air or wind. వాయువు. స్పర్శవేధి or స్పర్శమణి *sparśa-vēdhi.* n. The philosopher's stone, the touch of which changes other metals into gold. తాకగానే యినుము మొదలైనవాటిని బంగారుచేయుమణివిశేషము, పరుసవేది. స్పర్శింపు *sparśintsu.* v. a. To touch, to feel. స్పృశించు, తాకు, ఆంటించు. స్పర్శేంద్రియము *sparś-endriyamu.* n. The sense of touch.

స్పష్టము *spaṣhṭamu.* [Skt.] adj. Clear, plain, distinct, apparent. విశదమైన. ఇది స్పష్టమైన అబద్ధము this is an evident lie.

స్ప్రి spri

స్ప్రిక్కు *sprikku.* [Skt.] n. Touching. స్పర్శము. Connection, affinity. సంబంధము. స్ప్రిశింపు or సంస్ప్రిశింపు *sprisintsu.* v. a. To touch, feel. తాకు. స్ప్రిశ్యము *sprisyamu.* adj. What may be felt or touched. తాకగూడిన, స్పృశింపదగిన. స్ప్రిష్టి *sprishṭi.* n. Touch, feeling, contact. తాకడము, తగలడము.

స్ప్రిహ *spriha.* [Skt.] n. Wish, desire, hope. ఇచ్ఛ. ఆశ, కోరిక. నిస్స్ప్రిహ void of desire. వారు అందుమగుంచి నిస్స్ప్రిహులైయున్నారు they have no hope of it. స్ప్రిహణీయము or స్ప్రిహ్యము *sprihaṇiyamu.* adj. Desirable, fit to be wished for, కోరదగిన, ఆశింపదగిన.

స్ఫ spha

స్ఫట *sphaṭa.* [Skt.] n. A snake's hood. పడగ. A. iv. 214. స్ఫటి *sphaṭi.* n. A snake, పాము.

స్ఫటికము *sphaṭikamu.* [Skt.] n. Crystal, quartz. బడిక పుష్యరాగము.

స్ఫా sphā

స్ఫాయత్ *sphayat.* [Skt.] adj. Expanding. విస్తృతమైన. "ఫలస్ఫాయద్వటుక్షోజము." A. vi. 15.

స్ఫారము or **స్ఫారకము** *sphāramu.* [Skt.] adj. Great, large. భూయిష్ఠమైన, పెద్ద, అధికమైన. "ప్రకటస్ఫారజటాచ్ఛటాకలితుడై." Bmj. iv. 23. "మంటపసహస్రస్ఫారకద్వారకత." Anir. iii. 43.

స్ఫి sphi

స్ఫీతము *sphītamu.* [Skt.] adj. Swollen, enlarged, spacious. Much, many. పీనమైన, విశాలమైన, బహుళమైన. A. iv. 41. "అవ్వి భుండసురుపై బ్రస్ఫీతకోపంబునన్." Vish. vii. 345.

స్ఫు sphu

స్ఫుటనము *sphuṭanamu.* [Skt.] n. Splitting. భేదించుట.

స్ఫుటము *sphuṭamu.* [Skt.] adj. Blown, open, expanded. వికసించిన. Clear, plain, manifest, విశదమైన. గ్రహస్ఫుటము or స్ఫుట గ్రహము the true place of a planet.

స్ఫురణము *sphuraṇamu.* [Skt.] n. Quivering, vibrating, tremulous motion, gleaming, sparkling, glittering, shining, blooming, expanding. కదలుడము, ఆదరడము, మాడడము, తళతళమడడము, మెరయడము, ప్రకాశించడము, విజృంభణము. An idea occurring to the mind. తోచుట. "భీమాయుధస్ఫుర్తిరాజ మండలగాఢకరవాళధారస్ఫురణంబుచందంబు." N. ix. 532. **స్ఫురత్** *sphurat.* adj. Gleaming, glancing, flashing, sparkling, shining. ప్రకాశించే, తళతళమని మెరిసే. "హారస్ఫురద్గురు ముక్తావళి." A. ii. 11. **స్ఫురింపు** *sphurintu.* v. n. To quiver, tremble, shake, gleam, glitter. To occur or come into the mind. చలించు, కదలు, ప్రకాశించు, తోచు, జ్ఞాపకము వచ్చువచ్చు. అది నాకు స్ఫురించుకుండా ఉన్నది, లేక, అది నా మతికి స్ఫురించదు it does not occur to me. **స్ఫురితము** *sphuritamu.* adj. Shaken, trembling. Exposed, outstretched. Shining, gleaming. కదిలే, చలించే. వ్యాపించిన, మెరిసే, తళతళమనే. Occurring to the mind. తోచిన. "శ్రుతిపుండల స్ఫురితక్తాళిముల్." N. vii. 249. **స్ఫురితుడు** *sphuritudu.* n. One who is distinguished. ప్రకాశమానుడు. "సరస్ప్రాత్పాన స్ఫురితుడవు." P. ii. 165.

స్ఫులింగము *sphulingamu.* [Skt.] n. A spark of fire. అగ్నికణము, మిణుగురు.

స్ఫూ sphū

స్ఫూర్జిత *sphūrjita.* [Skt.] adj. Thundering. "చాడుబస్ఫూర్జితాసమత్." P. iv. 312.

స్ఫూర్తి *sphūrti.* [Skt.] n. Excitation, palpitation, vibration, tremulousness. Manifestation. Excess, fulness; expanding, prevalence. Gleaming, sparkling, shining, ప్రవృత్తి, కంపము, ప్రకాశము, ఉబ్బడయము, విజృంభణము, అతిశయము, పరిపూర్ణత. Thinking, తోచుట. "పురిశేయల్ మహనీయ జంగమ సనస్ఫూర్తిం గదుక్ రాజిలన్." P. i. 70. "భూపామణిస్ఫూర్తి ప్రోదిసేయ." ib. iv. 368. "కనకగిరిస్ఫూర్తిగరవే గౌతమిగాచె." A. i. 43. విగ్రహస్ఫూర్తిగాడుందువాడు a stout man. సమయస్ఫూర్తిగాట a sudden thought, a repartee on the spur of the moment. ఆతనికి సమయస్ఫూర్తి కలదు he has a ready wit.

స్ఫో sphō

స్ఫోటము *sphōṭamu.* [Skt.] n. Breaking, bursting. చిట్లడము, చిరుకడము, భేదనము, బద్దలుచేయుడము. A boil, a tumour. కురుపు. స్ఫోటకము *sphōṭakamu.* n. A boil, blain, pustule, blister. కురుపు, బొబ్బ. The small pox, మశూచికము.

స్మ sma

స్మయము *smayamu.* [Skt.] n. Pride, arrogance, గర్వము. Wonder, ఆశ్చర్యము, ఆశ్చర్యము. "భీష్మోభూత ప్రతిమస్మయాకానమదం." M. IV. v. 20. స్మయమానము *smayamānamu.* adj. Smiling. చిరునవ్వుగల.

స్మరణము *smaraṇamu.* [Skt.] n. Memory, recollection, remembering, thought. తలంపు, చింత, జ్ఞప్తి. స్మరించు or స్మరియించు *smarinchu.* v. a. To think of, recollect. తలచు, స్మరణముచేయు.

స్మరుడు *smaruḍu.* [Skt.] n. Manmatha, మన్మథుడు, మరుడు. స్మరహరుడు an epithet of Siva, శివుడు.

స్మా smā

స్మారకము *smārakamu.* [Skt.] adj. That reminds, that refreshes the memory. తలంపుపుట్టించే. n. Consciousness, sense. స్మృతి, తెలివి, బుద్ధిస్వాధీనము. ఆ దెబ్బచేత నాకు స్మారకముతప్పినది the blow made me unconscious. నాకు స్మారకము వచ్చినతరువాత after I came to my senses or recovered my consciousness.

స్మార్తము *smārtamu.* [Skt. from స్మృతి.] adj. Agreeable to or based on the Smritis, legal, canonical, స్మృతిశాస్త్రసిద్ధమైన.

స్మార్తులు *smārtulu.* n. The followers of the doctrines of Sankara Chari which inculcate the worship of both Vishnu and Siva, శంకరాచార్యులవారి మతములు శివవిష్ణు లిరువురు పూజింపవలెనని చెప్పినవారు.

స్మి smi

స్మితము or స్మితి *smitamu.* [Skt.] n. A smile. చిరునవ్వు. మందస్మితము a gentle smile. స్మితము adj. Smiling. Blown, opened, blooming. చిరునవ్వుగల, వికసితమైన.

స్మృ smri

స్మృతి *smṛiti.* [Skt.] n. Recollection, memory, remembrance, understanding. స్మరణ, తెలివి, తలంపు, బుద్ధి. The code of Hindu law; jurisprudence, a law book or code of laws, ధర్మసంహిత, ధర్మశాస్త్రము.

స్మే smē

స్మేరము *smēramu.* [Skt.] adj. Smiling, laughing, చిరునవ్వుగల. Blown, opened, వికసించిన. "స్మేరాబేస్మేరచిత్తుడై." M. XVI. i. 2.

స్య sya

స్యందనము *syandanamu.* [Skt.] n. A car, a war chariot, రథము. A tree called *Dalbergia ougeinensis.* తిరిచెన్నంటిచెట్టు, తిరిచనము, అతిముక్తకము, పెద్దిశెట్టు.

స్యందము or స్యందనము *syandanu.* [Skt.] n. Oozing, trickling, dropping, flowing. స్రవించుట, కారుట. స్యంది *syandi.* adj. Oozing, trickling. స్రవించే, కారే.

స్యవము *syavamu.* [Skt.] n. Speed, velocity. వేగము, జవి.

స్యన్నము *syannamu.* [Skt.] adj. Flowing, dropping, trickling. పోలే, కారే, స్రవించే.

స్యా syā

స్యాలుడు or శ్యాలుడు *syāludu.* [Skt.] n. A wife's brother. భార్యసోదరుడైనవాడు. స్యాలిక or శ్యాలిక *syālika.* n. A wife's sister.

స్యూ syū

స్యూతము *syūtamu.* [Skt.] adj. Sewn, stitched. కుట్టబడ్డ. "సూత్రస్యూత పటకుట్ట రచ్." A. v. 20.

స్ర sra

స్రక్కు *srakku.* [Skt.] n. A chaplet, wreath, garland. పూదండ.

స్రగ్గు or సగ్గు *sraggu.* [Tel.] v. n. To go off, diminish, be abated; to pine, to become thin; to die. కృశ, క్షీణించు, చిక్కు, నశించు. "అవస్థంబడలతుల బ్రాపంచుపుష్పమాలలగాఁ స్రగ్గుబోవకయేయ్యెచలుదురు." P. ii. 30.

స్రజము *srajamu.* [Skt.] n. A chaplet, wreath, garland. పూదండ.

స్రవము, స్రవణము or స్రావము *sravamu.* [Skt.] n. Oozing, trickling, dripping. కారడము. స్రవంతి *sravanti.* n. A river, నది. A. iv. 189. R. v. 85. స్రవింపు or స్రవించు *sravintsu.* v. n. To ooze, trickle, flow. కారు.

స్రష్ట *srashṭa.* [Skt. from సృజ్ to create.] n. The Creator. A name of Brahma. బ్రహ్మ.

స్రస్తము *srastamu.* [Skt.] adj. Fallen down, dropped, జడిన, జారిన. స్రస్తోత్తరీయము her fallen robe. B. X. 355.

స్రా srā

స్రావకము *srāvakamu.* [Skt.] adj. Oozing, trickling, flowing. కారుచున్న.

స్రావణము *srāvaṇamu.* [Tel.] n. The pincers or nippers used by a goldsmith, కంసలవానికొరముట్టు.

స్రావము See స్రవము.

స్రావి Same as చరణి (q. v.)

స్రు sru

స్రుక్కు *srukku.* [Tel.] v. n. To withdraw from, వెనుదీయు. To be afraid of, భీతుడగు. To close (as a flower), ముడుచు. To be folded, to be crumpled, as skin, ముడతలుపడు. To be diminished, కృశ, క్షీణించు. To be sorrowful, to grieve, కుమిలించు, చింతించు. To faint, languish, మూర్ఛిల్లు, సొక్కు, సొమ్మసిల్లు. To hesitate, సంకోచించు. To fade, వాడు. To surround, encircle, మట్టుకొను. n. Entanglement, a tangle. చిక్కు. Sorrow, grief, కుమిలు. శోకము. A fold of the skin on the stomach, కడుపుమీదముడుత. "నరకాసూతకోదరవిలేకయేనతిక్ స్రుక్కకొ." Vasu. ii. 11. "విమానాదరతక్ స్రుక్కు." M. XII. v. 160. స్రుక్కుబడు *srukku-aḍu.* v. n. To grieve, కుమిలించు. స్రుక్కించు *srukkintsu.* v. a. To make faint or fatigued, to fatigue, to weaken, సొక్కించు, బలహీనముచేయు. స్రుక్కుచేప *srukku-chēpa.* n. A sort of fish. మత్స్యవిశేషము.

స్రుక్కు or స్రుచము *srukku.* [Skt.] n. The ladle with which ghee is poured into a sacrificial fire. అజ్యాహుతిచేసే మానికెలె.

స్రుతము *srutamu.* [Skt.] adj. Flowed, dropped, oozed. ఒలికైన, జారిన, కారిన. స్రుతి *sruti.* n. Flowing, dropping. కార

డము. "జలస్రుతినాటికిం గరుగుచు." A. iv. 137.

స్రువము *sruvamu.* [Skt.] n. A ladle used at sacrifices. అజ్యాహుతులిచ్చే మూకిగరిటె.

స్రో sro

స్రోతస్సు *srōtassu.* [Skt.] n. A stream, current, the flow of a river. జలప్రవాహము. **స్రోతోవేగము** the rapidity of the current. M. XII. v. 559. **స్రోతస్వినీ** *srōtasvini.* n. A river. నది, ఏరు.

స్వ sva

స్వ *sva.* [Skt.] adj. Own, self, individual. ఆత్మీయమైన, తన. **స్వకాయకష్టము** bodily labour, individual exertions. **స్వకపోలకల్పితము** lit. invented in one's own head; original, not borrowed, as an idea, apocryphal, as a story made out of one's own head, అబద్ధమైన, లేనిపోని. **స్వకార్యము** one's own affair, one's own peculiar duty, తనపని. **స్వకార్యధురంధరుడు** a selfish man. **స్వజనము** one's own family, dependents, relations, people, friends. బంధువులు, పరిజనము. **స్వజనుడు** a relation, a friend, బంధువు. **జ్ఞాతి, సగోత్రుడు, స్నేహితుడు స్వజాతి** one's own class or nation, one's own kind, తనకులము. **స్వజాతివైరి** an enemy of one's kind. A rhyme says "స్వజాతివైరిదత్వాది ర్వా నస్వింవా గజభిన్నజా." **స్వదత్తము** self-bestowed, given by one's own hand, తనచేతితో నే యియ్యబడిన. "స్వదత్తాద్ద్విగుణంపుణ్యం." **స్వదేశస్థుడు** a fellow countryman, a native, మనదేశపువాడు. **స్వధర్మము** one's own particular duty, a natural or peculiar characteristic, a peculiarity. తాను చేయవలసినకార్యము, స్వభావము. **స్వధర్మత్యాగము** apostacy, abandonment of caste or faith, జాతిభ్రంశము. **స్వబుద్ధి** one's own desire, wish, or will. **స్వబుద్ధిగా** or **స్వబుద్ధిచేత** voluntarily, of one's own accord. **స్వమీకృతము** taken into his own hands. తన స్వాధీనము చేసుకోబడ్డ. **స్వశక్తి** one's own power. తన సామర్థ్యము. **వానికి స్వశక్తిలేదు** he has no power of his own, or in himself. **స్వాధికారము** one's own right or title, dominion, తన అధికారము, తన ప్రభుత్వము. **స్వాధిక్యము** self importance, pride, arrogance, తన గొప్పతనము, గర్వము. **స్వాధిష్ఠానము** the second of the six regions of the human body, the upper part of the abdomen. చక్రవిశేషము. "మూలాధారస్వాధిష్ఠాన మణిపూరక అనాహత విశుద్ధాగ్నేయ సహస్రారంబులను చక్రంబులను." H. iii. 235. **స్వానుభూతి** individual enjoyment, personal experience. ఆత్మీయానుభవము. **స్వానుభోగము** one's own enjoyment, తన అనుభవము.

స్వంతము *svantamu.* [for Tel. సొంతము.] adj. Own, private, belonging to one's self. స్వకీయమైన. **వాన్ని స్వంతానికి కొనుక్కొన్నాడు** he bought it on his own account. **స్వంతముగా** *svantamu-ga* adv. Himself, in person. **తానే. అయనే స్వంతముగా వచ్చినాడు** he came in person. **స్వంతగాడు** or **సొంతగాడు** *svanta-gadu.* n. A proprietor or owner. యజమానుడు, భాగుండు.

స్వకము *svakamu.* [Skt.] adj. Proper, peculiar, own. స్వకీయమైన, తన. "స్వకదేహంబు తెరంగునకా." N. iv. 22.

స్వకీయము *svak-iyamu.* adj. Peculiar, own, private, of one's own. సొంతమైన, తన.

స్వచ్ఛందము *svach-chandamu.* [Skt.] adj. Spontaneous, voluntary, uncontrolled, self-willed, independent. స్వేచ్ఛగానుండే, యథేచ్ఛముగానుండే, స్వతంత్రమైన, మనిష్టమొచ్చినట్టుండే. "స్వచ్ఛందాహారాది లాభంబున." P. i. 106. **స్వచ్ఛందవృత్తి** *svach-chanda-vritti.* n. An independent life. Independence. **స్వచ్ఛందుడు** *svach-chanduḍu.* n. One who is independent, free, uncontrolled, or self-willed. స్వతంత్రుడు, యథేచ్ఛముగానుండేవాడు.

స్వచ్ఛము *svachchamu.* [Skt.] adj. Clear, transparent, pellucid, white, pure, నిర్మలమైన, నిష్కళంకమైన, శుభ్రమైన. **స్వచ్ఛముగా** *svachchamu-ga.* adj. Clearly, purely, transparently, evidently. నిర్మలముగా, శుభ్రముగా, నిష్కళంకముగా, స్పష్టముగా.

స్వజనుడు See under స్వ.

స్వతః *svatah.* [Skt. corrupted into స్వతహా in Telugu.] adv. Naturally, of itself, instinctively, personally, spontaneously. స్వయంగా, తనకుతానే. అతడు స్వతహాచ్చి he came in person. **స్వతఃప్రకాశమైన** naturally bright, lucid in itself, self-bright. **స్వతఃసిద్ధము** or **స్వతస్సిద్ధమైన** *svatas-siddhamu.* adj. Self made or self existent, inherent by nature. సహజమైన. స్వతస్సిద్ధమునుండే వొచ్చినది a natural right, an unalienable title.

స్వతంత్రము *sva-tantramu.* [Skt.] adj. Independent, not subject to any other's will, free, uncontrolled, head-strong, despotic, యథేచ్ఛమైన. విచ్చలవిడితనముండే, పరతంత్రముకాని, పరాధీనముకాని. "స్వతంత్ర సంచారిమ." M. XV. ii. 64. n. Independence, freedom, స్వేచ్ఛ. Hereditary right; a right. మాకు... ఇది యేమి స్వతంత్రము you take liberties. **స్వతంత్రనాడులు** independent nerves. **స్వతంత్రకండరములు** involuntary muscles. **స్వతంత్రించు** *sva-tantrin-tsu.* v. n. To do any thing out of one's own head, or, on one's own responsibility, to act for oneself. అతని ఆజ్ఞ ప్రకారము చేసినాడుగాని నేను స్వతంత్రించలేదు I did this according to his orders, not independently of him. **స్వతంత్రుడు** *sva-tantrudu.* n. One who is his own master, one who is independent. స్వతంత్రుడు, తన మనుష్యత్వమట్లు నడిచేవాడు, ప్రాప్తవ్యమారి దకనలవాడు. **స్వతంత్రురాలు** *sva-tantru-rālu.* n. A woman who is her own mistress. ఒకరికి అధీనయుండనిది.

స్వతత్వము *svatvamu.* [Skt.] n. A natural condition of things. ఉన్నదిఉన్నట్టు ఉండడము.

స్వనము *svanamu.* [Skt.] n. Sound, noise, ధ్వని. **స్వనత్** *svanat.* adj. Sounding, మ్రోగుచు. స్వనత్కాహళము a pealing trumpet.

స్వపచుడు or **శ్వపచుడు** *svapachudu.* [Skt.] n. A man of a low caste, a Pariah. చండాలుడు, ఆంత్యజుడు, మాలవాడు.

స్వప్నము *svapnamu.* [Skt.] n. A dream, vision, dreaming, కల. Sleep, నిద్ర. జాగ్రత్స్వప్నసుషుప్తులు waking, sleep and deep sleep. స్వప్నించు to dream. రాత్రి నాకు స్వప్నమైనది I had a dream last night. **స్వప్నదోషము** *pollutio nocturna.* **స్వప్నావస్థ** the condition of being asleep.

స్వభానుడు *sva-bhanu.* [Skt.] n. The name of a Telugu year.

స్వభావము *sva-bhavamu.* [Skt.] n. Nature, natural state, property, disposition, peculiarity, inclination, turn of mind. సహజమైనగుణము. **కుటిలస్వభావుడు** a man of crooked disposition. వాడు తన స్వభావమును విడువకపోయినాడు he did not abandon his natural disposition. తనస్వభావము కొద్దీ చేసినాడు he did it according to his own temper. **స్వభావముగా** *sva-bhavamu-ga.* adv. Naturally, frankly, freely, sincerely, without disguise. సహజముగా, నిష్కపటముగా, ధారాళముగా.

స్వము *svamu.* [Skt.] n. Property, wealth. ధనము. "నిజస్వంబీలేనిచో నిష్ప్రయోజనము." P. i. 98. Self, తాను. adj. Own, తన.

స్వయము *svayamu.* [Skt.] adj. One's own, స్వకీయమైన. **స్వయముగా** *svayamu-ga.* adv. Of one's own self or accord, spontaneously, in person. తానే, తనకుతానే, స్వేచ్ఛగా. అయన స్వయముగా వచ్చినాడు he came

in person. స్వయముగా ఆజేయంత్రము an automaton or self-moving machine. స్వయంకృతము *svayam-kritamu*. adj. Self-done, self-formed. తనకుతానే చేసుకొన్న. స్వయంకృతాపరాధము harm brought upon oneself. స్వయంకృతాపరాధము a sin committed voluntarily. స్వయంకృషి *svayam-krishi*. n. Personal effort, own labour, self-culture. స్వప్రయత్నము, తానే పడెడిపాటు. స్వయంకృషిచేత సంపాదింపబడినసొమ్ము property which is acquired by personal labour. అతని స్వయంకృషిచేఁదండు భూమి lands the cultivation of which he kept in his own hands. స్వయంపాకము *svayam-pakamu*. n. Rice, &c. given to a guest for him to cook and eat. ఒకని కొకపూటకయ్యేటట్లు ఇచ్చే బియ్యమువొండ లైనవి. స్వయంపాకమిచ్చు to give rice, &c., to another to be cooked by himself and eaten. ఒక స్వయంపాకము ఇప్పించు to give rice, &c., to a man for one meal. Cooking, particularly if performed with one's own hand: cooking in general, తానేవంటఁజేసుకొనడము, వంట. నేటి స్వయంపాకమెవరిది who has cooked to-day? who has given (you) this day's food? అంతఃపురములో స్వయంపాకము చేస్తున్నాడు he keeps his thoughts to himself. స్వయంపాకి *svayam-paki*. n. One who cooks for himself. తనకుతానే వంటచేసికొనువాడు. స్వయంభువు *svayam-bhuvu*. adj. Self existent, self formed, self produced. తనకుతానేపుట్టిన, పుట్టినది పుట్టినట్టుగాఁ ఉండే. స్వయంభూరవ a rough diamond. స్వయంభూలింగము a natural image, a stone unearved by man. n. The Self-existent One. The Creator, దేవుడు. స్వయంవరము *svayam-varamu*. n. Choice of a husband by oneself; the public choice of a husband by a princess. తానే మగనిని కోరుకొనడము. స్వయంవరోత్సవము a day appointed for the selection of a husband by a princess out of an assembly of suitors. స్వయంవరముచాటించు to proclaim a Swayamvara. స్వయంవ్యక్తము *svayam-vyaktamu*. adj. Self formed, స్వయంభు వైన. స్వయంవ్యక్తమూర్తి a self formed image.

స్వరము *svaramu*. [Skt.] n. A voice, sound, noise, note, tone, tune. A vowel. An accent. Air breathed through a nostril. కంఠధ్వని, రవము, ధ్వని, రావము, షడ్జాది సంగీతస్వరము, అచ్చు, ఉదాత్తాదిభేదస్వరము, నాసావమము, ఒకముక్కునుండా విడువబడేగాలి. సప్త స్వరములు the seven notes of the gamut. స్వరభంగము a fluttering of the voice. అపస్వరము a false note. స్వరమండలము or స్వరమండలి a musical instrument composed of a number of reeds joined together and played on with the finger. "స్వరమండలములు కిన్నెరలు." H. v. 412. స్వరశాస్త్రము a certain mode of fortune-telling, wherein the breath is emitted from one or the other nostril, and this is taken as the basis of a certain calculation. ముక్కుగాలి నిబట్టి ప్రశ్నచెప్పే శాస్త్రము. The breath that comes through the right nostril is called సూర్యనాడి and the breath that comes through the left nostril is called చంద్రనాడి. స్వరపేటిక *svara-petika*. n. The larynx.

స్వరాట్టు or స్వరాటు *sva-rattu*. [Skt.] n. An epithet of Brahma. బ్రహ్మము.

స్వరువు *svaruvu*. [Skt.] n. Indra's thunderbolt. వజ్రాయుధము. "మరుత్పతి స్వరుహస్తి." A. iv. 141.

స్వరూపము *sva-rūpamu*. [Skt.] n. The real nature of a thing, an image, one's own proper shape or body, the natural figure or form, the natural state, condition or purpose. Truth, a definition. స్వభావము, యాథార్థ్యము, వివరము, నిజమైన ఆకారము, స్వరూపనాశనము annihilation. పదిస్వరూపములు ten head of cattle. కుమ్మరిస్వరూపములు articles of pottery. ధర్మస్వరూపుఁడైన ధర్మరా

you who are the image of justice, you who are equity itself.

స్వర్గము *svar-gamu.* [Skt.] n. The paradise of Indra, in which mortals receive the reward of their virtuous acts, దేవలోకము. తా॥ తండ్రి స్వర్గస్థుడైనతరువాత after my father died. **స్వర్ణది** *svar-nadi.* n. The Ganges of heaven. ఆకాశగంగ. **స్వర్వేశ్య** *svar-vēśya.* n. A nymph of heaven. ఊర్వశిమొదలైన వారు. **స్వర్వైద్యులు** *svar-vaidyulu.* n. The physicians of Swarga. అశ్వినీదేవతలు, దేవతలవైద్యులు.

స్వర్ణము *svarnamu.* [Skt.] n. Gold. కనకము, బంగారు. స్వర్ణరససిద్ధి alcuemy ఆ కవికి స్వర్ణాభిషేకము చేసినాడు he made the poet wallow in wealth. ఆ ధ్వజస్తంభమునకు స్వర్ణాభిషేకము చేయించినాడు he gilt the flagstaff of the temple. **స్వర్ణకారుడు** *svarna-kāruḍu.* n. A goldsmith. కంసలవాడు.

స్వర్భానువు or **స్వర్భానుడు** *svar-bhānuvu.* [Skt.] n. The personified ascending node. రాహువు.

స్వర్లోకము Same as **స్వర్గము** (q. v.)

స్వల్పము *svalpamu.* [Skt.] adj. Very little, small, few, trifling, insignificant. కించిత్తు, సూక్ష్మమైన, మిక్కిలి అల్పమైన. స్వల్పదినములలో in a few days. స్వల్పదూరము a little way off. స్వల్పకార్యము a trifling work or business. ఇది ఈ దేశములో స్వల్పముగానున్నది these are rarely met with in this country.

స్వసృ *svasa.* [Skt.] n. A sister. తోడబుట్టినది.

స్వస్తి *svasti.* [Skt.] A Skt. particle meaning Excellent; well done! may good attend you! may it be well with you! So be it; Amen. n. Welfare, క్షేమము, పుణ్యము, మంగళము, శుభము. "స్వస్తి యనుగాక." హరి. భూ. iii. "స్వస్తి లేదనుజ వర్కెల్ల." N. iv. 129. "స్వస్త్యస్తుయనుగోర్తు" H. i. 47. స్వస్తివాచనము a blessing or benediction, any benedictory speech. స్వస్తిచెప్పు to wish well. రాఘవాపాండవీ రామాపాండవీ అని యుండడము (a proverb meaning) Bless them both and keep neutral.

స్వస్తికము *svastikamu.* [Skt.] n. Any lucky or auspicious object. మంగళవస్తువు. A building or palace facing east, తూర్పు వాకిటిగల మందిరము. The meeting of four roads, చేదుకము.

స్వస్తిముఖము *svasti-mukhamu.* [Skt.] n. A letter or epistle. కాగితము.

స్వస్థము *svasthamu.* [Skt.] adj. Easy, well, at ease, in good health, sound. క్షేమస్థిరమగు, ఆరోగ్యమైన. స్వస్థచిత్తము a mind at ease. **స్వస్థత** or **స్వస్థము** *svasthata.* n. Health, soundness, convalescence. ఆరోగ్యము. ఆ రోగము స్వస్థమైనది the disease is cured. **స్వస్థపరుచు** or **స్వస్థముచేయు** *svastha-parutsu.* v. a. To cure, ameliorate, make better. వాసిచేయు, కుదుర్చు. **స్వస్థమగు** *svastham-agu.* v. n. To recover from illness, to become whole. కుదురు. స్వస్థముగానుండు to be at ease, to be well, to be in good health, క్షేమస్థిరంగానుండు, ఆరోగ్యముగానుండు.

స్వా svā

స్వాంతము *svāntamu.* [Skt.] n. The mind, the faculty of thought and feeling. The heart. మనస్సు.

స్వాగతము *sv-āgatamu.* [Skt. స్వ+ఆగతము.] n. Welcome, salutation, receiving. క్షేమము, కుశలము, కుశలప్రశ్నము, సుఖముతోడి రాక, "గద్దియపైనసీయింపంబెసి స్వాగతంబడిగిన." H. i. 86.

స్వాతంత్ర్యము *sva-tantryamu.* [Skt. from స్వతంత్రము.] n. Independence, freedom, liberty. స్వతంత్రభావము, స్వతంత్రత, ఆత్మవశత్వ

ము, స్వేచ్ఛాపరత, విధ్వంసబుద్ధిగలయట్టిది. స్త్రీ స్వాతంత్ర్యమున్నది no woman is sui juris; no woman can act independently.

స్వాతి *svāti.* [Skt.] n. Arcturus, the fifteenth lunar asterism. చిత్తకు అవతలనున్న నక్షత్రము, పదిహేనోనక్షత్రము. స్వాతికార్తి the fifteenth constellation in which the sun happens to be for thirteen days in the month of October or November. స్వాతి చిప్పలు the oysters that gape expecting drops of rain in Swāti. తమ రాకకొరకు స్వాతిచిప్పలవలె కోరతేరుచుండి యున్నాము we look out with thirsty expectation for your arrival. స్వాతికొంగలు a kind of cranes or storks which emigrate in this month. స్వాతివాన genial showers supposed to impregnate oysters with pearls. "స్వాతిబుక్కలులపీకను." H. iii. 52. "స్వాతి వృష్టినుయియజనించి." H. ii. 171.

స్వాదనము *svādanamu.* [Skt.] n. Drinking, పానము. **స్వాదము** *svādamu.* n. Taste: రుచి. Tasting, రుచిచూచుట. **స్వాదితము** *svāditamu.* adj. Drunk, as a liquid, పానముచేయబడిన. **స్వాదు** or **స్వాదువు** *svādu.* n. Sweetness, taste, flavour, fragrance. తీపి, మాధుర్యము, పరిమళము. adj. Sweet, agreeable. తియ్యని, మధురమైన, రమ్యమైన, అందమైన.

స్వాధీనము *sv-ādhīnamu.* [Skt. స్వ+అధీనము.] n. Charge, trust, subjection, possession, power, control. వశము, అధికారము. వారు అతని స్వాధీనములోనున్నారు they are under his control. దాన్ని నీ స్వాధీనముచేస్తిని I gave it into your charge. వానిచెయ్యి వాని స్వాధీనములో లేదు he cannot use his hand. నాకు దానిని స్వాధీనపరుచుకొన్నాడు he got it into his possession. ప్రస్తుతము స్వాధీనముకాని సొమ్ము money not available at present. ఆ పని తన స్వాధీనము చేసుకొన్నతరువాత after he undertook the affair or took it into his own hands. **స్వాధీనపతిక** *sv-ādhīna-patika.* n. A self-willed woman, one who rules her husband. తన్నిష్టము అతని మనసులు అదిగి. **స్వాధీనుడు** *sv-ādhīnuḍu.* n. A dependent, an obedient man, one who is subject to another, one who is subservient, docile, or tractable. విధ్యుడు, విధేయుడు. వారు స్వాధీనులుకారు they are disobedient. తనకు స్వాధీనుడుగానుండే తమ్ముని పంపించినాడు he sent his brother who was under his control. **స్వాధీనురాలు** *sv-ādhīnu-r-alu.* n. A woman who is subject to, or submissive, విధేయురాలు.

స్వాధ్యాయము *sv-ādhyāyamu.* [Skt. స్వ+అధ్యాయము.] n. Inaudible reading, muttering of prayers, study of the Vedas. జపము, వేదాధ్యయనము. The Vedas, వేదము. **స్వాధ్యాయి** one who studies the Vedas. వేదాధ్యయనముచేయువాడు.

స్వానము *svānamu.* [Skt. another form of స్వనము.] n. Sound, noise. ధ్వని, రవము.

స్వాపతేయము *svāpatēyamu.* [Skt.] n. Wealth, property. ద్రవ్యము. ద్రవ్యము. H. iii. 20.

స్వాపము *svāpamu.* [Skt.] n. Sleep. నిద్ర. Vasu. ii. 50.

స్వాభావికము *sva-bhāvikamu.* [Skt. from స్వభావము.] adj. Natural, innate, inherent, peculiar. స్వభావముచేత కలిగిన, సహజమైన, ప్రకృతి సిద్ధమైన.

స్వాభిమానము *sv-ābhi-mānamu.* [Skt.] n. Favouritism. తనదనే విశ్వాసము. వానికి స్వాభిమానమే ముఖ్యము he is guided solely by favouritism.

స్వామి *svāmi.* [Skt. from స్వము.] n. A lord, master, sovereign, owner, proprietor, husband, spiritual guide or preceptor. "My lord, Sir." A Brahmin is usually thus addressed by a junior or by a Sudra. ప్రభుడు, భర్త, పతి, గురువు, దేవుడు. దేవుడు. **స్వామిమరాలు** behold! be attentive. కొన

వాడు a share-holder, పాలివాడు. స్వామిత్వము *svāmi-tva.* n. Mastership, lordship, ownership. ప్రభుత్వము, యజమాన్యము. స్వామ్యము *svāmyamu.* n. Mastership, lordship, ownership, right, title. ప్రభుత్వము, ఐశ్వర్యము, అధికారము, పాండిత్యము. అతడిస్వామ్యము పోయినది he has lost his ownership. స్వామిద్రోహము *svāmi-drōhamu.* n. Treason, treachery to a master, unfaithfulness to a superior. యజమానునికి కీడు చేయుడము. స్వామిద్రోహి *svāmi-drōhi.* n. A traitor. యజమానునికి కీడు చేయువాడు. స్వామిని *svāmini.* n. A mistress, a female owner, ఒడయురాలు. స్వామిభోగము *svāmi-bhōgamu.* n. The landlord's share of the produce of land cultivated by a tenant. పంటలో కొంత మిరాశీదారుడిక ఇచ్చేభాగము. స్వాములవారు *sāmula-vāru.* n. His grace, his reverence, his holiness, a minister or father. గురువులు. స్వామ్యము *svāmyamu.* n. Ownership, right, title. స్వాతంత్ర్యము, పాండిత్యము.

స్వారస్యము *svā-rasyamu.* [for Skt. పారస్యము.] adj. Pleasing, delicious, good, excellent. స్వారస్యము or సారస్యము *sva-rasyamu.* n. Sweetness, juiciness, savouriness. Pathos, spirit, fire. లేదు, వస్త్ర మూము మీరు ఆక్కడికి వెళ్లినందువల్ల స్వారస్యములేదు there is no advantage in your going there. "చదివినినుటకుల స్వారస్యమేమి." Dab. 141.

స్వారాజ్యము *swā-rājyamu.* [Skt.] n. The celestial region, heaven, స్వర్గరాజ్యము, స్వర్గలోకపురాతనము. స్వారాట్టు *swā-rāṭṭu.* n. The king of heaven, స్వర్గలోకాధిపతి. A name of Indra. ఇంద్రుడు.

స్వారి *swāri.* [Tel.] n. A pleasure excursion. విహ్యార్థి, విహారము.

స్వార్జితము *sva-arjitamu.* [Skt.] adj. Self-acquired, obtained or accumulated by one's own labour. తనసంపాదనవల్ల, స్వయా ర్జితముచేత సంపాదింపబడ్డ. n. Property that has been personally acquired, as distinguished from that which has been inherited. స్వయంకృతార్జితము.

స్వార్థము *sva-arthamu.* [Skt.] n. Regard to one's self, self-interest, personal benefit. స్వప్రయోజనము. కొరకు. స్వార్థకము *sva-arthakamu.* n. The indicative mood in Grammar. స్వార్థపరుడు *sva-artha-parudu.* n. A selfish man, he who is devoted to his own interest. స్వప్రయోజనమునే ముఖ్యముగా విచారించేవాడు, స్వము ఖమునే విచారించేవాడు.

స్వాస్థ్యము *sva-asthyamu.* [Skt.] n. Ease, happiness, comfort, relief, recovery, abundance of food and raiment. A share in a Brahmin village, a share. సమృద్ధి, ఆరోగ్యము, బ్రహ్మణవమృద్ధి. ఉదక స్వాస్థ్యము a supply of water. అతనికి చిత్తస్వాస్థ్యము లేదు he is uneasy in mind.

స్వాహా or స్వాహ *svāha.* [Skt.] interj. Hail! An exclamation used in making an oblation to the gods. n. The name of the wife of the god of fire, a goddess presiding over burnt offerings, దేవతలకు హవిస్సును ఆహుతిచేసేటప్పుడు చెప్పేమాట, అగ్ని భార్య. "స్వాహాకారముడోట." Swa. iii. 67.

స్వి svi

స్విన్న *svinna.* [Skt.] adj. Sweating, perspiring. చెమట్చి స్రవించే.

స్వీ svī

స్వీకరించు *svī-karintsu.* [Skt.] v. a. To adopt, embrace, acknowledge, receive. అంగీకరించు, గ్రహించు, పుచ్చుకొను. స్వీకారము *svī-karamu.* n. Adopting, appropriating. Acknowledgment, assent, consent. Entering or embracing a new condition

of life, ఆశ్రమము, as becoming a married man after being a bachelor. అంగీకరించడము, అంగీకారము, సమ్మతించడము, గ్రహించడము, దత్తత. "ప్రతిపాతివ్రత్యజనస్వీకారసంగ్రహోత్సేకమునను." P. i. 716. ఆది పుత్రస్వీకారము చేసికొన్నతరువాత after she has adopted a son. ఆయన ప్రసాదస్వీకారముచేసికొన్నాడు he embraced a monkish life. స్వీకృతము *svī-kṛitamu*. adj. Admitted, acknowledged, confessed, promised, accepted, adopted. అంగీకరింపబడ్డ, ప్రతిజ్ఞ చేసిన, ఒప్పుకోబడ్డ. స్వీకృతపుత్రుడు an adopted son. స్వీకృతి *svī-kṛiti*. n. Adoption, acknowledgment, అంగీకరించడము, సమ్మతించడము, గ్రహించడము.

స్వీయము *svīyamu*. [Skt.] adj. Own, one's own, relating or belonging to one's self. ఆత్మీయమైన, ఆత్మసంబంధమైన, తన. స్వీయ *svīya*. n. A virtuous woman, a wife who is entirely devoted to her husband. పతియందుమాత్రము అనురాగముగలభార్యిక, పతివ్రత, సాధ్వి.

స్వే svē

స్వేచ్ఛ *svēchchha*. [Skt.] n. One's own will or pleasure, liberty, free will, self-will, స్వతంత్రత, యథేచ్ఛ, ఆత్మేచ్ఛ, తనయిష్టము. స్వేచ్ఛగా *svēchchha-gā*. adv. Voluntarily, freely, willingly. యథేచ్ఛగా, తనకుతోచినే, తనయిష్టమువచ్చినట్టుగా. స్వేచ్ఛాపరుడు *svēchchha-parudu*. n. He who is uncontrolled, independent or self-willed, స్వతంత్రుడు, యథేచ్ఛగా నడిచేవాడు, అసావధీనుడు.

స్వేదని *svēdani*. [Skt.] n. An iron plate used as a frying pan. పెనము.

స్వేదము *svēdamu*. [Skt.] n. Sweat, perspiration, warmth, heat. ఘర్మము, చెమట, సాత్వికభావభేదము. "చెక్కులపై స్వేదము గ్రహ్య." N. ix. 365. స్వేదజములు *svēda-jamulu* n. Worms, insects, maggots, mosquitos &c., which are supposed to be engendered by heat and damp. తడిదగ్గిరుండి, తిక్కకు చెమ్మచేతపుట్టే పురుగులు, దోమలు మొదలైనవి. స్వేదనాళము a sweat duct. స్వేదరంధ్రములు pores of the skin. స్వేదోదకము *svēd-ōdakamu*. n. Perspiration, చెమట.

స్వై svai

స్వైరము *svairamu*. [Skt.] adj. Self-willed, pertinacious, obstinate. యథేచ్ఛమైన, స్వతంత్రమైన, మూర్ఖమైన. "మారుడుస్వైరవిహారుడు." Ahalya. iii. 16. "స్వైరకథావిహంగీ" N. i. 7. స్వైరి *svairi*. n. An independent man, స్వతంత్రుడు. స్వైరిణి *svairini*. n. An unchaste wife, an adulteress, a wanton woman, పాంసుల, వ్యభిచారిణి, రంకులాడి.

హ ha

హ *ha*. The letter H.

హంకరించు *han-karintsu*. [from Skt. అహంకరించు.] v. n. To be proud, అహంకరించు. హంకారము *han-kāramu*. (from అహంకారము,) n. Haughtiness, arrogance, self-conceit, అహంకారము, గర్వము. "పీల్చి తెరుకొందు పెనతాంబులంబట్టు పుట్టినిల్లు హంకారముంగల్గినాటబట్టు." చం. భా. ii.

హంగామి *hangāmi*. [H.] adj. Temporary, తాత్కాలికమైన. హంగామిసిబ్బంది a temporary establishment.

హంగు or అంగు *hangu*. [Tel.] n. Convenience, agreeableness. ఒనరు, పొందికము.

కొనమునకెయ్యంస అగులాగున so as to be convenient to get down.

"కేసముష్టకులైన దాసరిగావమ్మ,
హంసపద్మకేళి జంగమునుమ,
పటియుమేలుకైన పాపమురాదు."
Vema. 263.

"వచ్చిహంసుండిదిసర్వేశుగొలవరా."
ib. 1934.

హంసపరతు *hangu-paratsu.* v. a. To make convenient. అనుకూలపరుచు. **హంస్తైన** *hang-aina.* adj. Convenient. agreeable. ఒనర్చిన.

హంజికి *hanjika.* [Skt.] n. A certain medicinal root. బ్రహ్మాయష్టిక, చిరాటేరు.

హండ, హండా or **హండీ** *handa, handi.* [H.] n. A large wide mouthed vessel.

హంతే *hanta.* [Skt. from హన్ to kill.] n. A murderer, a slayer, a murderess. హంతకుడు, హంతకురాలు. "నన్ను నింతహంతంగినుకొంటిరేదు." P. i. 286. **హంతకతనము** *hantakatanamu.* n. Cruelty, ferocity. క్రూరత్వము, హంతకత్వము. "హంతకతనమునసెంగిమీరి తేక పాడిచియాడితివింక నిపాందురాలు." Abhimac. Padya. i. 154. **హంతృత్వ** *hantritva.* n. The being a murderer. హంతకత్వము. "వ్రత హంతృత్వకోటక." A. v. 149.

హంతకారము or **హంతాకారము** *hantakaramu.* [Skt.] n. Food to be given to a guest. అభ్యాగతునికి పెట్టవలసిన అన్నము. "అగ్ని కార్యంబుదీర్చి యనంతరంబు హంతకారంబు నిచ్చి జేయంగవలయు, హంతకారంబొన్న బ్రహ్మాదులైన త్రిదశముఖ్యులుత్తమహంతబడుదురు." Kasi Khand. v. 275.

హంపీరుడు *ham-viruḍu.* [Skt.] n. A hero, champion, warrior. వీరుడు, శూరుడు. "సమరహంవీరుడు." T. v. 116.

హంస or **హంసము** *hamsa.* [Skt.] n. A swan. A certain fabulous bird supposed to be a swan. Also, a water-fowl, probably the Ruddy Shieldrake. శ్వేతకపోతము. సర్వంబిడిచి పాలుద్రాగ బట్టి. "రాజహంసలఁగాని రాజహంసంబలరాదు." Vasu. pref. 62. The name of one of the vital airs. శరీరవాయువు, ఊర్ధ్వశ్వాసనిశ్వాసరూపమైన వాయువు. The Divine Spirit, పరమాత్మ. **హంసగమనము** a decent and modest gait. **హంసగామిని** or **హంసయాన** a woman who walks elegantly. adj. (In composition), Best, excellent. శ్రేష్ఠము. **రాజహంస** a noble prince. **హంసకము** *hamsakamu.* n. An ornament for the feet. పాదకటకము, కాలికడియము, కాలిఅందె. **హంసతూలికాతల్పము** a swan's down-bed or couch, a bed stuffed with the wool of the shrub, *Asclepias giganica* (జిల్లేడు) or of the silk cotton tree (శాల్మలి or బూరుగ) **హంసలక్ష్మలరుపు**, శేక, బూరుగునూదిపరుపు. **హంసపాదము** *hamsa-padamu.* n. A star, caret or asterisk. ఇక్కడ తప్పిపోయినది అని తెల్పు వ్రాయియున్నదనేదానికి సంకేతము. **హంసపాది** or **హంసపాదివెట్టు** *hamsa-padi.* n. A creeping plant, *Cissus pedata* or *Coldenia procumbens.* కోధాని, సుబహ, కొప్పుతిట్టవెట్టు. **హంసయంత్రము** *hamsa-yantramu.* n. A hinge. కీలు. కీలు. "కీలు టహంసయంత్రము ముష్ఠసంపటన్తితే, పితాసునుల స్వస్యాంయోర్యోయంపటన్తికే." Sanskrit translation of Proverbs XXVI. 13. **హంసవలి** *hamsa-vali.* n. A kind of cloth. వస్త్రవిశేషము. BD. iii. 105. **హంసవాహనుడు** *hamsa-vahanuḍu.* n. An epithet of Brahma, because he rides upon a swan. బ్రహ్మ. **హంసి** or **హంసిక** *hamsi.* n. A female swan. ఆడహంస. **హంసుడు** *hamsuḍu.* n. The sun, సూర్యుడు. A spiritual preceptor, గురువు. A liberal o

moderate prince, one who is not covetous nor ambitious. లోభగుణములేని నృపుడు.

హంసాయి *hamsāyi.* [H.] n. A neighbour. హంసాయిగ్రామము a neighbouring village.

హకీకత్తు *kaki-kattu.* [H.] n. An account, a statement, a representation of occurrences or affairs. వృత్తాంతము.

హక్కసు *hakkasu.* [H.] n. Spite, hatred. ఏక.

హక్కు *hakku.* [H.] n. A lawful right or title. దాయ్యత. హక్కుదారుడు *hakku-dārudu.* n. A rightful owner; an heir, దాయ్యుడు. హక్కుదావా *hakku-dāvā.* n. A claim. హక్కుశాయి *hakku-sāyi.* n. A co-parcener.

హజారము, హజారు, హజారా or అజారము *hajāramu.* [H.] n. Presence. ఆస్థానము. A royal hall or chamber of audience. A place where persons of distinction sit. ఆస్థానమంటపము, రాజపథ, కొలువుకూటము, సభకి వెళిచాడి. "నిన్నటిలంచంది యంబున జవ్వాదుమనంబుతోహజారగుచేకా." S. iii. 191.

హజ్జే or అజ్జే *hajjē* [Tel.] n. A foot. పాదము. "ఏమనుచూజ్జేలో నెల్ల పత్వంబులహజ్జెలు నడగినయట్లనోకె." M. XII. ii. 260.

హట్టము *haṭṭamu.* [Skt.] n. A market, a fair. అంగడివీధి. "హట్టస్థిత స్తంభంబో చిగురించు పుచున్నవి." A. ii. 48.

హఠము *haṭhamu.* [Skt.] n. Obstinacy, violence, severity, contumacy. మూర్ఖత, మొండితనము, దుష్కృతి, బలాత్కారము. A kind of meditation, యోగభేదము. హఠమునసలుచు to persevere in obstinacy. హఠము తీర్చుకొను to pay a grudge. హఠముపట్టు to be obstinate. adj. Stubborn, obstinate, pertinacious, resolute, determined. మూర్ఖమైన, మొండి, పిడివాదముగల. హఠముగా *haṭhambu-ga.* adv. Pertinaciously, stubbornly, మూర్ఖముగా, ముష్కరముగా. "క్షోణిం బైవ హఠంబుగా నిలువకుండంజొచ్చెదు." T. ii. 16. హఠయోగము *haṭha-yógamu.* n. Abstract contemplation, whilst suspending the breath. This is generally a method of austere devotion, such as standing on one leg, holding up the arms, inhaling smoke, with the head inverted, &c. It is opposed to Raja yogam. రాజయోగమునకు విరుద్ధము. హఠవాది *haṭha-vādi.* n. A violent man, a determined or obstinate man. పట్టిన పట్టు విడువనివాడు. హఠాత్తు, హఠాత్తుగా or హఠాత్తుగ *haṭhāt.* adv. Suddenly, unawares దుద్దున, ఒట్టుకొను, అపరిపాటున. హఠాత్కారంబు *haṭhāt-kar-iṁtsu.* v.a. To force, compel, ravish. బలాత్కారముచేయు. హఠారంబుగా *haṭhārambu-ga.* adv. Violently, forcely. ఉగ్రముగా. "కఠారంబుల కఠోర [illegible] కృమ్మచ్చు, కఠారంబులహఠారంబు గావ [illegible] Y. 647.

హణీగెలు *[illegible]u.* [Kan.] n. Salutations, reverences. దండములు. "ఏలాచలమున నెల కొను పుయపత్తమునకు హణిగెలు దండిగి జేర్చుచు." H. iv. 280.

హతము *hatamu.* [Skt.] adj. Killed, slain, defeated, struck, hit, destroyed, blasted, blotted out. చంపబడ్డ, కొట్టబడ్డ, నాశము చేయబడ్డ, ధ్వంసముచేయబడ్డ, చెరుపబడ్డ, పాగొట్టబడ్డ. హతశేషులు the survivors. హతశ్రీ having lost fortune, ruined. n. Ruin, destruction, killing, నాశనము, సంహారము. హతముచేయు *hatamu-chēyu.* v. a. To kill, destroy, demolish. నాశముచేయు, సంహారము చేయు. హతహతముగా, హతహతము లుగా or హతాహతముగా *hata-hatamu-ga.* adv. Destructively, violently, outrageously. ధ్వంసమయ్యేట్టుగా, ఆఘాతముగా. "హతహతములంగాక పోటులాడంజొచ్చుల్." G. vii. 84. "అనిశురగమునెక్కియంత

తూటుల, అర్జీలుండరాదు హతవాక్యమునాము." Pal. 496. హతాశుడు *hat-āśuḍu*. n. He who is disappointed. విఫలమైన కోరికలవాడు, హతాహతము *hat'a-hatamu*. n. Destruction, violent contention. ధ్వంసము, మూకైకలహము. హతి *hati*. n. Striking, smiting, a blow. కొట్టడము, దెబ్బ. "విజయహతిచే." P. i, 241. హతుడు *hatuḍu*. n. One who has been struck, smitten, destroyed, or killed. One who is void of, or bereft of. కొట్టబడ్డవాడు, చంపబడ్డవాడు, విహీనుడు.

హత్త *hatta*. [Tel.] n. Entanglement. తగులుట కొనడము, చిక్కుకొనడము.

హత్తి *hatti*. [from Skt. హస్తి.] n. An elephant ఏనుగు.

హత్తు, అత్తు, హత్తుకొను or [illegible] *hattu*. [Tel.] v. n. To adhere to, be in contact with, take to, be [illegible]ed or addicted to, succeed, [illegible]proach. అంటుకొను, సక్తమగు, [illegible], అంటు, తగులుకొను, పట్టలను [illegible] హత్తుకొని యొక్కి కొండరసకెయ్యుంగట్టబనిచి." A. vi. 96. హత్తించు *hattiñcu*. v. a. To attach, join, touch. అంటుకొనునట్లుచేయు, సక్తముచేయు, లగింపజేయు. "చిత్తమువాహత్తించిన," N. iv. 161.

హత్య *hatya*. [Skt.] n. Killing, slaying, slaughter, murder. వధ, చంపుడము, ఆత్మహత్య suicide. గోహత్య the slaughter of a cow. నరహత్య manslaughter, murder. బ్రహ్మ హత్య the killing of a Brahmin. పితృహత్య patricide. హత్యచేయు *hatya-cheyu*. v. a. To kill, to commit murder. చంపు. హత్య చేసికొను *hatya-chesi-konu*. v. n. To commit suicide. స్వహత్యానని చేసికొను.

హదను or ఆదను *hadanu*. [Tel.] n. An opportunity, time. సమయము, కాలము. "ఆహదనంజెలంగనజనము." A. iv. 130.

హద్దు *haddu*. [H.] n. A limit, boundary. ఎల్ల, పటుతి.

హనన *hanana*. [Skt. from హన్ to kill.] n. Killing, destroying. చంపడము.

హనువు *hanuvu*. [Skt.] n. The jaw, the upper part of the cheek. చెక్కిలి మీదిభాగము. హనువు, హనుమంతుడు, హనుమత్ప్రభు హనుమాసుడు or హనుమంతరాయుడు *hanumā*. n. The name of the chief of the monkeys (now deified) who was an ally and spy of Rama. అంజనేయుడు. వాడు హనుమంతునివలె సున్నాడు he has high or great cheek-bones. హనుమంతవీర *hanumanta-vīra*. n. A plant, a kind of cucumber. *Cucumis acutangulus*. ఒకవిధ మైనదోస.

హబిసీ *habisi*. [Skt. for 'Abyssinia.'] n. The name of a country. An Abyssinian, an African, a negro. సిద్దిదాను, నల్లదానుడే ఆఫ్రికాదేశపు మనుష్యుడు. "హబిసీకరాకులవలె పెప్పదల నొంపారెన్." Charu Chandro. iv, 46.

హమేషా *hamesha*. [H.] adv. Continually, always. ఎల్లప్పుడు.

హయము *hayamu*. [Skt.] n. A horse. గుర్రము, హయమేధము the sacrifice of a horse. హయగ్రీవుడు or హయవదనుడు *hayagrīvuḍu*. n. A name of Vishnu as being the god of learning. విద్యాధిదేవత అయిన విష్ణువు. హయమారకము *haya-mārakamu*. n. The shrub named *Nerium odorum*. ఓడిన నెల్లురుచెట్టు. హయవాహనుడు *haya-vāhanuḍu*. n. Lit. the "Equestrian," a name of Kubera who rides on a horse. కుబేరుడు. హయాంఘ్రి *hay-aṅghri*. n. The name of a herb. గుర్రపుగిట్టాకు. హయవళి *hay-āvaḷi*. n. A kind of cloth. వస్త్రవిశేషము. BD. iii. 118

హాయనము *hāyanamu*. [H.] n. Period, time, reign, authority, కాలము.

హారణము See under హరించు

హారబ్బి or ఆరబ్బి *harabbi*. [H. 'Arab.'] n. Arabia. An Arab horse.

హారము *haramu*. [Skt.] adj. Expelling, taking away, removing, counteracting evil effects. Stealing. నివారకమైన, పోగొట్టే, దొంగిలించెడి.

హారామి *harami*. [H.] adj. Wicked, vicious. దుష్ట.

హరి *hari*. [Skt.] adj. Green, yellow, bay tawny. పచ్చని, బంగారువన్నెగుఱ్ఱ. n. A name given to Vishnu, Indra and Yama, విష్ణువు, ఇంద్రుడు, యముడు. A horse, గుఱ్ఱము. A lion, సింహము. An ape, కోతి. A frog, కప్ప. The sun, సూర్యుడు. The moon, చంద్రుడు. Air, వాయువు. A parrot, చిలుక. A snake, పాము. A ray of light, కిరణము. హరిహరీ O lord! O lord! హరి పాండవులు all the deities. (Lit:) Vishnu, Siva, &c. హరిచందనము *hari-chandanamu*. n. The yellow and fragrant sort of sandal wood. పసుపుపచ్చనిగంధము. హరిప్రియ *hari-priya*. n. The Basil plant, తులసి. హరిబువ్వము *hari-buvvamu*. n. A marriage feast. పెండ్లిలో అడుబాయను మగవానునుకూడి భోజనముచేయడము. హరిమంథకము *hari-manthakamu*. n. Chick pea, *Cicer arietinum*. సెనగలు. హరివాణము *hari-vaṇamu*. n. A metal dish of any kind, a dish, a plate, పాత్ర, చిన్న తాంబాళము, తట్ట. హరివాసరము *hari-vasaramu*. n. The eleventh day of each lunar fortnight, which is kept as a fast. ఏకాదశి. హరిహయుడు *hari-hayudu*. n. An epithet of Indra. ఇంద్రుడు. హర్యక్షము *hary-akshamu* n. (Lit: Yellow-eyed). A lion. సింహము. హర్యక్షుడు *hary-akshudu*. n. An epithet of Kubera.

హరించు or హరియించు *harinchu*. [Skt.] v. n. To be digested, to waste away, to perish, go off or disappear, as a disease, to subside, తుమించు, తీర్ణించు, అడగు. భేదికియిచ్చినపెూషధము హరించి పోయినది the medicine was carried off, i. e., the medicine did no good. v. a. To counteract, expel, as an antidote does; to carry off. To take by violence, usurp, plunder, rob, steal, kill, destroy. దోచుకొను, దొంగిలించు, చంపు, నాశముచేయు, ఆనడే. మజ్జిగ మనిషిపండ్లవిషగుణము హరించును butter-milk counteracts the bad effects of mangoes. "నోరెవ్వరిని గాంచి తమంగొని పోవుచుండగా." N. i. 209. హరణము *haraṇamu*. n. Seizing, taking away forcibly, removing, carrying or bearing off; as of pain, &c. Stealth, theft, rape. Lapse or passing of time. నివారణము. హరించుట. స్వీకరణము. A special gift or bonus: a nuptial present, అరణము. అల్లునికి మామతనకి ఇచ్చిన సొమ్ము. నా కైపాటిధనశక్తిచేసిహరణము I did to the best of my power to gain my bread. గడియారమయిదిహరణము there has been a loss of time. ఆ సొమ్మును చెల్లించకుండా కాలహరణము చేయుచున్నాడు he is putting off the payment of the money. వాడు తిరుగుకాలహరణము చేస్తున్నాడు he is wasting the time. హరింపు *harimpu*. n. Waste, loss, embezzlement, abstraction. నాశము, నష్టము, దోపిడి, అపహారము. హరింపు లోకిదెచ్చు to digest, తీర్ణించు. హరికుడు *hari-kudu*. n. A thief, a gambler. తస్కరుడు, ద్యూతకారుడు. హరికప్రయోగము gambling, ద్యూతము. "రాజమృగాదిముఖబంధనంబును హరిక ప్రయోగంబును." G. xi. 177.

హరిగ or అరిగ *hariga*. [Tel.] n. A shield. కేడెము.

హరిగోలు or అరిగోలు *hari-gōlu*. [Tel.] n. A boat made of wicker work covered with hides, a coracle, చిన్న పుట్టి.

హరిణము *hariṇamu*. [Skt.] adj. White. తెల్లని. n. White colour. తెలుపు, శ్వేతవర్ణము. An antelope, కురంగము, ఇర్ర. హరిణక్రీడ or హరిణక్రీడనము *hariṇa-krida*,

n. A certain game played by boys, leap-frog. ఒకవిధమైన ఆట. "ఇరువురు నిరువురు తోడై నెరసియొరసియొరసిమారి పెద్దయుమూర్ఛయు నుమగెల్చుమరోదుము, హరిణక్రీడలకెలంగరందు." V. P. vii. 214. హరిణనాభి *harina-nabhi*. n. Musk, the animal perfume so called. కస్తూరి. హరిణాక్షుడు an epithet of Siva as crowned with the moon. శివుడు. హరిణాక్షి *harin-akshi*. n. [lit.] gazelle-eyed. వీణలోచన. హరిణి *harini*. n. A doe, a female antelope, ఆడుజింక.

హరితము *haritamu*. [Skt.] adj. Green, verdant. ఆకుపచ్చనిది. n. Green colour. ఆకుపచ్చేరంగు. A bay horse, a ... హరిత పత్రిక *harita-patrika*. ... green tree, an evergreen. పచ్చాకు. హరిత మంజరి *harita-manjari*. n. ... ఇది, *Arudyapha indica*, కుప్పింటచెట్టు. హరిత్వము *haritvamu*. n. The colour green. ఆకుపచ్చ. ... na horse, పచ్చేగుర్రము. A point of the compass. దిక్కు. "హరిదస్రము. N. i. 111. హరిదశ్వుడు *harid-asvudu*. ... The sun. సూర్యుడు.

హరిదళము or ఆరిదళము *hari-dalamu*. [from Skt. హరితాళ.] n. Yellow orpiment, *Arsenicum flavum*. పేరు గాంధము మాటికి పూరుగా నేకరి, స్వర్ణతాళము gold coloured orpiment, *aura-pigmentum*.

హరిద్ర *haridra*. [Skt.] n. Turmeric. పసుపు. హరిద్రువు *haridruvu*. n. Wood saffron. కుంకుమపువ్వు. హరిద్రాభము *haridrabhamu*. n. Yellow colour. adj. Yellow.

హరిన్మణి *harin-mani*. [Skt.] n. An emerald. పచ్చ, మరకతము.

హరిపీకలు or హరిబియ్యాలు *harib-ikalu*. [Tel.] n. Porcupine's quills. ఏదుకుంది ముండ్లు. "ఏర్పడినవి హరిపీకలు." H. v. 411. "ఆపసుశాగ్నిభరీణులకుబిరుదండుర్లవాహరిపీ యాలు." S. i. 157. "బురుదుజింకలు మెరు పులుగోళ్లు, హరిపెయ్యాలుం బెమ్మిపుటీంబ మూలు." S. i. 186.

హరుడు *harudu*. [Skt.] n. An epithet of Siva. శివుడు. హరాద్రి *har-adri*. n. Mount Kailasa, the favourite resort of Siva. కైలాసము.

హరువు or హర్వు *haruvu*. [Tel.] n. Beauty, comeliness, elegance. Skill; a trick. పోకసు, అందము, ఉపాయము, వాగ్వైఖరి. adj. Fine, pretty, beautiful, clever, ... talent. ... బుస్మిలందపుచల్వగట్టిహారుగొప్పాం శాలినింపుంబుమేలో విందాలనంది." T. iii, 129. "ఒకనితిహారుడై యూర్ధ్వపుండ్రంబుమై" N. v. 89. "బహుళంబులమేన హారువుపలిచి." N. ix. 124. హరువము *haruv-ari*. n. A clever man. పెద్దపని, ఉపాయశాలి. "శ్రీరామచంద్రుడో హారువాయెరా హనుమని పెరులనుగంగ మఖ్యుల్." R. vi. 68. హర్వుకాడు *harva-kadu*. n. A clever man. కల్లనకొడుకు.

హరుసము or ఆరుసము *harusamu*. [from Skt. హర్షము.] n. Gladness. సంతోషము. "హరుసము నిండికిబ్బురటయందగుముందట కీల నందుచే." KUR. ii. 6. హరుసించు *harusinchu*. v. n. To rejoice.

హర్కారా *harkara*. [H.] n. A messenger, a courier.

హర్త *harta*. [Skt.] n. One who steals or removes. హరించువాడు.

హర్మ్యము *harmyamu*. [Skt.] n. A mansion, palace. ... మేడమీదిగది, A storeyed house, మిద్దెయిల్లు.

హర్యక్షుడు See under హరి.

హర్షము *harshamu*. [Skt.] n. Gladness, joy, exultation. సంతోషము. హర్షకుడు *harshakudu*. n. One who causes joy, one who gives pleasure, సంతోషింపజేయువాడు. హర్షణము *harshanamu*. n. Pleasure,

joy, rejoicing, సంతోషించుట. హర్షణుడు *harshanudu*. n. One who rejoices or is glad, సంతోషించువాడు. హర్షమాణము *harsha-manamu*. adj. Pleased, happy, cheerful, glad, సంతోషించుచున్న. హర్షి *harshi*. n. One who is joyful or pleased, సంతోషపడుగలవాడు. హర్షింపు *harshimpu*. v. n. To be glad, rejoice, be pleased with, సంతోషించు. అయన ఇంత పనికి హర్షింపునా will he be pleased with this? హర్షితము *harshitamu*. adj. Delighted, glad, cheerful. సంతోషపెట్టబడిన.

హాలము *halamu*. [Skt.] n. A plough, నాగలి. హాలరేఖ in palmistry, a mark in the palm, resembling a plough and denoting victory. హాలి or హాలాయుధుడు *hali*. n. A ploughman, వ్యవసాయమున్నవాడు. Also, an epithet applied to Balarama. హాలికుడు *halikudu*. n. A ploughman. కృషీవలుడు, దున్నుకొని బ్రతికేవాడు. హాల్య *halya*. n. A field once ploughed. హాల్యము *halyamu*. adj. Ploughed, tilled. దున్నబడ్డ. n. A collection of ploughs. నాగళ్ల సమూహము. A i. 52.

హాలహలము, హాలాహలము or హాలాహలము *hala-halamu*. [Skt.] n. Poison, venom. గరళము.

హాల్కా, హాల్కి or అల్కి *halka*. [H.] adj Mean, low, inferior. నీచమైన, క్షుద్రమైన, అల్పమైన.

హాల్లకము *hallakamu*. [Skt.] n. The red lotus. ఎర్రతామర. "హాల్లకపాణి" rosy fingered. Ila. iii. 8.

హాల్లకల్లోలము or అల్లకల్లోలము *halla-kallolamu*. [Tel.] n. A tumult, confusion, disorder, disturbance. తారుమారు. "ముల్లోకములో హాల్లకల్లోలములో చేయు." P. i. 675.

హాల్లీసకము *hallisakamu*. [Skt.] n. A dance performed by women moving in a circle and holding sticks in their hands, ఆడంగులు చప్పుటుగానిలిచి ఆడే ఆట, కోలాటము, చేతులుపాదుగుగాకొట్టుకొని ఆడే కాండము. A. iii. 121.

హాల్లు *hallu*. [Skt.] n. A consonant. కాకారాద్యక్షరము.

హాల్లోహాల *hallo-hala*. [Skt.] adj. Bewildered, stumbled. తొట్రుపడిన, చీకాకుపడిన. హాల్లోహాలుడు *hallo-haludu*. n. A wanderer; one who is bewildered or confused, తొట్రుపాటుపొందినవాడు. "వాక్కల్లోల హాల్లోహాలా." N. ix. 543.

హాళహాళి, హాళహాళిక, హాళాహాళి or హాళాహాళి *hala-hali*. [Skt.] n. Haste. త్వర. A confused or tumultuous noise, tumult, uproar. కోలాహలము, కలకలము, సందడి. Violence, oppression, బొద్దర్కము. Courage, heroism. శౌర్యము. "అమ్మునినాధులెక్కిరోండిరులను వడి జేయుతరుణి హాళిహాళి మీరగా." N. i. 117.

హాళ్లి *halli*. [Tel.] n. A cipher, సున్న.

హావణింపు or హావణింపు *havanimpu*. [Kan.] v. a. To wear, to put on, to adorn, to set right. To perform, accomplish. To lay. ధరించు, అలంకరించు, చక్కబరచు, చెల్లించు, ఉంచు, పెట్టు. "కమ్మబంగరు చేయ కర్ణాల్ హావణించి హంసకశ్మీర్తిచే వతికయించి." T. iv. 154. "అడినపంతంబు హావణించుకొంటి." L. viii. 95. అనగా, చెల్లించుకొంటిని. హావణిల్లు *havan-illu*. v. n. To shine, bloom, be splendid. విలసిల్లు, వెలుగు, ప్రకాశించు. "హావణిల్లుమయ్యెల రవిబోడిని." Ila. i. 80. హావణింపు *havan-impu*. n. Beautification, adorning, అలంకరణము. Vigilance, precaution, జాగరూకత. "ఆసురూపరుచిపంపదలా హావణింపు సొంపులుగా వాళిమెయిగా గనుంగొని." T. ii. 78. హావణి, హావణిక or హావణి *havani*. n. Beauty. ఒప్పిదము. Carefulness, caution, చదిలము, జాగ్రత్త, ఎచ్చరిక. హావణిగ *havani-ga*. adv. Carefully, cautiously. చదిలముగా, జాగ్రతగా.

హవనము *havanamu.* [Skt.] n. A sacrifice, oblation, burnt-offering. హోమము. హవనీయము *havanīyamu.* adj. Sacrificial, fit for or intended for sacrifice. హోమము చేయదగిన. హవము *havamu.* n. A sacrifice, oblation, యజ్ఞము. A command, ఆజ్ఞ. A call, calling, పిలుపు. హవి, హవిస్సు or హవిష్యము *havi.* n. An oblation of ghee or clarified butter; an article fit to be offered in sacrifice. Any thing fit to be eaten on holy days and on sacred occasions, as wheat, cow's milk, &c. హోమ ద్రవ్యము, ఘృతము, నెయ్యి. పిండివేయదగిన లఘ్వాహారము, వ్రతాదులయందు విహితమైన భోజనీయద్రవ్యము. హవ్యము *havyamu.* n. An offering to the gods. దేవతోద్దేశియమి వార్పు, హోమసాధ్యద్రవ్యము. హవ్యకవ్యములు offerings to the deities and the manes of deceased ancestors. దేవతలకును పితృదేవతలకు యోగ్యమైన అన్నము. హవిర్భుక్కు, హవ్యవహుడు, హవ్యవాహనుడు or హవ్యవాహసుడు *havir-bhukku.* n. Fire. అగ్ని హోమద్రవ్యము.

హవ్వుము Same as హవ్వు. (q. v.)

